ఆంధ్రప్రదేశ్  శాసన పరిషత్ కార్యకలాపాలు
ANDHRA PRADESH
LEGISLATIVE COUNCIL DEBATES

అధికార నివేదిక

# OFFICIAL REPORT

**మంగళవారం, మార్చి 04, 2008**
**నాలుగవ సమావేశము, సంపుటము 3 నంబరు 5**
**సర్వజిత్ నామ సంవత్సర మాఘ బ. 12.**

**TUESDAY, THE 04th MARCH, 2008**

**FOURTH SESSION, VOLUME 3, NO.5**

**14 PHALGUN, 1929 SE**

* * * * *

శాసన పరిషత్తు సచివాలయము
పబ్లిక్ గార్డెన్స్,
హైదరాబాద్ – 500 004.

**LEGISLATURE SECRETARIAT,**
**PUBLIC GARDENS,**
**HYDERABAD - 500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| **చైర్మన్** | : | డా. ఎ. చక్రపాణి |
| **డెప్యూటీ చైర్మన్** | : | శ్రీ మహ్మద్ జానీ |
| **ఉపాధ్యక్షుల పేర్ల పట్టిక** | : | శ్రీ వాసిరెడ్డి. వరద రామారావు |
| | | శ్రీ బి. కమలాకర రావు |
| | | డా. రాయపాటి శ్రీనివాస్ |
| | | డా. మసాల పద్మజ |
| **కార్యదర్శి** | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| **ప్రత్యేక కార్యదర్శి** | : | శ్రీ కె. గోపాల కృష్ణయ్య |
| **అదనపు కార్యదర్శి** | : | శ్రీ ఎస్. రాజ సదారామ్ |
| **సంయుక్త కార్యదర్శులు** | : | శ్రీ ఎన్ అంజయ్య |
| | | శ్రీ డి. శివరావు |
| **ఉప కార్యదర్శులు** | : | శ్రీ ఎం.వి.వి. సత్యానందం |
| | | శ్రీ పి. సీతారాములు |
| | | శ్రీ కె.ఎ. నరసింహరాజు |
| | | శ్రీ డి. నర్సింహులు |
| | | శ్రీ పి. సత్యనారాయణ |
| **సహాయ కార్యదర్శులు** | : | శ్రీ కె. సుభాష్ చంద్రబోస్ |
| | | శ్రీ డి. సత్యనారాయణ |
| | | శ్రీ ఎ. రాంరెడ్డి |
| | | శ్రీ టి. రాంచందర్ |
| | | శ్రీమతి వి. గిరిజాసుందరి |
| | | శ్రీ ఎస్. జయరాం |
| | | శ్రీ కె. సత్యనారాయణరావు |
| | | శ్రీ కె. జగన్నాధరావు |
| | | శ్రీ మహ్మద్ జహీరుద్దీన్ |
| | | శ్రీమతి ఎ. సాయి లక్ష్మి |
| | | శ్రీ ఎం. నాగూరామ్ |
| | | శ్రీమతి పి. సుబ్బమ్మ |
| | | శ్రీమతి ఎస్.ఎ. జ్యోతి |
| | | శ్రీ జి. వెంకట కృష్ణ |
| | | శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు |
| **మార్షల్** | : | శ్రీ కె . సత్యనారాయణ రావు |
| **చీఫ్ రిపోర్టర్** | : | ఎన్ . స్వతంత్ర కుమార్ |

* * * *

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపములు

## అధికార నివేదిక

## మంగళవారం, మార్చి 04, 2008

### విషయ సూచిక


1. సభా కార్యక్రమము :

విషయం: i) వాయిదా తీర్మానం అనుమతి గురించి.

ii) టి.ఆర్.ఎస్. సభ్యుల రాజీనామా సందర్బంగా మాట్లాడుటకు అవకాశం గురించి.

2. నక్షత్రపు గుర్తు గల ప్రశ్నలు – వ్రాగ్రూప సమాధానాలు :

3. సభా సమక్షంతో ఉంచిన పత్రములు :

4. విధ్యా విధాన వివరణ పత్రముపై చర్చ :


* * * * *

ఆంధ్ర ప్రదేశ్ విధాన పరిషత్తు

**మంగళవారం, తేది 04 మార్చి, 2008**

**నాలుగవ సమావేశపు 17 వ రోజు**

.......

**(సభ ఉదయం 10.00 గంటలకు సమావేశమైనది. మిస్టర్ ఛైర్మన్ అధ్యక్ష స్థానములో ఉన్నారు.)**

* * *

MR. CHAIRMAN : Question Hour. Dachuri Rami Reddy Garu put your Quesiton.

**సభా కార్యక్రమము**

**వాయిదా తీర్మానము**

శ్రీ కె. దిలీప్ కుమార్ : సార్, తెలంగాణా అంశం గురించి మేము అడ్జార్న్‌మెంట్ మోషన్ ఇచ్చాం. మీరు మాకు మాట్లాడే అవకాశం ఇవ్వవలసిందిగా కోరుతున్నాము.

మిస్టర్ ఛైర్మన్: అడ్జార్న్‌మెంట్ మోషన్ క్వశ్చన్ అవర్ తరువాత.

(ii) టి.ఆర్.ఎస్. సభ్యుల రాజీనామా సందర్భంగా మాట్లాడుటకు అవకాశం గురించి

శ్రీ కె. దిలీప్ కుమార్: సార్, మీరు మాకు మాట్లాడటానికి అనుమతి ఇవ్వాలి. మేము ఇవాళ మా పదవులకు రాజీనామా ఇవ్వాలనుకుంటున్నాము. దయచేసి మాకు అవకాశం ఇచ్చి, మీరు మా వాదనను వినాలి. మేము రాజీనామా చేయడానికి సిద్ధంగా వున్నాం కాబట్టి మాకు అవకాశం దయచేసి ఇవ్వాల్సిందిగా కోరుతున్నాము.

MR. CHAIRMAN : Resignation must come in a format. I have not received. When it comes, I will see. Meanwhile Question Hour will go. ఏమండీ వీరభద్రరావుగారు, ఏమండీ రాజేశ్వరరావు గారు, ఏమండీ సీతారాములు గారు, ఏమండీ రాములు గారు.

శ్రీ కె.దిలీప్ కుమార్ : మా intention express చేసి, స్టేట్‌మెంటు ఇచ్చి రాజీనామా ఇవ్వాలని అనుకుంటున్నాం . పార్లమెంటులో కూడా మా వాళ్లు అదే విధంగా ఇచ్చారు. అసెంబ్లీ లో కూడా అదే విధంగా ఇస్తున్నారు . ఇక్కడ మీరు కూడా మాకు అవకాశం ఇవ్వాలని కోరుతున్నాం .

(అంతరాయం)

డా. కె .నాగేశ్వర్ : సార్, కనీసం రాజీనామా ఇచ్చేటప్పుడైనా, మాట్లాడే అవకాశం ఇవ్వకుంటే ఎట్లాండీ?

శ్రీ దాడి వీరభద్రరావు: సార్, సభ్యులు రాజీనామా ఇవ్వడానికి ముందుకు వచ్చారు కాబట్టి Under Section 292 ప్రకారంగా అది మీరు పర్సనల్ ఎక్స్‌ప్లనేషన్స్ ఇవ్వడానికి అవకాశం

ఇవ్వాల్సిందిగా కోరుతున్నాం . ఎందుచేత నంటే ఏ కారణాల వల్ల రాజీనామా చేయాల్సివచ్చిందో తెలియాలి కాబట్టి, వాళ్లకు అవకాశం ఇవ్వాల్సిందిగా కోరుతున్నాం . పర్సనల్ ఎక్స్‌ప్లనేషన్స్ అంటే రాజీనామాకు దారి తీసినటువంటి పరిస్థితులు.

శ్రీ చేరుపల్లి సీతారాములు : వాళ్లు రాజీనామా చేస్తామంటున్నారు కాబట్టి అవకాశం ఇవ్వండి.

మిస్టర్ ఛైర్మన్: Resignation లెటర్ కూడా ఒక ఫార్మెట్‌లో ఇవ్వాల్సి వుంటుంది . నాకు అందలేదు.

శ్రీ కె.దిలీప్ కుమార్: రాజీనామా లేఖలు ఫార్మెట్‌లోనే వున్నాయి సార్.

శ్రీ దాడి వీరభద్రరావు : సార్, పార్లమెంటులో కూడా అలవ్ చేశారు.

శ్రీ మహమ్మద్ జానీ : అక్కడ నోటీసు ఇచ్చారు.

(ఇంటరప్షన్)

మిస్టర్ ఛైర్మన్ : ఖాన్ గారు మీరు కూర్చోండి, సత్యనారాయణ గారు మీరు కూర్చొండి. వారు మాట్లాడుతున్నారు. ప్లీజ్ కూర్చోండి.

శ్రీ దాడి వీర భద్రరావు : Sir, a member may with the permission of the Chairman make a personal explanation although there is no question before the House but, in the case, no debatable matter may be brought forward and no debates shall arise.

MR. CHAIRMAN : Exactly, what I said, you are reading. వీరభద్రరావు గారు నేను చెప్పింది మీరు బుక్ చూసి చదివారు. ఇక్కడ ఇష్యూ రాలేదు హౌస్ ముందు. డిబేటబుల్ మ్యాటర్ కాదు. పోనీ డిబెటా అలవ్ చేయం . ఇంకేముంది.

శ్రీ దాడి వీరభద్రరావు : సార్, వాళ్లు చేసేటటువంటి ఎక్స్‌ప్లనేషన్స్ మీద డిబేటు వుండదు. కాని explanation ఇవ్వడానికి మాత్రము అవకాశం ఇవ్వాలి. అది ఆనవాయితీ ప్రకారం వస్తున్నటువంటిది. దాన్ని ఎవరూకూడా కాదనరు. హౌస్‌లో explanation ఇచ్చుకునేటటువంటిది సాంప్రదాయంగా వస్తుంది.

శ్రీ దాచూరి రామిరెడ్డి : అధ్యక్షా, మీరు సాంకేతికమైనటువంటి అంశాలను ఆధారంగా చేసుకుని వారి కోరికను నిరాకరిస్తే, అనవసరంగా మనం కాలాన్ని నష్టపోతాం . వారు ఎట్లా రాజీనామాలు ఇస్తారు? వారికి హక్కు వుంది. పార్లమెంటులోకాని, అసెంబ్లీలో కాని అదే జరిగింది. ముందా, వెనుకా అని ఆలోచించకుండా మీరు లిబరల్‌గా వారిని అనుమతించండి.

శ్రీ బి. మోహన్ రెడ్డి : అధ్యక్షా, ఇక్కడ టి.ఆర్.యస్. సభ్యులు రాజీనామా చేస్తున్నామని చెబుతూన్నారు. రూల్స్ ఏమి చెబుతున్నప్పటికీ, ఏమైనప్పటికి, వారి కోరికను మన్నించి వారియొక్క వాదనను వినిపించడానికి అవకాశం ఇవ్వవల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ చుక్కారామయ్య : అధ్యక్షా, తెలంగాణాలో వుండే ముక్కోటి ప్రజానీకం ఆందోళన చెందుతున్నారు. ఇది ఒక సమస్య .అత న్ని మాట్లాడనీయండి. ఎందుకోసం రాజీనామా చేస్తున్నాడోచెప్పనీయండి.

శ్రీ దాడి వీరభద్రరావు : Sir, Residuary Powers క్రింద ఏ రూల్ అయినా రిలాక్జేషన్ చేసే అధికారం మీకు వుంది. అందుచేత అన్ని అధికారాలు మీకు వున్నాయి కాబట్టి వారికి పర్మిషన్ ఇవ్వండి.

మిస్టర్ ఛైర్మన్ : ఇప్పుడు ఒప్పుకుంటారు, అన్ని అధికారాలు వున్నాయని. మోహన్ రెడ్డి గారు ఇప్పుడు మాత్రం ఒప్పుకుంటారు అన్ని అధికారులున్నాయని. (నవ్వులు). నీవు విదురుడవు. విదురుడవంటి మనిషివి.

శ్రీ పాటూరి సుధాకర్ రెడ్డి : అధ్యక్షా, మీకున్నటువంటి విచక్షణా అధికారాలను వినియోగించి వారిని స్టేటుమెంటు ఇచ్చుకోవడానికి అవకాశం ఇవ్వవలిసిందిగా కోరుతున్నాను.

శ్రీ వి. బాలసుబ్రమణ్యం : అధ్యక్షా, శాసన మండలిలో రాజీనామా ఇచ్చేందుకు ముందుకు వస్తున్న టి.ఆర్.యస్. సభ్యులను స్టేటుమెంటు ఇవ్వడానికి అవకాశం కల్పించండి. ఇది ఒక historical document.

మిస్టర్ ఛైర్మన్ : మినిష్టర్ ఫర్ రెవిన్యూ.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : అధ్యక్షా, మన రూల్స్‌లో 72 ఏమి చెబుతుందంటే, మినిష్టర్ ఆఫీసు నుంచి రిజైన్ చేసినపుడు explanation ఇచ్చుకునే provision మాత్రమే 72 లో వుంది. సభ్యులు resignation ఇచ్చిన తరువాత, వారికి అవకాశం ఇవ్వాలనేది వుంది మీ విచక్షణాధికారం . దాన్ని మేముకాదనడం లేదు. అది మీరు తీసుకోండి. ఇందులో స్పష్టంగా మినిష్టర్ రిజైన్ చేసినపుడు మాత్రమే explantion ఇచ్చుకునే provision వుంది. పార్లమెంటు, శాసన సభ వుంది. ఇతర సాంప్రదాయాలను మీరు అనుసరించి తీసుకునే నిర్ణయం మీకు వుంది. రూల్స్ కోట్ చేసేటటువంటిది మాత్రము మన రూల్స్‌లో లేదని మాత్రం మీ దృష్టికి తీసుకువస్తున్నాను.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి : అధ్యక్షా, సమస్య ఎంత వున్నా వారు proper form లో ఒక రూల్ ప్రకారం, ఇది పెద్దల సభ, Atleast మనం కూడా రూల్ ప్రకారం రావాలి. కాని మీ విచక్షణా అధికారాలు ఉపయోగించి, వాళ్లంతగా ఉత్సాహపడుతున్నారు కాబట్టి, మరియు సభ్యులందరూ విజ్ఞప్తి చేస్తున్నారు కాబట్టి ముగ్గురి తరపున ఒకరికి మాట్లాడే అవకాశం ఇచ్చి సమయం వృధాకాకుండా చూడండి.

శ్రీ చేరుపల్లి సీతారాములు : అధ్యక్షా, గౌరవ మంత్రిగారు మంత్రికి మాత్రమే అవకాశం వుంది అని చెప్పారు. మంత్రి కూడా సభ్యుడే కదా. కనుకనే మీ విచక్షణాధికారాలను దృష్టిలో పెట్టుకుని వారు రాజీనామాలు సమర్పిస్తామంటున్నారు కాబట్టి ఆవకాశం ఇవ్వండి.

శ్రీ మహమ్మద్ జానీ : నోటీసు ఇచ్చి రిజిగ్నేషన్ ఇస్తే బాగుంటుంది. నోటీసు ఇవ్వమనండి వారిని. ఛైర్మ న్ కన్నా నోటీసు ఇవ్వండి, తరువాత మాట్లాడండి.

ఉ. 10.10

శ్రీ కె. బాపిరాజు:- రూల్ బుక్ త్వరలో సంపూర్ణంగా చూసి చెప్పిందే వీరభద్రరావు గారు చెప్పారు, మినిస్టర్ గారు చెప్పారు. రూల్ బుక్స్‌లో ఏ మాత్రం ఎటు తిరిగేసినా కూడా అవకాశం లేదు. కానీ మీ డిస్క్రిషన్‌కి మాత్రం హద్దులు లేవు. ఎందుకంటే అది సమయం, సందర్భాన్ని బట్టి మీకు ఎక్స్ట్రార్డినరీ డిస్క్రిషన్ పవర్ ఉంది కాబట్టి వారిలో అవి ఎంత హుందాగా నిర్వహిస్తారో అంత హుందాగా వాళ్లు కూడా వాడుకుంటే మంచిది . దొరికిన దాన్ని వాళ్లు కూడా సద్వినియోగం చేసుకుని మళ్ళీ వస్తారో రారో తెలియదు కానీ సద్వినియోగం చేసుకుందాం అని మా కోరిక .

శ్రీ ధర్మాన ప్రసాదరావు:- ఇట్లాంటి సందర్భంలో రిజిగ్నేషన్ ఇస్తామని చెప్పేదాని కంటే రిజిగ్నేషన్ ఇచ్చిన తర్వాత మీ విశేషాధికారాలను ఆక్సెప్ట్ చేస్తారు . రిజిగ్నేషన్ ఇస్తాం కనుక ఇవ్వండి అన్నటువంటిది అసలు ఎక్కడా సాంప్రదాయంలో లేదు . అది ఏ సందర్భాలలో చూసినా.

(టి.ఆర్.ఎస్ సభ్యులు జై తెలంగాణ, జై జై తెలంగాణా అని నినాదాలు చేస్తూ మరియు we demad Telangana State అని నినాదాలు చేస్తూ టి.ఆర్.ఎస్ నాయకులు అదనపు కార్యదర్శిగారి వద్దకు వెళ్లి ముగ్గురూ మూడు పత్రాలను వారికి సమర్పించారు)

శ్రీ ధర్మాన ప్రసాదరావు:- అధ్యక్షా, ఇట్లాంటి సందర్భంలో ఒక పార్టీ తరఫున అభిప్రాయం చెబుతున్నారు కనుక అనేక మంది ఆ విషయాలను మాట్లాడి సభలో ఉండే ఇతర బిజినెస్‌ని ఇతర విశేష ప్రజల తాలూకు ప్రయోజనాలను పక్కన పెట్టడం కంటే ఒక పార్టీ అభిప్రాయం గురించి చెప్పడానికి ఒక్కొక్క సభ్యుడికి అవకాశం ఇస్తే సరిపోతుందని ప్రభుత్వం తరఫున నేను భావిస్తున్నాను .

MR.CHAIRMAN:- Dilip Kumar you take because it is not a statement, you simply submit your submission after giving your letter of resignation, I will permit couple of minutes.

శ్రీ కె. దిలీప్ కుమార్ :- మీ అనుమతితో ఈ అవకాశం లభించినందుకు తెలంగాణ ప్రజలందరి తరఫున మీకు కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. ఈ నాడు మూడున్నర కోట్ల తెలంగాణ ప్రజల హృదయాలు ఘోషిస్తున్నాయి . ఎందుకంటే గత నాలుగు సంవత్సరాల క్రింద 2004 లో కాంగ్రెస్‌తో పాటు మేం కలిసి ఎన్నికలలో పోటీ చేసిన రోజు తెలంగాణ ఇస్తారనుకునే తెలంగాణ ప్రజలు మాకూ వాళ్లకూ కలిసి ఓట్లు వేశారు. ఆ ఓట్లతోనే ఇక్కడ రాష్ట్రంలో అక్కడ

కేంద్రంలో కూడా ప్రభుత్వాలు ఏర్పడ్డాయన్న విషయం మీకు తెలుసు. ఆరోజు కాంగ్రెస్ ప్రసిడెంటు అయినటువంటి శ్రీనివాస్‌గారు, సోనియాగాంధీ గారు, రాజశేఖర్‌రెడ్డి గారు ఎంతో మంది కాంగ్రెస్ వాళ్లు మేం కూడా కలిసి ఇదే కండువాలు వాళ్ల కండువాలు మేం, మా కండువాలు వాళ్లు వేసుకొని ఎన్నికలలో ప్రచారం చేశాము. మా కండువాల మీద ఆరోజు తెలంగాణా చిత్రపటం ముద్రించి ఉంది. మేం అడిగింది ఆరోజు తెలంగాణ రాష్ట్రమే. ఇది వేరే రాజకీయ పార్టీ కాకుండా తెలంగాణ రాష్ట్ర సాధన కోసమే ఏర్పడ్డటువంటి ఒక ఉద్యమ పార్టీ తప్ప వేరే రాజకీయ పార్టీ కాదు. కాబట్టి తెలంగాణ యావత్ ప్రజలు ఆరోజు ఈ ప్రభుత్వం ఏర్పడ్డ రోజు ఇక్కడ అక్కడ కూడా Please Sir నాకు అవకాశం ఇచ్చినందుకు తర్వాత ఇంటర్‌ఫియర్ కాండి నేను మిమ్మల్ని రిక్వెస్ట్ చేస్తున్నాను.

( అధికారపక్ష సభ్యుల నుండి అంతరాయం)

మేం రాజీనామా చేసే అవకాశం పొందామండీ. మీరు తర్వాత మాట్లాడండి . ఇప్పుడు కూడా మీరు మాకు గౌరవం ఇవ్వకపోతే ఎట్లా? రాజీనామా ఇచ్చాక కూడా మాకు గౌరవం ఇవ్వకపోతే ఎట్లాగండీ?

మిస్టర్ ఛైర్మన్ :- సత్యనారాయణ I am not allowing. I am not giving mike to anybody . Satyanarayana I am not giving mike to you.

శ్రీ కె. దిలీప్ కుమార్ :- ఉరిశిక్ష వేసిన తర్వాత కూడా చివరి కోరిక అడగడానికి అశిస్తారు. ఈ సభలో మేం రాజీనామా ఇచ్చిన తర్వాత కూడా ఇంటర్‌ఫియర్ అయితే ఎట్లా, ఉరిశిక్ష విధించిన తర్వాత కూడా వారి కోరిక అడిగే సంప్రదాయం మన చట్టాల్లో ఉంటే? ఈ చట్ట సభలలో మా యొక్క ఆవేదన చెప్పుకోవడానికి కూడా అవకాశం ఇవ్వకుండా ఇంటర్‌ఫియర్ అయితే ఎట్లా సర్? ఈ రకంగా గొంతులు ఉండటం అన్యాయం. మా యొక్క రిక్వెస్ట్ ఏమిటంటే మేం ఎంతో ఆశతో తెలంగాణ ప్రజలు ఇద్దరినీ ఎన్నిక చేసి పంపిన తర్వాత మేం తెలంగాణ డెలివరీ అవుతుందని ఆశించాం. మేం అదే ఆశతో ఆ రోజు ఇక్కడ కూడా పదవులు వద్దనుకున్నాం. కేంద్రంలో కూడా కావాలని మమ్మల్ని రిక్వెస్ట్ చేశారు. మా ఇళ్లకు ఆ రోజు ఎవరు వచ్చారు గులాం నబీ ఆజాద్ గారు ఇంటికి వస్తే జాయింట్ స్టేట్‌మెంట్ కె.సి.ఆర్ గారి ఇంటి నుండి తెలంగాణ గురించి ఇవ్వడం జరిగింది. ఆ అంశాన్ని మేము ఎన్నికబడిన తర్వాత ప్రత్యేకంగా వేరే అంశంగా ప్రస్తావించారు. అంటే కామన్ మినిమమ్ ప్రోగ్రాంలో చేర్చారు. చాలా క్లియర్‌గా ప్రణబ్ ముఖర్జీగారు ఇక్కడికి వచ్చినప్పుడు మధ్యలో రాద్ధాంతం చేశారు సెకండ్ యస్ఆర్‌సి అని మరేదో అని. సెకండ్ యస్ఆర్‌సికి సంబంధం లేదు కాంగ్రెస్ పాలసీ సెకండ్ యస్ఆర్‌సీనే. కానీ కామన్ మినిమమ్ ప్రోగ్రాంలో చేర్చిన తర్వాత సెకండ్ యస్ఆర్‌సీ ప్రస్తావనే రాదు. కామన్ మినిమమ్ ప్రోగ్రాంలో మేం పెట్టుకున్నాం. యుపిఎ అజెండా ప్రకారమే మేం పని చేస్తున్నామని గత రెండు సంవత్సరాల క్రితం ప్రణబ్ ముఖర్జీగారు స్వయంగా ఇక్కడికి వచ్చి స్టేట్‌మెంట్ ఇచ్చిన తర్వాత కూడా కాన్సెన్సెస్ పేరు మీద కాలయాపన చేశారే తప్ప ఆ కాన్సెన్సెస్‌కు వచ్చినా కూడా ఆ ప్రణబ్ ముఖర్జీ కమిటీ పరిస్థితి ఏమిటో మాకు తెలుసు. వాళ్లు దేశంలో ఉండేటటువంటి రాజకీయ పార్టీలందరికి కూడా అభిప్రాయం ఏమిటి అని అడిగారు. మరి అన్ని రాజకీయ పార్టీలన్ని కూడా ముక్త కంఠంతో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు అనుకూలంగా నిరశించారు దాదాపు 99 శాతం పార్టీలు ఇచ్చారు. అయినప్పటికీ కూడా ఆ కమిటీ మేము వారు, కమిటీ వ్రాసిన ఉత్తరాలను మేం తీసుకు వెళ్లి పార్టీల ఇళ్లలో ఇచ్చాం. వాళ్లు వ్రాసిన రిప్లైస్‌ని మేము తీసుకు వచ్చి ప్రణబ్ ముఖర్జీ కమిటీకి ఇచ్చాం.

ఆ లెటర్లు పెట్టుకున్నారే తప్ప ఒక్కనాడు కూడా చిత్త శుద్ధితో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ఎవరూ కృషి చేయలేదు. ఆ కమిటీ కేవలం కాలయాపన చేసిందే తప్ప ఎన్నడు కూడా తెలంగాణ అనే అంశం మీద రాలేదు. ఆరోజు అక్కడ పని చేస్తున్నటువంటి ఒక మిత్రుడు నాకు చెప్పాడు ప్రణాం ముఖర్జీగారి కమిటీ సమావేశాలకు మూడు నాలుగు సందర్భాలలో నేను కూడా అక్కడ ఆంతరంగిక కార్యదర్శిగా ఉన్నాను కాబట్టి అక్కడ పోతున్నప్పుడు ఆయన సరదాగా ఒక మాట అన్నాడు ప్రణాం ముఖర్జీ కమిటీ అంటే ఈ దేశంలో 44 కమిటీలకు ఛైర్మన్. ఇంతవరకు కూడా ఒక్క కమిటీకి కూడా నివేదిక ఇవ్వలేదంటే నేను ఆశ్చర్యపోయాను. అంటే అటక ఎక్కియ్యడానికే ఈ అంశాన్ని ప్రణబ్ ముఖర్జీ కమిటీకి పంపించారా అని తర్వాత మాకు అనిపించింది. ఎప్పుడైతే ఈ మోసాన్ని మేం గ్రహించామో ఇక్కడ రాష్ట్ర ప్రభుత్వం నుంచి మేం వైదొలిగాం. అదే పద్ధతిలో కేంద్ర పభ్రుత్వం నుంచి గూడా తర్వాత వైదొలిగాం. మేం కాంగ్రెస్ కనీసం మాకు తెలంగాణ డెలివరీ ఇస్తుందని చెప్పి మేం ఎన్ని ప్రయత్నాలు చేసినా గూడా ఇదిగో అదిగో అంటూ ఈ అంశాన్ని దాట వేసింది. ఈ అంశం ద్వారా లబ్ది పొంది ఇక్కడ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. అక్కడ కూడా అధికారంలోకి వచ్చింది అయినా కూడా ఎప్పుడూ తన స్టాండ్ ఏమిటో చెప్పలేదు. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే జనతా పార్టీనే ప్రధాన ప్రతిపక్షం. ప్రధాన ప్రతిపక్షం యొక్క అభిప్రాయం లేకుండా ఇటువంటి సున్నితమైన అంశాన్ని తేల్చడం అంత సులభం కాదు అని అన్న ప్రణబ్ ముఖర్జీగారు ఆ తర్వాత మరి బిజెపి ఒక నేషనల్ ఎగ్జిక్యూటివ్ రిజొల్యూషన్ పాస్ చేసింది తెలంగాణకు అనుకూలంగా పాస్‌చేసినప్పటికీ కూడా మౌనం వహించారు. అదే పద్ధతిలో ఉభయ కమ్యూనిస్టులు ముందుగా కాదనుకున్నటువంటి సిపిఐ కూడా తన వైఖరి మార్చుకుని తెలంగాణ మనో ఇష్టాన్ని ఈ రోజు తీర్చాల్సిన అవసరం ఉందని గుర్తించి వాళ్లు కూడా తెలంగాణా రాష్ట్రం ఏర్పరచాలని కోరినప్పటికి కూడా, ఆ స్టేజ్‌కి వచ్చినప్పటికి కూడా మరి కాంగ్రెస్ ఈనాటికి కూడా పెదవి విప్పలేదు. విచిత్రకరమైన విషయం ఏమిటంటే ఎన్నో పార్టీల అభిప్రాయాల కోసం ఉత్తరాలు వ్రాసిన కాంగ్రెస్ పార్టీ అసలు తెలంగాణ అంశం పట్ల తమ వైఖరి ఏమిటో ఈ రోజు వరకు కూడా చెప్పలేని పరిస్థితి ఉంది. తెలంగాణ ప్రజలు మోసపోయారని భావిస్తున్నాను. అయితే ఇది ఎంత విచిత్రమైన విషయం అంటే మేము అనుకున్న పద్ధతిలోనే కొందరు కావాలని లాఫింగ్ చేసి ఈ సమస్యను అటకెక్కించే ప్రయత్నం చేశారన్నది ఈ మద్య కాలంలో అసెంబ్లీలో ముఖ్యమంత్రిగారి స్టేట్‌మెంటుతో మాకు స్పష్టమయింది. ఆయన అభివృద్ధి అంటున్నాడు, అభివృద్ధి నిజమే అయితే సిరిసిల్లలో ఈ రోజు చేనేత కార్మికులు తెలంగాణలో ఎందుకు ఆత్మహత్యలు చేసుకుంటారు? వరంగల్ జిల్లాలో గిరిజన మహిళలు ఈ రోజు కూడా పసిపిల్లలను మరి ఎందుకు తెలంగాణలో అమ్ముకునే పరిస్థితి ఉందని మీరు దయతో అర్థం చేసుకోవలసిందిగా కోరుతున్నాను. మహబూబ్‌నగర్‌లో ఒకవేళ అభివృద్ధి నిజమైతే యాభై సంవత్సరాలలో ఇరిగేషన్ ఎందుకు జరుగలేదు? మహబూబ్‌నగర్ నుంచి లక్షలాది మంది కార్మికులు ఈ రోజు కూడా పొట్టచేత పట్టుకుని ఉపాధి కోసం వేరే దేశాల కోసం, వేరే రాష్ట్రాల కోసం ఎందుకు వలస ఎందుకు పోతున్నారు? తుంగతుర్తిలో వరంగల్‌లో ఆ బెల్ట్ అంతా కూడా యస్ఆర్‌యస్‌పి పేరు మీద తవ్విన కాల్వలు రెండు మూడు ఏళ్లు గడిచినా కూడా పిచ్చి మొక్కలు మొలుస్తున్నాయి తప్ప ఒక్క చుక్క నీళ్లు కూడా ఇక్కడ పారకుండా ఉంది . దానికి కారణం ఏంటని మీద్వారా నేను అడుగుతున్నాను . నల్లగొండలో త్రాగు నీరు లేక ఈ రోజు ఫ్లోరైడ్‌తో గిజగిజలాడుతున్నాయి గ్రామాలు. త్రాగు నీరు అందించే పరిస్థితి కూడా మరి తెలంగాణలోపల ఎందుకు లేదు? ఈ గ్రామాలలో ఆర్తనాదాలు మీకు వినిపించడం లేదా? మరి రూ. 1378 కోట్ల

అంచనాలతో ఆరు జిల్లాలను సస్యశ్యామలం చేస్తామని బడ్జెట్‌లో చెప్పినటువంటి ఈ ప్రాజెక్టుల లోపల రూ. 260 కోట్లు మాత్రమే కేటాయించారు .

ఉ. 10.20

దేవాదుల ప్రాజెక్టు 18 నెలల్లో పూర్తి చేస్తామన్నారు. అది ఎక్కడ అయింది? ఏ ప్రాజెక్టు చూసినా కేవలం కాగితాల వరకే పరిమిత మయింది తప్ప ఎక్కడా అభివృద్ధి కనపడలేదు. ఈ అభివృద్ధి గురించి మేము కాదు మాట్లాడింది. ప్రతిపక్షాలు ఇచ్చిన రిపోర్టు కాదు. కాగ్ నిర్ధారించింది. ఇది జల యజ్ఞం కాదు, ధనయజ్ఞం అని. కేవలం తెలంగాణాకు చెందిన ప్రాజెక్టులలోనే వెయ్యి కోట్ల రూపా యలకు పైగా దుర్వినియోగం జరిగిందంటే, ఎంత అవినీతి జరిగిందో, అభివృద్ధి ఎటు పోతోందో, ఏ ప్రాంతానికి పరిమితం అవుతుందో మీ దృష్టికి తెస్తున్నాను. ఒకవేళ అభివృద్ధి నిజమైతే, గత కాలం మాట దేవుడెరుగు, ఈ కాలంలో కూడా 4,600 మంది రైతులు మర ణించారు. ఆత్మహత్యల పరంపర ఇంకా కొనసాగుతోంది. తెలంగాణాకి యూనివర్సిటీని అనౌన్సు చేశారు. ఆంధ్రకి కూడా యూనివర్సిటీని అనౌన్సు చేశారు. ఆంధ్రలో ప్రారంభమైంది. కాని ఇక్కడ మాత్రం కాగితాల మీదనే ఉంది తప్ప ఒక్క యూనివర్సిటీ రాలేదు. కడప నిండితే చాలు, కడుపు నిండితే చాలు, కడప పండితే చాలు అనే పద్ధతిలో వెడితే చాలుతుందా? అధ్యక్షా, మీకు విజ్ఞప్తి చేస్తున్నాను. కృష్ణా గోదావరీ నదుల పరీవాహక ప్రాంతంలో 70 శాతం మేమున్నాము. మాకున్న రైపేరియన్ రైట్సు ఏమిటి? ఇక్కడున్న ప్రజల సాగునీటి అవసరాలు తీర్చకుండా ఇతర ప్రాంతాల వారికి నీళ్లు మళ్లిస్తే మరి ఇక్కడి వారి కడుపు మండదా? ఇక్కడి రైతుల ఆర్తనాదాలు మీకు వినిపించడం లేదా? కాంగ్రెసుకు మొదటి నుంచి మోసం చేయడం వారి నైజంగా మారింది.

అధ్యక్షా, మీకు కూడా తెలుసు. 1948 నుండి 1956 వరకూ తెలంగాణా సెపరేట్‌గా ఉంది. ఫజలాలీ కమిషన్ స్పష్టంగా చెప్పింది, తెలంగాణాని కలపకండి అని. ఒకవేళ కలపాలీ అను కుంటే, హైదరాబాదు స్టేట్‌లో 2/3 వంతు శాసన సభ్యులు ఒప్పుకుంటే, అప్పుడు ఆలోచించాలి అని. అపుడు కొంత ఆంధ్రా వారి లాబీయింగు వల్ల, ఆ అంశంలోకి పోకుండా, అగ్రిమెంటు చేసి, పెద్ద మను ష్యుల ఒప్పందం అని పెట్టి, తెలంగాణాని మెర్జి చేశారు. ఆ మెర్జర్ తర్వాత ఒప్పందాలు ఉల్లంఘించబ డ్డాయి. అపుడు ఆంధ్ర తెలంగాణా అని పేరు పెడతామన్నారు. అక్కడ విమానం ఎక్కి ఆ నాయకులు ఇక్కడ దిగే లోగా ఆంధ్ర తెలంగాణా రాష్ట్రంలో తెలంగాణా పేరు పోయి, ఆంధ్రప్రదేశ్ అయింది. అలాగే పెద్ద మనుష్యుల ఒప్పందం ప్రకారం ఉప ముఖ్యమంత్రి పదవి ఇస్తామన్నారు. అది కూడా లేకుండా పోయింది. ఆ ఉప ముఖ్యమంత్రి పదవి చెన్నారెడ్డి గారు హైదరాబాదులో ల్యాండ్ కాగానే మాయమైపో యింది. ఆ విధంగా ఉల్లంఘనలు కొనసాగేయి. ఆంధ్రప్రాంతం యొక్క రైట్సు కాపాడుకోటానికే ప్రయత్నాలు జరిగేయి తప్ప, తెలంగాణా ప్రజల యొక్క ఆకాంక్షలు, ఆవేదనలు అర్థం చేసుకునే వాళ్లు లేరు.

ఆరోజు జాయింటు స్టేట్‌లో జెంటిల్మన్ అగ్రిమెంటులో ఈ ప్రాంతంలో భూములు పర్మిషన్ లేకుండా అమ్మకూడదని అన్నారు. ఈ ప్రాంతం ఇన్‌కం ఈ ప్రాంతంలోనే ఖర్చు పెట్టాలన్నారు. మరి ఏం జరిగింది సార్. ఆ రోజు ఇక్కడి ఉద్యోగాలు ఇక్కడి వారికే అన్నారు. అయినప్పటికీ ముల్కీ రూల్సుకి వ్యతిరేకంగా అపీలుకి వెళ్లింది గవర్నమెంటు. ముల్కీ రూల్సు కరక్టా కాదా అని గవర్నమెంటే

సుప్రీం కోర్టుకు పోయింది. ఆ అపీల్‌ను కన్సిడర్ చేసి సుప్రీం కోర్టు అనుకూలమైన తీర్పు ఇస్తే, ఆ తీర్పును పార్లమెంటులో చట్టం చేసి అనల్ చేశారు. ఇంతకంటే దారుణం ఉంటుందా సార్? ప్రభుత్వ నిర్ణయాన్ని ప్రభుత్వమే కాలరాసి, అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పును నొక్కి వేశారు.

తర్వాత జరిగిన ఒక తాత్కాలికమైన గొడవకు, మీకు తెలుసు, సిక్స్ పాయింట్ ఫార్ములా వచ్చింది. అది ఎప్పుడు ఇంప్లిమెంటు జరిగింది? జరగలేదు. సిక్స్ పాయింట్ ఫార్ములా ఇంప్లిమెంటు చేయకుండా, దానిలో ఎన్నో అవకతవకలు జరిగేయి. 1975 నుంచి 1985 వరకూ సిక్స్ పాయింట్ ఫార్ములాకు వ్యతిరేకంగా ఎన్ని అవకతవకలు జరిగాయో తెలుసుకోడానికి 610 జీవో ఇష్యూ చేసింది గవ ర్నమెంటు. ఏం జరిగిందో మీకు తెలుసు. దాదాపు ఎన్.టి. రామారావు గారు ఈ జీవోను ఇష్యూ చేసిన రోజుకే 59 వేల మంది స్థానికేతరులు ఉద్యోగాల్లో ఉన్నారని నిర్ధారించడం జరిగింది. మూడు నెలల్లో స్థానికేతరులను తిప్పి పంపాలన్నారు అప్పుడు. 1985 నుంచి ఇప్పుడు 2008 లో ఉన్నాం. 610 జీవో ప్రస్తావన ఎప్పుడు వచ్చినా, లెటర్ అండ్ స్పిరిట్ లోపల ఇంప్లిమెంట్ చేస్తామని చెప్పారు. కాని ఒక్కరంటే ఒక్క ఉద్యోగిని కూడా వెనక్కి పంపించలేకపోయారు. ఆ 59 వేల ఉద్యోగాలూ కూడా ప్రభుత్వం చెప్పినవే, మేము చెప్పిన లెక్కలు కాదు.

ప్రపంచంలో ఎక్కడైనా ప్రభుత్వం ఇష్యూ చేసిన జీవోలు ఇంప్లిమెంటు కాకుండా దశాబ్దాల పాటు కొనసాగిస్తూ, ఇదిగో రేపో మాపో న్యాయం చేస్తామంటూ అంటూ కొనసాగించడం ఎక్కడా జర గలేదు. అధ్యక్షా, ఈ అంశంలో ఒకటే మేము చెప్పేది. ఆ రోజు ఒక విలేఖరి అడిగేడు. మేము అనలే దు. కాంగ్రెసుతో మీరు నిర్ణయం తీసుకుంటున్నారు, కాంగ్రెసుతో కలవడం ధృతరాష్ట్ర కౌగిలేమో అన్నాడు. మేము ఆనాడు గుర్తించలేదు. నిజమేననుకుని ముందుకు పోయాం. కాని ఈవేళ కాంగ్రెసు నిరూపించుకుంటోంది. అది భస్మాసుర హస్తం. వాళ్ల తల మీద వాళ్లే చెయ్యి పెట్టుకుంటు న్నారు. అధ్యక్షా, మా ప్రాంతం నుంచి ఎన్నికైన తెలంగాణా శాసన సభ్యులకు, మంత్రులకు, పార్ల మెంటు సభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నాము. తెలంగాణా ప్రజలు మనల్ని ఆశీర్వదించి పంపించింది, తెలంగాణా రాష్ట్రాన్ని సాధించుకు రమ్మని. తెలంగాణాను తెస్తారని. ఈ పదవులు శాశ్వతం కాదు. ఈ ఎమ్మెల్యే పదవులు, ఎమ్మెల్సీ పదవులు, కార్పొరేషన్ పదవులు శాశ్వతం కాదు. వెనకటికి ఒక కవి అన్నారు, కారే రాజులు రాజ్యముల్ కలగవే, గర్వోన్నతిన్ పొందరే, వారేరీ సిరి మూట గట్టుకుని పోవన్ జాలరే, పేరైనం గలరే అని. అంటే ఈ పదవులు శాశ్వతం కాదు. జాతస్య మరణం ధృవం అంటే పుట్టిన ప్రతి వాడికీ చావు తప్పదు. అలాగే ఈ పదవులు కూడా. ఇవి బుద్బుదప్రాయం. కాని మనం చరిత్రలో మిగిలిపోతాం. మనం ప్రజలకేం చేశాం. ఏ ప్రామిస్‌తో మనం ఇక్కడకు వచ్చాం? మనల్ని ఇక్కడకు పంపించింది తెలంగాణా రాష్ట్రం కోసం పోరాడమని. వారందరి ఆశీర్వాదంతో ఇక్కడకు వచ్చాం తప్ప, వేరే గొప్ప ఏదీ లేదు.

అధ్యక్షా, మా రాజీనామాల వెనక మూడున్నర కోట్ల తెలంగాణా ప్రజల ఆకాంక్షలున్నాయి. ఆవేదన ఉంది. ఈ రోజు ఈ రాజీనామాలు ఇస్తున్నామంటే, ఇవి కాంగ్రెసుకు మరణశాసనాలే తప్ప ఇంకొకటి కాదు. సార్. మాకు ఈ సభ అంటే గౌరవం ఉంది. ఎంతో మంది పెద్దలు పువ్వాడ నాగే శ్వర రావు గారు, దాడి వీరభద్ర రావు గారు, నాగేశ్వర్ గారు వంటి ఎంతోమంది ప్రముఖులతో మీ ఛైర్మ న్‌షిప్ కింద వారితో భుజాలు రాసుకుంటూ కూర్చునే గొప్ప అవకాశాన్ని తెలంగాణా ప్రజలు మాకిచ్చా

రు. వాళ్లు కూడా ఏమి ఆశించారంటే, మీరు కూడా తెలంగాణా తీసుకురావడానికి అమూల్యమైన హస్తాన్ని మాకు ఇస్తారనుకున్నారు. మాకు అద్భుతమైన అవకాశం లభించింది. మీ అందరితో కలిసి మా ఆవేదన, ఆకాంక్షలను తెలిపి, మీ సహకారాన్ని తీసుకోడానికి. అయితే మా బాధ ఏమిటంటే, మేము ఏ ఆకాంక్షతో వచ్చామో అది కాంగ్రెసు వారి మోసం వల్ల, కాంగ్రెసు వారు ఏమి ప్రామిస్ చేశారో అది ఈ రోజు సరైన విధంగా ఫలితం తీసుకురాలేకపోయాము. అందుకే మేము ఈ సభలో డెడ్‌లైను విధించాము. బయట మీకు తెలుసు మేము విధించిన పొలిటికల్ డెడ్‌లైను. మాకు తెలుసు కాంగ్రెసు మోసం చేస్తుంది, తెలంగాణాను డెలివర్ చేయదని. అందుకే మార్చి 6 లోపల ఖచ్చితంగా తెలంగాణా రాష్ట్రాన్ని ఇవ్వాలని ఒక డెడ్‌లైను విధించాం. ఆ డెడ్‌లైను లోపల ఏ విధమైన రెస్పాన్సూ రాలేదు. కాంగ్రెసు తన నైజాన్ని బయట పెట్టుకుంది. తెలంగాణాను కాశ్మీరుతో పోల్చడం, లేదా పాకిస్థాన్‌తో పోల్చడం, ఏదో మేము వేరే దేశం వాళ్లమైనట్లు. ఈ ప్రాంతంలో నక్సలైట్లు ఉద్యమం చేస్తున్నారంటు న్నారు. నక్సలైట్ల ఉద్యమం ఏమన్నా కొత్తదా? నక్సలైటు ఉద్యమం శ్రీకాకుళంలో మొదలైంది. ఈ రోజు రాష్ట్రంలో అన్ని జిల్లాలలో వ్యాపించింది. అసలు నక్సలిజం రావడానికి కారణాలేమిటి? ఈ ప్రాంతంలో ఉన్న వెనుకబాటుతనం. చిత్తశుద్ధి ఉంటే ఈ సమస్య అన్ని చోట్లా ఉన్నపుడు అది కేవలం తెలంగాణా అంశంతో ముడి పెట్టి ఈ రోజు తెలంగాణా రాకుండా చేయడానికి ఎవరు ప్రయత్నం చేస్తు న్నారో ప్రజలందరికీ తెలుసు. ఎవరు ఈ తెలంగాణా వారి ఆకాంక్షలకు అడ్డు పడుతున్నారనేది. ఇది తెలంగాణా ప్రజలు క్షమించరు. తిరిగి రేపు మనం వెనక్కు వెళ్లవలసిన అవసరం ఉంది. మనం ఏమి మాట్లాడేమో ప్రజలు గమనిస్తున్నారు. మన చర్యలు గమనిస్తున్నారు. ఏ కారణం వల్ల తెలంగాణా రావ ట్లేదో అందరికీ కూడా తెలుసు. దానికి తగిన శిక్షను కాంగ్రెసు తప్పకుండా అనుభవిస్తుందని నేను చెబుతున్నాను.

( ట్రెజరీ బెంచీల నుంచి అభ్యంతరాలు)

గతంలో కూడా మేము కేంద్రంలో రాజీనామా చేసి వచ్చినపుడు ఇదే రకంగా ఛాలెంజ్ చేశారు. మీ కండువాలతో కాదు, మా కండువాలతో, మా సమర్ధతతో గెలిచారు అని చెప్పి, ఛాలెంజి చేసిన పుడు కె.సి.ఆర్. గారు కరీంనగరులో కేవలం గులాబి రంగు కండువాతో పోటీ చేసి గెలిచారు. అక్కడ ఎంత మద్యం వాడినా, కోట్ల డబ్బు ఖర్చు చేసినా మరి ఆ రోజు ఎందుకు అక్కడ మీరు గెలవలేకపో యారు? కాంగ్రెసుతో కలిసి పోటీ చేసినపుడు కంటే, కేవలం తెలంగాణా అంశంతో పోటీ చేసినపుడు ఆశీర్వదించి సుమారు 2 లక్షల మెజారిటీతో గెలిపించారు. నేను చెబుతున్నాను, దమ్ముంటే బై ఎల క్షన్సు రానివ్వండి. తెలంగాణా సెంటిమెంటు ప్రజల గుండెల్లో ఉందో లేదో, ఎవరికి డిపాజిట్ దక్కు తుందో, ఎవరి రాజకీయ భవిష్యత్తు ఏమిటో తెలంగాణా ప్రజలే నిర్ధారిస్తారు. మీరన్నారు కాబట్టి చెబు తున్నాను. రండి మరి. పోటీ చేయండి. లేదా, ఏదో విధంగా నొక్కి పెట్టి, బై ఎలక్షను కాకుండా జన రల్ ఎలక్షను వచ్చినప్పటికి తెలంగాణాలో ఏ కాంగ్రెసు వాదీ బట్ట కట్టలేడు. ఎట్టి పరిస్థితుల్లో తెలంగాణా ప్రజలు క్షమించరు. దేశ చరిత్రలోనే ఇది ఒక చారిత్రాత్మక సంఘటన. పార్లమెంటులో మొట్టమొదటి సారిగా ఓపెన్ హౌసులో రాజీనామాలు ఇచ్చారు.

ఉ. 10.30

ఇక్కడ శాసనసభలో, ఈ రోజు రాజీనామాలు ఇచ్చారు. శాసన మండలిలో మీ ద్వారా ఏర్ప డిన ఈ సభలో మేము ఇక్కడ ఈ రాజీనామాలు ఇస్తున్నాము. We have miles to go వీరు వాగ్దా నాన్ని భంగం చేశారు. వాగ్దానం భంగం చేయడం ఇష్టంలేక, మా ప్రామిసెస్‌ని నిలబెట్టుకోడానికి ఈ

సభ ముందు రాజీనామాలను ఇచ్చి మీ ఆశీర్వాదముతో ప్రజల ముందుకు వెళుతున్నాము. ప్రజల ఆశీర్వాదముతో తిరిగి ద్విగుణీకృతమైన శక్తితో, ఇంతకంటే మించిన ప్రోత్సాహముతో శాసనసభలో, పార్లమెంట్‌లో, శాసన మండలిలో ఎక్కువ మంది సభ్యులతో తిరిగి వస్తాము. తెలంగాణా ఆకాంక్షలను ఎవరూ తొక్కిపెట్టలేరు. ఈ తెలంగాణా ఉద్యమం అన్నది అగేటటువంటి ఉద్యమం కాదు. ఇది కడుపు మండి, ప్రజల ఆవేశంతో ప్రజల వెనుకబాటుతనంతో ప్రజల హృదయాలు కొల్లగొట్టబడి, వీరి హక్కులు హరించబడటంతో వచ్చిన ఉద్యమం. 50 సంవత్సరాల్లో ఇంటిగ్రేషన్ పాజిబుల్ కాలేదు. ఆనాడు జవహర్‌లాల్ నెహ్రూ గారు ఏమిచెప్పారంటే, 'ఆలుమగల్లాగా కలిసి ఉండవచ్చని, ఇష్టమైనప్పుడు విడిపోవచ్చని' చెప్పారు. ఈ రోజు మిమ్మల్ని అడుగుతోంది ఒకటే. ఇష్టం లేదు, కాబట్టి విడిపోతామని అంటున్నాము. జవహర్‌లాల్ నెహ్రూ అన్న మాటలను నేడు నేను రిపీట్ చేస్తున్నాను. దయతో మీరు అర్థం చేసుకోండి. సోదరుల్లాగా విడిపోదాము. ఈ సభలో ఉన్న పెద్దలందరూ కూడా, మీరు ఏ ప్రాంతం వారైనా సరే. మీ మీ ప్రాంత సమస్యల పట్ల మాకు గౌరవ ఉంది. మీ హక్కుల పట్ల మాకు గౌరవ ఉంది. మేము మీ ప్రాంతం గురించి గానీ, మీ హక్కుల గురించి గానీ ప్రస్తావించడం లేదు. నేను విజ్ఞప్తి చేసేది ఒకటే, మాకు ఆవేదన ఉంది. మా ప్రాంతానికి అన్యాయం జరుగుతోంది, మా ప్రాంతంలో దోపిడీ జరుగుతోంది. అందుకే మేము పోరాటం చేస్తున్నాము. దయచేసి మా పోరాటానికి మీరు మద్దతు ఇస్తూ, ముందుకు రండి. సానుకూలంగా స్పందించండి. మమ్ము, మా ఉద్యమాన్ని ఆశీర్వదించండి. మేము ఎవర్నో నిందించడానికి ఉద్యమం చేపట్టలేదు. ఇది మూడున్నర కోట్ల తెలంగాణా ప్రజల ఆకాంక్ష. ఈ తెలంగాణా ఆకాంక్ష నెరవేరే దాకా ఈ పోరాటం ఆగదు. ఈ పోరాటాన్ని పెద్ద మనసుతో ఆశీర్వదించి, ఈ ఉద్యమం కడదాకా వెళ్లడానికి తెలంగాణా ఏర్పాటు జరిగేదాకా, ప్రాంతీయ విభేధాలు విస్మరించి, పార్టీల విబేధాలు విస్మరించి మీరు మమ్మల్ని ఆశీర్వదించాలని కోరుతూ, నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

جناب حبیب عبد الرحمان: جناب چیرمین صاحب! آپ کے ساتھ اور جتنے ہمارے ساتھی یہاں پر ہیں، ان کے ساتھ اتنے دن کام کرنے میں مجھے بڑا فخر محسوس ہوا۔ جتنے لوگ یہاں پر میری بات سن رہے ہیں، میں ان تمام کا شکریہ ادا کرتا ہوں۔ میں میرے مفاد کے لئے نہیں بلکہ تلنگانہ کے لئے منتخب ہو کر آیا تھا۔ کانگریس پارٹی والوں نے ہمارے ساتھ ایک وعدہ کرنے کے بعد، Common Minimum Programme میں ہم کو شامل کرنے کے بعد، صدر جمہوریہ کو خطاب کرتے وقت، پرنا بھ مکھرجی کمیٹی میں رکھ کر ہر قدم پر ہم سے وعدہ کر کے چار سال ہمارے ساتھ گذارے۔ لہذا کانگریس پارٹی نے تلنگانہ کے عوام کے ساتھ دھوکہ بازی اور دغابازی کی، اس لئے ہم لوگ استعفیٰ دے رہے ہیں۔ ہم نے اس سے قبل پارلیمنٹ اور اسمبلی میں استعفیٰ دیا، اور آج کونسل سے بھی ہم مستعفی ہو رہے ہیں۔ یہ تلنگانہ عوام کی توہین ہے، اس کی بڑی قیمت چکانی پڑے گی۔ آج مسلمانوں کی علحدہ تلنگانہ ہی میں بھلائی ہوسکتی ہے، متحدہ آندھرا پردیش میں نہیں ہوسکتی ہے، کیونکہ کانگریس حکومت میں کئی بے قصور مسلمانوں کو harassment کیا گیا، بم دھماکوں کے سلسلہ میں بے قصور مسلمانوں کو پکڑا گیا، اور جرم ثابت نہ ہونے کے باوجود بھی ان کو چھوڑا نہیں گیا۔ آپ نے مجھے جو موقع دیا، اس کا میں شکریہ ادا کرتا ہوں۔ جئے تلنگانہ۔

శ్రీ ఆర్. సత్యనారాయణ : అధ్యక్షా, ఈ సభలో మాట్లాడడానికి నాకు అవకాశం ఇచ్చినందుకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. సభలో మాట్లాడడానికి మద్దతును ఇచ్చిన అన్ని పక్షాల సభ్యులకు కూడా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : వారు ఒప్పుకొన్న తరువాతే మీరు మాట్లాడుతున్నారు.

శ్రీ ఆర్. సత్యనారాయణ : అధ్యక్షా, ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణాను, దగా చేస్తున్న, దోపిడి చేస్తున్న , తెలంగాణాను వంచనకు గురిచేస్తున్న, తెలంగాణా పట్ల వివక్షత చూపుతున్న ఈ వ్యవస్థలో, ఈ దోపిడిలో భాగస్వాములం కాలేక ఈ వ్యవస్థ నుండి తప్పుకోడానికి మేము రాజీనామా చేయాలని నిర్ణయించుకొన్నామని తెలియజేస్తున్నాను. తెలంగాణారాష్ట్రం ఏర్పడాలన్నది తెలంగాణా ప్రజానీకం యొక్క ఆకాంక్ష. ఇంతకు ముందు గౌరవ సభ్యులు అన్ని అంశాలపై మాట్లాడడం జరిగింది. తెలంగాణా ప్రాంత ప్రజల ఆకాంక్షలకు విరుద్ధంగా కాంగ్రేస్ పార్టీ మోసం చేసింది. ప్రజాస్వామ్య వ్యవస్థపై నమ్మకం పోయే విధంగా కాంగ్రేస్ పార్టీ వ్యవహరించింది. ఈ విధంగా వ్యవహరించినప్పుడు ప్రజాస్వామ్య వ్యవస్థపై నమ్మకం పోయేప్రమాదం ఉంది. మేము ప్రజాస్వామ్యాన్ని గౌరవించే వ్యక్తులుగా, ప్రజలనుగౌరవవించే వ్యక్తులుగా ఈ వ్యవస్థలోఇమడలేక, ఈ దోపిడీ చేస్తున్న వ్యవస్థలో ఇమడలేకబయటకు వెళుతున్నాము. తెలంగాణాలో ఉన్న నాయకులందరికి నా విజ్ఞప్తి చేసేదేమంటే పదవులు శాశ్వతం కావు. పదవులు ఈవేళ ఉంటాయి, పోతాయి. పదవులు ఉంచాలో తీసివేయాలో ప్రజలే నిర్ణయిస్తారు. ఇప్పటికైనా మీరంతా రండి. తెలంగాణా తల్లిని విముక్తి చేసే ఈ పవిత్రమైన కార్యక్రమానికి అందరూ కలిసి రావాలి. తెలంగాణాకు జరుగుతున్న అన్యాయాన్ని ఎదుర్కోడానికి, ఆత్మగౌరవాన్ని కాపాడు కోడానికి అందరూ ముందుకు రావాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ తక్కువ కాలంలో మాకు మీరు ఎన్నో అవకాశాలు ఇచ్చారు. ఎంతో ప్రోత్సాహం ఇచ్చారు. దానికిగాను హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. నాకు ఇక్కడ ఆరు సంవత్సరాల పాటు పదవీ కాలం ఉన్నప్పటికి తెలంగాణా రాష్ట్ర సాధన కోసం చాలా సంతోషంగా రాజీనామా చేసి వెళుతున్నాము. మీ సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని ఆశిస్తూ ఈ అవకాశం ఇచ్చిన మీకు నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. జై తెలంగాణా.

( శ్రీ కపిల్వాయ్ దిలీప్ కుమార్, శ్రీ ఆర్. సత్యనారాయణ మరియు శ్రీ హెచ్.ఏ. రహమాన్ సభ నుండి నిష్క్రమిస్తూ పలువురు సభ్యులతో కరచాలనం చేశారు.)

శ్రీ ఏ. రేవంత్‌రెడ్డి : చెయ్యి ఇచ్చిన వారికే చెయ్యి ఇస్తున్నారు.

MR.Chairman : That is their belief.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ : అధ్యక్షా, టి.ఆర్.ఎస్. సభ్యులు చాలా ఆవేశంగా, రాజకీయ ఉపన్యాసం ఇచ్చినట్లు, హౌజ్‌లో కూడా కాంగ్రేస్ పార్టీపైన, యు.పి.ఏ. ఛైర్ పర్సన్ కాంగ్రేస్ పార్టీ అధ్యక్షురాలైన సోనియా గాంధీ గారిపై ఆరోపణలు చేశారు. కాంగ్రేస్ పార్టీ మోసము చేసిందని ఆరోపిస్తున్నారు.

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, దీనిపైన చర్చకు మీరు అనుమతి ఇస్తున్నారా?

MR.CHAIRMAN : Minister can intervene at any time.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ : అధ్యక్షా, వారు ఆరోపణలు చేశారు. వాటిని ఖండిస్తూ, ఇది వాస్తవం కాదు. టి.ఆర్.ఎస్. మిత్రులు ఈ రోజు...

(అంతరాయం)

MR.CHAIRMAN : I am not allowing The Minister has got the right to speak at any time. I have given mike to the Minister.

(అంతారాయం)

ఉ.10.40

MR.CHAIRMAN: I am not allowing anybody.

శ్రీ మహ్మద్ ఆలీ షబ్బీర్ : అధ్యక్షా, కాంగ్రెసు పార్టీ ఎలక్షన్ మేనిఫెస్టోలో క్లియర్‌గా చెప్పడం జరిగింది.

(అంతరాయం )

అధ్యక్షా,, కాంగ్రెసు పార్టీ ఎలక్షన్ కంటే ముందు ఎలక్షన్ మేనిఫెస్టోలో క్లియర్‌గా చెప్పడం జరిగింది. వియ్ డిమాండ్ సెకండ్ ఎస్ఆర్‌సిని ప్రభుత్వం రాగానే పెట్టి, తెలంగాణా విషయంలో సెకండ్ ఎస్ఆర్‌సి కాన్‌స్టిట్యూట్ చేస్తామని చెప్పడం జరిగింది. దాని తర్వాత టిఆర్ఎస్ కాంగ్రెసు పొత్తు కుదిరింది. ఈ పొత్తు కుదిరిన తర్వాత ఈ డాక్యుమెంట్సులో కాంగ్రెస్ పార్టీ తరఫునుంచి డి శ్రీనివాస్ గారు పిసిసి ప్రెసిడెంటుగా, అలాగే టిఆర్ఎస్ పార్టీ తరఫున ఎ. నరేంద్ర గారు ఇద్దరూ మ్యూచ్యువల్ అండర్‌స్టాండింగ్‌తో సెకండ్ ఎస్సార్సి రెకమెండేషన్ ఒక ఇష్యూ అని దీనిలో ఒక ఒప్పందం చేసుకోవడం జరిగింది. ఆ విధంగా టిఆర్ఎస్, కాంగ్రెసు పార్టీ ఈ విధంగా ఒప్పందం కుదుర్చుకున్న తర్వాత వేరీజ్ ది ఇష్యూ? కాంగ్రెసుపార్టీ మోసం చేసిందని ఆరోపణలు పెట్టేది? ఇది వాస్తవం కాదు. దయచేసి మేం చెప్పేది వినండి. (అంతరాయం ) మీకెందుకయ్యా బాధ తెలుగుదేశం వారికి? (అంతరాయం) కాబటి , టిఆర్ఎస్, కాంగ్రెసు పార్టీల ఒప్పందం ఎలక్షన్‌కంటే ముందు క్లియర్‌గా ఉంది. సెకండ్ ఎస్ఆర్‌సితో మేం ఇద్దరం ఒప్పుకున్నాం . దాని ప్రకారం ఎలక్షన్సులో వాళ్ల కండువా, మా కండువా అని చెబుతున్నారు అధ్యక్షా. అవును ఒకరి కండువా ఒకరు వేసుకున్నాం . ఎలక్షన్సులోకి పోయాము. మాసాయంతో వారు, (అంతరాయం) ఈ ఎలక్షన్సులో కాంగ్రెసు పార్టీ ఘన విజయం సాధించింది. ఆ తర్వాత కె. చంద్ర శేఖర రావు గారు , ఆయనే స్వయంగా కాంగ్రెసు పార్టీ అధినాయకులతో రిక్వెస్టు చేసి, ఏమన్నారంటే మళ్లీ సెకండ్ ఎస్ఆర్‌సి వేస్తే చాలా సమయం అయిపోతుంది. కాబట్టి దాని బదులు ఒక కమిటీ కాన్‌స్టిట్యూట్ చేయండి అని మేడం సోనియా గాంధీ గారితో చెప్పడం జరిగింది. ఆ విధంగా వారు చెప్పిన తర్వాత కాంగ్రెసు పార్టీ సోనియా గాంధీ గారు ఒక కమిటీని కాన్‌స్టిట్యూట్ చేయడం జరిగింది. అదీ శ్రీ ప్రణబ్ ముఖర్జీ గారి ఆధ్వర్యంలో . దానితో అందరితో కలసి ఒక కన్సెసివ్ తీసుకు రావాలనే ఉద్దేశ్యంతో కాంగ్రెసు పార్టీ స్టిల్ ట్రై చేస్తున్నది. ఈ ఆలోచన ఎవరిదో కాదు. కె. చంద్ర శేఖర రావు గారే స్వయంగా డిమాండు చేశారు. తక్షణమే తెలంగాణా కావాలంటే ఈ ఎస్ఆర్‌సి వద్దు అని.... (అంతరాయం ) కాంగ్రెసు పార్టీ ఎప్పుడూ తెలంగాణా ఇస్తున్నామని చెప్పలేదు. రెండవ ఎస్ఆర్‌సి వేస్తున్నామని చెప్పింది. టిఆర్ఎస్ కాంగ్రెసు పార్టీల వారి ఒప్పందంలో కూడా సెకండ్ ఎస్ఆర్‌సి అని ఉంది. తర్వాత ఒక కమిటీ కాన్సిస్టిట్యూట్ చేసి చేయాలని అనుకున్నప్పుడు ఈ రోజు ఈ విధంగా కాంగ్రెసు మీద ఆరోపణలు చేసి, సడన్‌గా అది మోసం చేసిందని చెప్పడం వాస్తవం కాదు. మేం గాని, మా పార్టీ గాని, మా సోనియా గాంధీ గారు గాని ఎక్కడా మోసం చేయలేదు. ఫ్రీ పవర్ కావాలని మేము సోనియా గాంధీ గారి వద్దకు పోయినప్పుడు ఆ కమిటీ మెంబరుగా నేను కూడా ఉన్నాను. గౌరవ ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి

గారు అప్పుడు సిఎల్పి లీడరుగా ఉన్నప్పుడు అక్కడికి పోయినప్పుడు సోనియా గాంధీ గారు ' మీరు ఫ్రీ పవర్ ' రైతులకు ఇస్తామంటున్నారు. అది ఇవ్వగలరా? ఇవ్వగలమన్న నమ్మకం ఉంటేనే దానిని మీరు ఎలక్షన్ మేనిఫెస్టోలో పెట్టండి. లేకపోతే లేదు అన్నారు. కాబట్టి మా నాయకురాలు నమ్మకంలేకపోతే, అన్న మాటలను చేయగలమనేసత్తా లేకపోతే చేయరు. ఆ విధమైన అనుకున్న వాటిని ఖచ్చితంగా ఇంప్లిమెంట్ చేయగలిగిన సత్తాకలిగిన నాయకురాలు మా సోనియా గాంధీ. మనం చేయగలిగితేనే చేయండి అని వ్యతిరేకించారు. అలా చేయలేకపోతే కాంగ్రెసుకు చెడ్డ పేరు వస్తుందని కూడా వారు తెలిపారు. మీకు నమ్మకం ఉంటేనే దానిని ఎలక్షన్ మేనిఫెస్టోలో పెట్టమని చెప్పడం జరిగింది. దమ్ముంటేనే చేయండని మాకు చెప్పారు. మేం తెలంగాణా ఇస్తామని చెప్పలేదు. అయినా ఆమె దాని గురించి ఒక కమిటీ వేసి కన్సల్ట్ చేయడం జరిగింది.

విమెన్ గురించి. కాంగ్రెసు పార్టీ విమెన్‌కు రిజర్వేషను ఇవ్వాలని ప్రయత్నిస్తున్నా అక్కడ సాధ్యం కావడం లేదు. కారణం ఎన్నో పార్టీలు ఉన్నాయి. యుపిఎలో అన్ని పార్టీలలో ఒక్కో పార్టీ వారికి ఒక్కో అభిప్రాయం ఉంది. కాబట్టి కన్సెసెస్ రావడం లేదు. దీని ఫలితం కన్సెసెస్ రాలేదు. కాబట్టి మనకు కావాలన్నా, తెలంగాణా విషయంలో మనం నిర్ణయం తీసుకునేందుకు ఆలస్యం అవుతుంది. మీరు దీనిని ఏదో రాజకీయం చేసి, మావల్ల గెలిచారు అంటారా? టి.ఆర్.ఎస్.తో మేం గెలవలేదు. వారికి 56 సీట్లు ఇస్తే, పోటీ చేసి కేవలం 26 సీట్లు గెలిచారు. జనం పంపించారు. ఎలక్షన్సు అయిన తర్వాత పంచాయత్‌లో, మునిసిపల్ ఎలక్షన్సు వచ్చాయి. వారి గతి ఏమైంది అక్కడ? డిపాజిట్టు కూడా రాలేదు. అలాంటి వారు ఈ రోజు మా మీద వచ్చి , మా సత్తాతో గెలిచామని అనడం అన్యాయం. ఆ విధంగా అనడం భావ్యం కాదు. వారు చేసిన ఆరోపణలు వాస్తవం కాదు, కరెక్టు కాదు. కాంగ్రెసు పార్టీ ఏమాట చెప్పిందో ఆ మాటపై కట్టుబడి ఉంది. మేం మా రెండు పార్టీల వారమూ ఈ తెలంగాణాకు సంబంధించి మేం సోనియాగాంధీ గారికి అప్పజెప్పడం జరిగింది. వెయిట్ చేయాలి. ఆమె నుండి ఏమి ఫలితాలు వస్తాయో వాచ్ చేయాలి గాని, అది రాకముందే ఈ విధంగా ఆరోపణలు చేయడం మంచిది కాదు. గౌరవ ముఖ్యమంత్రి గారు ఈ విషయంలో అడ్డం వచ్చారు. ఆయన చేయనీయడం లేదు. అనడం కూడా వాస్తవం కాదని మీ ద్వారా గౌరవ సభ్యులందరికీ తెలియజేయడం జరుగుతోంది.

(అంతరాయం )

అధ్యక్షా, మేము కాంగ్రెసు పార్టీ ఎప్పుడూ మోసం చేయలేదు. మేము ఎప్పుడూ కూడా తెలంగాణా ఇస్తామని చెప్పి, ఇవ్వకపోవడం వాస్తవం కాదు. దాని గురించి మా హైకమాండ్ సోనియా గాంధీ ఏ నిర్ణయం తీసుకుంటారో అప్పటి వరకూ, టిఆర్ఎస్ వారు వారి రాజీనామాలను విత్ డ్రా చేసుకుంటే మంచిదని నేను మీ ద్వారా టిఆర్ఎస్ వారికి నేను అప్పీల్ చేస్తున్నాను అధ్యక్షా.

( అంతరాయం )

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు : అధ్యక్షా, వారి స్పందన తర్వాత మంత్రి గారు ప్రతిస్పందించారు. మాకు అభ్యంతరం లేదండీ. కానీ సార్, యాజ్ ఎ మినిష్టరు అని వారంటున్నారు. వారి తర్వాత వారు రిప్లై ఇచ్చారు. ఆ పార్టీ తరఫున ఎవరో ఇవ్వాలని . యాజ్ ఎ మినిష్టర్ అంటే చాలా మందికి చాలా హక్కులు వస్తాయి. యాజ్ఏ ఫ్లోర్ లీడర్, ఎల్ఓపీ అని వస్తాయి. ఏదైనా మీరు పర్మిషన్ ఇస్తేనే వస్తాయి. గౌరవ మంత్రి గారు షబీర్ అలీ గారు హిస్టరీ చెప్పారు. అది యథాతథంగా ఉంటే మాకు ఏమీ అభ్యంతరం లేదు. సెకండ్ ఎస్సార్సీ మీరూ వారూ ఏదో సంతకాలు

చేసుకున్నారు. There is an agreement between you and them. Thereafter what had happened everybody knew the developments. Much water has been flown.

శ్రీ ధర్మాన ప్రసాద రావు : అధ్యక్షా, నా అభిప్రాయం . ఒక పొలిటికల్ పార్టీ ఒక రెజిగ్నేషన్ ఇచ్చినప్పుడు , మీ యొక్క విశేషాధికారాలతో వారికి ఆపర్చ్యూనిటీ ఇచ్చినప్పుడు, కాంగ్రెసు ప్రభుత్వం మీద, కొంతమంది వ్యక్తుల మీద వారు ఆరోపణలు చేసి వెళ్లడం జరిగింది. ఆ సందర్భంలో దానికి సంబంధించి క్లారిఫై చేయడం జరిగింది. ఇది డిబేట్‌కు ఎలవ్‌చేసే సందర్భం కాదు.

MR.CHAIRMAN:I have made it very clear that it is not a debate. It is only a statement at the end of the resignations.

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు : సార్, ఇక్కడ కొన్ని డిస్కార్డెడ్ ఫ్యాక్ట్సు వస్తున్నాయి. వారు రిజిగ్నేషన్ ఇస్తూ, తొందరలో ఎన్నికలు పెట్టించండి అంటున్నారు. They have gone on record. సార్ డీ లిమిటేషన్ అయిన తర్వాత, వారు ఇప్పుడు రిజిగ్నేషన్ అయిన తర్వాత

ఉ. 10.50

స్టేట్ యాజ్ ఏ యూనిట్‌గా గిరిజనులకి, డిస్ట్రిక్ట్ యాజ్ ఏ యూనిట్‌గా హరిజనులకి డీ–లిమిటేషన్‌లో రిజల్యూషన్ చేస్తూ కానిస్టిట్యూయెన్సీను, డీలిమిటేషన్ జరిగింది. ఇప్పుడు మేము రాజీనామ ఇస్తున్నాం, దమ్ముంటే మీరు రండి, లేకపోతే ఇంకొకళ్లు రండి, లేకపోతే ఇప్పుడు ఎలక్షన్స్ పెట్టమని వాళ్లను కోరారు. ఇజ్ దేర్ ఎనీ ప్రొవిజన్. కాన్స్టిట్యూయెన్సీలో కొన్నిమండలాలు అటు, ఇటు అయ్యాయి. ఒక కాన్స్టిట్యూయెన్సీకి పార్లమెంటుగాని, అసెంబ్లీ కాని ఆయన రాజీనామ ఇచ్చారు. ఇప్పుడు జరగబోయే ఎన్నికలలో మొన్న రాష్ట్రపతిగారు నోటిఫైచేసిన తరువాత, వచ్చిన క్రొత్త చట్టం అమలులోకి వచ్చిన తరువాత, ఈ 513 లోక్‌సభా నియోజక వర్గాలు ఏవైతే వాళ్లు నోటిఫై చేశారో. 3,781 శాసన సభా నియోజక వర్గాలు నోటిఫైచేసిన విధంగానే, ఇక్కడ ముందు ఎన్నికలు జరుగుతాయని చెప్పారు.

ఇవ్వాళ, ఎలక్షన్ కమీషన్ కర్నాటక అదే అంశం మీద చర్చిస్తున్నారు. ఇప్పుడు మీరు రాజీనామా ఇచ్చిన ఓల్డ్ నియోజకవర్గాలు ఇప్పుడు లేవు. క్రొత్త నియోజక వర్గాలు వచ్చాయి. మొన్న ప్రాతినిధ్యం వహించిన మండలాలుగాని, అంతమంది ఓటర్లుగాని ఇప్పుడు లేరు. How can they represent? How can they notify for new by-election? అందుకనే ఎలెక్షన్ కమీషనర్ కానివ్వండి, మీరు గారు వెరిఫైచేపించండి. How will they be elected without somebody does it. నేను మీకు మనవి చేసేదేంటంటే, వారి కోర్కె అదండి.

శ్రీ కొణతాల రామక్రిష్ణ: అధ్యక్షా, వాళ్లేదో సభ్యులు చెప్పారు ఎలక్షన్ పెట్టమని, ఎలక్షన్ పెట్టే పరిధి ఇక్కడ ఈ హౌస్‌లో ఉండేది కాదు. The Election commission has to decide. అందువల్ల డీలిమిటేషన్ అయినాక, ఇప్పుడు ఈ డిబేట్ పెట్టుకోవడం అనవసరం.

శ్రీ జూపూడి ప్రభాకర్ రావుః అధ్యక్షా, సీనియర్ నాయకులైన పువ్వాడ నాగేశ్వరరావుగారు హరిజనులు, గిరిజనులు అని వాడారు.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావుః జూపూడిగారు క్షమించండి, దళితులని అనాలి క్షమించమని కోరుతున్నాను.

MR.CHAIRMAN: I got your point let me examine.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావుః నేను సారీ చెపుతున్నాను, జూపూడి గారికి, దళితులని అనాలి పొరపాటున దొర్లింది, I am corrected sir, ఈ పాయింట్ చెప్పిన తరువాత, whether there is a point or not, మీరు చెప్పాలి సార్. From the chair అసలీ ఈ హౌస్‌కి లీడరే లేరండి. నేను అడిగాను, How they can reject it. You have got power.

MR.CHAIRMAN: I have made it clear.

**నక్షత్ర గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు**
**విశాఖపట్నం జిల్లా పెద్ద దుద్దుగుళ్ళ గ్రామంలో భూ దురాక్రణ**

ప్రశ్న నెం. 161 (1110 )

శ్రీమతి రేవు రత్నకుమారి:

గౌరవనీయులైన రెవెన్యూ, సహాయ, పునరావాస శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ) విశాఖపట్నం జిల్లా, నక్కపల్లి మండలం, పెద్ద దుడ్డుగల్లు గ్రామంలోని సర్వే నెం.1లో గల 334 ఎకరాల భుమి ఆక్రమణకు గురైన విషయం వాస్తవమేనాః
ఆ) అయితే, ఈ విషయంలో తీసుకున్న చర్యలేమిటి?
ఇ) ఆ భూమిని వెనక్కితీసుకొని, దానిని భూమిలేని పేదలకు పంపిణీ చేసే ప్రతిపాదన ఏదైనా వుందా?

గౌరవనీయులైన రెవెన్యూ, సహాయ, పునరావాస శాఖ మంత్రి (శ్రీ ధర్మాన ప్రసాదరావు)

అ) లేదండీ.
ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.
ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీమతి రేవు రత్మకుమారిః అధ్యక్షా, మన రాష్ట్ర ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలను దృష్టిలో పెట్టుకొని అనేక ప్రణాళికలు చేస్తోంది. భూమి లేని వాళ్లకు భూమి, ఇళ్లులేని వాళ్లందరికీ ఇళ్లు

ఇస్తున్నారు. దానిలో భాగంగానే మనము ఈ నక్కపల్లి మండలంలో పెద్దదొడ్డిగల్ గ్రామంలో సర్వే నంబర్-1, ఖాతా నెం.33 సందుగల, 334 ఎకరాల జిరాయితీ భూమి వుంది. దాంట్లో పట్టేదారులు 24 మంది ఉన్నారు. ఇందులో 24 మందికి జిరాయితీ భూమిని పంచి ఇచ్చారు. 24 మందికి 334 ఎకరాలు ఇవ్వడం వల్ల మనిషికి 14 ఎకరాలవరకు వచ్చింది. ఇప్పుడు భూమి లేని వారికి భూమి అన్నప్పుడు, మనిషికి 14 ఎకరాలుగా వారికి ఇవ్వడంవల్ల, చాలామంది వెనుకబడిన తరగతుల వారు, యస్.సి, బి.సి, అందరూ కూడా స్థలాలు లేకుండా ఉన్నారు. దీని విషయమై ఎలమంచిలి ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జెడ్జ్ కోర్టులో వాళ్ల తరఫున న్యాయం వచ్చిందని, వాళ్లే అనుభవిస్తున్నారు. అది జూనియర్ జడ్జ్ కోర్టులో వచ్చినపుడు, దానిని అప్పటి ప్రభుత్వం అప్పీల్ చేయలేదు. కాబట్టి, అక్కడ చాలామంది భూమి లేక ఉన్నారు కాబట్టి, ఈ విషయంలో ప్రభుత్వం కొంచెం సరియైన చొరవ తీసుకొని, సమగ్ర పరిశీలన చేసి దానిని వాళ్లందరికీ సమానంగా ఇచ్చేందుకు ఉపయోగపడతారనే ఉద్దేశంతో, వాళ్లందరికీ న్యాయం చేయాలని కోరుతూ, తమరి ద్వారా మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాద రావు: అధ్యక్షా, ప్రశ్న ఏమిటంటే, నక్కపల్లి మండలం పెద్దదొడ్డిగల్ గ్రామం సర్వే నంబర్-1లో గల 334 ఎకరాల భూమి ఆక్రమణకు గురైన విషయం వాస్తవమేనా? జిరాయితీ భూమి అయితే, అసలు ఆక్రమణ అనే సందర్భం రాదు. అందుచేత ఆక్రమణ అనే సందర్భమే ఇక్కడ లేదు. రెండు ఇక్కడ, ఇది జిరాయితీ భూమి ప్రయివేటు భూమని ఒకసారి నిర్ధారణ అయిన తరువాత, మళ్లీ ఇతరులకు పంచిపెట్టడం అనే అంశం ఈ ప్రశ్నకు సంబంధించి ఇక్కడ ఉత్పన్నం కాదు.

ఇక్కడ బీదలకు సంబంధించి భూమి పంపకం గాని, లేకపోతే ఇళ్ల స్థలాల అవసరాల కోసం ఎక్వార్ చేయడం గాని, అది ప్రభుత్వం క్లియర్‌గా ఒక పాలసీని తీసుకుంది. రాష్ట్రంలో ఉండే బీదలందరికీ ఇళ్లు కట్టించే కార్యక్రమం. ఆ కట్టించే కార్యక్రమం క్రమంలో ఎక్కడైనా స్థలాలు లేకపోతే, భూమిని ఎక్వార్ చేసి, భూమి గల వారికి కాంపెన్‌సేషన్ ఇచ్చేటువంటి విధానం. అందుచేత ఇది తీసుకోనంత మాత్రాన బీదలకు ఇల్లు కట్టే కార్యక్రమం ఆగిపోతుందన్నదాంట్లో సభ్యులెవ్వరూ ఆవేదన చెందవలసిన అవసరం లేదు. ఇక్కడ ఈ జిరాయితీ భూములున్న వాళ్లు కూడా బీదలుగానే కన్పిస్తారు. ఇక్కడ ఉన్న భూములు సర్వే నెం.1 ఖాతా నెం.33, 334 ఎకరాలు, పట్టేదారులేమో 219 మంది ఉన్నారు. సుమారు, ఎకరం, ఎకరంన్నర భూమి కలిగిన అతిసాధారణమైన రైతులు మాత్రమే ఉన్నారు. అయితే, ఇది జిరాయితీ భూమి. ఈ ప్రశ్నలో ఇంతకంటే పెద్ద సమాధానం ఇవ్వడానికి నాకు అవకాశం లేదు.

ఆ గ్రామంలో ఇతరులు ఎవరైనా ఇళ్లులేని వారు ఎవరైనా ఉంటే, ఇప్పటికే ఇందిరమ్మ గ్రామాల గురించి ప్రకటించి ఉంటారు. అది కేటగిరి-3 క్రింద ఎంతమంది ఇళ్ల స్థలాలులేని బీదలున్నారో, అది గుర్తించి సంబంధిత అధికారులకిస్తే అక్కడైనా పరిష్కారం లభిస్తుంది. లేదంటే, ప్రభుత్వానికి సంబంధించి హౌసింగ్ మినిష్టర్‌గారికి గాని, మాకుగాని ఇస్తే కూడా తప్పనిసరిగా వారి అవసరాలను తీర్చే కార్యక్రమం, ప్రభుత్వం చేస్తుంది. ఎవరూ ఆవేదన చెందాల్సిన అవసరం లేదని మనవిచేస్తున్నాను.

శ్రీమతి రేవు రత్నకుమారిః అధ్యక్షా, అది అసలై జిరాయితీ 14 ఎకరాలేనని, ఆ కోర్టు ద్వారా వాళ్లు అసలైన జిరాయితీ పట్టాపొందింది 14 ఎకరాలకే, మిగిలినదంతా కూడా మన బంజరు భూమిలోనుంచి స్వాదీనం చేసుకొని, వాళ్లందరూ అనుభవిస్తున్నారని నా దృష్టికి వచ్చింది. దాని పై సమగ్రమైన పరిశీలన చేపించవలసినదిగా తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాద రావుః అధ్యక్షా, ఇప్పటివరకు అధికారులు చేసిన దర్యాప్తులో గాని, ఇప్పటివరకు ప్రభుత్వ రికార్డ్సుగాని, అది పూర్తిగా జిరాయితీ భూమని చెబుతుంది. ఇంకా అదనపు సమాచారం సభ్యుల దగ్గర వుంటే, ప్రభుత్వానకి సహకరించే దిశగా అది ఇస్తే, తప్పకుండా ప్రభుత్వం దర్యాప్తు జరిపిస్తుంది. మరిన్ని వివరాలు తెలుసుకోవడానికి వారి దగ్గర ఉన్న సమాచారాన్ని ప్రభుత్వానికి పంపించమనండి, అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

మిష్టర్ ఛైర్మన్ః మీ దగ్గర ఇన్‌ఫర్మేషన్ ఉంటే మినిష్టర్ గారికి ఇవ్వండి.

ఉ. 11.00

**తెలంగాణ ప్రాంతంలో ఎత్తిపోతల నీటిపారుదల పథకాలు**

Q. No. 162 (716)

MR.CHAIRMAN:- Question No.162 (716) . The concerned members are not available in the House. The copies of the answers are placed on the table of the House.

Notice given by
Sri R.Satyanarayana and
Sri K.Dilip Kumar.

Will the Minister for Minor Irrigation, Lift Irrigation be pleased to state:

a) The number of Lift Irrigation Schemes existing and under construction in Telangana region.
b) The total quantum of Electricity required for all the Lift Irrigation Schemes in Telangana region, the details thereof; and
c) The action plan formulated to provide electricity for all the side schemes?

Answered by Minister for Irrigation & CAD (Minor Irrigation-II) Dept.(SRI M.VENKATESWARA RAO)

a) Number of existing schemes including taken over Lift Irrigation Schemes is 619 and the number of schemes under construction by APSIDC is 80.
b) The total quantum of Electricity required for one session for 619 existing schemes is 122.32 Million units and for the 80 schemes under construction is 51.95 Million units.
c) A.P. TRANCO has issued power supply release orders to all the 80 units under construction Lift Irrigation Schemes.

Question No.163 (776):-

MR. CHAIRMAN : Question No.163 (776) is postponed at the request of the member.

### ప్రచారంపై ఖర్చు

ప్రశ్న నెం . 164 (1330)

సర్వశ్రీ/ శ్రీమతి పోగాకు యాదగిరి, అనుముల రేవంత్ రెడ్డి, మసాల పద్మజ, సిద్ధ రాఘవరావు, దాడి వీరభద్రరావు

గౌరవనీయులైన సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచాంం తెలియజేస్తారా ?

అ) 2006-2007 సంవత్సరంలో ప్రభుత్వ కార్యక్రమాల ప్రచారం కోసం ఎంత మొత్తాన్ని ర్చు చేశారు

ఆ) పబ్లికేస్లతో సహా ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా ప్రకటనలు, ప్రచారంపై చేసిన వ్యయం వివరాలను తెలియజేస్తారా

ఇ) ప్రచారం కోసం చేపట్టే కార్యంకమాలేమిటి?

ఈ) ప్రచారం, ప్రకటనలను నియంత్రించడానికి కేంద్ర ప్రభుత్వం నియమ నిబంధనలకు రూపొందించిన విషయం రాష్ట్ర ప్రభుత్వానికి తెలుసా

ఉ) అయితే, కేంద్ర ప్రభుత్వం మాదిరిగా నియమ నిబంధనలను రూపొందించే ప్రతిపాదన ఏదైనా ఉందా ఆ వివరాలేమిటి?

సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి (శ్రీ కాసు వెంకట కృష్ణారెడ్డి)

అ) రూ.3.84 కోట్లు

ఆ) ప్రింట్ మీడియా రూ . 1.81 కోట్లు
ఎలక్ట్రానిక్ మీడియా రూ . 1.49 కోట్లు
పబ్లికేషన్లు రూ . 0.54 కోట్లు

ఇ) ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల ప్రచారం కోసం రెండు నెలలపాటు 147 శాసన సభ నియోజక వర్గాలలో ఏకీకృత సంచార ప్రచారాన్ని (ఐఎంపిఎసిటి) అమలు పరచడమవుతున్నది .

ఈ) లేదండీ

ఉ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు .

శ్రీ పోగాకు యాదగిరి:- అధ్యక్షా, ఎంత భారీ ఎత్తున ప్రచారాలు చేస్తున్నారో మరి అంత సింపుల్‌గా సంక్షిప్తంగా మంత్రిగారు సమాధానం ఇచ్చారు. వీరి సమాధానం అంతా చూస్తే మూడు నాలుగు కోట్లకు మించి లేకుండా వీళ్ల యొక్క ప్రచార ఖర్చు కనిపిస్తుంది. కానీ వాస్తవంగా అధ్యక్షా,

ముఖ్యమంత్రి కార్యక్రమాల ప్రత్యక్ష ప్రసారానికి ఎనిమిది కోట్లు, సినిమా థియేటర్లలో డాక్యుమెంటరీ చిత్రాలు తీయడానికి మూడు కోట్లు, వ్యానుల ద్వారా ఊరూరా ప్రచారం చేయడానికి 16.57 కోట్లు, పత్రికల ద్వారా ప్రచారం చేయడానికి పదిహేను కోట్లు, ప్రభుత్వ కార్యాలయాల వద్ద హోర్డింగులు పెట్టడానికి 51.75 లక్షలు, మండల కార్యాలయాలలో బోర్డింగులు పెట్టడానికి 27.5 లక్షలు, బుర్ర కథలు మరియు ఇతర కళా ప్రదర్శనలు చేయడానికి 50 లక్షలు, రైల్వే, బస్ స్టేషన్‌లలో CC టీ.వీ ల ద్వారా ప్రచారం చేయడానికి ఒక కోటి రూపాయలు, దూరదర్శన్ ఆకాశవాణిలో ప్రచారం చేయడానికి 15 లక్షలు, రైతు సంఘాలకు కర పత్రాల పంపిణీ 55 లక్షలు, జలయజ్ఞ ప్రచారానికి 17 కోట్లు, ముఖ్యమంత్రి క్యాంప్ ఆఫీసు దగ్గర స్టూడియో నిర్మాణానికి మూడు కోట్లు, ఈ రకంగా కొన్ని వందల కోట్లు ఖర్చు చేస్తున్నారు అధ్యక్షా . మంత్రిగారేమో చిన్నగా మామూలుగా మూడు నాలుగు కోట్లు అని అన్నారు. ఇది అవాస్తవం. ఇన్ని కోట్ల రూపాయల ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేస్తుంది ఈనాటి కాంగ్రెస్ ప్రభుత్వం. ఇది వాస్తవమా కాదా అధ్యక్షా. లేదా మీరు చెప్పిన మూడు కోట్ల రూపాయలే వాస్తవమా లేక నేను చెప్పినట్లుగా కొన్ని వందల కోట్లు ఖర్చు చేస్తున్నారు అన్నది వాస్తవమా చెప్పండి అధ్యక్షా.

శ్రీ గండ్ర వెంకట రమణా రెడ్డి:- మంత్రిగారికి సమాధానం ఆయన చెప్పినట్లుగా ఉన్నది . ఆయన క్లారిఫికేషన్ అడిగినట్లుగా లేదు అధ్యక్షా .

శ్రీ కాసు వెంకట కృష్ణారెడ్డి:- అధ్యక్షా, 2006-2007 సంవత్సరంలో ఖర్చు పెట్టింది ఎంత అనేది ప్రశ్న. 2006-2007 సంవత్సరానికి సంబంధించి రూ. 3.84 కోట్ల రూపాయలు ప్రశ్నలోనే ఉంది అధ్యక్షా. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, కార్యక్రమాల ప్రచారం కోసం రాష్ట్ర ప్రభుత్వం 2006-2007 లో ఎంత ఖర్చు చేసింది అన్నారు. 2006-2007 లో సంక్షేమ పథకాలు గానీ, ప్రభుత్వ కార్యక్రమాల ప్రచార నిమిత్తం రూ. 3.84 కోట్లు ఖర్చు చేశాము అని చెప్పి రికార్డెడ్‌గా ఉంది, అదే చెప్పాము అధ్యక్షా. ఆ రూ. 3.84 కోట్లు కూడా దేనికి దేనికి ఖర్చు పెట్టామంటే ప్రింట్ మీడియాకు రూ. 1.81 కోట్లు అధ్యక్షా. ఎలక్ట్రానిక్ మీడియాకు 1.49 కోట్లు అన్నాను. పబ్లికేషన్సుకు వచ్చి రూ. 0.54 కోట్లు అని చెప్పాను అధ్యక్షా. గత సంవత్సరంలో ఉన్నటువంటి బడ్జెట్ వివరాలను వారు అడిగారు. వాటిని మీ ముందు చెప్పడం జరిగింది అధ్యక్షా.

ఇప్పుడు కొత్తగా ఇంకేమైనా ప్రచారం ప్రారంభిస్తున్నారా అన్నప్పుడు దానికి కూడా చెప్పాను అధ్యక్షా. ఇవ్వాళ IMPACT అనే ఒక ప్రోగ్రాంను మేము ఈ రాష్ట్రంలో కొత్తగా ప్రారంభిస్తున్నాం. ఇది ఇప్పటికే ఒక మాసం రోజుల నుంచి ప్రారంభం అయింది. ఈ Impact అనే దానిని 147 నియోజక వర్గాలలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు కానీ ప్రభుత్వం చేపట్టిన అన్ని అభివృద్ది కార్యక్రమాలను కూడా ప్రజల వద్దకు నేరుగా వాళ్లకు ఈ యొక్క పథకాలను చేర్చడంలొ కానీ ఆయొక్క పథకాల వివరాలను వారికి తెలిపి అందులో వాళ్లు కూడా లబ్ది దారులుగా లబ్ది పొందేదానికి ఈ యొక్క ప్రచార కార్యక్రమం ఉపయోగపడాలనే ఉద్దేశ్యంతో Impact ప్రచారాన్ని ప్రారంభించాము అధ్యక్షా. బహుశా అది ఫిబ్రవరి మాసం నుంచే ప్రారంభం అయింది. దానికి రూ. 6.32 కోట్లు ఈ రెండు మాసాలకు ఖర్చు అవుతుంది అని చెప్పి మేము ప్రభుత్వానికి ప్రతిపాదనలో కూడా మంజూరు కొరకు పంపామని కూడా తమరి ద్వారా తెలుపడం జరిగింది. కాబట్టి ఇక్కడ దాచి పెట్టింది కానీ, దాపరికం చేసింది కానీ,

చెప్పకుండా పోయింది మాత్రం ఏమీ లేదు. వాళ్లు కావాలి ఇంకా చెప్పాలి అని అంటే మాత్రం చాలా చెప్పాల్సి ఉంది అధ్యక్షా. గతంలో మూడు సంవత్సరాలలో అయినటువంటి ఖర్చు, ఇప్పుడు జరిగిన మూడు సంవత్సరాల ఖర్చు, జన్మభూమిలో అయిన ఖర్చులు ఇవన్నీ చెప్పమంటే అధ్యక్షా, నా దగ్గర చాలా ఇన్‌ఫర్‌మేషన్ ఉంది ఇవన్నీ మీరు అనుమతిస్తే నాకు చెప్పడానికి ఎలాంటి అభ్యంతరం లేదు అధ్యక్షా.

శ్రీ ఎ.రేవంత్ రెడ్డి:- అధ్యక్షా, మంత్రిగారు చెబుతున్నారు 147 శాసన సభ నియోజక వర్గాలలో ఏకీకృత సమాచారం impact ను అమలు చేస్తున్నామని . మొన్న క్యాబినెట్ మీటింగులో మిగతా 147 వర్గాలకు కూడా దీన్ని అమలు చేస్తున్నట్లుగా ఒక తీర్మానం చేసినట్లుగా మేము పత్రికలలో చూశాం అధ్యక్షా . మంత్రిగారు అదొకటి చెప్పవలసిన అవసరం ఉన్నది .

రెండవది టెండర్ పిలిచినప్పుడు అధ్యక్షా, మూడు సంవత్సరాల ఎక్స్‌పీరియన్సు ఉండాలి plus వాళ్లు last three years లో six crores turn over atleast every year two crores మొత్తం ఒకసేళ consolidated గా అన్న కూడా six crores turn over ఉన్నవాళ్లకే eligibility అని చెప్పి టెండరు కండీషన్సు పెట్టారు అధ్యక్షా . కానీ వీళ్లు టెండరు ఇచ్చింది సోషల్ మీడియా ఇండియా లిమిటెడ్ అనే దానికి టెండరు ఇచ్చారు . అసలు వాళ్లు ప్రారంభించిందే 9.8.2008 అధ్యక్షా . అంటే నాలుగు, అయిదు నెలల ఎక్స్‌పీరియన్సు కూడా లేని కంపెనీ కొత్తగా రిజిస్ట్రేషను అయిన కంపెనీకే six crores turn over ఎక్కడి నుంచి వచ్చింది తర్వాత ఈ మూడు సంవత్సరాల కండీషను ఏదైతే ఉందో వీళ్లకు ఎందుకు relaxation ఇచ్చారో అది కూడా చెప్పడం లేదు అధ్యక్షా . మంత్రిగారు ఈ రెండింటిని పరిశీలించి చెప్పాలని కోరుతున్నాను అధ్యక్షా .

శ్రీ కాసు వెంకట కృష్ణారెడ్డి:-అధ్యక్షా, ఈ ప్రచారం విషయంలో ప్రభుత్వ కార్యక్రమాలు చెప్పడంలో ఇప్పటికీ మూడు సంవత్సరాల పది మాసములు అధ్యక్షా . మా పక్షమే కాదు అధ్యక్షా, అన్ని పక్షాల వాళ్లు, ప్రజలు కూడా అడుగుతున్నారు అధ్యక్షా ఇన్ని లక్షల, కోట్ల రూపాయల ప్రజా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి మీరు అమలు చేస్తున్నారు. మీరు చేసే కార్యక్రమాలకు తగినంత ప్రచారం మీ ప్రభుత్వం చేసుకోవడం లేదే మీ కార్యక్రమాలన్నీ ప్రజల వద్దకు తీసు వెళ్లే కార్యక్రమాన్ని మీరు ఇంకా పెద్ద ఎత్తున ప్రచారం చేయాల్సి ఉందని చెప్పి అన్ని ప్రాంతాల నుంచి కానీ అన్ని వర్గాల నుంచి కూడా సూచనలు కూడా వస్తున్నాయి . అట్లా అని చెప్పి మేము ఉన్నది లేనిదిగా, లేనిది ఉన్నదిగా ప్రచారం చేసుకోవడానికి ఈ ప్రభుత్వం సిద్ధంగా లేదు అధ్యక్షా . అందుకనే అధ్యక్షా, ఇవ్వాళ మేము చేసినటువంటి ప్రయత్నంలో అధ్యక్షా 2001-2004 వరకు అయిన ఖర్చు అధ్యక్షా కేవలం ఆరోజు రెండు పథకాలే నాలుగు సంవత్సరాలలో (1) జన్మభూమి (2) పనికి ఆహారం పథకం . ఈ రెండు కార్యక్రమాలకు నాలుగు సంవత్సరాలలో వాళ్లు ఖర్చు పెట్టింది 44.15 కోట్లు అధ్యక్షా .

(అంతరాయం)

అధ్యక్షా, 2006-2007 లో అడిగిన ప్రశ్నకు నేను సమాధానం చెబితే , 2007-2008 లో చేసే కార్యక్రమం, 2008-2009 లో చేయబోయే కార్యక్రమం గురించి వారు అడిగారు . రెండు సంవత్సరాల తర్వాతవి వారు అడిగినప్పుడు మూడు సంవత్సరాలకు ముందు జరిగింది కూడా చెప్పకపోతే దీని యొక్క విషయం వాళ్లకు అర్థం కాదు .

శ్రీ ఎ.రేవంత్ రెడ్డి:- 294 అసెంబ్లీలకు తీసుకున్నారా లేదా? దానికి పెట్టిన ఖర్చు ఎంత? దాంట్లో ఎక్స్‌పీరియన్సు లేని వాళ్లకు ఇచ్చింది వాస్తవమా కాదా అని అడిగాను అధ్యక్షా . దానికి సమాధానం చెప్పమనండి అధ్యక్షా .

ఉ. 11.10.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి: సార్, గౌరవ సభ్యులు, వారు సభకు క్రొత్తగా రావడం జరిగింది. వారికి ఉన్నటువంటి అనుమానాన్ని అడిగారు. దానిని కూడా నివృత్తి చేస్తాను. కాని, ఈ పూర్తి సమాచారం రానిదే సభకు ఈ విషయం అంత కూడా అర్థం కాదు. 2001-2004 సంవత్సరాలలో ఈ రెండం పథకాల పైన అనాటి ప్రభుత్వం రూ. 44.15 కోట్లు ఖర్చు పెట్టారు. అంతకన్న వేరే కార్యక్రమాలు, పెద్ద పథకాలు కూడా లేవు. కానీ, ఇవాళ ఈ ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక, ఈ మూడు సంవత్సరాల పది మాసాల్లో అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రారంభించింది. గౌరవ ముఖ్య మంత్రి రాజశేఖరరెడ్డి గారి నాయకత్వంలో ఈ రాష్ట్రంలో, జలయజ్ఞం దగ్గర నుంచి, ఇందిరమ్మ దగ్గర నుంచి, పావల వడ్డీ దగ్గర నుంచి, రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం నుంచి, రాజీవ్ గృహ కల్ప, స్వగృహ, పశుక్రాంతి, ఉపాధి హామీ లాంటివి ఎన్నో పథకాలను ప్రారంభించాము. ఇన్ని పథకాలను ప్రారంభించి మేము చేసినటువంటి ప్రచారం మూడు సంవత్సరాలలో కేవలం రూ.29.69 కోట్లు. ఇన్ని పథకాలు చేసి కూడా, దీనివల్ల ఈ రూ. 29.69 కోట్ల ఖర్చు కూడా ఎందుకు వచ్చిందంటే, 2004వ సంవత్సరంలో వున్నటువంటి రేట్లు గాని, ఇప్పుడు వున్నటువంటి రేట్లు గాని చూస్తే 89 శాతం పెరిగాయి. వారికి ఇచ్చేటటువంటి అడ్వర్‌టైజ్‌మెంట్ చార్జ్‌స్‌లో ఇవాళ చూస్తే, 89 శాతం రేట్లు పెరిగాయి. మరి ఇంత శాతం రేట్లు పెరిగిన తరువాత ఈ రూ. 29 కోట్ల రూపాయలు వచ్చింది. ఈ 89 శాతం రేట్లు గాని పెరుగకపోతే మూడు సంవత్సరాల కాలంలో కాంగ్రేసు ప్రభుత్వంలో ప్రచారానికి ఖర్చు పెట్టినటువంటిది కేవలం పదహేను కోట్ల రూపాయలు మాత్రమే అవుతుంది. నామమాత్రం కూడా ప్రచారానికి ఖర్చు పెట్టుకోవడానికి అవకాశం లేని, కనీసం ప్రయత్నం కూడా చేయని ప్రభుత్వం మాదైతే, మేమేదో పెద్దగా ప్రచారం చేశాం, దుర్వినియోగం చేశాం అనేటటువంటి మాటలను మామీద రుద్దడానికి కొందరు సభ్యులు ప్రయత్నం చేయడం దురదృష్టం . ఇవాళ వారు చెబుతున్నారు. ఈ impact programme గురించి అడిగారు. ఇంప్యాక్ట్ ప్రొగ్రాం గురించి క్యాబినేట్‌లో తీర్మానం చేయాల్సిన అవసరం లేదు. కొంచెం సభ్యులు క్రొత్త కాబట్టి వారికి ఏది ఎక్కడ నిర్ణయం చేయాలో తెలియదు.

శ్రీ ఎ. రేవంత్ రెడ్డి: అధ్యక్షా, ప్రతిసారి గౌరవ మంత్రి గారు క్రొత్త సభ్యుడు అని పదే, పదే ప్రస్తావిస్తున్నారు. అట్లా ప్రస్తావించనక్కరలేదు.ఇక్కడ చాలా మంది క్రొత్త వాళ్లు వున్నారు.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి: అనుభవం లేనప్పుడు, అనుభవం లేదు. క్రొత్త సభ్యులు విషయ పరిజ్ఞానం తక్కువ అని చెప్పాను. దాంట్లో తప్పు లేదు కదా?

(అంతారాయం)

దాంట్లో తప్పు లేదు.

శ్రీ ఎ. రేవంత్ రెడ్డి: సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రిగా మీరు కూడా క్రొత్తనే కదా.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి: అధ్యక్షా, నేను క్రొత్తగా ఈ సమాచార శాఖకు మంత్రినై వుంటానేమో గాని, 1983వ సంవత్సరం నుంచి శాసన సభ వ్యవహారాలు తెలిసినటువంటి వ్యక్తిని. 1983వ సంవత్సరం నుంచి నన్ను ప్రజలు గెలిపిస్తూనే వున్నారు. నేను శాసనసభకు వస్తూనే వున్నాను. మధ్యలో మంత్రిగా పనిచేశాను. దానికేమి అభ్యంతరం లేదు. మొట్టమొదట మా యాదగిరి గారు చెప్పినట్లు 1983వ సంవత్సరంలో తెలుగు దేశం పార్టీ నుండే శాసన సభ్యుడిగా ఎన్నికైనాను. అప్పుడు మంత్రిగా పనిచేశాను. తరువాత కాంగ్రేసులో రెండు దఫాలుగా కూడా శాసన సభ్యునిగా ఎన్నికైనాను. మళ్లీ మంత్రిగా అయ్యాను. కాబట్టి ఇంత అనుభవం బహుశ చాలా మందికి అక్కడ లేదు. కాబట్టి పాపం వాళ్లకు ఓర్చుకోలేనటువంటి బాధ వుంటే నేను చేయగల్గేది ఏమి లేదు.

(అంతరాయం)

కాబట్టి ఇవాళ ఈ వాహనాల గురించి 147 వాహనాలు, ఈ 2007-08 వ సంవత్సరానికి 147 నియోజకవర్గాల్లో ప్రచారం నిమిత్తం, గత ఫిబ్రవరి మాసం నుంచి వాహనాలలో ప్రచారం చేయడం జరుగుతుంది. 2008-09కి కూడా మళ్లీ ఈ ప్రచారాన్ని (programme) ను extend చేయాలనేటటువంటి ఆలోచన ప్రభుత్వానికి వున్నటువంటి మాట వాస్తవమే. దానికి, ఆ కార్యక్రమాన్ని చేయడానికి ప్రభుత్వం ఇప్పటి నుండే చర్యలు చేపడతుంది. అయితే ఈ టెండర్ విధానంలో ఏమైనా తప్పులు జరిగాయా, ఇవన్ని గూడా ప్రశ్నించడం జరిగింది. ఈ టెండర్ విదానంలో నూటికి నూరు పాళ్లు ప్రభుత్వ విధానం మేరకు ఖచ్చితంగా ఇవి చేయడం జరిగింది. దీని మీద కొన్ని అభ్యంతరాలు వచ్చినాయి. వచ్చిన వాటిని కూడా మా టెక్నికల్ కమిటీ పూర్తిగా అద్యయనం చేసి, ఈ యొక్క అభ్యంతరాలు అన్ని కూడా సరైనవి కావు. ప్రభుత్వ విధానం మేరకే ఇవి చేయడం జరిగిందని ఆదేశాలివ్వడం జరిగింది. తరువాత ఇప్పుడు వీళ్లు ఎవరి తరుపున అయితే ఇవాళ వకాలత పుచ్చుకొని మాట్లాడడానికి ప్రయత్నం చేస్తున్నారో, వాళ్లు రాష్ట్రం హై కోర్టులో ప్రభుత్వం మీద పిటీషన్లు వేశారు. స్టే కావాలని కోరారు. కోరితే హై కోర్టు స్టే ఇవ్వడానికి నిరాకరించింది. నిరాకరించిన తరువాత మళ్లీ రెండవ పిటీషన్ వేశారు. రెండవ పిటీషన్ ఇంకొక కంపెనీ ద్వారా వేసినా, హై కోర్టు స్టే ఇచ్చేందుకు నిరాకరించి, ఇదంతా తప్పు మీకు స్టే అడగడానికి అర్హత లేదని చెప్పాక, వాళ్లకై వాళ్లుగానే కోర్టులో విత్‌డ్రా చేసుకున్నారు వాళ్లు వేసిన పిటిషన్‌ను.ఇంక తప్పు ఎక్కడ వుంది. న్యాయ స్థానాలే కేసు కొట్టివేస్తే, న్యాయ స్థానంలో పెట్టిన పిటీషన్లను మేము పొరపాటుగా వేశామని ఇప్పుడు విత్‌డ్రా చేసుకుంటే, దాని గురించి సభ్యులు మాట్లాడడం సరైనది కాదు.

(అంతరాయం)

సార్, వారిని మాట్లాడించండి. నాకేమి అభ్యంతరం లేదు. మీరు ఇంకా ఆయనతో ప్రశ్నలు వేయిద్దామంటే వేయించండి. అన్నింటికి ఒకే సారి సమాధానం చెప్పమంటే చెప్పగలిగే శక్తి నాకుంది. నేను మాట్లాడేటప్పుడు ప్రశ్న అడిగి సమాధానం వినకుండా, మళ్లీ ప్రశ్నలు మధ్యలో మాట్లాడుతుంటే, ఇది సరైన విధానం కాదు. కాబట్టి నేను తమరికి మనవి చేసేదేమంటే రాష్ట్ర ప్రభుత్వం అన్ని సక్రమమైన విధానంలోనే మా ప్రభుత్వ నిబంధనల మేరకు ఈయొక్క టెండర్ విధానాన్ని ఖరారు చేయడం

జరిగింది. దీనిలో పొరపాటు లేదు. పొరపాటు లేదు కాబట్టే న్యాయస్థానంలో కూడా వాళ్లకు చుక్కెదురై పిటీషన్లు వున్నా కూడా ఇంకా ఇబ్బంది జరుగుతుందని చెప్పి పిటిషన్లనన్నింటిని విత్‌డ్రా చేసుకున్న కంపెనీలు అవి. వాళ్ల తరఫున ఇవాళ వకాలత్ తీసుకుని సభ్యులు మాట్లాడడమనేది చాలా శోచనీయం .

(అంతరాయం)

మిస్టర్ డిప్యూటి ఛైర్మన్: రేవంత్ రెడ్డి, You discuss through the Minister. Next Question, Mr. Thippe Swamy.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి: వాళ్ల దగ్గర ఆధారాలుంటే హై కోర్టులో సబ్‌మిట్ చేయమనండి. వచ్చిన ఇబ్బంది ఏమంటే కోర్టులో పిటిషన్లు విత్‌డ్రా చేసుకున్న వారి తరఫున మాట్లాడడం ఎందుకు. ఎవిడెన్సు కోర్టులో పెట్టమనండి. అక్కడ నిర్ధారణ అవుతుంది.

(అంతరాయం)

**ENGLISH MEDIUM IN RURAL SCHOOLS**

Q. No. 165 (1119)

Sri G. Thippe Swamy

Will the Minister for School Education be pleased to state:

(a) whether there is any proposal to introduce English medium in rural areas schools also; and
(b) if so, whether any steps are being taken in the matter?

MINISTER FOR SCHOOL EDUCATION (SRI C. DAMODAR RAJA NARSIMHA)

Sir,
(a), Yes.
(b), It is proposed to open English Medium sections in the State in one Government/Zilla parishad/Municipal High School in each Assembly Constituency on experimental basis.

శ్రీ జి. తిప్పే స్వామి: అధ్యక్షా, మన తెలుగు బాష యొక్క ఔ న్నత్యాలు కాపాడుతూనే, ఇంగ్లీషుకు కూడా ప్రాధాన్యం ఇవ్వాలి. గ్లోబలైజేషన్, లిబరలైజేషన్ అయిన తరువాత ఇంగ్లీషు యొక్క ప్రాధాన్యత కూడా చాలా పెరిగిపోయింది. ఇంజనీరింగ్ చదివినటువంటి అబ్బాయి, ఈరోజు ఇంటర్వ్యూకు పోతే సరిగ్గా స్పోకన్ ఇంగ్లీషు రాకుండా, తొంభై శాతం మార్కులు వచ్చినా కూడా ఇంటర్వ్యూలో ఫెయిల్ అయినటువంటి సందర్భాలు ఎక్కువగా వున్నాయి. ఇటువంటి సందర్భములో మీ ద్వారా మంత్రి గారిని పదవ క్లాసులో కనీసం ఏదన్న స్పోకన్ ఇంగ్లీషును ఒక సబ్జక్టుగా గాని, ఒక తరగతి గాని ఏర్పాటు చేసే విధంగా మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ సి. దామోదరరాజనర్సింహ: అధ్యక్షా, ఈ స్పోకన్ ఇంగ్లీషుకు, పదవ తరగతిలో ట్రైనింగ్ ఇవ్వాలని చెప్పి సభ్యులు, తిప్పే స్వామి గారు కోరారు. అట్లాంటి ఆలోచన ఏది లేదు. కానీ, ఈ గ్లోబలైజేషన్ వేగవంతంగా మారుతున్న ఈ తరుణంలో ఈ డిమాండ్స్‌కు అనుగుణంగా ప్రతి

నియోజకవర్గంలో ఒక ప్యారలెల్ సెక్షన్ ఆరవ తరగతి నుంచి ఇంగ్లీషు మాధ్యమంలో మొదలు పెట్టాలి. తెలుగు కొనసాగిస్తూనే, ఇంగ్లీషును కూడా కొనసాగించాలనే ఉద్దేశంతోటే వచ్చే సంవత్సరం ఇది మొదలు పెట్టబోతున్నాం . దానికి సంబంధించిన ట్రైనింగ్ కూడా టీచర్లకు ఇవ్వాలని ప్రభుత్వం ఆలోచన చేస్తోంది.

ఉ. 11.20

శ్రీ జి. తిప్పేస్వామి : చాలా సీరియస్ ఇష్యూ. ఎంఎ, ఎంఎస్‌సి వాళ్లు 90 శాతం మార్క్సు వచ్చినప్పటికీ ఇంటర్వ్యూలో ఫెయిల్ అవుతున్నారు.

శ్రీ చుక్కా రామయ్య : అధ్యక్షా, కోట్ల మంది విద్యార్థుల సమస్య ఇది. దీని పైన ప్రభుత్వం ఏదైనా ఎక్స్‌పర్టు కమిటీని నియమించిందా? నియమిస్తే వారిచ్చిన రికమెండేషన్సును మాకు ఇస్తారా?

శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డి : అధ్యక్షా, రాష్ట్ర ప్రభుత్వం భాషావిధానం మీద ఏం పోలసీ తీసు కుంది? మాతృభాషను దూరం చేసి, ఇంగ్లీషుకు ప్రాధాన్యత నివ్వడం, ప్రాథమిక స్థాయిలో 1 నుంచి 5 వ తరగతి వరకూ మాతృభాషలోనే ఖచ్చితంగా బోధన జరుగుతుందని వారి విధానపత్రంలో చెప్పారు. ఇప్పుడు ఇంగ్లీషును ప్రవేశపెడతామని అంటున్నారు. అది మాధ్యమమా? లేక పేర్లల్‌గానా?

శ్రీ సి. దామోదర రాజనరసింహ : అధ్యక్షా, పెద్దలు రామయ్య గారు కమిటీ వేశారా, నివే దికలు ఏమయ్యాయి అని అడిగేరు. సుబ్బారెడ్డి గారు మాతృభాషా బోధన 1 నుంచి 5 వరకూ ఇంగ్లీషు విషయం ఏమిటని అడిగేరు. గత సంవత్సరం ప్రాంతాల వారీగా ఒక వర్క్‌షాపు ఏర్పాటు చేసి, ఆ వర్కుషాపులో రిటైర్డు టీచర్సును గాని, హెడ్మాస్టర్సును గాని, ఎడ్యుకేషనిస్టులను గాని, విద్యావేత్త లను గాని పిలిచి వర్కుషాపులో వారి అభిప్రాయాలను సేకరించేక 6వ తరగతి నుంచి ప్రయోగాత్మ కంగా ప్రతి నియోజకవర్గంలో ఇంగ్లీషు మాధ్యమంలో పేర్లల్‌గా బోధనా కార్యక్రమం మొదలు పెట్టాలని, వచ్చే సంవత్సరం మొదలు పెట్టబోతున్నాం.

Q.No.s 166, 167, 168, 169 and 170 :

MR.CHAIRMAN : The remaining questions are postponed.

## సభా సమక్షంలో ఉంచిన పత్రములు

1. copy of the amendment to Rule 16 of the Andhra Pradesh Value Added Tax Act, 2005 issued in G.O.Ms.no.1541, Revenue (CT.II) Department Dt. 18-12-2007 as required under sub section (5) of section 78 of the said act.

2. A copy of the 32nd Annual Report and Accounts for the year 2006-07 partaining to A.P. Forest Development Corporation Limited in Compliance with Section 619/A of the companies Act.

MR. CHAIRMAN : Now tea break for 10 minutes.

(At 11.25 a.m. the House was adjourned for tea for 10 minutes.)

ఉ. 11.30

(సభ తిరిగి ఉ. 11.39ని. లకు సమావేశమైంది.)

( మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

**విద్యా విధాన వివరణ పత్రంపై చర్చ**

మిస్టర్ డెపుటి ఛైర్మన్ : ఎడ్యుకేషన్ పాలసీపై చర్చ.

శ్రీ బి. మోహనరెడ్డి : అధ్యక్షా, నాకు మాట్లాడడానికి అవకాశం ఇస్తానన్నారు.

ఉ. 11.40

శ్రీ ఆనం రామ నారాయణ రెడ్డి : సార్, ఒక సబ్మిషన్ అండీ. మొన్న ఛైర్మన్ గారి ఛాంబర్‌లో ఎడ్యుకేషన్ విధానం మీద చర్చ చేయాలనప్పుడు రెండో సబ్జెక్టును కూడా మనం పెట్టుకున్నాము. మెయిన్ ఎడ్యుకేషన్ సబ్జెక్టు గురించి ఎక్కువగా ఈ రోజు సభ్యులందరూ మాట్లాడతారనుకున్నాము. కాని ఈ రోజు 1.30 కి హౌస్ క్లోజ్ కావాలి కాబట్టి, సభ్యులకు ఎంతెంత టైం ఇస్తారన్నది మీరు కేటాయించి దాని ప్రకారం అందరికీ అవకాశం ఇస్తే , తర్వాత సంబంధిత మంత్రివర్యులు కూడా సమాధానం చెప్పడానికి బాగుంటుంది. కాబట్టి మీరు సమయాన్ని కేటాయించి, దాని ప్రకారం నడిస్తే బాగుంటుంది.

శ్రీ బి. మోహన రెడ్డి : అధ్యక్షా, విద్య అన్నటువంటిది చాలా ప్రాముఖ్యత కలిగినది. అభివృద్ధికి అది మూలమని కూడా అందరం భావిస్తున్నాము. రాష్ట్ర ప్రభుత్వం విద్యా పాలసీ మీద ఒక డాక్యుమెంటు విడుదల చేసింది. రాజశేఖర రెడ్డి గారి ప్రభుత్వం ఎన్నడూ లేని విధంగా విధ్య మీద రూ. 8,655 కోట్ల ను కేటాయించడం చాలా సంతోషకరమైన విషయం . అయినప్పటికీ ఇది ఇంకా పెంచితే బాగుంటుందనే అభిప్రాయం నాది.

(అంతరాయం )

మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్ : రామిరెడ్డి గారూ ఛైర్మన్ గారు ఇచ్చిన దాని ప్రకారం మాట్లాడుతున్నారు. వారు ఇప్పుడు ఇక్కడ లేరు కదా? వచ్చిన తర్వాత మీరు మాట్లాడుదురు గాని.

శ్రీ బి. మోహన రెడ్డి : అధ్యక్షా, మెజారిటీ అంటే కాంగ్రెసు పార్టీ వారే మాట్లాడాలి. అధ్యక్షా, రాజశేఖర రెడ్డి గారి ప్రభుత్వం విద్యకు రూ. 8,650 కోట్లు ఇవ్వడం పట్ల హర్షం ప్రకటిస్తున్నాను. అధ్యక్షా, ముఖ్యంగా విద్య వల్ల అభివృద్ధి జరుగుతుంది అన్నది మా నమ్మకం . అయితే ఇక్కడ ముఖ్యంగా ప్రయివేటు రంగానికి ఎనలేని ఇంపార్టెన్సు ఇస్తున్నారు. ప్రైమరీ స్కూల్సు, అప్పర్ ప్రైమరీ స్కూల్సు, జూనియర్ కాలేజీలు, డిగ్రీ కాలేజీలు బలహీనమైపోయి, కార్పొరేట్ కాలేజీలన్నీ స్టూడెంట్సుతో కళకళలాడి, అనేక రకాలుగా విద్యా విధానంలో మార్పు వస్తున్నది. ముఖ్యంగా ఈ రాష్ట్ర ప్రభుత్వం విద్యా విధానంలో అప్రెహెన్సివ్ విధానం ప్రవేశపెట్టడం జరిగింది. దాని వల్ల 4 లక్షల మంది

ఉపాధ్యాయులలో అశాంతి రేకెత్తిందనే విషయం తమకు తెలియజేస్తున్నాను. ఈ అప్రెహెన్సివ్ విధానం వల్ల మొత్తం విద్యా రంగం అంతా అస్తవ్యస్థం అవుతున్నది.

1994 నుంచి 2 లక్షల మంది ఉపాధ్యాయులు నియామకం చేయబడ్డారు. పాత పెన్షన్ విధానం రాకపోవడం మూలంగా,కంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం రావడం మూలంగా నోషనల్ ఇంక్రిమెంట్సు వర్తింపచేయడం , కొందరికి వర్తింపజేయక పోవడం మూలంగా, అశాంతికి గురి కావడంతో విద్యా రంగంలో అనేక చెడు మార్పులకు లోను కావడం జరుగుతుందనే విషయం నేను తమకు మనవి చేస్తున్నాను. నిజంగా విద్యా విధానంలో మీరిచ్చిన డాక్యుమెంటును నేను చూశాను. 14 సంవత్సరాల వయసు లోపు విద్యార్థులలో నిర్బంధ విద్యా విధానం ఎక్కడా చోటు చేసుకోకపోవడం విచారకరమైన విషయం .

అసలు ఈ 14 సంవత్సరాల వయసులోపు పిల్లలు ఎందరు బడిలోకి వస్తున్నారు? ఎందరు బడికి రాకుండా బయట వున్నారు అనే విషయం ఇక్కడ పేర్కొనడం జరగలేదు. రాష్ట్ర ప్రభుత్వం వద్ద వివరాలు లేకనా? లేక ఎందుకు ఆ వివరాలు ఇక్కడ జతపరచ లేకపోయారు? ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వానికి ఒక అవగాహన ఉండాలి. మరి ఆ విధంగా 14 సంవత్సరాల లోపు పిల్లలు బడికి రాకుండా ఎందరు ఉన్నారో గమనించి వారందరినీ ఖచ్చితంగా బడికి తీసుకు రావడానికి ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవలసిన బాధ్యత కలిగి ఉంది. ఆ విషయాలు ఇక్కడ తెలియజేయ వలసిన అవసరం ఉంది.

వాస్తవంగా పాఠశాలలలో ఉపాధ్యాయుల కొరత, అటెండర్సు కొరత, బెల్ కొట్టేవారి కొరత, ఊడ్చే వారి కొరత ఉంది. ల్యాబ్సు, గదుల కొరత ఉంది. నాన్‌టీచింగ్ స్టాఫ్ కొరత ఉంది. ఒకేషనల్ టీచర్సు కొరత ఉంది. వారిని రెగ్యులర్ చేయకపోవడం వల్ల అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యలు పరిష్కారం కాకపోవడం మూలంగా ఈ రోజు ఉపాధ్యాయులు ఆందోళన చేస్తున్నారు. నిరాహారదీక్షలు చేస్తున్నారు. ఇవన్నీ విద్యా రంగాన్ని అతలాకుతలం చేస్తున్నాయి అధ్యక్షా.

వాస్తవంగా మనం ప్రభుత్వ స్కూల్సును బలోపేతం చేసుకున్న తర్వాత , ఎక్కడైనా ఆ ప్రాంతంలో గవర్నమెంటు స్కూల్సు లేకపోతే అలాంటి ప్రాంతంలో కార్పొరేట్ స్కూల్సుకు అనుమతి ఇస్తే బాగుంటుంది కాని, ఎక్కడైతే గవర్నమెంటు స్కూలు ఉందో, దాని ఎదురుగానే ప్రైయివేటు స్కూలుకు పర్మిషను ఇవ్వడం, ఆ స్కూలులో అన్ని విధాలా సౌకర్యాలుండటం, గవర్నమెంటు స్కూల్సులో సౌకర్యాలు లేకపోవడం, ఒక వేళ ఉన్నా కూడా అరకొర సౌకర్యాలుండటం మూలంగా తల్లిదండ్రులు ప్రైయివేటు స్కూల్సుకు తమ పిల్లలను పంపడానికి మొగ్గు చూపుతున్నారనే విషయాన్ని కూడా తమ దృష్టికి తీసుకు వస్తున్నాను. మరి ప్రభుత్వ విద్యా పాలసీలో ఏమైనా మార్పు వస్తుందా? ప్రభుత్వ పాఠశాలలకు ముందే ప్రైయివేటు పాఠశాలలకు గుర్తింపు ఇచ్చి అక్కడ పర్మిషన్ ఇవ్వడం ఎంతవరకూ సమంజసమో ఆలోచన చేయవలసిన అవసరం ఉందని తమ దృష్టికి తీసుకు వస్తున్నాను.

ఇక్కడ రాధాకృష్ణ కమిషన్ వేశారు, తర్వాత కొఠారి కమిషన్ వేశారు. రామ్మూర్తి కమిషన్ వేశారు. అనేక మేధావి వర్గాలతో కమిషన్ వేశారు. ఆ కమీషన్లు ఎంతో కష్టపడి ఆ రిపోర్టులు తయారు చేసి ఇస్తే , అవి పూర్తిగా అమలు కావడం లేదన్న విషయాన్ని కూడా తమ దృష్టికి తీసుకువస్తున్నాను.

ఉ. 11.50

కమీషన్‌లు ఎంతో కష్టపడి రిపోర్ట్స్ ఇస్తే, అవి పూర్తిగా అమలుకావడంలేదనే విషయాన్ని కూడా తమ దృష్టికి తీసుకువస్తున్నాను. ప్రభుత్వం కొఠారీ కమీషన్ ప్రకారం క్లాస్ రూమ్‌లో భారత దేశం యొక్క భవిష్యత్తు నిర్మాణం జరుగుతుందని పేర్కొన్నారు. నిజానికి ఆ విధంగా జరుగుతుందా? ఉపాధ్యాయులకు, క్లాస్ రూమ్‌కు అంత ఇంపార్టెన్స్ ఇస్తున్నామా? అనే విషయాన్ని ఒక్కసారి ఆలోచన చేయవలసిన అవసరం ఉంది.

ఈరోజు క్వాలిటీ ఎడ్యుకేషన్ సమీక్షచేయడానికి సర్పంచ్‌లకు అధికారం ఇస్తూ, జి.వో నెం.2 జారీ చేశారు. నిజంగా ఉపాధాయుల ఆత్మగౌరవం దెబ్బతింటావుంది. ఎంతమంది సర్పంచ్‌లు క్వాలిఫై అయ్యారు? క్వాలిటీ ఎడ్యుకేషన్ సమీక్షించడానికి అనే విషయాన్ని తమ దృష్టికి తీసుకువస్తున్నాను. కాబట్టి అలాంటి జి.వోలు ఇవ్వడం వల్ల తప్పుడు సంకేతాలు ఇవ్వడమే కాదు, పాఠశాలలు రాజకీయ వాతావరణాన్ని తలపిస్తాయి తప్పా, మరొకటి కాదనే విషయాన్ని తమ దృష్టికి తీసుకువస్తున్నాను. సర్పంచ్ ఏ రాజకీయపార్టీకి సంబంధించిన వాడు అయితే, ఆ రాజకీయపార్టీకే మద్దత్తు తెల్పమని, ఉపాధ్యాయుల పైన వత్తిడి తీసుకురాక మానరనే విషయాన్ని కూడా తమ దృష్టికి తీసుకువస్తున్నాను.

సర్పంచ్ అంటే నాకు గౌరవ లేకకాదు, మాకు చాలా గౌరవం ఉంది. సర్పంచ్‌ల సహకారం కావాలంటే వారికి అనేక పవర్స్ ఇవ్వండి, రోడ్లు వేయడం, వీధి దీపాలను ఏర్పాటుచేయడం, స్కూల్స్‌ను అభివృద్ది చేయడం, వంటి అనేక అభివృద్ది కార్యక్రమాలు చేయడానికి వారికి పవర్స్ ఇవ్వండి. కాని ఉపాధ్యాయులకు ముక్కుతాడు వేస్తాము, విద్యాబోధనలో మేము సమీక్షచేస్తాము అనేది సరైనది కాదు. దానిని ఉపసంహరించుకుంటే బాగుంటుంది. అదికాకుండా, ఎన్నికల ముందు అలాంటి జి.వో ఇవ్వడం అనేది నాలుగు లక్షల మంది ఉపాధ్యాయుల కోపానికి గురవుతుందనే విషయాన్ని తమ దృష్టికి తీసుకువస్తున్నాను.

ఈ రోజు ఎడ్యుకేషన్ పాలసీ ఎలా ఉందంటే స్పెషల్ ఫీజ్ ఏదైతే ఉందో, ఏళ్ల తరబడి రియంబర్స్‌మెంట్ ఇవ్వడంలేదు. ఆరు, ఏడు తరగతులకు తొమ్మిది రూపాయలు, ఎనిమిది, తొమ్మిది, పది తరగతులకు రూ.20 చొప్పున పిల్లవాడు క్రొత్తగా స్కూల్లో చేరేటప్పుడుగాని, ఆ స్కూల్లో చదువుతున్న సమయంలోగాని స్పెషల్ ఫీజ్ కట్టాలి. ఏళ్లతరబడి ఫీజ్ కట్టకపోవడం వల్ల ఉపాధ్యాయుడు ఆ పాఠశాలను ఏవిధంగా అభివృద్ది చేస్తాడు?

యస్.సి, యస్.టి, బి.సి విద్యార్థులకు ఫీజు వసూలు చేయవద్దు, మేము రియంబర్స్ చేస్తామని జి.వో జారీ చేస్తారు. దానికి హెడ్ మాస్టర్ కూడా సంతోషపడతాడు. Forward class

పిల్లలు మా స్కూల్లోకి ఏంతోమంది వస్తున్నారు, అందరూ గరీబ్‌వాళ్లే వస్తున్నారు. కేవలం 10 శాతం ఆర్థికంగా వెనుకబడిన, ఉన్నత కులాల పిల్లలు వస్తారు. ఆ 10 శాతం ఉన్నత కూలాల పిల్లలు చెల్లించే ఫీజ్‌తో పాఠశాలలు ఎలా నడుస్తాయి?

గవర్న్‌మెంట్ రియంబర్స్‌మెంట్ చేస్తాను అంటుంది కానీ చెయ్యదు. స్కూల్లో యాక్టివిటీస్ ఎలా నడుపుతారు? ఇది ఏవిధమైన పాలసీ? ఏళ్ల తరబడి ఏ సంవత్సరం కూడా రియంబర్స్‌మెంట్ ఆఫ్ స్పెషల్ ఫీజ్, ట్యూషన్ ఫీజ్ ఇస్తామంటారు, ఇవ్వడం లేదు. కాబట్టి ఆ పద్దతి వల్ల స్కూల్స్ దెబ్బతింటాయనే విషయాన్ని తమ దృష్టికి తీసుకువస్తున్నాను.

డిగ్రీ కాలేజీ వరకూ చూసుకుంటే, అసలు డిగ్రీ కాలేజీలు, జూనియర్ కాలేజీలు ప్రభుత్వ పరంగా మేము పెట్టాము. నిర్ణయం తీసుకున్నామంటే, అది ఎంతవరకు సమంజసం? మొన్ననే ఈమధ్య హౌస్‌లో కూడా నడిచింది, రంగారెడ్డి జిల్లాలో ఒక్కటి కూడా ప్రభుత్వ డిగ్రీ కాలేజీ లేదనే విషయం. నిజంగా చాలా విచారకరమైన విషయం, ఎడ్యుకేషన్‌లో ప్రయివేటు కాలేజీలు ఉన్నాయంటే, ప్రయివేట్ కాలేజీ యొక్క ఫీజ్ కట్టడం ఎంతో కష్టంగా ఉంటుంది.

ఒక పిల్లవాడు ప్రయివేట్ కాలేజ్‌లో చదవాలంటే, డబ్బుతో కొనుక్కునే పరిస్థితి. అదే ప్రభుత్వ జూనియర్ కాలేజీ, డిగ్రీ కాలేజీ ఉంటే, నామినల్ ఖర్చుతో చాలా చౌకగా చదువుకోవడానికి అవకాశం ఉంటుందనే విషయాన్ని తమదృష్టికి తీసుకువస్తున్నాను.

పరీక్షల విధానం తీసుకుంటే, ప్రస్తుతం జరుగుతున్న పరీక్షల విధానం బూజుపట్టిపోయి, ఎందుకూ పనికి రాని పరీక్షా విధానం వుందని మనవిచేస్తున్నాను. 25 సంవత్సరాల నుండి ఎన్నో రకాల వత్తిడులు తీసుకువస్తే, మొన్న మేము 7వ తరగతి పరీక్షల సిస్టాన్ని మార్చండంటే, మొన్ననే మార్పుచేసి ఇచ్చారు. ఇవ్వాళ్ల 10వ తరగతి పరీక్షా విధానం కూడా మార్చవలసిన అవసరం వుంది. కేవలం పరీక్షలు జ్ఞాపక శక్తికి తప్ప, జ్ఞానం సంపాదించుకోవడానికి అనుగుణంగా లేవు, ఈ పరీక్షా విధానం మారిస్తే బాగుంటుంది.

డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డిగారు పెద్దమనస్సుతో రూ.8,655 కోట్లు ఎడ్యుకేషన్‌కు కేటాయించారు. ఆ డబ్బంతా సద్వినియోగం కావాలంటే, మంచి ఫలితాలు రావాలంటే పరీక్షల విధానం సమూలంగా మార్చవలసిన అవసరం ఉంది. గ్రేడ్ సిస్టం తీసుకువచ్చాము. గ్రేడ్ సిస్టం ఎవరు తెమ్మన్నారు అధ్యక్షా, తల్లిదండ్రులు అడిగారా? ఉపాధ్యాయ సంఘాలు అడిగినయా? ఉపాధ్యాయ ఎం.ఎల్.సిలు అడిగారా? మీకు మీరే మీటింగ్ పెట్టుకొని, వెనకాల కుర్చుండపెట్టుకొని, గ్రేడ్ సిస్టం అనేది తీసుకువచ్చి బయట ఒక పాలసీ పెట్టేస్తే, అది విజయవంతం కావడానికి అవకాశం ఉందా అని తమ ద్వారా నేను అడుగుతున్నాను.

ఈరోజు, విద్యాశాఖ అధికారులు వాళ్లు అనుకోవడం, ఆ పద్దతిలో జి.వో తీసేయడం, ఉపాధ్యాయ సంఘాలను మాట్లాడనియ్యరు, ఉపాధ్యాయ ఎం.ఎల్.సిలతో చర్చించడం లేదు.

విద్యావిధానం సక్సస్ అయితేనే ఈ సమాజం అభివృద్ధిలోకి వస్తుందనే విషయం మీకు తెలియనిది కాదు అధ్యక్షా.

కాబట్టి, చివరిగా 10వ తరగతివరకు విద్యార్థులందరికీ మిడ్ డే మీల్స్ పెడతామని ప్రకటించడం పట్ల నేను హర్షం ప్రకటిస్తున్నాను. మిడ్ డే మీల్స్ ప్రారంభించిన సంవత్సరం, సుమారు 10 లక్షల మంది విద్యార్థులు బడికి హాజరయ్యారంటే, బీదరికం ఏ స్థాయిలో ఉందో ఒక్కసారి ఆలోచన చేయవలసిన అవసరం వుంది. కాబట్టి ఈ మిడ్ డే మీల్స్‌కు ఏ స్కూల్లో కూడా కిచెన్ రూములు సరిగా లేవు. సుప్రీంకోర్టు ఆర్డర్ ఇచ్చింది కాబట్టి, ప్రతి పాఠశాలలో శాశ్వతమైన కిచెన్ రూము కట్టవలసిన అవసరం వుంది. గదులకు దూరంగా ఒక వంటశాలను ఏర్పరచి, వేడివేడిగా వండి, భోజనం చేపిస్తే, పరిస్థితిలో చాలా మార్పులు వస్తాయి. బీదవాళ్లు చాలామంది బడికి వచ్చే అవకాశం ఉందనే విషయాన్ని తమ దృష్టికి తీసుకువస్తున్నాను.

అదేవిధంగా, టెక్స్ట్ బుక్స్ కూడా సకాలంలో అందడంలేదు. హెడ్ మాస్టర్లు ఎం.ఇ.వోలు స్కూల్ విడిచిపెట్టి, గోదాముల చుట్టూ తిరగడానికి వీలులేదని మేము చెప్పాము. కాని, ప్రతీ సంవత్సరం జరిగేది ఎం.ఇ.వోలు హెడ్ మాస్టర్లు గోదాముల చుట్టు తిరుగుతూ, మాట్లాడితే టెక్స్ట్ బుక్స్ కొరకు మేము జిల్లా హెడ్ క్వార్టర్‌కి పోతున్నామని చెపుతున్నారు. అన్నీ టెక్స్ట్ బుక్స్ వస్తాయి, సైన్సో, లెక్కలో, ఇంగ్లీషో మూడింటిలో ఒకటి అక్టోబర్ వరకు ఇవ్వకుండా చాలా ఇబ్బందులు పెడుతున్నారు. అది వాస్తవం కాదా తెలుసుకోండి అధ్యక్షా. కాబట్టి టెక్స్ట్ బుక్స్ కూడా మే నెలలోనే అన్నీ స్కూళ్లకు సరఫరా అయ్యేటట్లు చర్యలు తీసుకుంటే బాగుంటుందనే విషయాన్ని తమ దృష్టికి తీసుకువస్తున్నాను.

చివరిగా, అన్నీ స్కూళ్లలో యస్.యస్.సి ఎగ్జామినేషన్, దాదాపు 95 శాతం అదే పాఠశాలలో జరుగుతాయి. ఆ పాఠశాలలకైనా పర్మినెంట్‌గా, ఫర్నిచర్, వాటర్ సరఫరా, ఎలక్ట్రిసిటీ ఏర్పాటుచేస్తే బాగుంటుందని తమ దృష్టికి తీసుకువస్తున్నాను. అయిదు వేల స్కూళ్లకు కంప్యూటర్ సరఫరా చేస్తున్నామని స్టేట్‌మెంట్‌లో ఉంది. ఈరోజు కంప్యూటర్ విద్య రాకపోతే నిరక్షరాస్యతతో సమానం అనే విధంగా ఉంది కాబట్టి. కంప్యూటర్ విద్య అనివార్యం. ఆ అయిదు వేల స్కూల్స్‌లోనే కంప్యూటర్ విద్య నేర్పితే, ఆ స్కూల్స్‌లో చదివిన విద్యార్థి పాస్ అవుతాడు. కంప్యూటర్ విద్య లేని స్కూల్స్‌లో చదివిన విద్యార్థులు వెనుకబడడానికి అవకాశం ఉందనే విషయాన్ని కూడా తమ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాను.

అదేవిధంగా జిల్లా హెడ్ క్వార్టర్‌లో పర్మనెంట్‌గా యస్.యస్.సి స్పాట్ వ్యాల్యుయేషన్ (పేపర్స్ దిద్దడానికి) కొరకు ఒక భవనం నిర్మించాలి. ప్రతీ జిల్లాలో ప్రతి సంవత్సరం పదవ తరగతి పరీక్షలు జరుగుతాయి గనుక వ్యాల్యుయేషన్ (పేపర్స్ దిద్దడానికి) ప్రయివేట్ స్కూల్ వారిని అడిగి వారిని బ్రతిమాల వలసి వస్తుంది. గనుక ప్రతి జిల్లా హెడ్ క్వార్టర్‌లో నాలుగు అంతస్తుల భవనం కట్టి పేపర్లు అక్కడే దిద్దేవిధంగా విధంగా ఉంటే బాగుంటుందనే విషయాన్ని తమ దృష్టికి తీసుకువస్తున్నాను.

అదేవిధంగా, జిల్లా హెడ్ క్వార్టర్స్‌కి వచ్చే లేడీ టీచర్స్‌కి గాని, దంపతులకి గాని, అక్కడ ఉండడానికి వసతి కల్పించేవిధంగా బహుళార్థక ఉపయోగాలు చేసేదానికి ప్రతి జిల్లా టౌన్‌లో, హెడ్ క్వార్టర్‌లో ఎడ్యుకేషన్‌కి సంబంధించిన ఒక బిల్డింగ్ నిర్మించాలని తమరి ద్వారా మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను.

(బెల్)

అధ్యక్షా, సాంకేతిక విద్యా, హైయ్యర్ ఎడ్యుకేషన్ గురించి ఏమి మాట్లాడలేదు.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్ః టైం లేదు.

ఉ. 12.00

శ్రీ చిగురుపాటి వరప్రసాద్ :- అధ్యక్షా, విద్య మీద మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు ప్రప్రథమంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ప్రధాన ప్రతిపక్ష ప్రతినిధిగా నాకు అధ్యక్షుల వారిని కొంచెం అదనమైన సమయం కేటాయించమని కోరుతున్నాను. ఇప్పుడు దీన్ని నేను నాలుగు అంశాలుగా ప్రస్తావించే విధంగా ప్రయత్నం చేస్తున్నాను. సభ్యులందరినీ ఇది విద్యకు సంబంధించిన విషయం కాబట్టి రాజకీయాలకు అతీతంగా నేను కానీ ఇతర సభ్యులు చెప్పే విషయాలను శ్రద్ధగా విని మమ్ముల్ని ప్రోత్సహించాలని, సహకరించాలని మొట్టమొదటి సారిగా కోరుతున్నాను. మొదటి అంశం విద్యకు సంబంధించి దయచేసి నేను ఉపోద్ఘాతం చెప్పాలని నా ఉద్దేశ్యం కాదండీ. ఒక 10 సంవత్సరాలపాటు ఈ రంగంలో ఎంతో కొంత పని చేసిన తపనతో కొన్ని మాటలు చెప్పాలన్న ఉద్దేశ్యం కానీ దయచేసి ఎవరికీ ఉపోద్ఘాతం చెప్పాలన్న ఆలోచన నాకు లేదు. అందులోనూ సంవత్సరం అయింది నేను కౌన్సిల్‌కు వచ్చి కానీ ఇప్పటి వరకు అయిదు నిమిషాలు మాత్రమే మాట్లాడాను. మొదటి సారి ఒక అవకాశం వచ్చింది దయచేసి సహకరించమని నేను కోరుతున్నాను.

విద్యకు ప్రాముఖ్యత పెరగాల్సిన అంశాన్ని గురించి మొదటి అంశం. ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుత పరిస్థితులలో సమస్యలలో ఉన్న రంగం విద్యా రంగం. విద్యకు లాంగ్ టర్మ్ గోల్ ఏ విధంగా ఉండాలి అన్నది మూడవ అంశం . విద్యా యజ్ఞం కోసం అందరం కలిసి నడుం కట్టి ఏ రకంగా కృషి చేయాలన్నది నాల్గవ అంశం. ఈ నాలుగు అంశాలను సభలో ఉంచాలన్నది నా ప్రయత్నం అధ్యక్షా.

మొదటిది విద్యకు ప్రాముఖ్యత ఎందుకు పెరగాలి అన్న విషయంలో మనం తెలుసుకోవాల్సిన విషయాలు అందరికీ తెలిసినవే అయినా ఈ సందర్భంగా గుర్తు చేసుకోవాలి. చాలా దేశాలలో మరి అభివృద్ధి చెందిన దేశాలలో, అభివృద్ధి చెందని దేశాలలో వాళ్లకు ఉన్న వనరులలో స్థూల ఉత్పత్తిలో 6 శాతం వరకు కూడా వారికి పనులు కేటాయిస్తుంటే మన దేశంలో మాత్రం ఇది కేవలం మూడు శాతం మాత్రమే ఉంది. ఇంత జనాభా కలిగిన ఈ దేశంలో అంత తక్కువ స్థాయిలో ఉండటం వల్లనే బహుశా ఇప్పటి వరకు అందరికీ విద్య ఇవ్వలేక పోయాము. అంతే కాదు అక్షరాస్యత కూడా చూస్తే చాలా చాలా అధ్వాన్నంగా ఉంది . ప్రత్యేకించి మన రాష్ట్ర పరిస్థితి జాతీయ స్థాయిలో ఉండటమే కాకుండా దక్షిణాది రాష్ట్రాల అక్షరాస్యతలో కూడా అట్టడుగున ఉంది. ఈ మధ్య సెంట్రల్ గవర్నమెంటు ఇచ్చిన ఒక రిపోర్టు చూసినట్లయితే కేరళలో ఒక్క జిల్లా కూడా విద్యలో వెనుకబడిన జిల్లా లేదు. తమిళనాడులో కేవలం రెండు జిల్లాలు మాత్రమే ఉన్నాయి. మన రాష్ట్రంలో 16 జిల్లాలు

ఉన్నాయన్న సంగతి దాంట్లో ప్రస్తావించడం జరిగింది. అంతే కాకుండా ఈ విద్యకు సంబంధించినంత వరకు కూడా ఈ రోజున పరిస్థితులు గనుక చూస్తే మన దేశ పరిస్థితులు కూడా చూస్తే ప్రాధాన్యత ఎందుకు పెరగాలన్న దాంట్లో ప్రధాన మంత్రిగానీ రాష్ట్రపతి గానీ మన దేశంలో 60 సంవత్సరాల తర్వాత మాట్లాడితే ఆ భాషను అర్థం చేసుకోగలిగిన శక్తి, ఆ విషయాలను అర్థం చేసుకోగలిగిన శక్తి సగం మంది జనాభాకు కూడా లేని దేశంగా 60 సంవత్సరాల భారత దేశంలో మనం ఉన్నాం. దాన్ని బట్టి విద్యకు ఎంత ప్రాధాన్యత పెరగాలో దీన్ని బట్టి కూడా మనకు కొన్ని అర్థం అవుతున్నాయి. ఈ విధంగా చెప్పుకుంటే పోతే ఇక్కడ ఉన్న అందరూ కూడా చట్ట సభలలో కానీ ఇతర రంగాలలో కానీ అనేకమైన అనుభవాలు ఉన్న విద్యకు ఏ రకంగా ప్రాధాన్యత పెరగాలి అన్న విషయంలో dispute లేదు. నేను కేవలం రెండు మూడు examples చెప్పడం జరిగింది . దీన్ని దృష్టిలో ఉంచుకుని రాబోయే కాలంలో దేశ వ్యాప్తంగానూ, ప్రత్యేకించి మన రాష్ట్రంలోనూ ఒక విద్యా యజ్ఞం జరగడానికి ఎంతైనా సరే మనందరం కలిసి నడుం బిగించాలి. ప్రభుత్వ పరంగా కూడా దాని ప్రకారంగా నిర్ణయాలు ఉండాలని అర్థం అవుతుంది. విద్య విషయంలో అందరికీ బడ్జెట్ కేటాయింపులు ఎక్కువగా ఉండాలి. చాలా సంతోషం ఒక్కొక్క ప్రభుత్వం ఒక్కొక్క దాన్ని ప్రధాన అంశంగా తీసుకున్నారు. ఈ ప్రభుత్వం జల యజ్ఞాన్ని ప్రధాన అంశంగా తీసుకున్నారు. మరో ప్రభుత్వం ఐ.టి రంగాన్ని ప్రధాన అంశంగా తీసుకున్నారు. అలాగే కేంద్ర ప్రభుత్వాలుస కూడా ఒక్కొక్క సారి ఒక్కొక్క దాన్ని ప్రధాన అంశాలుగా తీసుకున్నారు. కానీ విద్యా యజ్ఞం మాత్రం చేయాలి, ఈ దేశంలో ఉండే జనాభా అందరు కూడా చదువుకోవాలి. పెద్ద వారు చదువుకొని మన వయోజన విద్యతో పాటు పిల్లలందరికీ కూడా విద్య ఇచ్చి మనం వారిని ఉద్ధరించాలన్న ఒక ఆలోచన అఖిలపక్ష కమిటీ వేసుకొని అన్ని పార్టీలు కలిసి ఈ ఆలోచన చేయవలసి ఉందని కూడా నేను భావిస్తున్నాను. ఎందుకంటే విద్యకు, ఆరోగ్యానికీ, రాజకీయాలకు మనం ముడి పెట్టకూడదు. పైపెచ్చు మన దేశ పరిస్థితి, రాష్ట్ర పరిస్థితి చూస్తే కూడా గత 15, 20 సంవత్సరాల నుంచి కూడా చూస్తుంటే ఎప్పుడూ ఏ ఒక్క పార్టీనే పరిపాలించే అవకాశం కూడా లేదు. కాబట్టి అటు కేంద్రంలో గానీ రాష్ట్రంలో గానీ ఒపార్టీలు మారుతున్న సమయంలో అన్ని పార్టీలు కలిసి ఒక లాంగ్ టర్మ్ గోల్ ఏర్పాటు చేసుకొని ఆ లాంగ్ టర్మ్ గోల్ ప్రకారం ఈ దేశంలో ఉన్న పిల్లల్ని ప్రత్యేకించి ఈ రాష్ట్రంలో పిల్లలందరూ కూడా చక్కగా చదువుకొనే అవకాశం గురించి ఆలోచన చేయాల్సిన అవసరం ఉందని ఆ మేరకు దీని ప్రాధాన్యత గుర్తించాలన్నది నామొదటి అంశంలో నేను చెప్పదల్చుకున్న అంశం అధ్యక్షా . ఈ విషయాన్ని ప్రభుత్వానికి మీ ద్వారా తీసుకురావాలన్నది నా ఉద్దేశ్యం .

రెండవ అంశం ప్రస్తుతం ఉన్న మన విద్యా విధానంలో ప్రత్యేకించి ఆంధ్రప్రదేశ్‌లో మనకున్న పరిస్థితులలో ఉన్న సమస్యలు, దాంట్లో ఉన్న పరిష్కార మార్గాలు. అధ్యక్షా, మనకందరికీ తెలిసిందే అది ఏమిటంటే ప్రాథమిక విద్య, ఉన్నత విద్య, సాంకేతిక విద్య, వైద్య విద్య, వయోజన విద్య అలా అయిదు రకాల విద్యా విధానాల ద్వారా మన రాష్ట్రంలో ఈ గ్రాంట్సు ఖర్చు పెడుతూ మన అభివృద్ధికి మనం కృషి చేస్తున్నాం. మన ప్రాథమిక విద్యకు సంబంధించినంత వరకు, హైస్కూలుకు సంబంధించినంత వరకు అనేక మంది ఎం .ఎల్.సి.లు మరియు సహచర సభ్యులు మాట్లాడారు . మరి కొంత మంది మాట్లాడబోతున్నార . దాని గురించి నేను ఎక్కువగా మాట్లాడటం లేదు. అనేక చోట్ల సమస్యలు ఉన్నాయి. బడి ఉంటే ఉపాధ్యాయులు లేర . ఉపాధ్యాయలు ఉంటే ఫర్నీచర్ లేదు. అన్నీ ఉంటే సరైన వాతావరణం లేదు. ఇవి అన్నీ ఉన్నా కూడా పిల్లలు లేరని బళ్ళు మూసేసుకునే పరిస్థితి, కొన్ని వేల

పాఠశాలలు మూసేసుకునే పరిస్థితి. వీటన్నింటినీ సమూలంగా కూర్చుని సమస్యలను చర్చిస్తూ మన రాష్ట్రంలో ప్రాథమిక విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ మీ ద్వారా ప్రభుత్వానికి తీసుకురావాలన్నది మా ఉద్దేశ్యం. ఈ మధ్య స్టేట్ గవర్నమెంటు కొంత మంది అధికారులను కొన్ని దేశాలకు స్టడీ చేయమని పంపించారు. దాంట్లో కొరియా కూడా వెళ్లి వచ్చారు. సౌత్ కొరియాలో వారు అనేక రంగాలలో ముందు ఉండటానికి కారణం ఏంటి? ప్రపంచంలో కొన్ని రంగాలలో వారు ముందు ఉండటానికి కారణం ఏమిటి అని చెప్పి వెళ్లిన అధికారులను అడిగితే వాళ్లు చెప్పిన మాట ఏమిటంటే మూడు అంశాలు ప్రాధాన్యం ఉన్నాయి. ఆ మూడు అంశాలు ఏమిటంటే మొట్ట మొదటిది ప్రాథమిక విద్య. అక్కడ ప్రైమరీ స్కూల్‌లో పని చేసే వాళ్లు మొత్తం రాష్ట్రంలో యూనివర్సిటీస్‌లో చదివే టాపర్స్ మాత్రమే పని చేస్తారు. ప్రాథమిక విద్యలో పని చేసే టీచర్లు వాళ్ల దేశంలో కేవలం టాపర్స్‌కు మాత్రమే ఈఅవకాశం ఇస్తారు. ప్రాథమిక విద్యలో కానీ హైస్కూల్‌లో వేసిన పునాదే మరి ఏ విద్యార్థికైనా సరే మొత్తం జీవితానికి అన్ని రంగాలలో ఉన్నత స్థాయికి తీసుకు వెళ్లడానికి కానీ, ఆ దేశానికి ఒక మంచి కంట్రిబ్యూషన్ ఇవ్వటానికి కానీ ఉపయోగపడుతుంది కాబట్టి ఆ అంశానికి ప్రాధాన్యత ఇచ్చాము అన్నారు.

రెండవ అంశం వారు కంట్రీకి అత్యంత ప్రాధాన్యత ఇస్తారు కానీ వ్యక్తికి కాదు అని వారు చెప్పారు . ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించిన అధికారులు మనం పంపించిన అధికారులు అక్కడికి వెళ్లి స్టడీ చేసి వచ్చిన తర్వాత వారు చెప్పిన రిపోర్టు గురించే నేను ప్రస్తావిస్తున్నాను అధ్యక్షా . దీన్ని బట్టి ప్రాథమిక విద్య, స్కూలు విద్యకు టీచర్సును నియమించడంలో కానీ లేకపోతే స్కూల్సు ఎస్టాబ్లిష్ చేయడంలో గానీ వారికి ఫెసిలిటీస్ ఇవ్వడంలో గానీ తప్పని సరిగా మనం శ్రద్ధ తీసుకోవాలి . దీన్ని ఒక యజ్ఞం లాగా భావించి ఒక విప్లవం అయితే ఎట్లా తీసుకు వస్తామో, ఒక ఉద్యమం అయితే ఎట్లా తీసుకు వస్తామో ఆ మేరకు దీన్ని simultaneous గా చేస్తే సరిపోతుంది గానీ ఒకటి ముందు చేసి రెండవది మూడవిది తర్వాత చేద్దాం అనుకుంటే ఈ లోపల కొన్ని వేల మంది పిల్లలు నిరుద్యోగులుగా గానీ, డ్రాప్ అవుట్స్‌గా గానీ లేకపోతే సంఘానికి భారంగా గానీ, కుటుంబానికి భారంగా గానీ అయ్యే పరిస్థితి ఉంది . ఇప్పటి వరకు ఆ రకమైన ఇబ్బంది కూడా మనం ఫేస్ చేస్తున్నాం అధ్యక్షా.

రెండవ అంశానికి వస్తే సాంకేతిక విద్య ఒక ఇంజనీరింగు అనేది ప్రస్తుతం ఈ దేశంలో ప్రభుత్వాలు ఇచ్చే జాబ్సు కన్నా కొన్ని వందల రెట్లు కారణం అన్నది సాంకేతిక విద్య . సాంకేతిక విద్య ఒకప్పుడు కేవలం అయిదు వేలు పది వేలు సీట్లు ఉన్న సాంకేతిక విద్య ఈ రోజు లక్షపైన సీట్లు వచ్చాయి . కానీ దాంట్లో కూడా కొన్ని సమస్యలు ఉన్నాయి . అంత బ్రహ్మాండమైన ఎంప్లాయ్‌మెంటు ప్రొవైడ్ చేస్తున్న ఈ సాంకేతిక విద్యలో వందల సంఖ్యలో మనం ఇంజనీరింగు కాలేజెస్ పెంచాం దాదాపు 300 ఇంజనీరింగు కాలేజెస్ ఉన్నాయి .

మ. 12.10

దాంట్లో కూడా కొన్ని సమస్యలున్నాయి. అంత బ్రహ్మాండమైనటువంటి ఎంప్లాయ్‌మెంటు ప్రొవైడ్ చేస్తున్నటువంటి ఈ సాంకేతిక విద్యలో వందల సంఖ్యలో మనం ఇంజనీరింగ్ కాలేజిలను పెంచాం . దానికి సరిపడ స్టాఫ్ లేరు. మన దేశంలో ఏడు వేల మందికి పైగా పి.హెచ్.డి.లు కావాలి ఒక్క సాంకేతిక విద్యలోనే. కేవలం చదువు పూర్తి చేసిన వారి సంఖ్య మూడు వేలే. వాళ్లల్లో పని

చేస్తున్నవారు, రిటైరు అయిన వాళ్లు, చనిపోయిన వాళ్లు, విదేశాలకు వెళ్లిపోయిన వాళ్లను తీసివేస్తే పనిచేస్తున్న వాళ్ల సంఖ్య చాలా తక్కువ. ఏడు వేల మంది పి.హెచ్.డి.లతో బోధించాల్సినటువంటి ఇంజనీరింగ్ కాలేజీల్లో కేవలం దాంట్లో మూడవ వంతు కూడా లేనటువంటి పరిస్థితిలో ఇంజనీరింగ్ కాలేజిలు వుంటే అక్కడే బి.టెక్. చదువుకుని అక్కడే పనిచేస్తూ మరి పిల్లలకు పాఠాలు చెప్పే పరిస్థితిలో వుంటే మన దేశంలో బయటికి వెళ్లుతున్న విద్యార్థులయొక్క నైపుణ్యాన్ని ఒక దేశస్థుడు ఇంటర్నేషనల్ సెమినార్‌లో పోల్చిన అంశాన్ని మీ దగ్గర ప్రస్తావిస్తున్నాను నేను. ఇండియా నుండి సర్టిఫికేట్లు మాత్రమే తెచ్చుకుంటున్నారు. నైపుణ్యం లేదు. చైనా నుంచి నాలెడ్జ్‌కి సంబంధించిన సర్టిఫికేట్లు తెచ్చుకున్నారు. మరొక దేశంలో పేర్లు ప్రస్తావించడం కన్నా ఆయన అభిప్రాయం చెప్పారు. మరల మరొక దేశంలో సర్టిఫికేటు, నాలెడ్జ్ ప్లస్ మూడు దాంతో పాటు ఎంటర్‌ప్రైజింగ్ నేచర్ కూడా తెచ్చుకున్నారు. అది మరి చెప్పడం కూడా జరిగింది. కాబట్టి అధ్యక్షా, నేను ముందే అడిగి, ప్రస్తావించాను. నేను పది నిమిషాల కాలమే తీసుకున్నాను. మరొ పది నిమిషాలు నాకు కేటాయించవలిసిందిగా కోరుతున్నాను.

మిష్టర్ డిప్యూటి ఛైర్మన్: మీరు అడిగిన సమయాన్ని నేను ఇవ్వలేను. ఇంకా ఇరవై మంది మాట్లాడాల్సి వుంది. కాబట్టి త్వరగా ముగించండి.

శ్రీ చిగురుపాటి వరప్రసాద్: కనీసం ఐదు నిమిషాలైనా ఇవ్వండి. అధ్యక్షా . కాబట్టి అధ్యక్షా, ఈ దేశంలో ఇంజనీరింగ్ సీట్లు పెరిగిన ప్రపోర్షనేట్‌లో పి.జి. సీట్లు పెరుగలేదు. పి.హెచ్.డి.లు లేవు. ఈ రకంగా ఒక యాంబిషెస్‌గావున్ననూ, ఇంతమంది ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్స్‌ను తయారు చేస్తున్న ఈ ప్రక్రియకు, వున్నదాన్ని స్ట్రెంతన్ చేయడానికి ఎంత బడ్జెట్ కేటాయించైనా సరే వీళ్లందరిని కూడా చాలా ఉద్ధరించడానికి తక్షణం చర్యలు తీసుకోవలసిన అవసరం వుంది. మేము ఇంజనీరింగ్ చదువుకునేటప్పుడు ఎన్ని అయితే పి.జి. సీట్లు వున్నాయో దానికి ఇప్పుడు ఇరవై రెట్లు గ్రాడ్యుయేట్ సీట్లు పెరిగినా దానికి తగ్గట్టుగా పి.జి. సీట్లు, పి.హెచ్.డి. సీట్లు పెరుగలేదు. అలాగే ఫ్యాకల్టి కూడా మన రాష్ట్రంలో 320కిపైగా ఇంజనీరింగ్ కాలేజీలు ఇప్పుడు వుంటే సంవత్సరంలో ఒక్కసారైనా వాటికి ఇన్స్‌పెక్షన్ గాని క్వాలిటి విషయంలో ఏమి జరుగుతుందనే చర్చ గాని లేదు. ఒకప్పుడు నాలుగు సంవత్సరాలకు ఒకసారి జరిగేది. ఇది నేను ప్రభుత్వాన్ని నిందించాలనే ఉద్దేశంతో చెప్పడం లేదు. విధానంలో మార్పు తీసుకురమ్మని చెప్పి మీ ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నాను. అలాగే యూనివర్శిటీలను కనుక తీసుకుంటే జిల్లాకు ఒక యూనివర్శిటి పెట్టాలని తలంపు తోస్తున్నట్టుగా మనం ఈ మధ్యన వింటున్నాం. చాలా మంచి నిర్ణయమే. కాని దానికి తగ్గట్టుగా, దాని మీద విద్యావేత్తలతో చర్చలు చేసి అన్ని పార్టీల వారితో చర్చలు చేసి ఏ జిల్లాలో ఏ రకమైన యూనివర్సిటి పెడితే బాగుంటుంది, ఒక్కొక్క యూనివర్సిటి ఇంటర్నేషనల్ లెవెల్‌లో కనీసం ఒక సిగ్నేచర్ కోర్సును తీసుకొచ్చేట్టుగా వుండాలి. దానికి తగ్గట్టుగా ఫ్యాకల్టి వుండాలి. దానికి ఇమిడియేట్‌గా ఓరియంటేషన్ ప్రోగ్రాంలు వుండాలి. అసలు విద్య అంటే ఉపాధ్యాయుడు. ఉపాధ్యాయులు సరిగ్గా లేనప్పుడు అది ప్రాథమిక విద్య అయినా, యూనివర్శిటి విద్య అయినా, లేకపోతే అది సాంకేతిక విద్య అయినా దాంట్లో కేవలం సర్టిఫికేటు ఇచ్చే సంస్థే అవుతుంది గాని ప్రపంచ స్థాయిలో మార్కెటులో మనం ఆ పోటీని ఎదుర్కొటానికి వీలుకావట్లేదు. మరొకటి ఈ సందర్భముగా మీ దృష్టికి తీసుకువస్తున్నాను. ఇంజనీరింగ్ చదివే పిల్లలు గాని, డిగ్రీ చదివే పిల్లలు గాని మార్కెట్లోకి వెళ్లి ఎక్కడెక్కడ ట్రైనింగ్ ఇస్తారు,

సాఫ్ట్ స్కిల్స్ నేర్పుతారు అని లక్షల రూపాయలు కాదు, కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి, కోచింగ్ సెంటర్స్ చుట్టూ తిరిగి, ఢిల్లీ నుంచి హైదరాబాదు వరకు వాళ్లు ఎంతో డబ్బు ఖర్చుపెట్టుకుని తరువాత ఉద్యోగానికి కావలిసిన ట్రైనింగ్ తీసుకోవలసి వస్తుంది. ఇది ప్రభుత్వం కనుక గుర్తిస్తే, ఆ ట్రైనింగ్ కూడా తీసుకుని వచ్చి ఇంటిగ్రేటెడ్ కోర్సు లాగా కాలేజీల్లో కనుక ప్రవేశపెడితే వారికి ఆర్థిక భారంతో పాటు కాన్ఫిడెన్స్ కూడా వస్తుంది. ఒక విద్యార్థి ఎవరైనా సరే, చదువు అయిపోయిన తరువాత ఉద్యోగం లేక వీదుల్లో తిరుగుతూ చాలా ఇబ్బందులు పడుతుంటే అది నరకయాతన, క్షోభ అనుభవించినట్లవుతుంది. కాబట్టి మనం ఆ యాస్పెక్టులో కూడా అనేక రకములైన మార్పులు తీసుకుని వచ్చి ఒక ఇంటిగ్రేటెడ్ ప్రోగ్రాంలాగా యూనివర్శిటీల్లో గాని, ఇంజనీరింగ్ కాలేజీల్లో గాని ఎక్కడైనా సరే, ఆ జాబ్ ఓరియంటెడ్ ప్రోగ్రామ్స్‌ను కూడా, ట్రైనింగ్ ప్రోగ్రామ్స్, స్పెషల్ స్కిల్స్, సాఫ్ట్ స్కిల్స్ అవన్నికూడా తీసుకురావల్సిన అవసరం వుంది. అలాగే వైద్య విద్య కనుక ప్రస్తావిస్తే ఆ వైద్య విద్య కూడా హాస్పిటల్స్ సరిగా లేకుండా, మంచి ఫ్యాకల్టి లేకుండా మెడికల్ కాలేజిలు పెట్ట వలసి వస్తున్నది. ఈ దేశ జనాభాను దృష్టిలో వుంచుకుని institutions ను పెంచడమనేది చాలా అవసరం . అటు ప్రభుత్వ పరంగా గాని, ప్రైవేటు పరంగాగాని పెంచటం చాలా అవసరం. కాని దానికి తగ్గట్టుగా అక్కడ ఫెసిలిటీస్, ఫ్యాకల్టి విషయాలలో విప్లవాత్మకమైన మార్పు లు చేయాల్సి ఉంటుంది. చివరిగా నేను ఈ హౌస్ ద్వారా ఒక రెజల్యూషన్‌ను పాస్ చేయమని మీ ద్వారా సభ్యులందరిని కోరుతున్నాను. అది ఏదంటే ఒక విద్యా యజ్ఞం జరగాలి ఈ దేశంలో. ప్రత్యేకించి ఈ ఆంధ్ర ప్రదేశ్‌లో. ఈ విద్యా యజ్ఞం ద్వారా సమసమాజ స్థాపన వుండాలి. క్రొత్త ప్రోగ్రాంలు మనం ఇస్తున్నాం . విద్య అనేది కేవలం పిల్లలకు మాత్రమే. చదువురాని వారికి, వయోజనులకు మాత్రమే కాదు. భారత దేశంలో మల్టినేషనల్ కంపెనీలంతా లక్షల రూపాయలు జీతాలు డ్రా చేస్తున్నటువంటి ఎగ్జిక్యూటివ్స్ కి ట్రైనింగ్ ఇప్పిస్తున్నారు. అలాగే మనం కూడా మన అధికారులకు కూడా అనేక ఓరియంటేషన్ ట్రైనింగ్‌లు పెడుతున్నాం . కాని శాసనాలు చేస్తున్న, చట్ట సభల్లో వున్న ప్రజా ప్రతినిధులకు గానివ్వండి, న్యాయస్థానాల్లో వున్న న్యాయవాదులకు కానివ్వండి, ఈ దేశానికి సంబంధించిన వి.ఐ.పి.లకు కూడా అనేక aspectలో ట్రైనింగ్ ఇప్పించే స్థాయికి మనం monumental projectsను Educational Organizationsను డెవెలప్ చేయాలని చెప్పి కూడా నేను కోరుతున్నాను. చివరికి నా విజ్ఞప్తిని మరి ప్రతి ఒక్కరూ ఈ విద్యా యజ్ఞం ప్రభుత్వ పరంగా మనం చేయగల్గింది చేయాలి. రాబోయే ఐదు, పది సంవత్సరాలకు, స్వచ్ఛంధ సంస్థలు, దాతలు, విద్యావంతుల ద్వారా చేయగల్గింది ఏమిటి అన్నది ఆలోచించాలి. మన ప్రజా ప్రతినిధులు, అధికారులు, డబ్బులున్న వారి పిల్లలు ఏలా అయితే చదువుకుంటున్నారో, డబ్బులు లేని వారు, కార్మికుల పిల్లలు, అలాగే బీదవారి పిల్లలు, బి.సి., యస్.సి., యస్.టి. వారి తాలుకూ పిల్లలు, రైతు కూలీల పిల్లలు కూడా కనీసం చదువులోనైనా సమానంగా, మిగితా ఫెసిలిటీస్‌లో సమానం చేయడం ఎవరి వల్లా కావడం లేదు. కనీసం చదువులోనైనా సమానంగా చదువుకునే అవకాశాన్ని ఈ విద్యా యజ్ఞం ద్వారా ఈ ప్రభుత్వాలు కనుక ఇవ్వలేకపోతే భావి తరం మనలను క్షమించదు. ఈ విషయంలో తప్పని సరిగా ఈ మేధావుల సభ ప్రయత్నం చేయాలి. మనం ఎంతో ఎక్స్‌పెక్టు చేసి ఇక్కడకు అందరం వచ్చాం, 25 సంవత్సరములు తరువాత ఒక శాసన మండలి పెట్టారంటే, ఐదు క్యాటగిరీస్‌లో ఇక్కడకు వస్తారని భావించాం. గవర్నరు గారు పన్నెండు మంది నిష్ణాతులను నియమిస్తారు. ఎనిమిది మంది ఉపాధ్యాయుల ద్వారా ఎన్నికవుతారు.ఎనిమిది మందిని ఇరవై లక్షల మంది గ్రాడ్యూయేట్లను ఎన్నుకుంటారు. వారు కొన్ని సూచనలు ఇస్తారు. అలాగే మన పంచాయితీ రాజ్ వ్యవస్థ నుంచి నిష్ణాతులువస్తారు. వీరందరూ ఎంతో మంచి కంట్రిబ్యూషన్ ఇస్తే,

మేధావుల సభకు ఎన్నికై వుంటే దీని ద్వారా అసెంబ్లీకి రెకమెండిషన్స్ వెళితే వారి ద్వారా నిర్ణయాలు తీసుకుంటే ప్రజలకు మేలు జరుగుతుందనే ఒక ఆశతో ఆ శాసన మండలిని ఏర్పాటు చేయడం జరిగింది. దాన్ని దృష్టిలో వుంచుకుని ఈ విద్యా యజ్ఞం కోసం ఒక మంచి రెజల్యూషన్ ఇక్కడ పాస్ చేయాలని చెప్పి, ఆ రకమైన రెజల్యూషన్ ఈ మొత్తం భారత దేశానికే ఒక చారిత్రాత్మక ఘట్టం కావాలని దీని మీద మీరు initiate తీసుకోవల్సిందిగా కోరుతూ, ఇంత ఒప్పిగ్గా విన్న సభికులందరికీకూడా వారికి నమస్కరిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బి. కమలాకరరావు: అధ్యక్షా, విద్యను దైవాంశంగా భావించే వాళ్లల్లో నేను ఒక్కడిని. ఇది మహా గౌరవప్రదమైనది. మన జాతికి గతం నుండీ చరిత్ర విద్యారంగంలో ఎంతో ప్రాధాన్యత ఉంది. వేద కాలం నుండి మన వాళ్లు ఎలాంటి విద్యను ఆ యుగానికి ఇచ్చారు? ఈ ప్రపంచానికి ఇచ్చారు? ఆ విద్యనే ఇప్పుడు పాశ్చాత్య దేశాలలో సంస్కృతంను నేర్చుకుని, రీసెర్చ్ చేసుకుంటూ మళ్లీ వాళ్లు ఆ విద్యను అభ్యసిస్తున్నారు. కాని మనం ఏమి చేస్తున్నాం? మన ప్రక్కన వున్న మెదక్ జిల్లాలో మన మంత్రిగారి జిల్లా అయిన మెదక్‌లో అక్షరాస్యత యాభై నాలుగు శాతం అని అంటున్నారు. ఇదీ మన స్థితి ఈ రోజు. అసలు గత చరిత్రలో గ్రీసు దేశం నుంచి వచ్చిన అలెగ్జాండరు దేశానికొచ్చి ఎక్కడకెళ్లారు? తక్షశిలకెళ్లాడు. ఆయన గురువు గారైన అరిస్టాటిల్, ఆయన శిష్యుడికి ఏమి చెప్పాడు భారత దేశం వెళ్లుతున్నప్పుడు తప్పకుండా తక్షశిల యూనివర్శిటీకి వెళ్లి అక్కడ ఆచార్యులతోటి సంపర్కంతో జ్ఞానాన్ని, ధ్యానాన్ని మన దేశానికి తీసుకుని వస్తే ప్రపంచ వ్యాప్తిగా నీవు దాన్ని వెచ్చించిన వాడివి కాగల్గుతావని గురువుగారు శిష్యుడికి చెప్పాడు ఆరోజు. అదే విధంగా గౌతమ బుద్ధుడు ఆయన పాటలీ పుత్రంలోని నలంద యూనివర్శిటీని నుండి సింధూలోని, తక్షశిలకు వెళ్లేవాడు. అక్కడ అదొక యూనివర్సిటి. ఒక యూనివర్సిటి నుండి ఇంకొక యూనివర్సిటీకి ఎలాంటి సంబంధం ఆ కాలంలో వుండేదో చూసినట్లయితే అద్భుతము, ఆ పరిస్థితి ఈరోజు వుందా. ఒక యూనివర్సిటి నుంచి ఇంకొక యూనివర్సిటీకి వెళ్లి ఏమన్నా నేర్చుకుంటున్నామా ఈరోజుల్లో. ఒక యూనివర్శిటిలో చాలా మంచి విద్య వుంటే అది ఇంకొక యూనివర్శిటికి మనం తెస్తున్నామా. ఇది మీ ద్వారా విద్యావంతులకు మన విద్యా మంత్రులకు, విజ్ఞప్తి చేస్తున్నాను. అసలు మనకు క్రొత్తగా స్వాతంత్ర్యం వచ్చిన రోజుల్లో, విద్యా విధానం సరిగ్గా లేని రోజుల్లో జవహార్‌లాల్ నెహ్రు గారు క్రొత్త ఐఐటిలు స్థాపించి, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్‌స్ స్థాపించి, రీజనల్ ఇంజనీరింగ్ కాలేజీలు స్థాపించి, క్రొత్త, క్రొత్త విధానాలతో, క్రొత్త యూనివర్శిటీలు స్థాపించేటప్పుడు ఏమన్నాడు? We must train our young people in the fundamental fields of knowledge and equip them to understand and cope with the change and train our educated to face any challenges in their life.

మ.12.20

We must train our young people to face the challenges to face the world at large. 50 సంవత్సరాల క్రిందట జవహర్ లాల్ నెహ్రూ ఆ రోజు దేశానికి అలాంటి ఇనిస్టిట్యూషన్సు స్థాపించడం వల్ల ఈ రోజు దాని ఫలితాలు ఎట్లా వస్తున్నాయి? మన ఇంజనీర్సు అమెరికాకు వెళ్లి అక్కడ నుంచి డబ్బు పంపితే మన ఆర్థిక స్థితి బాగుంది. ఈ రోజు GDR గ్రోత్ ఇలా అని చెప్పు కుంటున్నాము. అది ఎక్కడ నుంచి వచ్చింది? మన వాళ్లు విదేశాలకు వెళ్లి, డబ్బు సంపాదించి, పంపిస్తే, ఇన్‌కంటాక్సు కడితే వాళ్లు డబ్బు పల్లెటూళ్లకు పంపితే అటువంటి అభివృద్ధిని, మనం మన గవర్నమెంటు, అందరం మనదిగా చెప్పుకుంటున్నాం. ఇది అంతా విద్య ద్వారానే వచ్చింది. అందుకోసం

ఈ విద్యకు ఎంత టైము వెచ్చించి, ఎంత బడ్జెటును వెచ్చించినా, ఎంత శ్రమను వెచ్చించినా అది తగినదే అని గౌరవ మంత్రి గారికి, ఈ గవర్నమెంటుకు చెప్పదలచుకున్నాను.

ఈవేళ అసలు యూనివర్సిటీలలో రీసెర్చి ఏం జరుగుతోంది? మన పల్లెటూళ్లలో ఉన్న మందులు, అడవులలో ఉన్న మందులు, ఆదివాసీలు తయారుచేసే మందులు, ఉదాహరణకి పసుపు యాంటీబయాటిక్‌గా పని చేస్తుంది. కప్ప చర్మం ద్వారా కేన్సర్ క్యూర్ అవుతుందని చెబుతున్నారు. ఇది ఎక్కడ ఉంది? మన దేశ అడవులు ఆదివాసీలతో ఉంది. మనవాళ్లు ఫారెన్ ఇనిస్టిట్యూషన్సులో చదువుకుంటూ మన వద్ద ఇలా ఉందని అంటే, వాళ్లు యూనివర్సిటీలలో ఫార్మా కంపెనీల కొలాబ్రేషనుతో దానిని రీఇంజనీరింగు చేసి, దానికి ఒక ఫార్ములా పెట్టుకుని, తెలిసిన వైద్యాన్ని రీఇంజనీరింగు ద్వారా పేటెంట్లను పెట్టుకుంటే మన సంపద ఎక్కడకు వెడుతోంది? విద్య ద్వారా మనం ఏం చేస్తున్నాం? మన ఇనిస్టిట్యూషన్సు ఏం చేస్తున్నాయి రీసెర్చి ద్వారా? మనం మనవాళ్లను ఇక్కడకు తెచ్చుకుని, రీసెర్చి ఇక్కడే చేస్తే, ఈ అవకాశం విదేశీయులకు దక్కేదా? ఈ సంపద వాళ్లకు వెళ్లేదా? చాలా ప్రయత్నం తర్వాత ఒక పేటెంటును సంపాదించాం. వేపచెట్టు, వేపాకులు సంపద ఇంకా ఎంత సంపద బయటకు వెడుతోంది? దీనిని గురించి మనం ఏం చేస్తున్నాం? మన ప్రభుత్వం ఏం చేస్తోంది? విశ్వవిద్యాలయాలు ఏం చేస్తున్నాయి? మన దేశంలో ఇండస్ట్రియలిస్ట్‌లు లేరా? వాళ్లు డబ్బు ఇవ్వడానికి రారా? యూనివర్సిటీలు ఏం చేస్తున్నాయి? రీసెర్చిపరం గా ఎందుకు వారిని ఇన్వాల్వు చేయడం లేదు? యూనివర్సిటీల ద్వారా శాస్త్రవేత్తలను ఎందుకు ప్రోద్బలం చేయడం లేదు? ఈ విషయాలన్నీ మీ ద్వారా ప్రభుత్వానికి విన్నవిస్తున్నాను. చెప్పుకుంటూ వెడితే ఎంత అయినా చెప్పవచ్చు. చాలా మందికి తెలియని విషయాలు కావు. నేను మళ్లీ గుర్తు చేస్తున్నానంతే.

అధ్యక్షా, అసలు మన విద్యా విధానంలో ఎన్ని లోసుగులు? మన శాస్త్రవేత్తలు ఏమన్నారు? రామయ్య గారికి తెలుసు, ప్రతి ఒక్క ప్రాంతంలో ఒక కొత్త విధానం పెట్టుకుంటున్నాం. ఎడ్యుకేషన్ అంతా పట్టా లిచ్చే సంస్థలు మాత్రమే కాగూడదు. They have to develop the whole personality of the students. Are we giving physical training to them? Are we giving training through social education? I am little emotional. I request you kindly to bear with me. I understand that you too are an emotional person.

మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్: ముగించండి.

SRI B. KAMALAKAR RAO : On this score, I met the Chief Minister last time.I also met the Hon'ble Governor and gave him the proposals for the knowledge creation.

Coming to the reality, people were talking about Chinese and Koreans and I have also been talking about them here. We have got the poorest of the poor also in the society. Why not we have I.T.Is in the villages and Mandals and give them training and give them certificate courses in subjects like building materials, cottage industries whatever we need at the local levels. Can't we start the courses there? Can't we involve the local industrialists and the local .people in coordination with the Government by providing facilities? Are we involving the society in the education system? Are we involving the youth? Are we making use of them for adult education? What about the adult education?. Are we praiding adult education?.

What about health education :- We have got five ministers related to health education. Government has to allocate more funds for education. I will be asking the Minister to open new vision and have a discussion in future elsewhere also, apart from the Council Hall.

Thank.you

మ. 12.30

శ్రీ చేరుపల్లి సీతారాములు : అధ్యక్షా, ఎడ్యుకేషన్‌కి సంబంధించిన అంశం చాలా సమస్యలతో కూడుకొని ఉంది. అందుకే దీనిపై ప్రత్యేకంగా చర్చ జరగాలని సభ్యులు కోరారు. అదే విధంగా చర్చ నేడు చేపట్టబడింది. పెద్దలు కమలాకర్ గారు చెప్పినట్లు, సభ్యులు మాట్లాడే సందర్భంలో సభలో సంబంధిత మంత్రులు లేకపోవడం విచారకరమైన విషయం.

మిస్టర్ డెప్యుటి ఛైర్మన్ : ఇక్కడ ఎడ్యుకేషన్ మినిస్టర్, టెక్నికల్ ఎడ్యుకేషన్, స్కూల్ ఎడ్యుకేషన్ మినిస్టర్లు ఉన్నారు. హయ్యర్ ఎడ్యుకేషన్ మత్రి గారు శాసనసభలో స్టేట్‌మెంట్ ఇస్తున్నారు. వస్తారు.

శ్రీ సి. దామోదర్ రాజనర్సింహ : అధ్యక్షా, సభలో టెక్నికల్ ఎడ్యుకేషన్ మంత్రి గారు, స్కూల్ ఎడ్యుకేషన్ మంత్రిని నేను, సర్వశిక్షా అభియాన్ మంత్రి గారు ఉన్నారు. హయ్యర్ ఎడ్యుకేషన్ మంత్రి గారు శాసనసభలో స్టేట్‌మెంట్ ఇస్తున్నారు. You should not come to a blind conclusion ఈ విధంగా అనరాదు. Everybody is interested in subject.

శ్రీ చేరుపల్లి సీతారాములు : అధ్యక్షా, థాంక్యూ సార్. ఈ రోజు 60% విద్యార్థిని విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలలే ప్రధానమైనవి. మిగిలిన 40% ప్రైవేటు పాఠశాలలకు వెళ్లాల్సి వస్తోంది. పాఠశాలల విద్యార్థుల సంఖ్య తగ్గుతోంది. రాజ్యాంగంలో పొందు పరుచుకొన్నట్లు పది సంవత్సరాలలో ఈ దేశంలో అందరికి విద్య చెప్పాలని అనుకొన్నాము. విద్య అందించాల్సిన బాధ్యత ప్రభుత్వానిది. ప్రభుత్వ లెక్కల ప్రకారం 67% ఇంకా నిరక్షరాస్యులు ఉన్నారని అన్నారు. నల్గొండ జిల్లాలో 39% అక్షరాస్యత ఉన్నది. అలా వచ్చిన వారి లెక్క 68 శాతమైతే, మిగతావి చూస్తే మనం ఏ స్థితిలో ఉన్నామో అర్థమౌతుంది. అరవై సంవత్సరాలు దాటినా మన విద్యా పరిస్థితులు ఎలా ఉన్నాయో అర్థమౌతోంది. ఆవేదన చెందాల్సిన అవసరర ఉంది. ప్రభుత్వం ప్రాథమికమైన బాధ్యత నుండి ప్రక్కకు పోయి, ప్రైవేటు విద్యపై ఎక్కువ శ్రద్ధ చూపిస్తున్నది. ఇంకా ఎంకరేజ్ చేయాలని చెపుతున్నారు. మన రాష్ట్ర బడ్జెట్‌లో 10.4% ఈ సంవత్సరం కేటాయించారు. ఇది గతంలో కంటే ఎక్కువ బడ్జెట్. పెరిగిని కంప్యారిజన్‌తో చూస్తే తక్కువగా ఉంది. నేను పత్రికల్లో చదివాను. గతంలో ప్రాథమిక విద్యకు ప్రభుత్వ పాఠశాలలకు ఫస్ట్ ప్రియారిటీ ఇచ్చేది. గతంలో 15 సంవత్సరాల క్రితం 16 శాతం విద్యకి కేటాయించారు. కానీ నేడు 10.4 శాతం మాత్రమే కేటాయించారు. విద్య ఎడల ప్రభుత్వానికి ఉన్న బాధ్యతేమిటో దీన్ని బట్టి అర్థమౌతోంది. విద్యా సమస్య పరిష్కారం కావాలంటే కీలకమైన అంశం డబ్బు. తగినన్ని నిధులు కేటాయించాలి. ఆ నిధులను పెద్ద ఎత్తున ఖర్చు చేయాల్సిన అవసరం ఉంది. ఇచ్చిన నిధులే తక్కువ, అందునా ఖర్చు చేసే విషయంలో అవినీతి ఎక్కువ. చాలా మంది ఉపాధ్యాయులు జిల్లా పరిషత్స్ ముందు ధర్నాలు చేస్తున్నారు. ఉపాధ్యాయులు ఆఫీస్‌కి వెళితే డబ్బు లేకుండా పని జరగదు. సర్వశిక్ష అభియాన్‌లో డబ్బు ఎంత దుర్వినియోగం జరిగిందోఒక ఉదాహరణ చాలు. విద్యా రంగంలో అవినీతిని

అరికట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది. దీనిపైన ప్రభుత్వం ఏ విధంగా స్పందిస్తుంది? ఏ విధమైన చర్యలు తీసుకొంటుందో ప్రధానంగా చూడాలి. పాఠశాలల పంస్థితి చాలా దయనీయంగా ఉంది. ప్రభుత్వం లెక్కల ప్రకారం 5442 పాఠశాలకు భవనాలు లేవని చెప్పారు. ఉన్న భవనాలు కూడా కండీషన్‌లో లేవు. ప్రహరీ గోడలు లేవు. మౌలిక వసతులు లేవు. పేద పిల్లల్ని పాఠశాలలకు పంపిస్తే వారు ఎట్లా చదువుతారు. ఏ విధంగా ఉత్తమ పౌరులౌతారో ఆలోచించాలి. ప్రైవేటు పాఠశాలల వైపు చూస్తున్నారు. అందరూ వాటి వైపే ప్రయాణమౌతున్నారు. ఇది మన దేశానికి నష్టం జరిగే పద్ధతిగా కనిపిస్తోంది. మౌలిక వసతులు కల్పించడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేయాలన్నది నా అభిప్రాయం. వివిధ శాఖల్లో విపరీతమైన ఖాళీలు ఉన్నాయి. లక్షలాది టీచర్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అప్రెంటీస్‌షిప్ విధానంతో ప్రతి ఒక్కరూ బాధపడుతున్నారు. విద్యా వాలెంటరీస్ రూ.1500/-ల జీతంలో పనిచేయలేకపోతున్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఉన్న ఖాళీలను భర్తీ చేయాలి. అప్రెంటీస్ విధానాన్ని రద్దు చేయాలి. టీచర్ల వేతనాలను సవరించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. విద్యారంగం పరిస్థితులను, సమస్యలను అధ్యయనం చేయడానికి ఒక సమగ్రమైన సిఫార్సులు చేయడానికి, రాష్ట్ర స్థాయిలో ఒక విద్యా కమీషన్‌ని ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. ప్రైవేటు విద్యా సంస్థలు లమ్‌సమ్‌గా కొన్ని సర్వేలు చేశాయి. ఆ సర్వే నివేదికలు మా దగ్గర ఉన్నాయి. ఇక్కడ వాటి గురించి చెప్పాలంటే, సమయం తక్కువగా ఉన్నందున గౌరవ మంత్రి గార్కి ఆ రిపోర్ట్స్ తరువాత అందిస్తాను. ఉపాధ్యాయ ఉద్యమాలు చేసే పెద్దలు చాలా సవివరమైనఅధ్యయనాలు చేసి నివేదికలు ఇచ్చారు. వాటిని మీరు పరిశీలించండి. ప్రభుత్వం వైపు నుండి ఒక కమీషన్ ఏర్పాటుచేసి, ఆ కమీషన్ ఇచ్చే సిఫార్సులను ప్రభుత్వం తూచా తప్పకుండా అమలు చేసే విధంగా అధికారాలు కల్గిన ఒక యంత్రాంగానికి అనుమతి ఇస్తే, ఈ సమస్యలు పరిష్కారమౌతాయి. లేకపోతే ఎన్నిసార్లు చర్చించినా ఎన్ని గంటలు కేటాయించినా దీనికి న్యాయం జరగదు. ఎడ్యుకేషన్‌కి సంబంధించి చర్చ జరుగుతున్నప్పుడు గౌరవ ముఖ్యమంత్రిగారు సభలో ఉంటే మంచి జరిగేది. మన దేశంలోని విద్యావిధానంలో సమూలమైన మార్పులు ప్రభుత్వం చిత్తశుద్ధితో తీసుకురావాలని కోరుతున్నాను.

శ్రీ డి. రామిరెడ్డి : అధ్యక్షా, ఈ రోజు ప్రత్యేకంగా విద్యపై చర్చను ఏర్పాటు చేసినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అధ్యక్షా, మీరు పాలసీ అనే విధానాన్ని పెట్టారు. భారతదేశంలో 1969 లో ఒకసారి, 1968లో, 1986లో, 1992లో జాతీయ విద్యావిధాన పాలసీని ప్రవేశపెట్టడం జరిగింది. ఆ తరువాత నేషనల్ పాలసీ ఎక్కడా రాలేదు. ఈ రోజు మాకు ఇచ్చిన పత్రాల్లో స్కూల్ ఎడ్యుకేషన్‌కి సంబంధించిన పాలసీ పేపర్ రాలేదు. ఈ రోజు ఇచ్చిన పత్రాల్లో పాలసీ పేరుతో ఒక పత్రం వచ్చింది. సంతోషం. కానీ ప్రధానంగా పాలసీలో ఏఏ అంశాలు ఉండాలి. విద్యా విధానం రాబోయే పది సంవత్సరాల్లో విద్యా విధానంలో ఎ ఏ సమస్యలపైన, ఏ ఏ అంశాలపైనా, ఏ ఏ సంస్కరణలను చేయబోతోందన్నది ఆ పాలసీలో స్పష్టంగా చెప్పాల్సిన అవసరం ఉంది. ప్రోగ్రామ్ వేరు. పాలసీ వేరు. పాలసీ నిర్ణయమైతే ప్రోగ్రామ్‌లో అనేక మార్పులు చేసుకోడానికి అవకాశం ఉంది. ముఖ్యంగా ప్రీ ప్రైమరీ, అప్పర్ ప్రైమరీ, సెకండరీ విభాగాలను చూసినప్పుడు, ప్రీ ప్రైమరీ చాలా కీలకమైనది. మన ప్రభుత్వం ఇంతవరకు ప్రీ ప్రైమరీ కోసం ప్రత్యేకమైన పాఠశాలలను ఎర్పాటు చేయలేదు. కనీసం అటాచ్డ్‌గా అంగన్‌వాడీ స్కూల్స్‌లో ప్రీ ప్రైమరీని పెట్టాలి. వారంతా ఆటోమెటిక్‌గా స్కూల్‌కి వచ్చే అలవాటు చేయకపోవడం వల్ల ప్రైవేటు వారు ఎల్.కెజి. పిల్లలను ఆకర్షించక పోవడం జరిగింది.

మ. 12.40

మీరు బాల కార్మికుల వ్యవస్థ గురించి ఒక్క మాటా చెప్పలేదు. 14 సంవత్సరాలలోపు బాల బాలికలకు చదువు చెప్పడం సాధ్యం కాదు. మరొక ముఖ్యమైన విషయం జనాభా పెరుగుదల చూసినట్లైతే అది ప్రతి సంవత్సరం 12.3 శాతం పెరుగుతోంది. మీరు బడ్జెటులో పెరిగిన జనాభాకు అనుగుణంగా చూడాలి. 1947 నుంచి ఇంతవరకూ ఇంకా నిరక్షరాస్యులు పెరిగారు. 1986 లో డాక్యుమెంటు దీని గురించి చాలా స్పష్టంగా చెప్పడం జరుగుతోంది. జనాభాకు అనుగుణంగా యూనివర్సిటీలు, కాలేజీలూ, ప్రైమరీ ఎడ్యుకేషన్ మీద దృష్టి పెట్టాలి 3 శాతం కేంద్రం పన్ను వేస్తుంది కాబట్టి డబ్బు వస్తుంది. కాబట్టి కొంచెమైనా చేస్తున్నారు. సంతోషం. కాని కీలకంగా ఆలోచించవలసిన విషయం ఏమిటంటే, 10 మంది పిల్లలు ఉండే స్కూల్సో, 15 మంది పిల్లలు ఉండే స్కూల్సు, దాదాపు 6 వేల స్కూల్సు మూసి వేశారు. అలా మూసి వేసే పరిస్థితి లేకుండా ఉండాలి. కాబట్టి, అందుకుగాను 2 వేలు, 3 వేల జనాభా గల ప్రాంతాన్ని ఎంపిక చేసుకుని సమగ్రమైన 5 తరగతులు, సమగ్రమైన భవనం, ఐదుగురు టీచర్సు ఉండేలా చూడాలి. మిగిలిన ఒక్క తరగతికి ఎక్కడికో పోయి ప్రెయిమరీ స్కూల్సు తీసుకోవలసిన అవసరం ఉంది.

బీహార్ రాష్ట్రంలో వారు చాలా స్పష్టంగా చెప్పారు. కొఠారి కమిషన్ వారు చాలా స్పష్టంగా చెప్పారు. పాఠశాల పెడితే రికగ్నిషన్ ఉండాలి, రికగ్నిషన్ ఉంటే ప్రభుత్వం చెప్పినట్టుగానే ఉండాలి తప్ప, మీ ఇష్టం వచ్చినట్లుగా ఉండటం సాధ్యం కాదని చెప్పారు. దానిని మనం పాటించవలసిన అవసరం ఉంది. మీరు అసర్ నివేదికను గురించి చెప్పారు. ఆ నివేదికను చూడమని చెప్పారు. ఆ నివేదిక ప్రకారం కూడా ప్రెయివేటు పాఠశాలల సంఖ్య పెరుగుతుంది. బయట వున్న వారి పిల్లలు ఏటా పెరుగుతున్నారు. టైం తీసుకుని మీ దృష్టికి కొన్ని విషయాలు తీసుకుని రావాలి. తమిళ నాడు రాష్ట్రంలో ఒక స్కూలు గనక పెడితే దానికి ఎంత మంది టీచర్సు అవసరమో అంతమందినీ వేస్తారు. అంతేగాని, స్కూల్ పెట్టి టీచర్సును వేయకపోవడం అన్నది ఒక్క ఆంధ్ర రాష్ట్రంలో మాత్రమే ఉంది.

మన కొఠారి కమిషన్‌లో కొఠారి గారు చాలా స్పష్టంగా కొన్ని విషయాలు చెప్పారు. టీచరంటే చాలా యోగ్యతలు కలిగి ఉండాలి. సాంఘికంగా బాగా జీవించేందుకు అవసరమైన వేతనం వారికి ఉండాలి అని. మరి ఈనాడు మన రాష్ట్రంలో విద్యా వాలంటీర్సే టీచర్సు. ట్రెయినింగు లేని వారినీ టీచరు అంటిరి. అందర్నీ టీచర్సు అంటున్నారు. ఇందాక ప్రసాద్ గారు చెప్పారు, కొరియాలో ప్రెయిమరీ స్కూల్సులో యూనివర్సిటీ ర్యాంకర్సు పాఠాలు చెప్పడం జరుగుతోందని. ఆ మాట ఒకసారి విన్న తర్వాత , మనం టెంత్ క్లాస్ పాస్ అయిన వారిని, ఫెయిల్ అయిన వారిని, విద్యా వాలంటీర్స్‌ని వారికి ఇచ్చి, అక్కడ వారికి కనీస వేతనం కూడా లేకుండా పెట్టడం వల్ల ఈనాడు ఈ విద్యా వ్యవస్థ నాశనం అయిపోయింది. మీరు కూడా తమిళనాడులో లాగా చొరవ తీసుకోవాలి. ఎందుకంటే అది మన ప్రక్కనే ఉన్న రాష్ట్రం . అది వేరే దేశాల నుంచి వచ్చింది కాదు. మన ప్రక్కనే ఉన్నది . కాబట్టి దానిని మనం ఖచ్చితంగా గమనంలో పెట్టుకోవాలి.

మన రాష్ట్రంలో హెడ్ మాస్టరు పోస్టులు 4,403 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. మేథమేటిక్స్ టీచర్సు 1839 మంది, ఫిజికల్ టీచర్సు 2,901 మంది, బయొలాజికల్ సైన్సెస్ టీచర్సు 1,894 మంది లేరు. సోషల్ స్టడీస్ టీచర్సు 13,41 మంది లేరు. ఇంగ్లీష్ టీచర్సు 3,472వ మంది లేరు.

అసలు ఏ సబ్జెక్టు టీచరూ లేనటువంటి స్కూల్సు 326 . 5 సంవత్సరాలుగా జిల్లాపరిషత్ స్కూల్సును అప్ గ్రేడ్ చేసి పోస్టు ఇవ్వకుండా ఉన్నారు, వాళ్లకు స్టాండర్డు రాలేదు. చదువు రాలేదు అని గౌరవ సభ్యులు అడుగుతూ ఉంటారు. గవర్నమెంటు పాఠశాలలకు పంపకుండా ప్రైయివేటు పాఠశాలలకు పిల్లలను ఎందుకు పంపుతున్నారని అడుగుతున్నారు. ఇలా అనడం ఎంతవరకు సమంజసం? మా పాఠశాల అయినంత మాత్రాన టీచరు లేకుండా , చదువు చెప్పకుండా ఇక్కడే చేర్చండి అంటే ఎలా చేరుస్తారు? కాబట్టి మీరు స్కూలు పెడితే అన్ని విధాలుగా ఉంటేనే పెట్టండి. లేకపోతే లేదు. అలా కాకుండా స్కూలు పెట్టినట్లు నటించి, స్కూల్‌లో టీచర్సు లేకుండా, వారికి టీచర్సు చదువు చెప్ప కుండా, పిల్లలకు చదువు ఎలా వస్తుంది? ఇది చాలా దుర్మార్గమైన విషయం .

ఇందులో సర్వ శిక్షా అభయాన్ వారు ఎంత దుర్మార్గం అంటే అధ్యక్షా? మా దగ్గర డబ్బులు న్నాయి, మేం టీచర్సు ఇస్తాము, మీరు పోస్టులు శాంక్షన్ చేయమంటే, ఎక్కడ సర్వ శిక్షా అభయాన్ మూసిన తర్వాత, మళ్లీ మన నెత్తిన పడుతుందేమో అని , గత 5 సంవత్సరాలుగా మీరు సర్వశిక్షా అభ యాన్‌కు ఇచ్చిన డబ్బును వేరే పనులకు వాడుకుంటూ స్కూల్సుకు పోస్టులు శాంక్షన్ చేయలేదు. అందువల్ల ఇంకా టైం ఉంది. సర్వ శిక్షా అభయాన్‌కు ఇంకా ఇంకా టైం ఉంది. వచ్చే అకడమిక్ ఇయ ర్‌కు అయినా సర్వ శిక్షా అభయాన్‌లో చాలా డబ్బు ఉంది. దానిని మీరు ఉపయోగించుకుని టీచర్సు పోస్టులు శాంక్షన్ చేయండి. అప్పుడు స్కూల్సు బాగుపడతాయని తెలియజేస్తున్నాను.

మంచినీటి వసతి, టాయిలెట్సు, ఇతర వసతులు గాని కల్పించడానికి అవసరమైన దానిలో ఇప్పటికి నాలుగవ వంతు కూడా పూర్తి కాలేదు. కరెంటు లేదు . కాని కంప్యూటర్సు పెడతాం అంటున్నారు. కాంపౌండు వాల్సు లేకుండా, వాచ్‌మెన్ లేకుండా ఉంటే పరిస్థితి ఎలా వుంటుందంటే, ఎనుమును కొనుక్కుని తాడు మరచిపోతే, అవతలి వాళ్లింట్లో పాలు ఇచ్చి వస్తుంది. మనింట్లో పేడ వేస్తుంది. అంతేకదా మరి . హైస్కూలు కడితిరి, అన్నీ ఏర్పాట్లు చేస్తిరి . దానికి కాంపౌండ్ వాల్ లేదు, వాచ్‌మెన్ లేరు. కంప్యూటర్సు దొంగతనాలు చేస్తున్నారు. కాబట్టి ఈ విషయాలన్నింటినీ దృ ష్టిలో పెట్టుకోవాలి.

ఆఖరుగా ఒక విషయం అండీ, విద్యా శాఖా మంత్రి గారూ, పర్యవేక్షణ లేకుండా స్కూల్సు ఎలా నడుస్తాయండీ? మన రాష్ట్రంలో 1975-76 లో ఒక డిప్యూటీ ఎడ్యుకేషన్ ఆఫీసరుకి 36 స్కూల్సు ఉండేవి. 95 మంది ఉండే వారు ఖాళీ లేదు. ఈరోజు 162 స్కూల్సు ఒక డెప్యూటీ ఆఫీ సరు ఉండేటువంటి స్థితి. కాబట్టి నేను అడిగేది డిఇఓల స్ట్రెంగ్త్ పెంచాలని. ఎమ్ఇఓను వేశారు. అక్కడ నాన్ టీచింగ్ స్టాఫ్ ఒక్కరు లేరు. తమిళనాడులో జిల్లాలో ఇద్దరు డిఇఓలు ఉంటారు. ఒకరు పర్యవేక్షణ చేస్తూ ఉంటారు. ఒకరు అకడమిక్ చూస్తూ ఉంటారు. ఈ ప్రపోజల్ 10 సంవత్సరాల నుంచీ మీ ఫైల్సులో నలుగుతూ ఉంది. కాబట్టి, ప్రతి జిల్లాకూ ఇద్దరు డిఇఓలను వేయండి. రెసిడెన్షి యల్ స్కూల్సు అన్నీ ఎడ్యుకేషన్ మినిష్టరు గారి చేతిలోకి పట్టుకు పోతున్నారు. దానికి తగినట్లుగా ఇక్కడ సిస్టం డెవలప్ చేసుకోకుండా పెడితే , ఇవి పోయినట్లు అవి కూడా పోతాయి. కాబట్టి, కొంచెం స్పీడు తగ్గించి అయినాసరే సిస్టం డెవలప్ చేసి విద్యా రంగంలో సమూలమైన మార్పులు తీసుకురావా లని కోరుతున్నాను.

డా. పి.వి. రంగారావు : అధ్యక్షా, విద్య మీద సమగ్రమైన చర్చకు నాకు అవకాశం ఇచ్చినందుకు ముఖ్యంగా అధ్యక్షుల వారికి, సభా సంఘానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. చాలా కాలం తర్వాత బహుశా మొట్టమొదటి సారిగా ఈ కౌన్సిల్ ప్రారంభమైన తర్వాత విద్య మీద చర్చ జరిగే అవకాశం ఇప్పుడు కలిగింది. మన అందరం విద్య గురించి మాట్లాడుతున్నాము. అలా మాట్లాడేప్పుడు , చాలా మంది అందులో ఉన్న లోపాల గురించి మాత్రమే ఎక్కువగా మాట్లాడారు. విద్య యొక్క ప్రాధాన్యం, విద్య యొక్క అవసరాన్ని , విద్య జీవన విధానాన్ని, పూర్తిగా పరిగణనలోకి తీసుకోవడం లేదేమోనని నా అభిప్రాయం . విద్య ఒక జీవన విధానం . పాఠశాలల్లో కుర్చీలు లేవు. విద్యార్థులలో క్రమశిక్షణ లేదు. ఉపాధ్యాయుల సంఖ్య సరిగ్గా లేదు. కుర్చీలు, బల్లలు సరిగా లేవు అనడం మాత్రమే విద్యా విధానం కాదు.

నిజానికి విద్యా విధానానికి 4 స్థంభాలు ఉన్నాయి. అద్భుతమైన జీవన విద్యా సౌధానికి 4 స్థంభాలున్నాయి. ఒకటి విద్యార్థులు. రెండు, ఉపాధ్యాయులు, 3 తల్లిదండ్రులు, 4 ప్రభుత్వం .

ఉ. 12.50

ఈ నాలుగు స్థంబాల మీద అధ్భుత విద్యాసౌధం విలసిల్లాలి. ప్రపంచంలోని ఏ దేశ ప్రగతిని మనం అంచనా వేసినా, అది ఎన్ని బిల్డింగులు వచ్చినాయి, ఎంత ఆర్థికంగా ఉన్నతి పొందింది, అని మాత్రమే కాకుండా విద్యావిధానంలో ఆ దేశంగాని, ఆ ప్రాంతంగాని, ఎంత అభివృద్ధి చెందింది, ఏ విధంగా ఆ ప్రాంతం అభివృద్ధికి, సంస్కృతికి, సంస్కారానికి అలవాటుపడింది అనేది చూడాలి. వీటి మీద పెరామీటర్స్ కూడా ఉపయోగించి మనం ఆ ప్రత్యేకమైన పాఠశాలగాని, ఆ ప్రత్యేకమైన ప్రాంతంగాని, ప్రత్యేకమైన దేశంగాని, రాష్ట్రంగాని అభివృద్ధి చెందిందో లేదో అంచనా వేయడానికి అవకాశం ఉంటుంది.

అన్నాయిస్ నైయిల్ అన్నారు, Life shakes and expands in proportion to one's courage and education. జీవితం ఎక్స్‌పేండ్ చేస్తుంది, విస్తరిస్తుంది, కుచించుకుపోతుంది, దేనిమీద ఆధారపడదు. ఒక మనిషి యొక్క ధైర్య సాహసాల మీద, ఒక మనిషియొక్క విద్యా సంస్కారాల మీద, అతని జీవితం ఎక్స్‌పేండ్ కావడానికి గాని, కుచించుకుపోవడం గాని జరుగుతుందని అన్నాయిస్ నైయిల్ అన్నారు.

అదేవిధంగా, "విద్యానాం అంతస్థివరరహిత ద్వీపనగరి, జడానాం జైతన్యస్థవక మకరంద ప్రతిఝరి, దరిద్రాణం చింతామణి గుణానిక జన్మసాధవ్, నిమగ్నానాం దౌంష్ట్ర మురదిప వరాహస్త భవతి." అంటే అజ్ఞానపు చీకట్లను పారద్రోలే వెలుగు నీవు మూర్ఖులకు సైతం వికాసాన్ని ప్రసాదించే తల్లివి నీవు, మానవులలోని జడత్వాన్ని తొలగించి, వివేకాన్ని ప్రసాదించి ఉద్ధరించే అద్భుతమైన శక్తివి నీవు అని భగవాన్ శంకర్ పవర్ ఫాదరు ఉటంకించారు.

ఎంతసేపటికీ విద్యాశాఖలో ఉన్నలోపాలను మాత్రమే మనం గుర్తించి, వాటిని సవరించడానికే ప్రయత్నం చేయడం అవసరమే. అదేవిధంగా, ప్రభుత్వం చేస్తున్న మంచి కార్యక్రమాలను ప్రశంసించి, అభినందించి, ఆశీర్వాదించడం కూడా ప్రజల కర్తవ్యంగా నేనుభావిస్తాను.

మన ప్రభుత్వం నిజంగా 56,457 ప్రాథమిక పాఠశాల్ని, 12,515 ప్రాథమిక ఉన్నత పాఠశాలలను నడుపుతోంది. ఇందులో దాదాపు 57.72 లక్షల మంది ప్రయివేటు సెకెండరీ పాఠశాలలో 6 నుండి 10వ తరగతులు చదువుతున్నారు. అంటే దాదాపు ప్రభుత్వ పాఠశాలలలోను, ప్రయివేటు పాఠశాలలలోను కలిపి కోటి 50 లక్షల మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. వీళ్లలో అక్షరాస్యత ఇంకా తక్కువ రావడానికి అనేక కారణాలు ఉండవచ్చు. బహుశా, మొదటి కారణం పేదరికం. మనం బాల కార్మిక వ్యవస్థను పూర్తిగా నిర్మూలించాలని అనుకుంటే, దాంట్లో ఒక చిన్న బాధ్యత కూడా తీసుకుంటే బాగుంటుంది.

ఇప్పుడు ఇందులో ప్రభుత్వం మనకిచ్చిన పత్రాలలో 8వ తరగతి నుండి 10వ తరగతి వరకు బాలికలకు రు.50 నుండి రు.100 ఇస్తామని ప్రకటించారు. 8వ తరగతి వరకు వస్తేకదా వారికి ఉపయోగపడేది? ఎనిమిదవ తరగతి లోపలే 7వ తరగతిలోనే ఫెయిలై, ఆర్థిక వనరులు వసతులు సరిగ్గా లేక, మధ్యలో పూర్తిగా పాఠాలు, క్లాసులు మానేసే పరిస్థితి వచ్చింది. అలాంటి వాళ్లకు అంటే, నా ఉద్దేశంలో ప్రాథమిక పాఠశాలలలో అడ్మిషన్ తీసుకున్న రోజునుండి ఆ బాలికకు రు.100 ఇవ్వగలిగితే, ఆమె 10వ తరగతి వరకు పూర్తిచేయడానికి అవకాశం ఉంటుంది. ముఖ్యంగా, తల్లిదండ్రుల బాధ్యత కూడా ఉంది. తల్లిదండ్రులు పిల్లలకు ఆస్థులు ఇవ్వడం ఎంత అవసరమో, విద్యను అందించడం కూడా అంతే అవసరం. ఇంతకుముందు ఇక్కడ ఒక పెద్దమనిషి ఉండే వాడు. అతనికి 11 మంది పిల్లలు, మాకు చాలా ఆత్మీయ మిత్రుడు. ఆరోజుల్లో మీకు ఎంతమంది పిల్లలు బ్రదర్ అంటే, 11 మందని అన్నారు. ఒక్కొరికి కనీసం వందకోట్లయినా ఇవ్వవద్దా అని ఆరోజు అన్నారు. అప్పుడు అన్నాను, మీ పిల్లలకి ఒక్కొక్కరికి వందకోట్లు ఇస్తే వారు వికలాంగులైనా కావాలి, లేక వికలమైన మనసుతో ఉన్నవారైనా కావాలి, లేక మేదస్సు తక్కువ ఉన్నవారైనా కావాలి. పిల్లలకి ఆస్థినివ్వడం ఎంత ఇంపార్టెంటో వాటితోబాటు ఆస్థి సంపాదించే శక్తిసామర్థాలను కూడా ఇవ్వడం చాలా అవసరం. ఆస్థిని మీరు సంపాదించి ఇస్తే, వారితరపున మీరు భోజనం చేస్తే, వారి కడుపు నిండదు. కనుక వారి కడుపు నిండాలంటే, వారే భోజనం చేయాలి. వారి ఆస్థులు వారే సంపాదించుకునే శక్తి సామర్థ్యాలు పిల్లలకు మీరు కల్పించండి అనడం జరిగింది.

రాష్ట్రంలో ప్రాథమిక విద్యను బలోపేతం చేయడానికి, ప్రభుత్వం చాలా చక్కటి కార్యక్రమం ఏర్పాటు చేసింది. వారిని నేను మనస్పూర్తిగా అభినందిస్తున్నాను. ఇందులో 1964-66లో జాతీయ విద్యా కమీషన్ కొటారీ కమీషన్‌ను, కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిందని అన్నారు చాలా కరెక్ట్. కాని, 1986లో విద్యాశాఖ మీద, ఎడ్యుకేషన్ పాలసీ మీద ఒక పాలసీ స్టేట్‌మెంట్ వచ్చింది. అది ఎవరు వ్రాశారో, ఇందులో ప్రకటించడానికి మొహమాటపడినట్లు ఉన్నది. ఆచార్య రామూర్తిగారు 1986లో ఉన్న విద్యా కమిటీ పాలసీ స్టేట్‌మెంట్‌ను సమీక్షించి, 1992లో రిపోర్టును సమర్పించారు. కాని, 1986లో, రాజీవ్ సహాయసహకారాలతో దాదాపు సంవత్సరంన్నరపాటు అహోరాత్రులు కృషిచేసి, అద్భుతమైన పాలసీ స్టేట్‌మెంట్‌ను ఏర్పాటు చేశారు.

దాని స్టేట్‌మెంట్ ప్రకారం బహుశా, ఇంకా అద్భుతంగా చేయాలనే ఉదేశంతో, 1968లో విద్యపై జాతీయ విధానం చేశారు. 1986లో జాతీయ విధానం చేశారు. 1992లో మార్పు

చేసేవిధంగా జాతీయ విధానం చేశారు. 1986లో ఉన్న జాతీయ విద్యా విధానాన్ని మనం పూర్తిగా ఇవాళ్ల కొన్ని మార్పులతో అమలు పరుస్తున్నారు. ఇందులో విలువ ఆధారిత విద్య మీద, 1986 Statement of National Policy on Education. విద్యా విలువ మీద ఆధారపడిన విద్య, ఇది చాలా ప్రాముఖ్యమైనది.

ఎందుకంటే ఎలాంటి విద్యార్థులను మనం సమాజానికి అందిస్తున్నాం? ఒక్కొక్క విద్యార్థి ఒక మానవ బాంబుగా తయారవుతున్నాడు. అసంతృప్తివల్ల, అశాంతివల్ల, జీవితంలో వైఫల్యాల వల్ల, విజయాలు రానందువల్ల ఒక్కొక్క విద్యార్థి ఒక్కొక్క మానవ బాంబుగా తయారవుతున్నాడు. అలాంటి విద్యార్థిని సమాజానికి ఉపయోగపడే విద్యార్థిగా తయారుచేసి, అద్భుతమైన మంచి పౌరుడిగా సమాజానికి అందించాల్సినది విద్యావిధానం. అతనిని ఒక అసంతృప్తి వాదిగా బయటకు పంపిస్తున్నాము. అందుకే మన విద్యావిధానంలో విలువ పూరిత విద్యావిధానం ప్రారంభం చేస్తే బాగుంటుంది.

నేను విద్యాశాఖ మంత్రిగా ఉన్నప్పుడు కొన్ని ప్రయత్నాలు చేశాను. చిన్నచిన్న పుస్తకాల ద్వారా, చిన్నచిన్న పాటల ద్వారా, చిన్నచిన్న మాటల ద్వారా, చిన్నచిన్న నాటికల ద్వారా, విద్య ఏవిధంగా జీవితపు విద్యావిధానాన్ని మనం ఏర్పాటుచేసుకోవాలి, విలువపూరితమైన విద్యావిధానాన్ని ఎలా అందించాలని చూశాను. చిన్నప్పటి నుంచే వారికి అందిస్తే, పెద్దగా పెరిగిన తరువాత, వారికి పూర్తి అవగాహన ఏర్పడుతుంది. జీవితానికి సక్రమైన మార్గం ఏర్పడడానికి అవకాశం ఉంటుంది.

మనం చిన్నప్పటినుంచి, ఏమిచెప్పుతున్నామంటే, మీరు బాగా చదవాలి, బాగా డబ్బుసంపాదించాలి, బాగా చదవాలి ఇంకాబాగా డబ్బు సంపాదించాలి. అంటే, డబ్బుమీద మాత్రమే పూర్తిగా తల్లిదండ్రులు కూడా దృష్టి కేంద్రీకరిస్తున్నారు. సమాజంలో డబ్బు ఎక్కువ ఎవరికి ఉంటే, వారికి గుర్తింపువస్తుందని మనం అనుకొంటున్నాం. డబ్బుకు మాత్రమే పాధాన్యత నిస్తున్నాం. విలువలకు ప్రాధాన్యత ఇవ్వడం లేదు. తల్లిదండ్రుల మీద ప్రేమ అవసరం ఉందా లేదా, తోటివారికి సహాయం చేయాలా లేదా, ఏవిధంగా మనం పరోపకారానికి సహాయం చేయాలి. ఇలా మనం ఏవిధమైన విషయాలు వారికి చెప్పడం లేదు.

మ. 1.00

చెట్టు ఫలాన్ని ఇస్తుంది అంటే ఎందుకోసం ఇస్తుంది పరోపకారం కోసం ఇస్తుంది, ఆ చెట్టు ఫలాన్ని ఆశించదు, ఆ చెట్టు ఫలాన్ని భుజించదు మరొకరికి అందించడానికి మాత్రమే ఆ చెట్టు ఉపయోగపడుతుంది. పరోపకారాయ వహంతినద్యా. పరోపకారం కోసమే నదులు ప్రవహిస్తాయి. పరోపకారాయ గృహంతిగా, గోవులు, గేదెలు తమ పాలు తాము త్రాగవు. పరోపకాయాం మిదం శరీరం. శరీరంలో ఉన్న అన్ని అవయవాలు మనం ఉపయోగించుకొని మన తదనంతరం కూడా మిగిలిన వారికి ఉపయోగపడే విధంగా జీవితాన్ని సాగించాలని చరితార్థమైన జీవితాన్ని సాగించాలని భావించకపోతే కూడా సమాజంలోఅసంతృప్తి పెరిగిపోతుంది . ప్రపంచంలో డబ్బు వల్ల మాత్రమే శాంతి వస్తుందంటే నాకు నమ్మకం లేదు. అలాగైతే ఇప్పుడు అమెరికాలో కానీ ఆంధ్రప్రదేశ్‌లో కానీ ఆత్మహత్యలు లేదా అసంతృప్తి జ్వాలలు కానీ ఇవి డబ్బు లేక మాత్రమే జరగడం లేదు. విద్యా విధానం

లోపం వల్ల, విద్యా విధానం విలువలు వారికి సరిగ్గా చెప్పలేకపోవడం వల్ల, వాళ్లకు అందించలేకపోవడం వల్ల, యువతరాన్ని సరిగ్గా తయారు చేయలేకపోవడం వల్ల ఇలాంటి అసంతృప్తి జ్వాలలు ప్రజ్వరిల్లుతున్నాయని నేను భావిస్తున్నాను. ఇంకొక విషయం ఏమిటంటే ఉపాధ్యాయులు తమ వృత్తిని స్వీకరించడానికి ముందే తెలుసు మాకు ఇంత జీతం వస్తుంది, మాకు ఇన్ని సౌకర్యాలు ఏర్పడతాయి, వాళ్లు జీతం కోసమే పని చేయడం లేదు . కొన్ని ఆదర్శాల కోసం, కొన్ని విలువల కోసం, కొన్ని అద్భుతమైన జీవితపు సేవలను అందించాలనే ఉద్దేశ్యంతో వాళ్లు ప్రయత్నం చేస్తున్నారు . అలాంటి వాళ్ల పట్ల నా ఉద్దేశ్యంలో మా మంత్రిగారు కూడా ఇక్కడే ఉన్నారు కాబట్టి ఒక ప్రత్యేకమైన కాలనీ ఏ విధంగా NGO కాలనీ ఉంటుందో, ఏ విధంగా లాయర్స్ కాలనీ ఉంటుందో, ఏ విధంగా డాక్టర్స్ కాలనీ ఉంటుందో, ఏ విధంగా మిగతా IV class ఎంప్లాయీస్ కాలనీ ఉంటుందో ఒక ఉపాధ్యాయునికి కూడా ప్రత్యేకమైన టీచర్సు కాలనీ కూడా ప్రతి మండలంలో ఏర్పాటు చేస్తే బాగుంటుందని నేను భావిస్తున్నాను.

రెండవ విషయం ఏమిటంటే ఇప్పటి వరకు మనకు అక్షరాస్యత లేదని మనం బాధ పడుతున్నాం. స్వాతంత్ర్యం వచ్చి అరవై సంవత్సరాలు అయింది మనం ఇప్పటి వరకు సంపూర్ణ అక్షరాస్యత సాధించలేదు. సంపూర్ణ అక్షరాస్యత అంటే ఇందులో బ్రహ్మ పదార్థం ఏమిటో నాకు అర్థం కావడం లేదు . కొన్ని వందల పెద్ద పెద్ద కార్పోరేట్ సంస్థలు, పెద్ద పెద్ద పరిశ్రమలు ఉన్నాయి . మనకు 1104 మండలాలు, 23 జిల్లాలు ఉన్నాయి. HAL లాంటిది BHEL లాంటిది ప్రైవేట్ సంస్థలకు కానీ ప్రభుత్వ సంస్థలకు కానీ అప్పజెప్పి ఇదిగో సంవత్సరానికి నాలుగు మండలాలను కానీ నాలుగు జిల్లాలను కానీ దత్తత తీసుకొనే ఏర్పాటు చేయాలి. ఇందులో సంపూర్ణ అక్షరాస్యత తీసుకువచ్చే బాధ్యత మీది అని అంటే వారు చాలా చక్కగా అభివృద్ధి తీసుకువచ్చే అవకాశం ఉంటుంది. ఇది నేను చెబితేనో, మంత్రిగారు చెబితేనో కాకుండా ముఖ్యమంత్రి, ప్రధానమంత్రి స్థాయిలో ఒక మీటింగు ఏర్పాటు చేసి అక్కడ గనుక మీరు డైరెక్షన్ ఇచ్చి ఉంటే within one year it will be completed, I am sure about it.

పదవ తరగతి పరీక్షలు ఇచ్చిన పిల్లలు ఉన్నారు . ఇంటర్మీడియట్ చదువుతున్న పిల్లలు ఉన్నారు . బి.యస్.సి చదువుతున్న పిల్లలు ఉన్నారు, ముఖ్యంగా ఆర్ట్సు చదువుతున్న పిల్లలు ఉన్నారు . వీళ్లకు గనుక మనం పరీక్షలలో నాలుగు మార్కులు ఇవ్వగలం, అయిదు మార్కులు కలుపగలం, కానీ each one teach ten పది మందిని కనుక అక్షరాస్యులను చేయగల్గితే బాగుంటుంది.

(అంతరాయం)

ఇప్పటికీ ఆంధ్రప్రదేశ్‌లో 1 కోటి 32 లక్షల మంది పిల్లలు నిరక్షరాస్యులుగా ఉన్నారు . వీరిని అక్షరాస్యులుగా చేయడానికి ఒక సంవత్సరం చాలు అధ్యక్షా. పది లక్షల మంది పిల్లలకు ఒక్కొక్కరికీ each one teach ten అని చెప్పగలిగితే, ప్రోగ్రాం ఇవ్వగలిగితే, ఒక ప్లాన్ ఇవ్వగలిగితే పదవ తరగతి వాళ్లకు ఒక ఇన్‌సెంటివ్ ఇవ్వగలుగుతాం అనే మాట ఇవ్వగలిగితే ఒక సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ మొత్తం అక్షర క్రమంలో కూడా మొత్తం ఇండియాలోనే ఫస్టు కావడానికి అవకాశం ఉంటుందని భావిస్తూ ఈ అవకాశం ఇచ్చిన మీకు హృదయ పూర్వక అభినందనలు తెలుపుతూ ప్రభుత్వం ప్రతిపాదించిన బడ్జెట్ ప్రతులను మనస్పూర్తిగా అభినందిస్తూ సెలవు తీసుకుంటున్నాను .

శ్రీ పి. సుబ్బారెడ్డి:- అధ్యక్షా, ఉపాధ్యాయ, ఎం .ఎల్.సిలుగా ఇక్కడికి వచ్చినందుకు, ఒక మంచి సబ్జెక్టు మీద మాట్లాడే అవకాశం కల్పించిన హౌజ్‌ను, ఛైర్మన్ గారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అసలు పట్టు బట్టిందే ఉపాధ్యాయ, ఎం .ఎల్.సి ల విద్యా విధానం మీద చర్చ జరగాలని . ముగ్గురు మంత్రులు విద్యా విధానం గురించి మూడు రకాల విధాన పత్రాలు ఇచ్చారు. కానీ నేను విధాన పత్రాలుగా అనుకోవడం లేదు . మొన్న గవర్నర్ ప్రసంగంలో కానీ ఆ తర్వాత బడ్జెట్ ప్రసంగాన్ని బడ్జెట్‌లో ఉన్న విషంయాలను గమనించినప్పుడు నాకున్న భావన ఏమిటంటే 60 సంవత్సరాల సుదీర్ఘమైనటువంటి స్వాతంత్ర్యానంతరం కూడా దేశంలో, రాష్ట్రంలో ఇంకా 64 శాతం, 65 శాతం అక్షరాస్యతలోనే ఉన్నామంటే పాలకులు ఇంతవరకు పెట్టిన పెట్టుబడులు అన్నీ కేవలం వ్యాపార దృక్పథంతో చూశారన్న భావనతో నేను ఉన్నాను. వ్యాపార భావనతో చూశారన్న భావన దయచేసి పాలకులందరు కూడా విస్మరించి జాతి కోసం పెట్టుబడి పెడుతున్నాం, జాతి భవిష్యత్ కోసం పెట్టుబడి పెడుతున్నాం అనే భావనతో పాలక పార్టీలన్నీ ఉంటే పది కాలాల పాటు పాలక పార్టీలు పాలిస్తాయని కూడా నేను ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను . గత సంవత్సరం కానీ ఈ సంవత్సరం కానీ బడ్జెట్ పెంచారు కానీ మొత్తం ఖర్చు ఎంత, దానిలో మనకు కేటాయించింది ఎంత అని ఒకసారి గమనించినప్పుడు కేంద్ర ప్రభుత్వం కూడా 35 వేల కోట్లు, రాష్ట్ర ప్రభుత్వం 8 వేల 600 కోట్లు పైన ఇచ్చారు. కానీ శాతంలో చూసుకుంటే ఆనాడు కొఠారి చెప్పినా ఎస్పాల్ చెప్పినా, రాంమూర్తి గారి కమిటీ చెప్పినా ఈ కమిటీ రిపోర్టులన్నీ భద్రంగా గ్రంధాలయాలలో గ్రంధస్థం చేసి పాలక పార్టీలు స్వంత అజెండాలతో, స్వంత నిర్ణయాలతో విద్యా విధానం అమలు చేశారని నేను భావిస్తున్నాను . ప్రథమ సంవత్సరం చూడాలన్నారు మరి అందులో విధానం ఏమీ లేదు . అందులో ఎక్కడెక్కడ ఏమి లోటుపాట్లు ఉన్నాయి, అక్షరాస్యత శాతం ఎంత ఉంది , ఏ గ్రేడుకు ఎంత మంది పిల్లలు వస్తున్నారు అనే అంశాలు ఉన్నాయి . కానీ ఈ మధ్యన జర్మనీకి చెందిన నాన్ గవర్నమెంటల్ ఆర్గనైజేషన్ చేపట్టిన సర్వేలో తేలిన అంశం ఏమిటంటే భారతదేశం ఆర్థికంగా బాగా అభివృద్ధి చెందినప్పటికీ ప్రజలలో పేర్కొని పోయిన ఆర్థిక అసమానతలు కానీ మరియు సాంఘిక వైరుధ్యాలు కానీ కొనసాగుతూనే ఉన్నాయి దీనికి ప్రధానమైన కారణం అందరికీ సమానమైన విద్య అందలేదని, గుణాత్మకమైన విద్య అందలేదని చెబుతున్నాయి . దీన్ని బట్టి మనం అర్థం చేసుకోవలసింది కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 60 సంవత్సరాల కాలంలో విద్య మీద ప్రత్యేకమైన శ్రద్ధ పెట్టలేదనే అంశం మనకు అర్థం అవుతుంది. భారత దేశానికి మాత్రమే ఇది వర్తిస్తుంది అనుకోవద్దు ఇది ఆంధ్రప్రదేశ్‌కు కూడా వర్తించే అంశంగా మనము పరిగణలోకి తీసుకోవలసిన అవసరం ఉందని చెప్పి నేను మనవి చేస్తున్నాను. ప్రధాన మంత్రిగా పి.వి.నరసింహారావు గారు ఉండేటప్పుడు నేను వారికి ఒక లెటర్ ఉపాధ్యాయ విద్యార్థి నిష్పత్తి గురించి వ్రాయడం జరిగింది. ఈరోజు 1:40 ఎలిమెంటరీ స్కూల్సులో, 1:55 హైస్కూల్సులో పెట్టడం జరిగింది. అదే పక్కన ఉన్న ప్రైవేట్ పాఠశాలలు కానీ పబ్లిక్ పాఠశాలలు కానీ, కాన్వెంట్ పాఠశాలలు కానీ 1:25 తోనే ఈనాడు నడుస్తున్నాయి.

మ. 1.10

ఎలిమెంటరి స్కూల్స్‌లో only 1:55 హైస్కూల్స్‌లో పెట్టడం జరిగింది. అదే ప్రక్కనున్నటువంటి ప్రవేటు పాఠశాలల్లో గాని, పబ్లిక్ పాఠశాలల్లో గాని, కాన్వేంట్ పాఠశాలల్లో గాని, 1:25తోటి ఈనాడు నడుస్తున్నాయి. దయచేసి మనం ఆలోచన చేయాల్సింది మన ప్రభుత్వ పాఠశాలలను స్ట్రెంతన్ చేయాలంటే ఉపాధ్యాయ, విద్యార్థి నిష్పత్తిని 1:25గా వుంచాల్సినటువంటి

అవసరంవుంది. ఈ విషయములో ఆనాడు వున్నటువంటి గౌరవ ప్రధాన మంత్రి అయిన స్వర్గీయ పి.వి.నరసింహరావు గారు కూడా ఈ అంశాన్ని పరిశీలిస్తామని చెప్పి కూడా వారి లెటరులో చెప్పడం జరిగింది. అధ్యక్షా, ఇంతకుముందే పి.వి. రంగారావు గారు విద్యా మంత్రిగా వుంటూ ఇప్పుడు కౌన్సిల్ నుంచి ఆయన రెండు మంచి మాటలు చెప్పారు. పరోపకారార్థ మిదం శరీరం. అంటే ఇతరుల కోసం ఈ శరీరాన్ని ఉపయోగించాలని. మానవత్వ విలువలు, నైతిక విలువలను పెంపొందించేటటువ ంటి అంశాలను including school education, intermediate education, higher education and technical education. చదువుతో పాటు సంస్కారం కూడా నేర్పేటువంటి, విలువలు నేర్పేటువంటి ది కూడా అందులో నిమిడిక్రృతమై వుండాల్సిన అంశంగా నేను ఇక్కడ మనవి చేస్తున్నాను. ఇన్ని రకాల పాఠశాలలు మన రాష్ట్రంలో వున్నాయంటే నిజంగా ఆశ్చర్యపోవాల్సి వస్తుంది. మన రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు, పంచాయితీరాజ్ పాఠశాలలు, ఆశ్రమ పాఠశాలలు, సెపరేట్‌గా ఎయిడెడ్ స్కూల్స్, అన్‌ఎయడెడ్ స్కూల్సు అన్ రికనైజుడ్ స్కూల్స్, బాలికల కోసం సపరేటుగా కస్తూరిభా పాఠశాలలు, వెలుగుపాఠశాలలు, అట్లే సోషల్ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్, మరి ఎ.పి. రెసిడెన్షియల్ పాఠశాలు, ఇన్ని రకాల పాఠశాలలు అందరికి ప్రభుత్వ విద్య అందించడం కోసమే కదా. మరి జాతి, మత, కుల విచక్షణ లేకుండా విద్యనందించాలని రాజ్యాంగ స్ఫూర్తి చెప్పినటువంటి అంశాన్ని మనం ఇన్ని రకాల పాఠశాలలు చదువు చెప్పడానికి అవసరమా. అందుకని దయచేసి మేధావి వర్గం ఆలోచన చేయండి. మంత్రులందరూ కూడా దయచేసి ఆలోచన చేయండి. కామన్ ఎడ్యుకేషన్ సిస్టమ్, కామన్ స్కూల్ సిస్టమ్ ను తీసుకువచ్చే ఆలోచన చేయాలి. పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం వున్నటువంటి ఈ సిసమును తీసుకురావడానికి ప్రయత్నం చేయాలి. ఇప్పుడు ఈ విషయాన్ని ఎందుకు చెబుతున్నానంటే స్కూల్స్ విషయంలో ఒకే సిలబస్, ఒకే కరిక్యులం, ఒకే పరీక్షా విధానం వున్నప్పుడు, ఇన్ని రకాల పాఠశాలలు అవసరమా అన్నది ఒకసారి ప్రజాస్వామ్యయుతంగా మనం అందరం ఆలోచన చేయాల్సిన అవసరం వుంది. ఇన్ని రకాల పాఠశాలల స్థానంలో ప్రభుత్వ అజమాయిషీలో అందరికి సమానమైన, గుణాత్మకమైన విద్యను అందించేందుకు ఈ కామన్ స్కూల్ సిస్టమ్ కావాలని చెప్పి నేను నా అభిప్రాయాన్ని స్పష్టంగా వ్యక్తం చేస్తున్నాను. ఇది లేకపోవడం వలనే ఈరోజు మనం ఇంత సంక్షోభానికి గురైనామనే విషయాన్నికూడా నేను మనవి చేస్తున్నాను. ఇక నేను పాఠశాలకు సంబంధించినటువంటి మౌలిక వసతులకు సంబంధించి నేను చెప్పదలచుకోలేదు. వాటిని వారే ఆల్‌మోస్టు తన రిపోర్టుల్లో పొందుపరచారు కాబట్టి మౌలిక వసతులు అన్నీ కూడా వుండాల్సినటువంటి అవసరం వుంది. ఇంతకుముందు అంటే భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చినాక, ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తరువాత ఎన్ని స్కూళ్లు వున్నాయో, ఆ స్కూల్స్ ఈరోజు లేవు. ఈరోజు స్కూల్స్ విపరీతంగా పెరిగినాయి. కాలేజీలు విపరీతంగా పెరిగినాయి. అట్లే టెక్నికల్ కాలేజీలు కూడా విపరీతంగా పెరిగినాయి. దీన్ని ఒకసారి గుర్తు పెట్టుకున్నప్పుడు మన పర్యవేక్షణ చేసే అధికారులు కేవలం ఫైళ్ల వరకే పరిమితం అవుతున్నారు. ఆఫీసుల్లో కూర్చొని ఫైళ్లు చూసుకోవడానికే పరిమితమవుతున్నారు తప్ప పర్యవేక్షణ చేయుట కొరకు తిరిగేదానికి వారికి సమయం కూడా దొరకడం లేదు కాబట్టి దయచేసి పర్యవేక్షణాధికారుల సంఖ్యను పెంచాల్సినటువంటి అవసరం వుందని నేను ఈ సందర్భముగా మనవి చేస్తున్నాను. ఉపాధ్యాయులకు సంబంధించి కూడా ఒక మాట నేను మనవి చేయదలచుకున్నాను ఈ సందర్భముగా. అన్ని స్థాయిల్లో, అసలు ఈ వృత్తిలోకి వచ్చేటప్పుడే ఈ వృత్తి యొక్క విలువ ఏమిటో, ఈ వృత్తి యొక్క ప్రవృత్తి ఏమిటో, ఈ వృత్తి యొక్క ధర్మమేమిటో తెలుసుకుని మనం ఇక్కడకు వచ్చాం. కాబట్టి మన దగ్గరకు వచ్చేటటువంటి

పేద, బడుగు, బలహీన వర్గాల బిడ్డల యొక్క అభ్యున్నతిని తన సొంత బిడ్డలలాగా మనం ఎప్పుడైతే చూసుకోగలమో, ఆ పద్ధతిలో మనం ఆలోచించగలమో, ఆ వృత్తి ధర్మాన్ని ఎప్పుడైతే మనం నిర్వర్తించగలమో అప్పుడే దానికి తగిన న్యాయం చేకూర్చిన వాళ్లమవుతాం .

(అంతరాయం)

మిష్టర్ డిప్యూటి ఛైర్మన్: మిష్టర్ రామయ్య గారు.

శ్రీ చుక్కా రామయ్య: అధ్యక్షా, విధానపరమైనటువంటి యొక్క సమస్యలపైన చర్చ పెట్టడం చాలా ముదావహం . ఈ చర్చ యూనియన్ బడ్జెటు వచ్చిన తరువాత ఆ బ్యాక్ గ్రౌండ్‌లో మాట్లాడితే విధానం, నిర్ణయం అవుతుందని నేను అనుకుంటున్నాను. యూనియన్ బడ్జెటులో ఒక మేజర్ షిఫ్టు వచ్చింది. ఇప్పటి వరకు మనం హయ్యర్ ఎడ్యుకేషన్‌ను, ప్రయిమరీ ఎడ్యుకేషన్‌నుతో పోల్చేటటువంటి యొక్క భావన వుండేది. ఇప్పుడు మనం హయ్యర్ ఎడ్యుకేషన్ యొక్క బడ్జెటును 52 శాతానికి పెంచారు. కాబట్టి హయ్యర్ ఎడ్యుకేషన్‌ను ఇప్పుడు మెరిట్ గల ఏరియాగా గుర్తించబడాలి అని నేను అడుగుతున్నాను. ఇప్పటివరకు ఫండ్స్ లేవని హయ్యర్ ఎడ్యుకేషన్‌ను మనం ఉపేక్షిస్తూ వచ్చాం . కాబట్టి దీని దృష్ట్యా పాలసీ ఏ రకంగా ఉండాలనేది నిర్ణయించాలని నాయొక్క మనవి. రెండవది మన యొక్క పాయింట్స్ చెబుతాను. టైం ఎక్కువగా తీసుకోను. వయోజన విద్యగురించి మొదటిది. అన్ని దేశాల్లో కూడా వయోజన విద్యకు చాలా ప్రాధాన్యత ఇవ్వబడుతూ వున్నది. దానిలో యూనివర్శిటీలు చాలా ప్రధాన పాత్ర వహించాయి. మనకు ఇక్కడ పదహారు, పదహేడు యూనివర్శిటీలు వున్నాయి. అందులో వాటి యొక్క పాత్ర ఏమిటి. అది కూడా మనం నిర్వర్తిస్తే చాలా బాగుంటుందనేది నా అభిప్రాయం . అదే కాకుండా గ్రాడ్యుయేట్ అయిన వాడు, కనీసం దేశం ద్వారా తనకు జరిగినటువంటి యొక్క సహాయానికి ఋణ విముక్తి కోసమైనా కాని, ఒక ఇరవై, ముప్పై మందిని అతను ఎడ్యుకేట్ చేస్తే చాలా బాగుంటుంది. అది సర్టిఫికేట్లో వ్రాస్తే అతను సోషల్ కమిట్‌మెంట్ అయ్యేటటువంటి అవకాశం వుంటుంది. కాబట్టి ఇతర దేశాల్లో ఈ ప్రయోగం చేశారు. మన దేశంలో కూడా హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్ర ములో ఇలాంటి ప్రయెగం చేశారు. కాబట్టి యూనివర్శిటి వారు వచ్చే సంవత్సరమైన గాని, వాళ్లు ప్రతి గ్రాడ్యుయేట్‌కు ఇటువంటి నిబంధన పెట్టడానికి ఏమైనా ప్రయత్నం చేయాలని, చేస్తారా అని మంత్రి గారిని అడుగదలచాను. తరువాత ప్రయిమరి ఎడ్యుకేషన్ విషయానికి నేను వస్తున్నాను. రైట్ ఆఫ్ ఎడ్యుకేషన్‌కు మీరు బిల్లు పెట్టారు. ఇప్పటి వరకు కూడా దాని యొక్క సబ్‌సెక్వెంట్ లెజిస్లేషన్‌లో లేదు. దాని గురించి కూడా మీ విధానంలోపల ఏ మార్పు తీసుకువస్తారో చెప్పవలిసిందిగా అడుగుతున్నాను. అదే కాకుండా ప్రయిమరి స్కూల్స్‌లోపల ప్రధానమైనటువంటి అంశాలనుచూసినట్లయితే 62,162 ప్రాథమిక పాఠశాలలున్నాయి. టీచర్ను, విద్యార్థుల యొక్క రిలేషన్స్ చూసినట్లయితే చాలా బాగ వున్నది. 1:29 నిష్పత్తిలో వున్నదని మీరు చూపించారు. అంతవరకు బాగానే వున్నది కాని, స్టాండర్డ్స్‌పడిపోతున్నాయి? ఎందుకొరకు స్టాండర్డ్స్ పడిపోతున్నాయి. ఒకసారి మీరు ఆలోచించవలిసిందిగా నేను అడుగుతున్నాను. మనం మూడు పాయింట్స్‌లో ఫెయిల్ అవుతున్నాము. అందులో మొదటిది టీచర్ యొక్క పాయింట్‌లో ఫెయిల్ అవుతున్నాం. మనం తీసుకుంటున్న టీచరు, బి.ఏ. బి.ఇడ్.స్‌ను లేకుంటే హయ్యర్ క్వాలిఫికేషన్ వాళ్లను తీసుకుందాం . మీకు అండర్ క్వాలిఫికేషన్ ఎంత డేంజరసో, ఓవర్ క్వాలిఫికేషన్ కూడా అంతే డేంజరస్. కాబట్టి ప్రభుత్వాలతో కేంద్ర ప్రభుత్వం ఆలోచించి డైట్స్ పెట్టండని అడిగారు. డైట్స్‌ను మనం కనుక పెట్టగల్గినట్లయితే దానిలో వచ్చేటటువంటి ఉపాధ్యాయుడు ఆ ప్రాంతానికే

అంకితమయివుంటాడు. ఇతర దేశాలల్లో ప్రైమరి ఎడ్యుకేషన్ కొరకు కావల్సిన టీచరును ఆ యొక్క సెక్టారుకే పరిమితం చేస్తున్నారు. కాబట్టి డైట్ పైన మీరు ఏవిధమైన నిర్ణయం తీసుకుంటున్నారో చెప్పండి అని నేను అడుగుతున్నాను. మూడవది అధ్యక్షా, మన యొక్క స్టాండర్డ్స్ పడిపోవడానికి కారణం ఎక్స్‌పాన్షన్ కాదు. మానిటరింగ్ సరిగ్గా జరుగుట లేదు. మానిటరింగ్ చేయడానికి మీరు దాన్ని ఏ విధంగా పరిపుష్టం చేస్తారో చెప్పవల్సిందిగా కోరుతూ, నేను దానికి ఆల్టర్‌నేటివ్ ముందు చెబుతున్నాను. ఒకటి ఈనాడు వున్నటువంటి ఒక యం .ఇ.ఓ. 80, 90 స్కూల్స్‌ను పర్యవేక్షిస్తున్నారు.

మ.1.20

అసలు టీచర్సుకి ఇన్స్‌పెక్షన్ ఏమిటి? టీచింగ్ లోపల ఇన్స్‌పెక్షను ఉండదు. మానిటరింగ్ ఉంటుంది. ఇన్స్‌పెక్షను ఉండదని మనవి చేస్తున్నాను. ఇన్స్‌పెక్షన్ ధోరణి తప్పు. తప్పు పట్టే ధోరణి పోవాలి. టీచరు తప్పు చేస్తే కరక్టు చేయండి గాని, ఇన్స్‌పెక్షను అని పోలీసు ఎస్ఐ తీరుగా జరగదని మనవి చేస్తున్నాను. కాబట్టి దయచేసి వచ్చే సంవత్సరం నుండి అయినా ఒక్కొక్క ఎంఇవోకి 1:20 అని పెట్టండి. కనీసం సాలీనా మూడు సార్లు అయినా ఆయన తిరగాలి. ఆ విధంగా టీచరును ఎవాల్యుయేట్ చేయాలి. నేనిక్కడ చెప్పను గానీ, దీని మీద చాలా వర్కు జరిగింది. కావాలంటే డిపార్టు మెంటుకి ఆల్టర్నేట్ మార్గం చూపిస్తాను.

ఇక రెండవది, మిడ్ డే మీల్సు స్కీము. అన్నం పెడుతున్నాం గానీ వారికి భిక్షాటన తీరుగా పెడుతున్నాం. ఎందుకోసం ఈ మిడ్ డే మీల్సు పెడుతున్నాం? తల్లీ పిల్లలకు ఇంట్లో న్యూట్రిషన్ ఫుడ్ లేదు కనుక, సబ్జెక్టు బాగా అర్థం కావాలి కనుక పుష్టికరమైన ఆహారం అని మిడ్ డే మీల్సు పెడు తున్నాం. కాని ఇంట్లో దానికంటే అధ్వాన్నంగా మనం భోజనం పెడుతున్నాం. ఇది మిడ్ డే మీల్సు లక్ష్యం కాదు. బిక్షగాళ్లకు పెట్టడంలాగా కాదు. ఇతర దేశాలలో శ్రీమంతులు, దరిద్రులూ అందరూ కలిసి భోజనం చేస్తారు. ఒక స్టాండర్డు భోజనం పెడతారక్కడ. శ్రీమంతులైతే ఛార్జి చేస్తారు. దరి ద్రులైతే ఫ్రీగా పెడతారు. మన దేశంలో మన వద్ద చూడండి. పాలేరుకు పెట్టే అన్నం లాగా కూడా లేదు. ఇంట్లో మన భోజనం వేరుగా ఉంటుంది. కాబట్టి పాలేరు భోజనం పెట్టకండి. అందరం తినే భోజనం పెడితే, పిల్లవాడు తినే పరిస్థితి ఉంటుంది. మన మిడ్ డే మీల్స్‌లో కేవలం ఎస్‌సి, ఎస్‌టి లకు హీనమైన భోజనం పెడుతున్నాం. పిల్లలు అన్నం పారేస్తున్నారు.

అధ్యక్షా, దాని తర్వాత ఎన్‌రోల్‌మెంటు బాగా పెరిగింది. నేను రిపోర్టు చదివేను. డ్రాపవుట్స్ కూడా బాగా పెరిగాయి. ఎందుకు పెరిగాయి? ఈ డ్రాపవుట్స్ తగ్గడానికి ముఖ్యంగా ఆడపిల్లల పరి స్థితి. టాయిలెట్స్, ఇతర ఇన్‌ఫ్రాస్ట్రక్చరు ఎలా ఉంది? దానిని గురించి యు.టి.ఎఫ్. ఉపాధ్యాయ సంఘం సర్వే చేసింది. ఏ కాలంలో ఎంత ఇన్‌ఫ్రాస్ట్రక్చరు ఇవ్వడం జరిగింది?

అధ్యక్షా, ఒక్కొక్క ఏరియా గురించి పాయింట్సు చెబుతున్నాను. అప్పర్ ప్రైమరి స్కూల్సు గురించి. అప్పర్ ప్రైమరీ స్కూల్సు ప్రధానమైన భాగం. 6 నుంచి 7 వ తరగతి అనేది. ఆ భాగం లోపల ఇప్పటి వరకూ స్టాండర్డ్సు ఏమి రావాలో చెప్పడం లేదు. 7వ క్లాసు ఎగ్జామ్సు మనం తీసివేశాం. పరీక్షలు పోయాయి, చదువు పోయింది అనుకుంటున్నారు తల్లిదండ్రులు. India has an

examination system. India does not have an education system అంటారు అందుకే. దానిని దృష్టిలో పెట్టుకోండి. ఎగ్జామినేషన్ తీసివేయడం ప్రధానం కాదు. ఎగ్జామినేషన్ తీసివేసి నందుకు నేను ధన్యవాదాలు చెబుతున్నాను పిల్లవాడి మీద స్ట్రెస్ తీసివేసినందుకు. అది మంచిగానే ఉంది. కాని స్టాండర్డ్స్ ఫిక్సప్ చేయండి.

అలాగే సోషల్ వెల్ఫేర్. తర్వాత ట్రైబల్ వెల్ఫేర్ హైస్కూల్సును ఒకసారి పరిశీలించండి. అమోఘమైన రిజల్ట్స్. పి.వి. నరసింహారావు గారి గొప్పదనం. దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని ప్రయోగం మన రాష్ట్రంలో చేశారు. చాలా అద్భుతమైన రిజల్ట్స్ తీసుకువచ్చారు. ఈ నాటికీ హైస్కూల్సులో మంచి రిజల్ట్సుకు కారణం పి.వి. నరసింహారావు గారి ఆలోచనా విధానమే అని మనవి చేయదలచాను. అలాంటి స్కూల్సును ప్రైవేటు యాజమాన్యాలకు అప్పగిస్తున్నారు మీరు. దళారులకు అప్పగించేలాగా చేస్తున్నారు. విద్యార్థులకు ప్రభుత్వమే జవాబుదారీగా ఉండాలని కోరుతున్నాను. కొత్త వ్యాపారులకు అందజేస్తున్నారు. పబ్లిక్ అమౌంటును ప్రైవేటు యాజమాన్యాలకు ఇచ్చే కొత్త పద్ధతి తయారవుతోంది. కమ్యూనిటీ పార్టిసిపేషను పేరు మీద కొత్త దళారులకు అప్పజెప్పి, డబ్బు కేటాయించి, సోషల్ జస్టిస్ చేయని మనుష్యులకు అప్పగిస్తే సూల్సు నాశనం అవుతాయి. పి.వి. నరసింహా రావు గారి ఆశయం నాశనం అవుతుంది.

శ్రీ పోచిం రెడ్డి సుబ్బా రెడ్డి : అధ్యక్షా, చర్చ బాగా విస్తృతంగా జరగని నేపథ్యంలో మంత్రులు నలుగురు ఉన్నారు. వారి అధ్యక్షతన, ఎవరెవరికి విద్య మీద ఇంట్రెస్టు ఉందో వారితో ఒక కమిటీ వేసి, పూర్తి వివరాలు సేకరించిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వం విద్యావిధానం పెడితే బాగుంటుంది.

శ్రీ డి. శ్రీనివాస్ : అధ్యక్షా, సుబ్బారెడ్డి గారు ఏం మీటింగు అంటున్నారో మాకు అర్థం కావడం లేదు. మీ టీచరు ఎమ్మెల్సీలు, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీలు రోజూ ఏదో సందర్భంలో కలుస్తూనే వున్నారు నన్ను. వారానికోసారన్నా కలుస్తున్నారు. సుబ్బారెడ్డి గారూ, మీరూ మేమూ కలుస్తున్న సంగతి అందరికీ తెలియదు. తెలియాలి కదా. సమస్య గురించి మొన్న ప్రిలిమినరీ మీటింగు జరిగింది. ఫైలు సర్క్యులేషనులోకి పోయింది. పార్టుటైం ఎంప్లాయీస్ రెగ్యులరైజేషను గురించి. ఇష్యూస్ గురించి మీకు అవగాహన ఉంది. మీరు ఆ ఇష్యూస్ మీద మాకు రాసి ఇవ్వండి. రాసేక రిపోర్టు తెప్పించుకుని, సంబంధిత మంత్రులున్నారు. ఎవరెవరికి సంబంధించిందో చూసి, we have no objection for holding a meeting with you. We will be very pleased to do it.

అధ్యక్షా, సుబ్బారెడ్డి గారు ఏమడిగేరు? ఈ అంశం పైన ఇంట్రెస్టు ఉన్న ఎమ్మెల్సీలతో ఒక మీటింగు పెడతారా అని ఛైర్మన్ గారిని అడిగేరు. దానికి జవాబుగా మేము సిద్ధంగా ఉన్నామని, ఇంట్రెస్టు ఉన్నవాళ్లు మీ మీ అంశాలను పంపించండి, సంబంధిత మంత్రులతో దాని రిపోర్టు తెప్పించుకుని అందరం కలిసి జాయింటుగా మీతో కలిసి చర్చించుకుందామన్నాను. దానికి పేర్లు చెప్పాలనా నేను?

శ్రీ కె.ఎస్. లక్ష్మణ రావు : అధ్యక్షా, ఉన్నత విద్యాశాఖకు సంబంధించి ఒక విధానపత్రం, ప్రాథమిక విద్యకు సంబంధించి ఒక విధాన పత్రం మాకు ఇచ్చారు. మేము వాటిని అధ్యయనం చేశాము. ఈ రెండింటింలో ఎక్కడా కూడా ఎయిడెడ్ కళాశాలల గురించి గాని, ఎయిడెడ్ పాఠశాలల గురించి గాని ప్రస్తావన లేదు. ఈ రాష్ట్రంలో ప్రభుత్వ కళాశాలలు, ప్రభుత్వ స్కూళ్లు, జడ్‌పి స్కూళ్లతో బాటు చారిత్రకంగా ఎయిడెడ్ కళాశాలలు, స్కూళ్లు ప్రధాన పాత్ర వహిస్తున్న సంగతి మనకందరకూ తెలుసు. హైదరాబాదులో వివి కాలేజి, న్యూసైన్సు కాలేజి, వరంగల్లులో సికె కాలేజి, జవహర్ భారతి, కావలిలో ఉండే కాలేజి, ఎసి కాలేజి, లయోలా కాలేజి వంటి గొప్ప గొప్ప కాలేజీలు ఉన్నాయి. మరి ఈ రోజు కాలేజీలలో ఆర్థిక మంత్రి గారి సర్వే ప్రకారం 2 లక్షల 40 వేల మంది పిల్లలు ఎయిడెడ్ కళాశాలల్లో చదువుతున్నారు.

మ. 1.30

రాష్ట్రంలో 179 శాతం ఎయిడెడ్ కళాశాలలు ఉన్నాయి. కాలేజీల్లో 2600 పోస్టులు ప్రస్తుతం ఖాళీగా ఉన్నాయి. ఎయిడెడ్ పాఠశాలల్లో తొమ్మిది వేల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. గౌరవనీయులైన మంత్రులు ఇక్కడ ఉన్నారు కాబట్టి, ఎయిడెడ్ వ్యవస్థను బాధ్యతగా స్వీకరించదలచుకొన్నారా, లేదా? ఆ పోస్టులను భర్తీ చేయదలచుకొన్నారా? లేదా. పరీక్షలకు సంబంధించి, అనేక సంస్కరణలు ఎటువంటి చర్చలు లేకుండా ప్రవేశపెడుతున్నారు. ఏడవ తరగతి పరీక్షలను రద్దు చేశారు. ఉపాధ్యాయ సంఘాలు కోరితే కోరి ఉండవచ్చు. విద్యార్థులు ఒకటవ తరగతిలో చేరిన పిదప పదవ తరగతి వరకు ఎటువంటి కామన్ ఎగ్జామినేషన్ కూడా లేదు. అధికారులు వారి ఇష్టానుసారం కాకుండా, ప్రత్యామ్నాయ విధానం ఏ విధంగా ఉండాలి, పరీక్ష అంటే విద్యార్థులపై వత్తిడి లేకుండా ఎట్లా ఉండాలి అనే విధానాలు తీసుకురావడానకి విద్యావేత్తలతో పరీక్షల కమీషన్ ఏర్పాటు చేయాలని కోరుతున్నాను.

మనం టెక్నికల్ ఇన్‌స్టిట్యూషన్స్, IIITలు, ఫార్మసీ కాలేజీలు పెడుతున్నాము, వీటి వల్ల సోషల్ సైన్సెస్ ప్రాధాన్యత, బేసిక్ సైన్సెస్ ప్రాధాన్యత కోల్పోతున్నది. సామాజికి శాస్త్రాలకు ప్రాధాన్యత ఇవ్వకపోతే, ఆ సమాజానికి నష్టం జరుగుతుంది. కాబట్టి నా సజషన్ ఏమంటే, ఉన్నత విద్యా మండలి ద్వారా ఏ విద్యార్థి అయినా సరే, ఎమ్.బి.ఏ., ఎమ్.సి.ఏ. బి.టెక్. ఐ.ఐ.ఐ.టి. ఏ కోర్సు చదివినా తప్పకుండా సోషల్ సైన్సెస్ పేపర్ చదివేట్లు సజస్ట్ చేయాలని కోరుతున్నాను. అంబేద్కర్ ఓపెన్ యూనివర్శిటీ సోషల్ సైన్సెస్‌లో ఒక పేపర్ ఉంది. ఆ పేపర్ లో హ్యూమన్ ఎవల్యూషన్ ఉంది. మానవుడి పుట్టుక దగ్గర నుండి నేటి వరకు ఏమి జరిగింది ఉంది. ఆ పేపర్ కోసం చదివితే మానవ విలువలు తెలుసుకోడానికి అవకాశం ఉంటుంది.

సర్వశిక్షా అభయాన్‌ని రాజీవ్ విద్యా మిషన్ అని పేరు మార్చుకొన్నాము. దానికి ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసుకొన్నాము. ఈ కార్యక్రమం ద్వారా మనం గదుల నిర్మాణం, పుస్తకాలు, మెటీరియల్స్ కొని ఇస్తున్నాము. అలాగే శిక్షణా కార్యక్రమాలు పెడుతున్నాము. ఈ శిక్షణా కార్యక్రమాలు, కొని ఇచ్చే పుస్తకాలు చాలా లో స్టాండర్డ్‌గా ఉన్నాయని తెలియజేస్తున్నాను. ఈ శిక్షణా కార్యక్రమాలను ఎలా నిర్వహించాలన్న మన టీచర్ ఎమ్.ఎల్.సి.లతో కానీ, ఉపాధ్యాయ సంఘాలతో చర్చించి చేస్తే బాగుంటుందని తెలియజెస్తున్నాను. వయోజన విద్యా కార్యక్రమాలు రాష్ట్ర వ్యాప్తంగా కుంటుపడుతున్నాయి. అనేక చోట్ల డెప్యూటీ డైరెక్టర్ల నియామకం లేదు. గుంటూరు జిల్లాలో అడల్ట్ ఎడ్యుకే

షన్ డెప్యూటీ డైరెక్టర్ చాలా కాలం నుండి లేరు. అక్కడ ఉన్న క్లర్కులకు పని లేకుండా పోయింది. అక్షరాస్యతా కార్యక్రమాలు చేయడానికి తగిన కార్యాచరణ ప్రణాళిక ఉండాలని కోరుతున్నాను. ఈ పాలసీ పత్రం ద్వారా, 80 శాతం పేద పిల్లలు ఎయిడెడ్ స్కూల్స్‌లో, ప్రభుత్వ, జిల్లా పరిషత్ స్కూల్స్‌లో చదువుతారు. వాటిని పటిష్టం చేయడానికి ఈ పాలసీ పత్రం దోహద పడాలని కోరుతూ నేను సెలవు తీసుకొంటున్నాను.

MR. DEPUTY CHAIRMAN : The House is adjourned to meet again at 4.30 pm to-day

( Then the House was adjourned at .1.37 pm) .

సా. 430

**(The House Re-assembled at 4-30 p.m. )**
**(The Hon'ble Chairman in the Chair).**

విద్యావిధాన వివరణ పత్రంపై చర్చ (కొనసాగింపు)

MR.CHAIRMAN: We go for reply of Minister.

SRI SYED ALTAF HYDER RAZVI : Chairman Sir,

MR.CHAIRMAN: for two minutes, I will allow

SRI SYED ALTAR RAZVI : Thank you Chairman Sir, Finally I got an opportunity to say some thing. Education is very important field, whether it is a state, country, community for the development, Education is the key, so it is very important subject for us. A few things I want to highlight here Sir. Economic survey which has come out on page number 266. The figures are given for the S.S.C. Exam pass percentage, for the year 2003-2004, it was 80.55%. Now it is coming down drastically. The pass percentage in the S.S.C. examination came down to 72.41% in 2004-05 and again in 2005-06 73.16% , 2006-07 only 71.65% . Sir, we need to address this issue. The pass percentage is going down alarmingly for various reasons. I feel it should bring to the notice of the Government. There are lot of things which are resulting in to this pass percentage being dropped. There are lack of facilities like infrastructure, teaching staff which are resulting into it. I have some figures from RTI. There are lack of facilities, in Primary schools common toilets 55% not there in 51 schools. In 51% Upper Primary schools there is lack of play ground , drinking water facilities, toilets for girls This is all resulting into major drop outs. The drop out rate has increased sir. Similarly degree colleges. There lot of posts which are vacant of Lecturer posts. Sanctioned posts were 4,373. The vacancies still lying are 1507. These figures are used and as far as Minority is concerned sir there are only 2 Urdu medium schools in the State. Two Urdu Medium schools which are working on its own premises and 58 are working as section along with some other schools. This is very sorry state sir Out of 713 Junior Colleges only 2 are exclusively for urdu medium. This is very alarming situation. I want to bring to the notice of the Government that, there are 9274 lecturer posts which were sanctioned by the State. Out of them, 4833 are presently working and 4441 are still vacant sir. Sir as far as the scholarship is concerned, the Government is not getting time to say that minorities are getting scholarship on

par with sir. Sir I will give some figures that the BC each BC student gets 5250 to 6100 per annum mainly for classes 3 to 7. At the same time, I would like to bring to the notice of the Government that 600 to 800 Rupees are being sanctioned from 6th to 10$^{th}$ for Minority students. Is this Justice? Is this way we call on par with BC Sir. These figures are sir 1/10 on what BC student gets. I want the Government to come out. It is not just on papers. Let us be practical here. There are other things which I want to bring to the notice of the Government. According to DSC 2003 there are certain posts which were lying vacant in the state has gone upto 20,193 in the state. All these posts are lying vacant. Sir, problem here, for the Government schools is multiple schools are working under one roof. There are figures I want to give, from the city. Sir in Isamiabazar there are 7 schools working under single roof. Can't imagine this. 6 in Goshamahal, 6 in Charminar, 5 schools in Chaderghat, 5 in Musheerabad it goes on the whole city. One building is carrying the burden of 6 to 7 schools. There are no proper facilities in these schools. The building conditions are deteriorated. So I want to bring to the notice of the Government, here that urgent need is there to look into the matter and sir in the Hyderabad District the Aided Schools are 368 out of which 68 schools have been closed for the last 2 years. Present 300 schools there are proposals to close down, another 50 schools planning to close under rationalization. How can it, we should take about expanding them providing infrastructure to the schools providing lecturers, teachers instead of all this. we are wasting time in closing the schools. They should concentrate on developing the infrastructure for the schools which we already have. Closing the schools is not the solution. Here I would like to bring to the notice of the Government, that the pass percentage of the SSC, the results which were there from the city Government Schools again alarming. 23 schools are below 18% result. 20 to 25% percentage in 108 schools. 40 % to 70 % in 28 schools. What is happening. Sir? Nothing has been done about Urdu . It is declared as second official language for the state. In the state, Urdu schools are not working in the proper shape Infrastructure is not there teachers appointment is not being taken up. Sir we talk about that we have given so much for scholarship still like that . In my question I had given notice for call attention. The Minister has given note on that. No figures have been given on that . The schools in Urdu language, the implementation of programmes, Urdu Minority Finance Corporation nothing is being down sir it is on paper it is just paper work. Practically there is nothing. So I want Government to get the things done practically. Urdu in the state and we call in medical terms. Ventilator of man to bring him back to revise. Urdu is ventilator I should say. Sir do Some thing it is not just paper work. It is very important that we should address this problem and get more teachers appointed and get more facilities for the schools.. So that minority students may benefit. They get educated and come out better human being and help the state and the country. Lastly Sir I Thank you for giving me this opportunity sir.

సా. 4.40

శ్రీ పి.సుధాకర్ రెడ్డిః అధ్యక్షా, శాసన పరిషత్తు ఏర్పడిన తరువాత, విద్యావిధానం మీద చర్చకు ఆహ్వానిస్తూ, మాకు అవకాశం ఇచ్చిన మీకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. మేము ఉపాధ్యాయులము కాబట్టి, మీరు బెల్లుకొట్టినట్లయితే మాకు మెట్టెకాయకొట్టినట్లు అనిపిస్తుంది. కాబట్టి, బెల్లు కొట్టకుండగా 10 నిమిషాలు సమయం ఇవ్వవలసినదిగా కోరుతున్నాను.

ప్రధానంగా ఆంధ్రప్రదేశ్‌లో విద్యకు సంబంధించినంతవరకు ప్రత్యక్షంగా, ముగ్గురు మంత్రివర్యులు ఉన్నా, వైద్య విద్యకు ప్రత్యేకంగా మరో ముగ్గురు మంత్రివర్యులు ఉన్నారు. అంటే,

మొత్తం ఆరుగురు మంత్రులు ఉన్నట్లు లెక్క. ప్రధానంగా రాజీవ్ విద్యామిషన్ మీద ప్రసంగించడానికి కూడా దానికి ప్రత్యేకమైన శాఖను ఏర్పాటు చేసారు. దానికి కూడా ప్రత్యేకమైన ధన్యవాదములు అర్పిస్తున్నాను. మొత్తం ఏడుగురు మంత్రులు ఉన్నట్టు లెక్క.

ఇప్పుడు, ప్రధానంగా అన్ని విషయాల మీద ప్రస్తావించాలంటే చాలా సమయం అవసరం ఉంటది. ఇదివరకే మాతోటి సహచరులు అన్ని విషయాల మీద బాగా ప్రసంగించారు. నేను మాత్రం రెండు అంశాలకు మాత్రమే పరిమితమవుతాను. ఒకటి, అక్షరాస్యతగురించి కొంత ప్రస్తావిస్తాను, మరొకముఖ్యమైన విషయం, మనమందరం కూడా మాతృభాషలోనే విద్యాబోధన సాగాలని ఆకాంక్షించినప్పటికీ కూడా, మన పిల్లలు మాత్రం ఆంగ్ల మాధ్యమంలో చదవాలనే ఆకాంక్ష వెలిబుచ్చుతున్నారు.

కాబట్టి, మనం కూడా ఆలోచించాలి, మన విద్యావిధానంలో మాతృభాషలో విద్యావిధానం కొనసాగాలన్నా లేకపోతే ఆంగ్లమాంధ్యమంలోనే కొనసాగాలన్నా అనేది కూడా నిర్ధారించుకోవలసిన అవసరం ఎంతైనా ఉన్నది. కాబట్టి, ప్రధానంగా అక్షరాస్యత విషయానికొచ్చినట్లయితే, మనమందరం సిగ్గు పడవలసిన అంశం ఉన్నది. ఎందుకంటే, ఈరోజు మొత్తం ఆంధ్ర రాష్ట్రంలో అక్షరాస్యత 60 శాతానికి దాటిలేదు. మనకు స్వాతంత్ర్యం వచ్చి 60 సంవత్సరాలయ్యింది. 60 సంవత్సరాల నుంచి కూడా మనం ఎన్ని పథకాలను చేపట్టినప్పటికి, ఆ పథకాల వల్ల కేవలం 60 శాతం మాత్రమే చేకూర్చుకోగలిగాము. దానిలో మహిళల శాతం మాత్రం ఇప్పటివరకు 50.43% వరకు మాత్రమే చేకురగలిగింది. ఇవాళ్ల యావరేజ్‌గా చూసుకుంటే 60.47 శాతం వరకే చేకూర్చుకోగలిగాము.

అందులో నా నియోజకవర్గం మహబూబ్‌నగర్, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలు కాబట్టి అత్యల్పమైన అక్షరాస్యత కలిగినటువంటి జిల్లా నా నియోజకవర్గంలో ఉన్నందుకు నేను కూడా సిగ్గుపడుతున్నాను. అందులో పాలమూరు, మహబూబ్ నగర్ జిల్లాలో మాత్రం అక్షరాస్యత శాతం 44.41 మాత్రమే. కాబట్టి, దాంట్లో కూడా ప్రత్యేకంగా గట్టు మండలంలో ఇప్పటికీ అక్షరాస్యత శాతం 24.41 మాత్రమే. ఈవిధమైన పరిస్థితులున్నాయి కాబట్టి, ప్రత్యేకంగా రాజీవ్ విద్యామిషన్ మంత్రిగారితో, అదేవిధంగా పాఠశాల విద్యాశాఖ మంత్రిగారితో కూడా విజ్ఞప్తి చేస్తున్నాను. మీరు నిధులు మంజూరు చేస్తున్నప్పుడు గాని, విద్యా పథకాలు చేపట్టేటప్పుడు గాని, ప్రత్యేకంగా వెనుకబడినజిల్లా అయిన మహబూబ్‌నగర్ జిల్లాకు, ప్రత్యేకమైన పథకాన్ని చేపట్టి, అక్షరాస్యత పెంపుదలకై మీరు కృషి చేయాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

ఎందుకంటే, మనమందరం కూడా భారత రాజ్యాంగంలో 45వ ఆర్టికల్ ప్రకారంగా, ఆనాడు స్వాతంత్ర్యం వచ్చిన తరువాత అందరం అనుకున్నది ఏమిటంటే, 6 నుంచి 14 సంవత్సరాల వయస్సు కలిగిన బాలబాలికలందరికి ఉచిత నిర్బంధ ప్రాథమిక విద్యను 10 సంవత్సరాలలోగా ఇస్తామనే హామీ ఇచ్చినాము. అంటే 1960 లోగా తప్పనిసరిగా సెంట్ పర్సెంట్ లిట్రేట్ చేస్తామనే మాట చెపుతూవచ్చాము. 60 పోయే, 70 పోయే, 80 పోయే, 2008కి వచ్చాము. ఇప్పటికైనా మన అక్షరాస్యత పెరగలేదు.

కాబట్టి, మన పథకాలు ఏవైతే ఉన్నాయో, మనం ఆశించినంత ఫలితాలను సాధించడంలేదు. కాబట్టి, ఇప్పటికైనా 60 సంవత్సరాలు గడిచిపోయింది కాబట్టి. పాలకులు, ప్రభుత్వాలు వైఫల్యం పొందిన మాట వాస్తవమనే మాట కూడా ఈ సందర్భంగా నొక్కివక్కాణిస్తున్నాను. ఎన్నో పథకాలను చేపట్టినాం. పయోజన విద్యా పథకం చేపట్టినాం, అనియతా విద్యా పథకాన్ని చేపట్టినాం, అక్షరాస్యత ఉద్యమాన్ని కూడా చేపట్టినాం. గ్రామగ్రామాలలో అక్షర సంక్రాంతి కార్యక్రమాలు చేసినాం, బడిబాట కార్యక్రమాలు చేసినాం. అయినా అక్షరాస్యతను పెంపొందించే పరిస్థితులు లేకుండాపోయినవి. ఓపెన్ స్కూల్ సిస్టం తీసుకొచ్చాం. అయినప్పటికీ కూడా మన అక్షరాస్యత మాత్రం పెరగలేదు. ఇన్ని పథకాలు కార్యక్రమాలు పెట్టినప్పటికీ కూడా కోట్లాది రూపాయలు వెచ్చించినప్పటికీ కూడా మన లక్ష్యాలు మాత్రం సాధింపబడలేదనడానికి చాలా సిగ్గుపడవలసిన పరిస్థితి వచ్చింది. లక్ష్యాలు సాధించక పోవడానికి గల కారణాలు ఏమిటీ అనేది సమీక్షించుకోవాలి.

మనమందరం కూడా అనుకున్నట్లుగా పేదరికంవల్ల మన దగ్గర అక్షరాస్యత పెరగడంలేదనే మాట వస్తున్నది. కాని, దీనికిమాత్రం నేను సమ్మతిని తెలియచేయను. ఎందుకంటే, పేదరికంలో అల్లాడుతున్న బంగ్లాదేశ్ మన ప్రక్కన ఉన్న దేశం. బంగ్లాదేశ్‌లో కూడా అక్షరాస్యత శాతం 80 శాతానికి మించి ఉన్నది. అక్కడ పెరూ అనే దేశం ఉన్నది, అక్కడ 50 శాతం ప్రజలు బీదరికంతో మ్రుగ్గుతున్న దేశం, ఆ పెరూ దేశంలో కూడా జి.ఎన్.పిలో కేవలం 2.9 శాతం పెట్టబడి పెట్టినప్పటికీ, అక్కడ 80 శాతం అక్షరాస్యత సాధించారు. మన దగ్గర ఇన్ని పెట్టుబడులు పెట్టినా మనం సాధించలేదు. కాబట్టి, అక్షరాస్యత పెరగకపోవడానికి కేవలం బీదరికం కారణమంటే నేను ఒప్పుకోను. కాబట్టి, బీదరికం కారణం కాదనేటువంటిది స్పష్టం చేస్తున్నాను.

అదేమాదిరిగా చాలామంది అంటారు, అధిక జనాభాకలిగినటువంటి దేశం కాబట్టి, మన దేశ జనాభా ఎక్కువ ఉన్నది కాబట్టి, అక్షరాస్యత సాధించలేకపోతున్నామనే మాట చెపుతూవస్తున్నారు. మనకున్న జనాభా కూడా ఎక్కువ కలిగిన దేశం చైనా దేశం. చైనా దేశంలో కూడా అక్కడ అత్యధికమైన జనాభా ఉన్నప్పటికీ కూడా అక్కడ అక్షరాస్యత శాతం సెంట్ పర్సెంట్, నూరు శాతం సాధించనటువంటి దేశం. ఆ విధంగా ఉన్నది కాబట్టి, అది కూడా కారణమంటే కూడా మనమందరం అంగీకరించరాదు.

అంతేకాకుండా, భిన్నమతాలు ఉన్నాయనే మాట వస్తున్నది, భిన్న ఆచారాలున్నాయనే మాట వస్తున్నది. అదేవిధంగా, పెక్కు భాషలు కలిగినటువంటి రష్యాలో, కూడా అందరికీ చదువు అందుబాటులోకి వచ్చింది. మనదగ్గర భాషలున్నప్పటికి కూడా, చదువు మాత్రం అందరికీ అందుబాటులోకి రావడం లేదు. అంతేకాకుండా, ముస్లీం ఆచార వ్యవహారాలు ఉన్నటువంటి దేశం, ఈరోజు బంగ్లాదేశ్‌లో మనం గమనించవచ్చు, బంగ్లాదేశ్‌ని ఆనుకొని ఉన్న వెస్ట్‌బెంగాల్ మొదలుకూడా ఈస్ట్‌బెంగాల్, వెస్ట్‌బెంగాల్ నుండి వచ్చింది. ఈస్ట్‌బెంగాల్‌లో 80 శాతం అక్షరాస్యత ఉంది, వెస్ట్‌బెంగాల్‌లో ఇప్పటికీ కూడా మనం గమనించవచ్చు అక్కడ అక్షరాస్యత 60 శాతం దాటలేదు. కాబట్టి అది కూడా మనం గమనించాలి.

ప్రక్కనున్న రాష్ట్రంలో, అక్కడ కూడా అక్షరాస్యత పెరగకపోవడానికి గల కారణమేమిటీ అనేది కూడా గమనించాలి. ముస్లీం దేశమైన భృనైదేశంలో అక్కడకూడా చూస్తే 90 శాతం అక్షరాస్యత ఉన్నటువంటి దేశం. ఆ విధంగా ముస్లీం ఆచార వ్యవహారాలు ఉన్నప్పటికికూడా, అదేవిధంగా బురఖా వేసుకున్నప్పటికి కూడా, అడవాళ్లందరికీ ఇళ్లలోనుండి వెళ్లరాదనే నిబంధన ఉన్నప్పటికి కూడా, అక్కడ 90 శాతం అక్షరాస్యత సాధించారు. మన దగ్గర మాత్రం ఆ విధమైన అక్షరాస్యతా సాధన జరగడంలేదనడానికి మనమందరం బాధ పడాల్సిన అవసరం వుంది.

అంతేకాకుండా, మన దేశంతో స్వాతంత్ర్యం పొందిన దేశాలు మలేషియా, థాయిలాండ్, శ్రీలంక, ఫిలిప్పియన్ దేశాలలో అక్షరాస్యత శాతం 95 శాతానికి పైబడి ఉన్నది. కాబట్టి, మన రాష్ట్రంలో మాత్రం ఈ అక్షరాస్యతను సాధించ కపోవడానికి ఇంకా ఎన్నో కారణాలున్నాయనే మాటను మనమందరం గమనించవచ్చు.

అంతేకాకుండా, రాజకీయ అనిశ్చితి కలిగినటువంటి దేశాలు. వియత్నాంను మనమందరం గమనిస్తున్నాం, అక్కడ నిత్యము కొట్లాటలు, పోరాటాలు, యుద్ధాలతో ఉన్నటువంటి దేశం. వియాత్నాంలో కూడా సంపూర్ణ అక్షరాస్యత సాధించబడింది. కాని మన రాష్ట్రంలో మాత్రం అది సాధించకపోవడానికి గల కారణాలు గమనించాలని మరీమరీ కోరుతున్నాను. ఇన్ని దేశాలలో ఎట్లా అక్షరాస్యత సాధ్యమయ్యింది, మన దగ్గర ఎందుకు సాధ్యంకావడం లేదు? 6 నుండి 14 సంవత్సరాల వయస్సు కలిగిన పిల్లలందరికీ కూడా ఉచిత నిర్భంధ విద్యా హక్కు కల్పించాలనే సంకల్పంతో కేంద్రప్రభుత్వం సార్వత్రిక నిర్భంధ గుణాత్మక బిల్లు-207 ప్రవేశపెట్టడానికి కేంద్రప్రభుత్వం ముందుకు వచ్చింది. మన రాష్ట్ర ప్రభుత్వం కూడా దానికి అనుగుణంగా ఉండే బిల్లును ఆమోదించేటట్లుగా చేసి అందరికీ ఉచిత నిర్భంధ ప్రాథమిక విద్య అమలు అయ్యేటట్లుగా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేస్తున్నాను.

సా. 4.50

అంతేకాకుండా మన వైఫల్యాలల్లో మనం కూడా గమనించాలి. ఎందుకు వైఫల్యం చెందుతున్నామనేటటువంటి విషయాన్ని పరిశీలించాలి. బడిలో చేరని బడి ఈడు కల్గినటువంటి పిల్లల సర్వేతోపాటు మనం ఎన్నో సర్వేలు నిర్వహిస్తున్నాం. ఆ సర్వేలు మాత్రము సక్రమంగా నిర్వహింపబడుటలేదు. సర్వేల యొక్క వాటి వల్లనే మనం పథకాలు రూపొందిస్తున్నాము. కాబట్టి సర్వేలు ఏవైతే నిర్వహిస్తున్నామో ఆ సర్వేల యొక్క లోపం ఎక్కువగా వున్నదని కూడ గమనించవలసిందిగా ఈ సందర్భముగా విజ్ఞప్తి చేస్తున్నాను. ఎన్‌రోల్‌మెంట్ వైఫల్యం, ఇవాళ మనమందరం కూడా చూస్తున్నాము. ఎప్పుడు చూసినా గాని, గత ఐదారు రోజుల నుండి గమనిస్తే, ఏ విషయం చర్చకు వచ్చినా కూడ నాలుగైదు సంవత్సరాల యొక్క విషయాలను, 2004వ సంవత్సరము వరకు ఈ ఫలితాలున్నాయి. 2004 వ సంవత్సరం నుండి 2008వ సంవత్సరం వరకు ఈ ఫలితాలు వచ్చినాయన్నట్టుగా ఇక్కడ ఈ లెక్క చెబుతూ వస్తుంది. కాని మా ఎన్‌రోల్‌మెంటులో డ్రాప్‌ఔట్‌లో ఆ లెక్కలెందుకు చెప్పడం లేదనేటువంటి విషయాన్ని కూడ మనవి చేస్తున్నాను. నాకున్న సమాచారం ప్రకారంగా ప్రయిమరి స్కూళ్లల్లో ఎన్‌రోల్‌మెంట్ గత నాలుగు సంవత్సరాల కాలం నుండి తరుగుదల జరుగుతున్నటువంటి విషయాన్ని కూడ మీకు చె బుతున్నాను. అంతేకాకుండా మన

ప్రభుత్వ పాఠశాలల్లో చేరకుండ ప్రయివేటు పాఠశాలల్లో చేరుతున్నట్టుగా ఎక్కువగా లెక్కలు చెబుతున్నాయి. కాబట్టి ఇది సరైనటువంటి యొక్క విధానమేనా? ఒకవేళ అదే సరైనటువంటి విధానమే అయితే ప్రయివేటు పాఠశాలలను ప్రోత్సహిస్తున్నట్టుగా మన ప్రభుత్వాన్ని మరి పరిగణించవలసినటువంటి యొక్క అవసరం వస్తుంది. కాబట్టి అట్లా జరుగకుండా మన పిల్లల యొక్క ఎన్‌రోల్‌మెంట్ సరిగ్గా వుండేటట్టుగా, అదే విధంగా రిటెన్షన్ సరిగ్గా వుండేటట్టుగా, డ్రాప్‌ఔట్ నివారించేటట్టుగా, మన చర్యలు వుండవలసినటువంటి అవసరముందని ఈ సందర్భముగా విజ్ఞప్తి చేస్తున్నాను. నిలుపుదలలో మాత్రము మన వైఫల్యం వుంది. ఒకటవ తరగతిలో వుండవలసిన పిల్లవాడు రెండవ తరగతిలో వుంటున్నాడు. రెండవ తరగతిలో వుండవలిసిన వాడు ఐదవ తరగతికి వస్తున్నాడు. ఐదవ తరగతిలో వుండవలసినవాడు పదవ తరగతిలోకి వస్తున్నాడు. పదవ తరగతి నుండి డ్రాప్‌ఔట్ రేటు మనం గమనించినట్లయితే ప్రయిమరీ స్కూళ్లలో అరవై శాతం, అప్పర్ ప్రయిమరీ స్కూళ్లలో యాభై శాతం, అదే విధంగా హైస్కూళ్ల విషయానికి వచ్చేటప్పటికి ముప్పై శాతానికి వస్తుంది. కాబట్టి ఈ డ్రాప్‌ఔట్ రేటు ఏదైతే వున్నదో దానిని తగ్గించడానికి చర్యలు తీసుకోవాలి. ఆ చర్యలు తీసుకోవడానికి కూడ సరైనటువంటి యొక్క కార్యక్రమాలను రూపకల్పన చేయాలని కూడ ఈ సందర్భంగా విజ్ఞప్తి చేస్తున్నాను. ముప్పై శాతం ప్రయిమరి సెక్షన్, యాభై శాతం అప్పర్ ప్రయిమరి సెక్షన్, హైస్కూల్‌కు వచ్చేసరికి డెబ్బై, అరవై శాతం డ్రాప్‌ఔట్ రేటు పెరుగుతుందనేటటువంటి విషయాన్ని కూడ మీకు మనవి చేస్తున్నాము. సర్వసాధారణంగా పిల్లలను ఆకట్టుకునేటటువంటి రీతిగా ఆకర్షనీయమైనటువంటి యొక్క పథకాలు లేకపోవడం వల్లనే ఈ ఇబ్బంది జరుగుతుంది. మన బోధనాపద్ధతుల్లో కూడ విప్లవాత్మకమైనటువంటి యొక్క మార్పు రావాలి. ఆ విధంగా వచ్చేటట్టుగా చర్యలు తీసుకోవలిసిందిగా ఈ సందర్భంగా విజ్ఞప్తి చేస్తున్నాము. సమాజ భాగస్వామ్యం సాధించలేక పోతున్నాము. ప్రత్యేకంగా ఈ సందర్భంగా మనవి చేస్తున్నాము. మన పాఠశాల విద్యా విధానం కూడా మనం గమనించాలి. ఇవాళ చాలా ప్రయివేటు పాఠశాలల్లో నర్సరీ నుండి టెన్తు క్లాసు వరకు స్కూలు నిర్వహింపబడుతుంది. అక్కడ నేమో మంచి ఫలితాలు వస్తున్నాయి. కంటిన్యూటి వున్నటువంటి యొక్క మాట వాస్తవం. కాని, మన ప్రభుత్వ పాఠశాలలో అసలు ప్రీ ప్రైమరీ లేదు. నర్సరీ లేదు. మొత్తం ప్రయివేటు వాళ్లకు అప్పగించినాం. ఇక ప్రయిమరి స్కూళ్ల విషయానికి వస్తే మాత్రం, ప్రయిమరి స్కూళ్లు ఒకటి నుండి ఐదు తరగతుల వరకు నిర్వహింపబడుతున్నాయి. అదే విధంగా ఆరు నుండి పది తరగతుల వరకు సెకండరీ విద్య నిర్వహింపబడుతుంది. దీని వలన ఏ విధమైనటువంటి యొక్క వైఫల్యం వున్నదో గమనించవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను. ఒకవేళ కంటిన్యూటీ వుండాలంటే హైస్కూలుకు వచ్చిన తరువాత టీచర్లు ఏమంటారు, ఈ విద్యార్థికేమో అ, ఆ లు రావు. ఎట్లా మేము ఇతనికి ఆరవ తరగతిలో పాఠాలు చెప్పాలనేటటువంటి మాట వస్తుంది. కాబట్టి ఒకే విధంగా కంటిన్యూటీ వున్నట్లయితే మాత్రం ఆ పాఠశాల జవాబుదారిగా వుండడానికి అవకాశం వుంటుంది. ఆ టీచరుకు కూడా జవాబుదారి వుండడానికి అవకాశం వుంటుంది కాబట్టి మన విద్యా వ్యవస్థ సక్రమంగా వుండేటట్టుగా చూడవల్సిన అవసరం వున్నది. సార్, ప్లీజ్, ఇంకొక అంశం వున్నది. అక్షరాస్యత గురించి మాట్లాడే అవకాశం ఇవ్వండి.

మిస్టర్ ఛైర్మన్ : సుధాకర్ రెడ్డి గారు మీరు ఉపన్యాసాలు ఇచ్చుకుంటూ పోతే ఇంకా వారం రోజులు పడుతుంది. మినిష్టరు గారు ఎప్పుడు రిప్లయి ఇవ్వాలి? పాలసీ నోటు కాబట్టి క్లుప్తంగా వుంటే

మంచిది. పాలసీ నోట్‌లో what is the decide, what is your suggestion. Whether it is a suggestion.

శ్రీ పాటూరు సుధాకర రెడ్డి: Yes, I am giving suggestions Sir.

(అంతరాయం)

శ్రీ ధర్మపురి శ్రీనివాస్: అధ్యక్షా, ఇది పెద్దల సభ. అంతా విద్యావంతులు వున్నారు ఇక్కడ. వారు కూడ ఇట్లా చేస్తే ఎట్లా. కొన్ని రూల్స్ వున్నాయి. పద్ధతులు వున్నాయి. short discussions ఏ రకంగా, ఏ విధంగా జరుగాలనేటటువంటి విషయం వున్నది. అందరి యొక్క సమ్మతం మేరకే 11.30 to 1.30 వరకు two hours లోపల క్లోజ్ చేయాలని నిర్ణయమైనది. నిర్ణయమైన తరువాత మార్పు వుండకూడదు. ఆ తరువాత పద్ధతి ప్రకారం short discussion అన్నప్పుడు, ఒక్కొక్క పార్టీ నుండి ఒక్కొక్కరు, రూలింగ్ పార్టీ నుండి సంఖ్య పెద్దది కాబట్టి ఇద్దరు సభ్యులను మాట్లాడమనేది సంప్రదాయం. ప్రతి ఒక్కరం మాట్లాడతాం. ప్రతి ఒక్కరికి గంటల టైమ్ కావాలంటే ఇప్పుడు, ఇంత అడిగిన తరువాత, ఇంత మంది మాట్లాడిన తరువాత, ప్రతి ఒక్కరికి క్లారిఫికేషన్ కావాలంటే, ఇంత పెద్ద సబ్జక్టు పైన మీరు వినాలంటే కూడా దినాలు కావల్సివస్తుంది. వాస్తవంగా ఏమిటంటే ఒక పాలసీ నోట్ వుంది, దాన్ని సభ్యుల ముందు పెట్టినాం. దానిపైన మీరు సలహాలు ఇచ్చి, స్తే, వెంటనే సమాధానం చెబుతావా లేదా అంటే ఎట్లా? విద్యా విధానం అంటే vast subject. The suggestions are, That it noted down by the Government and we will look into it and see that the comprehensive policy has been made. అంతేగాని, ఈ విధంగా మాట్లాతూ పోతుంటే, మాట్లాడిందే రిపిట్ చేస్తూ పోతుంటే ఎట్లా? అందరూ మాట్లాడుతూ వుంటే ఎట్లా? There are so many other issues to be discussed. మీరు అన్నింటిలో participate చేయాలి. అన్నింటిలో అందరూ మాట్లాడదామంటే కాదు. దయచేసి అందరూ co-operate చేయాలి. రెండు గంటలంటే రెండున్నర గంటలు కావచ్చు. అంతే గాని ఇట్లైతే ఎట్లా?

శ్రీ పాటూరు సుధాకర్ రెడ్డి: అధ్యక్షా, మంత్రి గారికి విన్నవించేది ఏమిటంటే, నేను రెండు అంశాలకే పరిమితమైనాను.

(అంతరాయం)

మొదటిది విద్యా విధానం గురించి చెప్పడం జరిగింది. ఇంక రెండవ అంశం ఏమిటంటే మాతృ బాషలో విద్యా బోధన జరగాలనే అవసరం వుందా లేదా. ఎందుకంటే మనమందరం కూడ మాతృ బాషలో విద్యా బోధన సాగాలనినేటటువంటి యొక్క మాట చెబుతున్నప్పటికి కూడ, కానీ ఆచరణలో మాత్రం అది సాధ్యమవడం లేదు. మనమందరం కూడ, ఇవాళ అధికారులు కాని, ప్రభుత్వం కాని, మాతృ బాష గురించి బాగా మాట్లాడేటటువంటి వారే గాని, పోట్లాడేటటువంటి వారే గాని, ఆచరణలో మాత్రం అది సాధ్యమవడం లేదు. ఆంగ్ల మాధ్యమంలో చేర్చడం వివాదాస్పదమవుతుందనేటటువంటి మాట సరైనటువంటిది. కాబట్టి మనం కూడ ఆలోచన చేయాలి. ఎందు కొరకు ఆంగ్ల బాష మాధ్యమం మీద నష్టాలు ఏ విధంగా వుంటాయనేది అంచనా వేసుకోవాలి. ఆ విధంగా మాధ్యమం చేసినట్లయితే అవగాహనలోపం ఏర్పడేటటువంటి ఒక అవకాశం వుంటుంది. అదే విధంగా విచక్షణా శక్తి, అనుగ్రహించే శక్తి కూడ సన్నగిల్లేటటువంటి ప్రమాదం

వుంటుంది. భక్తి విధానాలకే పరిమితమవుతున్నటువంటి విషయాన్ని మనమందరం కూడ గమనిస్తున్నాము. అర్థరహితమయినటువంటి ఒక సభ్యత వుంటుందనే విషయాన్ని కూడ మనం మనన చేసుకుంటున్నాము. బావ, వినయ సామర్థ్యాన్ని సాధించలేకపోవడం కూడ దీనికి ఒక కారణం అని తెలుసుకున్నాము. విషయ కాటిణ్యతతో పాటు భాషా కాఠిణ్యతతోడవడం కూడ దీనికి కారణం. తాము అనుకున్న అనుభవాలతో తాము అనుగ్రహించే విషయాలను సమన్వయం చేసుకోకపోవడం,ఆలోచించుకుని స్వయంగా నిర్ణయించుకునే శక్తి తగ్గు ముఖం పట్టడం, పిల్లలు ఆసక్తిగా తమ అభిరుచుల ప్రకారం పాల్గొనలేకపోవడం, మానసిక, భావోద్రేకత లోపించడం, ఇవన్ని కూడ కారణాలనేటటువంటి విషయాన్ని మీకు తెలియజేస్తున్నాను. 2005లో కేంద్ర ప్రభుత్వం యష్‌పాల్ గారి నేతృత్వంలో పాఠ్య ప్రణాళిక చట్టాన్ని రూపొందించింది. దాంట్లో స్పష్టంగా ఆంగ్లం గురించి నమోదు చేయడమనేటటువంటిది జరిగింది. ఒకవేళ మాతృ భాషనే సబ్జక్టుగా లేకపోతే మాధ్యమమా అనేటటువంటి విషయాన్ని కూడ మనవి చేసినారు. అసలు ఇదంతా ఎందుకు వస్తుంది. ఆంగ్లం సరిగ్గా బాషా బోధనల ప్రకారంగా జరుగడం లేదు. దానికి కావల్సినటువంటి బోధనా పద్ధతులు స్పష్టంగా లేవు. కాబట్టి పాఠ్య ప్రణాళికలు కూడ స్పష్టంగా లేవు. మూడవ తరగతి నుండి పదవ తరగతి వరకు ఆంగ్ల బాషను ఒక బాషగా బోధిస్తూ వచ్చినాము. అయినప్పటికి కూడ మనం అనుకున్నట్టుగా బాషలో ప్రావీణ్యతను సాధించలేకపోతున్నాము. అందుకొరకే పిల్లల తల్లిదండ్రులకు అందరికి కూడ ఇంగ్లీషు మీద బాగ మోజు పెరుగుతున్నటువంటి మాట వాస్తవం. అందుకొరకే యష్‌పాల్‌గారి యొక్క సూచనల ప్రకారం మాతృ బాషలోనే బోధనలు జరగాలని, వాళ్లకు ఆంగ్ల బాషమీద మోజు పెరగ కుండా వుండడానికి మరి ఈరోజు పాఠశాలలో విద్యా బోధన జరగాలి.

మిస్టర్ ఛైర్మన్: Sit down Mr.P. Sudhakar Reddy, Plese take your seat. ఇది ఏమి బాగోలేదు. మీరు టీచర్లు. నాలుగు సార్లు చెప్పించుకుంటే మర్యాదనా. అర్థం చేసుకోండి. ప్రొ.కె. నాగేశ్వర్ గారు మాట్లాడండి.

సా. 5.00

శ్రీ డా.కె.నాగేశ్వర్ : అధ్యక్షా, ఈ పాలసీలో ఒక నాలుగైదు ముఖ్యమైన సజిషన్స్ చేసి నేను ముగిస్తాను. ఒకటి ప్రొఫసర్ యష్‌పాల్ కమిటి స్కూలు బ్యాగులు, హోం వర్కులు బ్యాన్ చేయాలి ప్రీ స్కూల్లో, యర్లీ స్కూల్ ఎడ్యుకేషన్‌లో అని చాలా రోజుల క్రిందట చెప్పింది. ఎడ్యుకేషన్ బై టార్చర్ అన్నది. ఇప్పటికి మనం చూస్తున్నాం . మన చిన్న పిల్లలు నాలుగు, ఐదేసి కిలోల పుస్తకాలు మెడకేసుకొని పోతూవున్నారు. ఇది చాలా దయనీయంగా వుంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రీ స్కూల్ లెవెల్‌లో నైనా స్కూల్ బ్యాగులు, హోం వర్కులను ఇమిడియట్‌గా నిషేదాన్ని అమలు చేయాలి. ఆ రకంగా చిన్న పిల్లలకు ఈ బస్తాల భారాన్ని తొలగించాలి. రెండవది జిల్లాకొక యూనివర్సిటి పెడతామని రాష్ట్ర ప్రభుత్వం పాలసీగా ప్రకటించింది. కాని క్రొత్తగా పెట్టబోతున్న మూడు యూనివర్సిటీలకు కలిపి కేవలం పదిహేను కోట్ల రూపాయలే ఇచ్చారు. నిధులు లేకుండా, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లేకుండా యూనివర్సిటీలు పెడితే that will lead to dilution of higher education. అందువల్ల తక్షణం జిల్లాకొక యూనివర్శిటి పెట్టాలన్న ప్రభుత్వ ఆలోచనకనుగుణంగా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్లాన్‌ను, ఫైనాన్స్ ప్లాన్‌ను ప్రభుత్వం ప్రకటించాలి. మూడు మన రాష్ట్రంలో పదిహేను శాతం మండలాల్లో అంటే 164 మండలాల్లో లిట్రసీ రేటు 44 శాతానికంటే తక్కువగా వుంది. ఇది 1991 లో ఆంధ్ర ప్రదేశ్ లిట్రసీ

రేటు 44 శాతం . మహబూబ్‌నగర్ జిల్లాలోనే 44 శాతంవుంది. ముఖ్యంగా విజయనగరం, శ్రీకాకుళం అడ్జాయినింగ్ బెల్ట్‌లోనూ, కర్నూలు, మహబూబ్‌నగర్ అడ్జాయినింగ్ బెల్ట్‌లోనూ, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్‌లకు కలిపి అడ్జాయినింగ్ బెల్ట్‌లోనూ ఈ 44 శాతం కన్నా తక్కువ లిట్రసి వుంది. ఈ లోయెస్టు లిట్రసీ రీజన్స్‌లో లిట్రసీ పెంచడానికి స్పెషల్ మిషన్‌ను ఏమైనా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించాలనేది మూడవది. నాలుగవది ఆల్ ఇన్స్టిట్యూటూషన్స్‌లో ఇప్పుడు మన ప్రభుత్వం శ్యాచ్యురేషన్ ప్రాతిపధికపైన ఇండ్లు కట్టిస్తున్నారు. శ్యాచ్యురేషన్ ప్రాతిపధికపైన పెన్షన్‌లు ఇస్తున్నారు. అందువల్ల స్యాటురేషన్ ప్రాతిపధికపైన ఎడ్యుకేషనల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను క్రియేట్ చేయడానికి ఒక ఐదేండ్లో, పదేండ్ల ప్రణాళికను ప్రకటించండి. మేమేమి అడగడం లేదు. ప్రతి స్కూలుకు ఒక సరైన భవనం, చాలినన్ని గదులు, సరిపోయినంత మంది టీచర్లు, సరిపోయినన్ని పాఠ్యపుస్తకాలు సమయానికి, త్రాగునీటి సదుపాయం, టాయిలెట్ సదుపాయం, ఒక కాంపౌండ్ వాల్, ఒక లైబ్రరీ, ఒక ల్యాబరేటరి ఇలా కనీసమైన పది, పన్నెండు అంశాలను పెట్టుకుని రాష్ట్రంలో వున్న ప్రతి ప్రభుత్వ పాఠశాలకు ఇది వచ్చేలా, మనం ఒక ప్రయత్నం చేస్తే శ్యాచ్యురేషన్ ప్రాతిపదికపైన స్కూల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, basic infrastructure for schoolsకు రావడానికి ప్రభుత్వం ఒక ప్రణాళికను ప్రకటించాలని మేము కోరుతున్నాం . లక్ష కోట్లతో జలయజ్ఞం చేయగలిగే ప్రభుత్వానికి ఇది అసాధ్యమైంది కాదు. ఆ రకమైనటువంటి ప్రయత్నం చేయాలని కోరుతున్నాం . అలాగే ఎడ్యుకేషన్‌కు స్పోర్ట్సుకు చాలా intimate relationship వుంది. మనం ఈరోజు చూస్తున్నాం ప్రభుత్వ పాఠశాలలే కాదు, ప్రవేటు పాఠశాలల్లో కూడా, they are deprived of their childhood. అసలు బాల్యం యొక్క ఆనందాన్ని పోగొట్టుకుంటున్నారు. అందువల్ల స్పోర్ట్స్ ఫెసిలిటిస్‌ను, ఎడ్యుకేషన్ ఫెసిలిటిస్‌ను ఇంటిగ్రేట్ చేసేటటువంటి కృషి చేయాలి. ఫైనల్‌గా ఈ పేరా టీచరు వ్యవస్థ, అడహక్ లెక్చరర్ల వ్యవస్థతో ఈ విద్యా వ్యవస్థ నడుస్తున్నది. సాక్షాత్తు అమర్త్యసేన్ లాంటి వాళ్లు తమ పుస్తకంలో దీన్ని విమర్శించారు. అందువల్ల విద్యా వాలెంటీర్లు, కాంట్రాక్టు లెక్చరర్లు ఇలాంటి అడహక్ వ్యవస్థ నుంచి విద్యా వ్యవస్థను విముక్తి కల్పించాలి.

శ్రీ టి.జి.వి. కృష్ణా రెడ్డి : అధ్యక్షా, మిత్రులు ప్రస్తావించినటువంటి విషయాల్లోకి పోకుండా ప్రాథమిక విద్యా విధానం, ఉన్నత విద్యా విధానం గురించి రెండు, మూడు సూచనలు చేసి మీ టైంను వృధా చేయకుండా ముగిస్తాను. నేను ప్రాథమిక విద్య గురించి కారంపూడి మండలం, గుంటూరు జిల్లాలో సరస్వతి యజ్ఞం మొదలుపెట్టాం . ఆ సరస్వతి యజ్ఞం యొక్క ముఖ్యోద్దేశం ఉపాధ్యాయుల నుండి, తల్లిదండ్రుల నుండి మరి ఆఫీసర్ల నుండి ఏవిధమైనటువంటి స్పందన వుంది. విద్యా ప్రమాణాలు తగ్గుతున్నటువంటి దశలో ఏ విధమైనటువంటి ఆలోచనలో ఉపాధ్యాయులున్నారు. ఏ విధమైనటువంటి ఆలోచనలో తల్లిదండ్రులున్నారు. మరి ప్రభుత్వం తీసుకోవలిసినటువంటి చర్యలు ఏమిటి అనే దాని గురించి ప్రభుత్వ కార్యక్రమం కాకుండా నేను సొంతంగానే నిర్వహించాం . మరి మంత్రి వర్యులు, మురుగుడు హనుమంతరావు గారు కూడా ఆ సరస్వతి యజ్ఞానికి అటెండ్ అయ్యారు. దాంట్లో వచ్చినటువంటి స్పందనేమిటంటే ప్రీ ప్రైమరీ, ప్రైమరీ కలపాలి. అంటే ఇప్పుడు అంగన్‌వాడిలను తీసుకుని అది ఒక సపరేట్ గా కాకుండా అంగన్‌వాడీలను ప్రాథమిక విద్యతో కలపడం. అంగన్‌వాడీలను ప్రాథమిక విద్యతో కలిపినప్పుడు స్కూలుకు పిల్లలు అలవాటుపడి, మరి మళ్లీ ఒకటవ తరగతి నుండి ఐదవ తరగతి వరకు కూడా కొనసాగేటటువంటి అవసరం, డ్రాప్ అవ్‌ట్సు లేకుండా వుండేటటువంటి పరిస్థితి వుంటుందని వారి అభిప్రాయాన్ని తెలియజేశారు. అలాగే

వాళ్లు చెప్పినటువంటి ఉద్దేశం ఏమిటంటే కష్టపడి పనిచేసేటటువంటి ఉపాధ్యాయుడికి అదే దండన పనిచేయనటువంటి ఉపాధ్యాయుడికి అదే దండన జరుగుతున్నది కాబట్టి ఒక రేటింగ్ ఏర్పాటు చేస్తే బాగుంటుందన్న ఉద్దేశాన్ని వాళ్లు వెలిబుచ్చారు. అంటే పర్‌ఫార్మెన్స్ బేస్డు, వర్కు బేస్డు, రిజల్ట్స్ ఓరియంటెడ్, పర్‌ఫార్మెన్స్ అప్రైజల్ చేయాలనేటటువంటి ఉద్దేశం వారు వ్యక్తీకరించారు. దాని తరువాత వాళ్లు చెప్పిందేమంటే ఉపాధ్యాయ సంఘాలు ఎక్కువగా హక్కులు గురించి వాళ్లు చెబుతున్నారు కానీ బాధ్యతల గురించి చెప్పడం లేదు అని. అంటే ఎంత సేపటికి ట్రాన్స్‌ఫర్ కావాలి. లేకపోతే నేను ఎక్కడో వుంటాను, నా హౌస్ రెంట్ అలెవెన్సు డిడక్టు కాకూడదు. మరి నేను ఎక్కడ వున్నా గాని, నాకు అటెండెన్సు జరగాలి అనే ఉద్దేశం కూడా వారు వెలిబుచ్చారు. మరి ఈ విద్యా విధానంలో మరి మంత్రి వర్యులకు చెప్పేదేంటంటే కటినంగా ఉపాధ్యాయులు ఎక్కడైతే వాళ్లకు పోస్టింగ్ వున్నదో అక్కడే వారు నివసించేటటువంటి విధానం తీసుకురావాలనేటటువంటి అభిప్రాయాన్ని వారు కూడా వ్యక్తీకరించారు. మరి కొంత మంది ఉపాధ్యాయులు ఏమి చెప్పారంటే మా పిల్లల చదువులు ఏమి కావాలని. అంటే ఈ స్కూలుకు వెళ్లె వారి పరిస్థితి ఏమిటని కూడా కొంత మంది ప్రశ్నించడం జరిగింది. మరి గవర్నమెంటు స్కూలుకు వచ్చే వాళ్లు బలహీన, బడుగు వర్గాలకు చెందినవారు కాబట్టి ఆ బడిలోనే అక్కడే పనిచేసేటటువంటి టీచర్ల పిల్లలను కూడా అక్కడే వుంచినపుడు పరిస్థితి మారుతుందన్నటువంటి ఉద్దేశంతో కూడా వాళ్లు వ్యక్తీకరించారు. ఒక చిన్న ఉదాహరణ మా ఊరి సంగతే చెబుతున్నాను. మా ఊళ్లో గాదే వారి పల్లెలో ప్రాథమిక విద్యా కేంద్రం వుంది. రోజూ గుంటూరు నుండి వస్తుంది ఒక టీచరు, పేరుచెప్పను. గుంటూరు నుంచి గాదేవారిపల్లెకు 80 కిలోమీటర్లు ప్రయాణం చేసి వచ్చి మళ్లీ సాయంకాలానికి ఆమె వెళ్లిపోవాలి. ఇక విద్యా ప్రమాణాలు కూడా ఎలా పెరుగుతాయనేది కూడా మనం ఆలోచించవలసినటువంటి విషయమే.

(అంతరాయం )

ప్రపంచ ఉపాధ్యాయ సంఘాల సమైఖ్య వుంది. వారికి మరి వృత్తిపరమైన నియమావళి వుంది. వృత్తిపరమైన నియమావళిని అవలంభించేవిధంగా చేయండి టీచర్లనందరిని కూడా, అప్పుడే విద్యా ప్రమాణాలు పెరుగుతాయి. మనం హక్కుల గురించి మాట్లాడుతున్నాం కాని, బాధ్యతలగురించి మాట్లాడడం లేదు ఎందుకు? వృత్తి పరమైన నియమావళిని తీసుకురండి.

(అంతరాయం )

అందుకనే విద్యా విధానంలో నేను రెండు, మూడు సూచనలే చేస్తాన ని చెప్పాను. ఒకటేంటంటే ప్రీ ప్రైమరీ, ప్రైమరీని కలపడం, రెండవది ఉపాధ్యాయులను ఎక్కడైతే ప్లేస్ చేస్తారో అక్కడే నివాసం వుండేటట్లు చేయడం, మూడవది పర్‌ఫార్మెన్స్ అప్రైజల్, నాలుగవది వృత్తిపర నియమావళిని తీసుకురావడం. వెనుకటి రోజుల్లో మనం చదువుకునేటప్పుడు చూశాం, టీచరు, స్టూడెంట్ రిలేషన్స్ ఎలా వుండేవి? గౌరవాలు ఏలా వుండేవి. ఎప్పుడైతే ఉపాధ్యాయుడు అదే ఊళ్లో వుంటాడో కనీసం పిల్లల గురించికానివ్వండి, తల్లిదండ్రుల ఇంటర్యాక్షన్ కానివ్వండి, లేకపోతే ఊరిలో వుండే పెద్దలతో ఇంటర్యాక్షన్ కానివ్వండి జరిగేటటువంటి పద్ధతి వుంటుంది. అలాగే ఇప్పుడు మనం ఎంతసేపు కూడా, ప్రభుత్వం, ఉపాధ్యాయుల గురించి మాట్లాడుతున్నాం . కానీ విద్యార్థులను, వాళ్ల తల్లిదండ్రులను మాత్రం ఇందులోతీసుకురావడం లేదు.

సా. 5.10

విద్యావ్యవస్థ మంచానికి నాలుగు కోళ్లు అన్నట్టు ప్రభుత్వము, ఉపాధ్యాయుల గురించి మాట్లాడుతున్నాం గాని, విద్యార్థుల సంగతి గాని, తల్లిదండ్రుల సంగతి గాని మాట్లాడటం లేదు. వారిని కూడా తీసుకురావలసిన అవసరం ఉంది. వాళ్లను కూడా సమాఖ్య మాదిరిగా చేర్చి, వాళ్ల ఉద్దేశ్యాలను కూడా ప్రభుత్వం తెలుసుకోవలసిన అవసరం ఉంది. లేదా విద్యా కమిటీలుగా వేయాల్సిన అవసరం ఉంది.

తర్వాత మాధ్యమం. తెలుగు మాధ్యమంలో మనం అందరం చదివేము. మొట్ట మొదటి నుంచి 5 వ తరగతి వరకూ తెలుగు మాధ్యమంలో చదివి, 6వ తరగతి నుంచి ఇంగ్లీషు మీడియంలోకి వచ్చాము. మనమందరం ఇంగ్లీషులో మాట్లాడగలగడం బాగానే ఉంది గానీ, ఇంగ్లీషు మాధ్యమం గురించి ఎందుకు మాట్లాడుతున్నాము అంటే కావలసిన వాళ్లు ఇంగ్లీషు మాధ్యమంలో చదువుకుంటారు. 10 వ తరగతి వరకూ తెలుగును ఉంచి, కాలేజి ఎడ్యుకేషను నుంచి ఇంగ్లీషును పెడితే అది ఉపయోగకరంగా ఉంటుంది తప్ప, 3 వ తరగతి నుంచి ఇంగ్లీషు, తెలుగు అయితే అటూ ఇటూ కాకుండా రెంటికీ చెందని రేవడిలాగా అవుతాడు తెలుగు రాష్ట్రంలో.

తర్వాత, మన సభ్యులొకరు చెప్పేరు ఆత్మగౌరవం గురించి. ఉపాధ్యాయుడు గురించి చెప్పేటప్పుడు ఆత్మగౌరవం పెరుగుతుంది. తర్వాత, సౌకర్యాలు మాత్రమే విద్యా ప్రమాణాలకు గీటురాయి కాదు. ఎంతసేపూ, లెట్రిన్సు, మంచినీరు లేవని మాట్లాడుతున్నాం. ఎటువంటి సౌకర్యాలూ లేకుండా మనమందరం చదువుకున్నాం. మన విద్యా ప్రమాణాలు బాగానే ఉన్నాయి. కాని టీచర్సులో నిబద్ధత వచ్చి, టీచర్లు విద్య చెప్పడం కోసం తాము వచ్చామని, స్కూలుకు వచ్చే విద్యార్థులకు విద్య నందించాలని, ఆ విధంగా వారు దృష్టిలో పెట్టుకున్ననాడు తప్పకుండా విద్యా ప్రమాణాలు పెరుగుతాయి.

శ్రీమతి సిహెచ్. గంగాభవాని : గౌరవ అధ్యక్షులు నాకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు అర్పిస్తున్నాను. విద్యాచర్చలో మహిళలు పాల్గొనడానికి అనర్హులు అనుకున్నారో ఏమో గాని ఎన్నిసార్లు అడిగినా, ఇప్పుడు వచ్చింది అవకాశం. మనకు తెలుసు. వేద కాలంలో వేదాల మీద చర్చ జరిగినపుడు ఆ చర్చలో జడ్జి ఒక మహిళ. ఆమె గార్గి లోపాముద్ర. ఒకప్పుడు మహిళలు వేదాలు చదవకూడదన్నారు. అలాంటిది గార్గి లోపాముద్ర జడ్జిమెంటు ఇస్తేనే కరెక్టు అన్నారు. అంత ఉన్నతమైనవారు మహిళలు. మహిళలు సామాన్యులు కారు. గాయత్రి, చదువుల తల్లి మా వాళ్లే. కాబట్టి, మమ్మల్ని అలక్ష్యం చెయ్యకండి. మాతృదేవో భవ, పితృదేవోభవ, ఆచార్యదేవోభవ అన్నారు. టీచర్సు కూడా మూడవ స్థానంలో వచ్చారు. ఫస్టు తల్లి. మహిళ విద్యావంతురాలైతే ఆ కుటుంబం, తర్వాత దేశం విద్యావంతులవుతారు. ఇది ఇంట్రడక్షనుగా చెబుతూ కొన్ని విషయాలు చెబుతాను.

ప్రైమరీ ఎడ్యుకేషన్ అన్నారు. భవంతి ఉండాలన్నారు. నేను ఒక కుగ్రామంలో పశ్చిమ గోదావరి జిల్లాలో వాన వస్తే మూసి వేసే బళ్లో చదివిన అమ్మాయిని. ఉస్మానియా యూనివర్సిటీలో ఎమ్మే చదువుకున్నాను. ఎలాంటి సౌకర్యాలూ మొదట్లో లేకుండా వచ్చాను. అలా కొద్దిమంది ఉంటారు. అబ్రహం లింకన్ అన్నారు, నేను రెండు సార్లే ఏడుస్తాను, ఒకటి పుస్తకం కొనుక్కోడానికి జేబులో డబ్బు లేనపుడు, రెండవది పేదవాడికి దానం చేయలేకపోయినపుడు అని. ఈ సమాజంలో ప్రతి ఒక్క సమ

స్యకూ చదువే పరిష్కారం. విద్య ఇంటా బయటా అన్ని రకాల సమస్యలనూ పరిష్కారం చేస్తుంది. కాబట్టి ప్రైమరీ ఎడ్యుకేషన్ గురించి ఆలోచిస్తే, లేటెస్టుగా చెప్పేది, ఆంధ్రప్రదేశ్‌లో మానవ వనరులు, మేధావులు సృష్టించడంలో దాదాపు ప్రతి సంవత్సరం 3000 ఐఐటి సీట్లలో 500 ఆంధ్రప్రదేశ్ నుంచే వస్తాయి. బిట్సులో సీట్సులో 40 శాతం ఆంధ్రప్రదేశ్ నుంచి ఉంటాయి. ఇప్పుడు హయ్యర్ ఎడ్యుకేషను గురించి అన్నారు కాబట్టి, ప్రైమరీ జోలికి పోకుండా మహిళల గురించి చెప్పాలంటే, జపాన్‌లో కొన్ని ప్రెస్టీజియస్ యూనివర్సిటీలలో మగవాళ్లు మాకు రిజర్వేషను కావాలని అంటున్నారు. మెరిట్‌లో మహిళలు ఆ సీట్సు తీసేసుకుంటున్నారట. మానవ వనరులను సృష్టించడంలో 2020 లో ప్రపంచంలో భారతదేశమే ఫస్టు ఉంటుందట. మనం చైనా కంటే కూడా ఎక్కువ. రాబోయే తరం అంతా నానో టెక్నాలజీదే. ఇండియాలో రెండు చోట్ల బాంబే ఐఐటి లోను, బెంగళూరు ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్సెస్ లోనూ ఇది ఉంది. రాబోయే రోజులన్నీ నానోయే కాబట్టి, మా ప్రియతమ ముఖ్యమంత్రి గారు అన్నిట్లో అగ్రస్థానంలో ఉంటారు కాబట్టి, ఈ నానో మీద ధ్యాస పెట్టాలని కోరుతున్నాను.

శ్రీ షేక్ హుసేన్ : అధ్యక్షా, ఒక్క విషయం చెబుతున్నాను. విద్య అనేది చాలా మహోన్నతమైనది. అందరూ మనిషిని వదిలిపెట్టిపోవచ్చు. భార్యాబిడ్డలు, డబ్బు అన్నీ మనల్ని వదిలిపెట్టిపోయినా మనం ఉన్నంత వరకూ మనల్ని వదిలిపెట్టిపోనిది విద్య మాత్రమే. ఈ విద్యకు మన రాష్ట్ర ప్రభుత్వం ఇతోధికమైన నిధులు సమకూర్చింది. అది చాలా అదృష్టమైన విషయం.

విద్య నిగూఢ విత్తమగు రూపము పూరుషాళికిన్,
విద్య యశస్సు భోగకరి విద్య గురుండు విదేశబంధుడున్,
విద్య విశిష్ట దైవతము విద్యకు సాటిలేదిలన్,
విద్య నృపాల పూజితము విద్యనెరుంగని వాడు మర్త్యుడే – అని అన్నాడు భర్తృహరి.

నేను ఒక్కటే సూచన చేయదలచుకున్నాను. చాలా చెప్పాలనుకున్నాను గానీ, నాకు చదువు వస్తుందో రాదో అనుకున్నారు కొందరు. పాఠ్యాంశాల గురించి ఎవరూ సూచించలేదు. దీని విషయంలో చాలా జాగ్రత్త వహించవలసిన అవసరం ఉంది. For example, తెలుగు లిటరేచర్‌ను తీసుకుందాం. వేదకాలం, పురాణకాలం, కావ్యయుగం, ప్రబంధయుగం, ఆత్మాశ్రయ కవిత్వయుగం, అభ్యుదయ సాహిత్య యుగం ఉన్నాయి. నేను అడిగేది, ఇవన్నీ ఉన్నా, పాఠ్యాంశాలు ఒక మూసలో పోసినట్లు, చర్వితచర్వణంగా ఉంది. గత 10 సంవత్సరాలుగా చూస్తున్నాను. వీటిని నిర్ణయించేటప్పుడు కొంచెం జాగ్రత్తగా చేయాలి. ఈ రోజు కథా సాహిత్యం చాలా ముందడుగులో ఉంది. దళిత సాహిత్యం, మైనారిటీ సాహిత్యం అభివృద్ధి చెందేయి. నవ్య సాహిత్యం వచ్చింది. పాఠ్యాంశాలు కేవలం మచ్చుకి మాత్రమే తీసుకుంటున్నారు. వీటి మీద దృష్టి కేంద్రీకరించి ఇతోధికంగా సాహిత్యం నుంచి పాఠ్యాంశాలను తీసుకోవలసిన అవసరం ఉందని మనవి చేస్తూ, నేను ఇవన్నీ మినిస్టరు గారికి రాసి, సుదీర్ఘమైన లేఖ పంపిస్తానని మనవి చేస్తూ, విరమిస్తున్నాను.

సా. 5.20

శ్రీ జి. శ్రీనివాసులునాయుడు : అధ్యక్షా, విద్యలో మంచి సంస్కరణలు తీసుకురావాలని రాజశేఖరరెడ్డి గారి ప్రభుత్వం విద్యా, వైద్యానికి ఎక్కువ అవకశాలు కల్పిస్తూ ముందుకు వెళుతోంది.

వారి అడుగుజాడల్లో మంత్రులు కూడా మంచి సంస్కరణలు తీసుకురావడానికి అనేక రకాలైన విధానాలతో ఒక పత్రాన్ని మాకు సబ్మిట్ చేయడం జరిగింది. ఉపాధ్యాయ ఎమ్.ఎల్సి.లుగా మేము మొదటి నుండి చెపుతోంది, విద్య సామాన్య, పేద ప్రజానీకానికి పూర్తి స్థాయిలో అందాలంటే, కేవలం ఫండ్స్ కేటాయించడం కాదు, పేపర్స్‌పై వసతులు కల్పిస్తామని చెప్పడం కాదు. అవి యింప్లిమెంట్ చేసినప్పుడే పూర్తిగా చేసుకోవచ్చని తెలియజేస్తున్నాను. అక్షరాస్యతలో మా విజయనగరం జిల్లా 54వ శాతంగా ఉంది. అంటే రాష్ట్రంలో లాస్ట్ నుండి రెండవది. అలా ఉండడం దురదృష్టకరం. అక్షరాస్యత సాధించకపోవడానికి కల కారణాలను అన్వేషించాలి. ఏ చర్యలు చేపడితే అక్షరాస్యత పెరుగుతుందో చూసి చేయాల్సిన అవసరంగా ఉందని నేను సూచిస్తున్నాను. పాఠశాల విద్యను అందుబాటులోకి తీసుకురావడానికి ప్రాథమిక విద్యని బలోపేతం చేయడానికి ఈ నివేదికలో పొందుపరచడం జరిగింది. అయితే, పాత విద్యా విధానాన్ని చూసుకొన్నట్లైతే ఒకటి నుండి ఐదవ తరగతి వరకు ప్రైమరీ స్కూల్, ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు సెకండరీ స్కూల్ క్రింద విభజించాము. విద్యా విధానం ఇంటర్మీడియట్ ని కూడా కంటిన్యూ చేసే ఆలోచన ఉందని పొందుపరచడం జరిగింది. అది తీసుకురావడం నిజంగా ఆహ్వానించతగ్గ విషయం. ఈ పై సెక్షన్స్‌ని ఏకంచేసి కంటిన్యుటీకి తీసుకురావడానికి ఏ విధంగా అయితే ప్రయత్నం చేస్తున్నామో, అదే విధంగా క్రింద సెక్షన్స్ అంటే నర్సరీ నుండి ఎల్.కెజి, యు.కెజి. సిస్టమ్ యింప్లిమెంట్ చేసి, పిల్లలు ప్రైవేటు పాఠశాలలకు వెళ్లకుండా అడ్డుకొనే ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. ప్రభుత్వ పాఠశాలల్లో చేరాల్సిన విద్యార్థి, విద్యార్థినులు ప్రైవేటు పాఠశాలలకు ఎందుకు వెళుతున్నారన్న అంశాన్ని ఆలోచించాలి. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న పిల్లల్లో ఐ.క్యూ. ఎక్కువగా ఉంటుంది. దీన్ని పెంచడానికి అనేక మాధ్యమాలు సహకరిస్తున్నాయి. ఐదు సంవత్సరాలు నిండిన తరువాత కానీ మనం పాఠాశాలల్లో చేర్చుకోమని అంటుండటంతో వారు ముందుగానే వేరే పాఠశాలల్లో చేరడం, తరువాత వారు అక్కడే కంటిన్యూ కావడం జరుగుతోంది. దీని వల్ల మన ఎన్‌రోల్ మెంట్ రేటు తగ్గుతోంది. మనం ముందుగానే క్యాచ్ చేయాలంటే మూడు సంవత్సరాల నుండే స్కూల్స్‌లో చేర్చుకొనేట్లు చర్యలు తీసుకోవాలి. ప్రైవేటు పాఠశాలలో ట్రెయిన్డ్ టీచర్స్ లేకుండా నే ఆ స్కూల్స్ నడుస్తున్నాయి. కానీ అక్కడ ఎక్కువ మంది చేరుతున్నారు. కానీ ట్రెయిన్డ్ టీచర్స్ ఉండి కూడా మనం పూర్తి స్థాయిలో విద్యార్థులను ఎన్‌రోల్ చేసుకోకపోవడానికి కారణం తరగతికి ఒక ఉపాధ్యాయుడు లేకపోవడమే అని తెలియజేస్తున్నాను. కాబట్టి ప్రైవేటు స్కూల్లో చాలా మంది ఉపాధ్యాయులు ఉంటారు. కానీ, ప్రభుత్వ స్కూల్స్‌లో బడ్జెట్ కొరత కారణంగా ఇద్దరే ఉపాధ్యాయులు ఉంటారు. కాబట్టి ఉపాధ్యాయుల సంఖ్యను మరో రెండుకి పెంచుకొని, మరో ముగ్గురు విద్యా వాలెంటీర్స్‌ని ఏర్పాటు చేసుకొంటే బాగుంటుంది. ఇటువంటి సంస్కరణలు మనం ఆలోచించి చేస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను. రాజీవ్ విద్యామిషన్ ద్వారా ఎన్నో కార్యక్రమాలను చేస్తున్నారు. కానీ ఏ కార్యక్రమం ఎప్పుడు జరుగుతుందో తెలియడం లేదు. మాలో కూడా అయోమయ పరిస్థితి ఉంటోంది. స్పోర్ట్స్ మెటీరియల్, ల్యాబ్ యిక్విప్‌మెంట్, టి.వి.లు చాలా ఇస్యూలు వస్తున్నాయి. కానీ అవి ఎంతవరకు ఉపయోగ పడుతున్నాయో చెప్పాలి. హయ్యర్ ఎడ్యుకేషన్ విషయంలో ఎయిడెడ్ కాలేజీల్లో పోస్టుల భర్తీ చేయకపోవడం వల్ల ఐ.టి.ఐ. పాలిటెక్నిక్స్‌లో చాలామంది శిక్షణ పొందుతున్నారు. వీరు బయటకు వచ్చినప్పుడు ప్రాక్టికల్ నాలెడ్జ్ విషయంలో వెనుకబడుతున్నారు. ప్రాక్టికల్ నాలెడ్జ్‌ని డెవలప్ చెయాలని కోరుతున్నాను. ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీమతి పుల్ల పద్మావతి : అధ్యక్షా, అధ్యక్షా. నేను మాట్లాడడానికి కాదు.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్ : నేను చెపుతాను మీరు అప్పుడు మాట్లాడండి. కూర్చో ఏమిటి ఇది కౌన్సిల్ అనుకొన్నావా? ఇల్లు అనుకొన్నావా ? కూర్చోండి. ఇది ఇల్లా ఇష్టం వచ్చినట్లు మాట్లాడడానికి. ఇక్కడికి వచ్చినప్పుడు ఇక్కడి పద్ధతులు నేర్చుకోండి. తరువాత మాట్లాడుదురు. రూల్స్ అండ్ రెగ్యులేషన్స్‌కి సంబంధించిన బుక్స్ ఉన్నాయి. అవి తీసుకొని చదువుకోండి. ముందు పద్ధతులు నేర్చుకోండి. తరువాత మాట్లాడుదురు. బసవపున్నయ్య గారు మీరు మాట్లాడండి.

శ్రీ సింగం బసవపున్నయ్య : అధ్యక్షా, చిన్నతనం నుండి టీచర్ల ముందు మాట్లాడడమంటే నాకు భయం ఎక్కువ. ఇంతమంది టిచర్ ప్రతినిధులు కూర్చొన్నచోట నేను ఎంతొ మాట్లాడాల్సి ఉన్నా నాకు భయం వేస్తోంది. మాట్లాడలేకుండా ఉన్నా. సూటిగా రెండు విషయాలు ప్రస్తావిస్తాను. చిన్న తనంలో ఎలిమెంటరీ, హై స్కూల్ స్టేజ్‌లో పిల్లల మైండ్ ప్రిపరేషన్ ఫారమ్ అవుతుంది. Child is the father of the man. చిన్న తనంలో పిల్లలకు ఉన్న అభిప్రాయాలు మైండ్ పెద్దైనా కూడా ఉంటుంది. అందుకని, పిల్లల్లో సాంఘీక ఆర్థిక అసమానతలు లేకుండా చేయాలంటే, ఎలిమెంటరీ స్కూల్ నుండి హై స్కూల్ వరకు పిల్లలకు యూనిఫామ్ తప్పని సరిగా గవర్నమెంట్ స్కూల్స్‌లో పెట్టడం మంచిది. యూనిఫామ్‌క లేకపోతే ఒకడు జీన్స్ చొక్కా వేసుకు వస్తాడు, ఒకడు చిరిగిన చొక్కా వేసుకువస్తాడు. ఇంటికి వెళ్లి అమ్మా నాకు కూడా మా ఫ్రెండ్ స్కూల్లో వేసుకొచ్చినటువంటి జీన్స్ చొక్కా లాంటిది కావాలంటే, వాళ్ల అమ్మ, బాబూ వాళ్లు కోటీశ్వరులు, మనం ఏమి చేస్తామంటే వాడు ఏడుస్తాడు. కాబట్టి, విద్యార్థులందరిలో సమానమనే ఆలోచన రావాలంటే అందరికి యూనిఫామ్ తప్పని సరిగా గవర్నమెంట్ స్కూల్స్‌లో ఒకే యూనిఫామ్ పెట్టండి. అప్పుడుఅందరూ అదే యూనిఫామ్ వేసుకువస్తారు. కుట్టించుకోలేని వారికి గవర్నమెంట్ యూనిఫామ్ కుట్టించి ఇవ్వండి. యూనిఫామ్ వేసుకొంటే అందరూ సమానమనే ఆలోచన వస్తుందని తెలియజేస్తున్నాను. రెండవదేమంటే, దేశం కోసం త్యాగం చేసిన మహానుభావుల చరిత్ర ఒకటి, రెండు పాఠాలుగా పెడితే మంచిది. హై స్కూల్ స్థాయిలోని విద్యార్థులకు, దేశం కోసం త్యాగాలు చేసి చనిపోయిన వారి స్వస్థలాలకు ఎక్స్‌కర్షన్‌కి తీసుకువెళ్లి చూపిస్తే వారు ఎంతో సంతోషిస్తారు. చక్కగా ఫార్మేషన్‌లోకి వస్తారు. ఎలిమెంటరీ స్కూల్ నుండి హై స్కూల్‌కి వచ్చే సరికి విద్యార్థులకు కనీసం 'జనగణమన' 'వందేమాతరం' వంటి దేశభక్తి గీతాలు పాడగలిగే శక్తి వారికి వచ్చి తీరాలనే నియమం పెట్టండి. అది సిలబస్‌లో పెట్టండి. దీనికి ఐదు మార్కుల్లో, పది మార్కుల్లో పెట్టండి. వారితో ఈ గేయం వ్రాయించి, పాడించే అలవాటు చేయకపోతే, వారిలో దేశ భక్తి పెరగడానికి అవకాశం లేదు. అసెంబ్లి, పార్లమెంట్ వంటి సభలకు నామినేషన్ తీసుకొనే రిటర్నింగ్ ఆఫీసరు, నామినేషన్ వేసే అభ్యర్థులతో ఈ పాట పాడించి, రికార్డ్ చేయించడం అవసరం. దేశభక్తి గీతమైన జనగణమన పాడలేని వారి నామినేషన్ రిజక్ట్ చేయించాలి. జనగణమన తెలియకుండానే చాలా మందిమి చట్ట సభలకు వస్తున్నాము. పోతున్నాము. దీన్ని తప్పని సరిగా ఎలక్షన్ రూల్స్‌లో ఇంక్లూడ్ చేయడం ఎంతైనా మంచిది. గవర్నమెంట్ స్కూల్స్‌లో చదివే విద్యార్థుల మైండ్ డెవలప్‌చేయడానికి గాను చర్యలు గైకొనాలి. వారు మంచి పౌరులుగా పెరగడానికి మంచి అవకాశం కల్పించాలని కోరుతున్నాను.

శ్రీమతి పుల్ల పద్మావతి : అధ్యక్షా, ఒక చిన్న సలహా.

మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్ : ఎడ్యుకేషన్ విషయంపైనే మాట్లాడండి.

శ్రీమతి పుల్ల పద్మావతి : అధ్యక్షా, మేము కొత్త వారము. అందరి అభిప్రాయాలు వినే అవకాశం మాకు కలుగుతుంది. మా అభిప్రాయాలు మీ ముందు చెప్పడానికి మాకు అవకాశాలు దొరకవు. క్వశ్చన్స్ డ్రా ప్రకారంగా వస్తాయి. కానీ డిస్కషన్స్ విషయంలో ఒక సభ్యుడు ఒక అంశంపై మాట్లాడడానికి టైమ్ లిమిట్ పెట్టినప్పుడు, మా లాంటి వారికి టైమ్ దొరకడంలేదు.

మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్ : ఎడ్యుకేషన్ విషయంపై మాట్లాడండి. ఏదైనా మాట్లాడాలంటే ఆ సబ్జక్ట్‌పై హోంవర్క్ చేయాలి.

శ్రీమతి పుల్ల పద్మావతి : ఒక సభ్యుడు ఒక సబ్జక్ట్‌పై మాట్లాడినప్పుడు, వేరే వారికి మరో మారు అవకాశం ఇవ్వండి అధ్యక్షా.

సా. 5.30

అధ్యక్షా, ఈ రోజు ఆంధ్ర ప్రదేశ్‌లో ఎడ్యుకేషన్ పాలసీ మీద మాట్లాడటానికి అవకాశం ఇచ్చినందుకు అధ్యక్షుల వారికి ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 – ఎ లో విద్య అనేది ఫండమెంటల్ రైట్. అంటే ప్రైమరీ ఎడ్యుకేషన్, సెకండరీ ఎడ్యుకేషన్ ఈ రెండూ కూడా ప్రతి మనిషికీ అవసరం . 6 సంవత్సరాల వయసు నుంచి 14 సంవత్సరాల వయసు వరకూ గల బాలబాలికలకు ఈ ప్రైమరీ ఎడ్యుకేషన్‌ను ఇవ్వవలసిన, బాధ్యత ఖచ్చితంగా గవర్నమెంటు మీద ఉందని నా ఉద్దేశ్యం. కాబట్టి ఈ ప్రైమరీ, సెకండరీ ఎడ్యుకేషన్ రోజుల్లో బాలబాలికలకు ఇది చాలా క్రూషియల్ ఏజ్ . బాల్యం, కౌమార దశ అంటే అడోలెసెన్స్ , ఈ సమయంలోనే వారి మైండ్సు కరెక్టుగా మెచ్యూర్ అయి మౌల్డు చేయడానికి ఉపయోగ పడతాయి. వారి క్యారెక్టర్, బిహేవియర్ మోల్డు చేయడానికి కూడా ఈ రెండు లెవెల్సులోనే ఒక ఖచ్చితమైన పునాది పడుతుంది కాబట్టి, ఈ రెండు సమయాలలోనూ అంటే ప్రైమరీ అండ్ సెకండరీ లెవెల్సులో ఖచ్చితంగా గవర్నమెంటు స్కూల్సులో రన్ చేసినట్లైతే, ప్రభుత్వమే దానిని టేకప్ చేసినట్లైతే మంచిదని నా అభిప్రాయం . ఈ 2 లెవల్సు ఎడ్యుకేషన్‌ను గవర్నమెంటే టేకప్ చేసి ప్రైవేటు స్కూల్సును డిస్కరేజ్ చేస్తే మంచిదని నా ఉద్దేశ్యం. అయితే, మన ఆంధ్ర ప్రదేశ్‌లో ప్రైవేటు స్కూల్సు గవర్నమెంటు స్కూల్స్ కంటే చాలా ఎక్కువగా ఉన్నాయి.

అయితే, ఇప్పుడు కొత్తగా సక్సెస్ అనే ఒక పథకాన్ని ప్రవేశ పెడుతున్నారు. దాని ప్రకారం ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవెలప్ చేయాలి సెకండరీ లెవెల్ వరకు అని. ఆ డైరెక్షన్ ప్రకారం ఎక్కడెక్కడ అయితే ఈ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అసలు లేదో వాటిపై చర్య తీసుకోవాలి. ఎందుకంటే చాలా స్కూల్సులో ప్లే గ్రౌండ్సు లేవు, లైబ్రరీలు లేవు, లాబొరేటరీస్ లేవు. హైస్కూల్సులో ఉన్నాయి. ఇవి లేని చోట్ల ఇమీడియట్‌గా అటువంటి స్కూల్సు యొక్క రికగ్నిషన్‌ను క్యాన్సిల్ చేస్తే మంచిది. ప్రైమరీ సెకండరీ ఎడ్యుకేషన్ బాధ్యత గవర్నమెంటే టేకప్ చేస్తే మంచిది, పూర్తిగా ప్రైవేటు సెక్టారును డిస్కరేజ్ చేస్తే బాగుంటుందని నా అభిప్రాయం.

తర్వాత, మన దేశంలో ఉన్న ప్రతి డాక్టరూ, తన కొడుకు డాక్టరు కావాలని, ఇంజినీరు తన కొడుకు ఇంజినీరు కావాలని కోరుకుంటాడు. కాని టీచరు మాత్రం తన కొడుకు టీచరు కావాలని ఖచ్చితంగా కోరుకోడు. ముఖ్యంగా మన దేశంలో టీచింగ్ అన్నది లాస్ట్ ప్రియారిటీ అయిపోయింది. ఎక్కడా సీటు దొరకకపోతే, ఏదీ లేకపోతే చివరకు టీచింగ్ ప్రొఫెషన్‌లోకి వస్తున్నారు. ఈ మధ్య ఏదో ఉద్యోగాలు దొరుకుతున్నాయని, ఉద్యోగాలలోకి వెడుతున్నారు గాని, ఒక కమిట్‌మెంట్‌తో మాత్రం ఆ కార్యక్రమం జరగడం లేదు. కాబట్టి గవర్నమెంటు కూడా ఆ కమిట్‌మెంట్‌తో టీచర్సును తీసుకోవాలని, నిర్దేశించాలని కోరుతున్నాను.

ముఖ్యంగా మన దేశంలో గవర్నమెంటు మారినప్పుడల్లా విద్యా విధానంలో మార్పులు తెస్తున్నది. ఈ పద్ధతి నిజంగా విద్యా విధానానికి , చివరకు విద్యార్థులకు కూడా అనేక ప్రాబ్లెమ్సును తెస్తుంది. గవర్నమెంటు మారినప్పుడల్లా ఈ విద్యా విధానం మారకుండా ఖచ్చితంగా పర్మినెంట్ బేసిస్‌లో విద్యా విధానాన్ని రూపొందించే ఆలోచన చేస్తే బాగుంటుందని నేను అభిప్రాయ పడుతున్నాను.

అంతేగాకుండా, మన దేశంలో ప్రైమరీ, సెకండరీ లెవెల్సులో విద్యా బోధన మాతృభాషలో ఉంటే బాగుంటుంది. ఆ భాషలో అయితేనే పిల్లలు స్వేచ్ఛగా తమ భావ వ్యక్తీకరణ చేయగలుగుతారు. అయితే, ఇప్పుడు పెరుగుతున్న గ్లోబలైజేషన్ దృష్ట్యా సైన్సు, మాథమెటిక్సు సబ్జెక్టులు రెండూ ఇంగ్లీషు మీడియంలో చెప్పి, మిగిలిన సబ్జెక్టులు అన్నీ కూడా మాతృ భాషలోనే అంటే తెలుగు మీడియంలోనే ఖచ్చితంగా ప్రైమరీ అండ్ సెకండరీ లెవెల్ వరకూ చెపితే బాగుంటుందని నేను భావిస్తున్నాను.

ముఖ్యంగా స్కూలు ఎడ్యుకేషన్ మినిష్టరు గారికి ఈ సారి ఒరియా, కన్నడం, తమిళం, మరాఠీ , బెంగాలీ లాంటి భాషాపరమైన మైనారటీల అభివృద్ధి కోసం స్కీములు అని ఒక పాయింట్ చెప్పారు. మాకు ఒరిస్సా బార్డరండీ. ఒరిస్సాలో చదువుతున్న తెలుగు విద్యార్థులకు సమస్యలు చాలా ఎక్కువగా ఉన్నాయి. అక్కడ దాదాపు 12 జిల్లాలలో 20 శాతం తెలుగు వారి పాపులేషన్ ఉంది. 1986 లో అనుకుంటా అప్పటి ఎడ్యుకేషన్ మినిష్టరు గాలి ముద్దు కృష్ణమ నాయుడు గారు, ఒరిస్సా వారంతా కూర్చుని ఒక 11 పాయింట్సు గల ఒక మెమొరాండం ఆఫ్ అండర్‌స్టాండింగ్‌లోకి వచ్చారు. కాని మన గవర్నమెంటు వాటిని అబ్జర్వు చేసింది గాని, ఒరిస్సా గవర్నమెంటు అబ్జర్వు చేయలేదు. అక్కడ తెలుగు పిల్లలకు చాలా అన్యాయం జరుగుతోంది. అందువల్ల వారు చెప్పిన మీదట ఈ విషయం నేను తమకు తెలియజేస్తున్నాను. వాళ్లు ఈ విషయంలో ఒక హౌస్ కమిటీ వేసుకున్నారు. అదే లెవెల్‌లో మనం కూడా ఒక హౌస్ కమిటీ వేస్తే ఆ సమస్యలను స్టడీ చేయడానికి అవకాశం వస్తుందని నేను మీ దృష్టిలో పెడుతున్నాను. మన దగ్గర కూడా ఒరియా పిల్లలు ఉన్నారండీ. వారికి సబ్జెక్టు టీచర్సు లేరు. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం , చివరికి కృష్ణా జిల్లాలో కూడా ఒక ప్రాంతంలో కూడా ఒక ఒరియా మీడియం స్కూలు ఉందట. అక్కడ సబ్జెక్టు టీచర్సు లేరంటున్నారు. కాబట్టి వారిని ప్రొవైడ్ చేయాలని కోరుతున్నాను. సెబ్జెక్టు టీచర్సు లేకపోవడంతో పిల్లలు ప్రక్కన ఉన్న పర్లాకిమిడి స్కూలుకు వెళ్లి చదువుకోవలసి వస్తున్నది. దానితో వారికి మధ్యలో బ్రేక్ వస్తున్నది. కంటిన్యూస్‌గా రెసిడెన్షియల్‌లో బ్రేక్ రావడం మూలంగా చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఆ విధంగా బ్రేక్ రావడం మూలంగా మొన్న డిఎస్‌సిలో మెరిట్‌లో సెలక్టు అయినా కూడా అతనికి

రెసిడెన్స్ సర్టిఫికెట్ లేక ఉద్యోగం ఇవ్వలేదు. కాబట్టి ఈ విషయాలలో కూడా మినిష్టరు గారు యాక్షన్ తీసుకుంటే బాగుంటుందని తమరి ద్వారా కోరుతున్నాను.

శ్రీ పల్లె రఘునాథ రెడ్డి : అధ్యక్షా, ఏ వ్యవస్థ అయినా ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా, సాంస్కృతిక పరంగా అనుకున్నంతగా అన్ని రంగాలలోనూ అభివృద్ధిని సాధించాలంటే అందరికీ విద్య అవసరం .

'' స్వగృహ పూజ్యతే మూర్ఖ:
స్వగ్రామ పూజ్యతే శ్రీమంత:
స్వదేశీ పూజ్యతే ప్రభువు:,
సర్వత్ర పూజ్యతే విద్వాన్ '' దీని ప్రకారం చదువుకున్న వారిని, విద్యా వంతుని సర్వ ప్రపంచం అంతా పూజిస్తుంది, గౌరవిస్తుంది అంటే , విద్యకు ఎంత ప్రాధాన్యత ఉందో ఈ శ్లోకం బట్టి అర్థం అవుతుంది. కాని 60 సంవత్సరాలుగా ఈ దేశాన్ని, ఈ రాష్ట్రాన్ని పరిపాలించిన ప్రభుత్వాలన్నీ కూడా ఇతర రంగాల మీద చూపించిన శ్రద్ధాసక్తుల కంటే విద్యా రంగం మీద చాలా తక్కువగా చూపించింది అంటే ఏ మాత్రం సందేహం లేదు, అతిశయోక్తి అంతకంటే లేదు. కారణం ఏమంటే ఇప్పటికే 60.47 శాతం ఉంది. జాతియ అక్షరాస్యతా శాతం కంటే 4 శాతం తక్కువగా ఉంది. కాబట్టి సమాజానికి సమగ్ర అభివృద్ధిని ఇచ్చే విద్యను అభివృద్ధిపరచడానికి ప్రభుత్వం పటిష్టమైన చర్యలు తీసుకోవాకల్సిందిగా మనవి చేస్తున్నాను. మంత్రులకు కొన్ని సలహాలు ఇస్తున్నాను. సూచనలు చేస్తున్నాను.

ఒకటి, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ . పాఠశాలలకు, జూనియర్ కళాశాలలకు, డిగ్రీ కాలేజీలకు, యూనివర్సిటీలకు అయినా కనీస మౌలిక సదుపాయాలను కల్పించవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. తరగతి గదులు, లైబ్రరీలు, ల్యాబ్స్, టాయిలెట్లు, ఆటస్థలాల వంటి మౌలిక సదుపాయాలపై ప్రభుత్వం తమ దృష్టిని కేంద్రీకరించవలసిందిగా నేను సూచన చేస్తున్నాను. ఈ ప్రభుత్వం జిల్లాకు ఒక యూనివర్సిటీని శాంక్షన్ చేయడం జరిగింది. అది చాలా మంచి పరిణామం. సంతోషించదగిన విషయం. కాకపోతే, దానికి తగినట్లుగా బడ్జెటు కూడా కేటాయించవలసిందిగా కోరుతున్నాను. ఏదో యూనివర్సిటీని ఇచ్చి, దాని ఒక చిన్న బిల్డింగును ఇచ్చి, నాలుగు ఛైర్స్ , ఒక టేబుల్ ఇస్తే అది కరెక్టు విధానం కాదు. తగిన బడ్జెటు కేటాయించ వలసిన అవసరం వుందని మనవి చేస్తున్నాను అధ్యక్షా.

కొఠారి కమిషన్ ప్రకారం 8 శాతం బడ్జెటు కేటాయించాల్సి ఉంది. ఇప్పటికి అయిపోయింది కాని, కేంద్రంలో, రాష్ట్రంలో కూడా బడ్జెట్ కేటాయింపులు అయిపోయాయి. ఇక ముందు ముందు వచ్చే ప్రభుత్వాలు అయినా ఈ 8 శాతం కేటాయించాల్సిన కనీస బాధ్యత ఉందని తెలియజేస్తున్నాను. 2006-07 సంవత్సరంలో కనీసం పది మంది కన్నా తక్కువగా విద్యార్థులున్న స్కూల్సు అనే నెపంతో దాదాపు 1022 స్కూల్సు క్లోజ్ చేశారు. ఈ సంవత్సరం 20 మందికన్నా విద్యార్థులు తక్కువగా ఉన్నారనే నెపంతో 6,600 స్కూల్సును మూసివేసే దిశలో ఈ ప్రభుత్వం వుందనే ఆలోచన బయటతెలుస్తున్నది, ఇది చాలా ప్రమాదకరమైనదని, ఆ ఆలోచన వుంటే మానుకోవాల్సిందిగా నేను తమ ద్వారా మనవి చేస్తున్నాను.

ఇంకోటి, దిన దినానికి సాంకేతికంగా విజ్ఞానం పెరిగిపోతున్నది, సిలబస్ పెరిగిపోతున్నది. 30 సంవత్సరాలు సర్వీసున్న టీచర్సు దీనితో పోటి పడలేక పోతున్నారు. కాబట్టి ఈ అత్యాధునిక పరిజ్ఞానంలో నాలెడ్జి వచ్చేందుకు గాను వారికి ఎస్‌సిఆర్‌టితో గాని, ఇతర సంస్థలతో గాని వారికి సమ్మర్ కోచింగ్ క్లాసెస్ గాని, రిఫ్రెష్ కోచింగులు గాని టీచర్సుకు, లెక్చరర్సుకు ప్రతి 5 సంవత్సరాలకు ఏర్పాటు చేయవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉందని నేను మనవి చేస్తున్నాను.

సా. 5.40

అదేవిధంగా, టీచర్స్‌కి అదర్ వర్క్స్ కేటాయిస్తున్నారు. ఏవో జానాభా లెక్కల సేకరణగాని, ఏదో రేషన్ కార్డు లెక్కింపులకుగాని ఇటువంటి దానికి దయచేసి వినియోగించవద్దని ఈ ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను. ఇకపోతే, భావీభారత పౌరులుగా తీర్చిదిద్దవలసిన విద్యార్థులకు కూడా కొన్ని సూచనలిస్తున్నాను. ఒకటి ఏవిద్యార్థికైనా, ఏ విద్యా సంస్థలోనైనా విద్యార్థికి క్రమశిక్షణ అవసరం. ముందు కాలంలో ఎ.సి.సి, ఎన్.సి.సి, ఎన్.ఎస్.ఎస్ ఉండేవి, స్కౌట్స్, గైడ్స్ ఇటువంటివి ఉండేవి. ఇకముందైనా స్కూల్స్‌లోగాని, జూనియర్ కళాశాలలోగాని, డిగ్రీ కళాశాలలోగాని వీటన్నింటినీ తప్పనిసరిగా ప్రవేశపెట్టే ఆలోచన ఈ ప్రభుత్వం చేయవలసినదిగా కోరుతున్నాను. అది తప్పనిసరిగా చేస్తే, చాలా డిసిప్లిన్ వచ్చే అవకాశం ఉంది.

రెండవది ఈవ్ టీజింగ్, ఈ మధ్య కాలంలో న్యూస్ పేపర్లలో చూస్తున్నాము, వార్తలు వింటున్నాము. చాలా మంది విద్యార్థులు ఇవ్ టీజింగ్ వల్ల ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. కాబట్టి, ఈవ్ టీజింగ్ వల్ల ఏవైతే దుష్పాంతాలు జరుగుతాయో. ఎన్నెన్ని ఇబ్బందులు, నష్టాలు కలుగుతాయో వాటిని తప్పనిసరిగా సిలబస్‌లో పొందుపరిస్తే. తప్పకుండా ఈవ్ టీజింగ్‌ను తొలగించడానికి అవకాశం ఉంటుంది. ఇంకొకటి చాలా మంచి సలహా, పాఠశాలల్లో, కళాశాలల్లోని బోటనీ గాని, జువాలజీ గాని సిలబస్‌ని కొంత తగ్గించి. దేశ సాంప్రదాయాన్ని, హైందవ సంస్కృతి సాంప్రదాయాన్ని, ప్రతిబింబింప చేసే రామాయణం, భారతం వంటి ఇతిహాసాలు కలిగిన కథలను మోరల్ కథలను కొన్ని ప్రవేశపెట్టవలసిన అవసరం ఉంది. ఆనాడు శివాజీకి, జీజియాబాయి గోరుముద్దలు తినిపిస్తూ, శ్రీరామ చంద్రుని గురించిన గుణగణాలు చెప్పడం వల్లే, శివాజీ తరువాత కాలంలో దేశభక్తుడయ్యాడు, మహాపరాక్రమశాలి అయ్యాడు. కాబట్టి మోరల్స్‌ని పెంచే కథలను తప్పనిసరిగా పాఠ్యాంశాలలో పొందుపరచవలసిన అవసరవుందని చెపుతున్నాను.

అదేవిధంగా, పుట్టిన ప్రతి ఒక్క బిడ్డా ఉండాల్సినచోటు తల్లి వడికాదు, బడి అనే సూత్రాన్ని తప్పకుండా పాటించాలి. భారత రాజ్యాంగంలోని 45 అధికరణం ప్రకారం 10 సంవత్సరాలు దాటిన బాలబాలికలందరికీ ఉచిత నిర్బంధ ప్రాథమిక విద్య అవకాశాలు కల్పించాలి. ఆ వైపున ప్రభుత్వం కృషి చేయాలని నేను కోరుతున్నాను. అదేవిధంగా, ఇంజనీరింగ్ కాలేజస్‌గాని, ఐ.టి.ఐలుగాని, పాల్‌టెక్నిక్స్‌గాని, ఒకేషనల్ కోర్సెస్‌గాని, ఉపాధికల్పించేవి ఎన్ని కళాశాలలు పెట్టినా తప్పులేదు. వాటిని ఎక్కువ ప్రోత్సహించాలి. తత్ఫలితంగానే ఈరోజు విదేశాలలలో మనవాళ్లు ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్స్ వేలాది మంది ఉన్నారు. ప్రత్యక్షంగా పరోక్షంగా వారు అభివృద్దిచెందడమేకాకుండా ఈ దేశానికి ఉపయోగపడుతున్నారు. కాబట్టి, ఉపాధి కల్పించే కోర్సెస్‌కి ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వవలసిన అవసరం ఉంది.

అదేకాకుండా, ఒక వాహనానికి డ్రైవర్ లేకపోతే వాహనం నడవదు. అదేవిధంగా ఉపాధ్యాయులు కూడా తగిన సంఖ్య లేకపోతే పాఠశాలనడవదు. ప్రాథమిక పాఠశాల స్కూళ్లలో 20 వేల మంది ప్రతి ఏటా రిటైరవుతున్నారు. వీటిని ఫిలప్ చేయాల్సిన బాధ్యత వుంది. డి.యస్.సి కండక్ట్ చేయలేదు. వేలాదిమంది నిరుద్యోగులు వేచిచూస్తున్నారు. కాబట్టి, డి.యస్.సిని దయతో కండక్ట్ చేయవలసినదిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. అదేవధంగా సర్వశిక్షా అభియాన్‌లో కేంద్ర ప్రభుత్వం 34 వేల టీచర్ పోస్టులను ఇచ్చింది. వాటిని కూడా గుర్తించవలసినది. వాటిని కూడా ఈ ప్రభుత్వం శాంక్షన్ చేయాల్సిందిగా కోరుతున్నాను.

అంతేకాకుండా, ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో, జూనియర్ కళాశాలలో, 7490 లెక్చరర్ పోస్టులు ఖాళీలున్నాయి. అదేవిధంగా, ఎయిడెడ్ కళశాలలలో రెండు, జూనియర్ డిగ్రీలలో 6500 పోస్టులు ఖాళీలున్నాయి. ప్రొఫెసర్ పోస్టులు కూడా చాలా తక్కువగా ఖాళీలున్నాయి. వీటన్నింటిని ఫిలప్ చేసేదానికి ఆ 35 జి.వోను రద్దు చేసేదానికి కూడా, ప్రభుత్వం ఆలోచన చేయవల్సిందిగా కోరుతున్నాను. ఇంకొకటి, ఇంతకుముందు చాలా మంది చెప్పారు. టీచర్‌లకు హక్కులే కాకుండ బాధ్యతలుండాలి. మేము కూడా లెక్చరర్‌గా పని చేశాము కాబట్టి. బాధ్యతలు చాలా more important. ఒకటి, ఎన్‌రోల్‌మెంట్‌లో గాని, అటెండెన్స్‌లోగాని, రిజల్ట్స్ పెంచేదాంట్లో కూడా టీచర్ యొక్క బాధ్యత ఉంటుంది. Teacher can do anything. టీచర్ అనుకుంటే ఏమైనా సాధించగలడు కాబట్టి, టీచర్స్‌లో కూడా ఆ డెడికేషన్ రావాలి. ఈ విద్యా విధానంలో సంస్కరణలు ప్రవేశపెట్టడానికి, సంచలనాత్మకమైన, చారిత్రాత్మకమైన, విప్లవాత్మకమైన మార్పులు ప్రవేశ పెట్టడానికి విద్యాశాఖ మంత్రులు ఇక్కడ ఉన్నారు. వారికి మంచి శక్తిని, సామర్థ్యాన్ని, మంచి మనస్సును కూడా భగవంతుడు ప్రసాదించాలని కోరుకుంటూ సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ డి.శ్రీనివాస్ః అధ్యక్షా, నా అదృష్టం బాగున్నది, నేను శాసన సభ్యుడనయ్యాను, మంత్రినైయ్యాను. నేను దురదృష్టవంతుడ్ని చదువు చెప్పే అవకాశం నాకు దొరకలేదు. వారివలె కంప్లీట్ చేయమంటే నేను చేయలేను. ఎందుకంటే అక్కడ వారంతా తలపండిన వాళ్లున్నారు. Most of them Teacher గా పని చేశారు. సభ్యులు పల్లె రఘునాధ రెడ్డిగారు కూడా అదే వ్యవహారం చేసి వచ్చారు. అందుకే, మీ దగ్గర మేము నేర్చుకోవలసిందేగాని, మేము మీకు చెప్పేటంతటి వాళ్లముకాదనే మాట మేము యాక్సెప్ట్ చేస్తూ, నేను రిప్లై చెపుతున్నాను. విద్య అనేది ఇది ఒక ఇండస్ట్రీ కాదు. విద్య అనేది ప్రాచీన కాలం నుండి, స్క్రిప్ట్ అనేది లేకముందు నుండే, ఇది మొదలైయ్యింది. కేవలం మన లోపల జ్ఞానాన్ని పెంపొందించాలన్న భావనతో, పూర్వీకులు వారి వారి విధానాల ద్వారా, విద్యాభ్యాసం అనేది మొదలుపెట్టడం జరిగింది. తరువాత లిపి రావడం, ఆ తరువాత అక్షరాలు రావడం, ఆ తరువాత భాషలు రావడం, ఆ తరువాత సైన్స్ అండ్ టెక్నాలజీ పెరగడం జరిగింది. ఈనాడు మనమందరం ఈ హౌస్‌లో కూర్చున్న వాళ్లమేకాకుండా, ఈ ప్రపంచంలో ఉన్న మనందరం కూడా అదృష్టవంతులము. ఈ యుగంలో మనకు పుట్టే అవకాశం లభించింది.

కనుక, ఇటువంటి విద్య అనేదానిని మనం ఏదైతే మనిషిని రిఫైన్డ్ చేసి, మనిషికి జ్ఞానోదయం చేసి, మనిషి తనగురించేకాకుండా, సొసైటీ గురించి, దేశం కొరకు ఆలోచించే శక్తిని ప్రసాదించే విద్యా

పైన సుదీర్ఘమైన చర్చ నిన్నటి నుండి జరుగుతోంది. గొప్ప సూచనలిచ్చారు, అన్ని విద్యారంగాలలో హైయ్యర్ ఎడ్యుకేషన్, టెక్నికల్ ఎడ్యుకేషన్, స్కూల్ ఎడ్యుకేషన్, అన్నిటికీ కూడా చాలా బ్రహ్మాండమైన సలహాలను, సూచనలను ఇచ్చారు. మేమేదో చేస్తున్నామన్న మాట నేను చెప్పదలచుకోలేదుగాని. నేను ఒకటే ఒక్క విషయం గుర్తు చేయదలచుకున్నాను. ఈనాడు రాజశేఖర్ రెడ్డిగారి ప్రభుత్వం, విద్య యొక్క అభివృద్ధి కొరకు, విద్యనభ్యసించే వారికి అవకాశాలను కల్పించడం కొరకు. కాలేజీలు, స్కూల్స్, ఈనాటి అవసరాలకు తగ్గట్టుగా ఉండేలా కృషి చేస్తోంది. ఒకవైపు విద్య అనేది జ్ఞానాన్ని పెంపొందించుకునేది. ఆ తరువాత ఒక స్టేటస్ కొరకు విద్య అనేది కాకుండా, మనుషులను ప్రయోజకులుగా చేయడానికి ఉండాలి. వారి యొక్క జీవిత లక్ష్యాలను సాధించుకోవడానికి, వారి యొక్క జీవిత లైవ్‌లీహుడ్ కొరకు, తగిన విధంగా విద్యను అభ్యసించడానికి అవకాశం ఇవ్వాలి. ఎక్కడైతే ఎంప్లాయిమెంట్ పొటెన్షియల్ ఉందో, ఎక్కడ ఎంప్లాయిమెంట్ ఎవెన్యూస్ ఉన్నాయో, వాటన్నింటిని దృష్టిలో పెట్టుకొని విద్యా రంగంలో పలు మార్పులను తీసుకువచ్చి. ఎన్నెన్నో కార్యక్రమాలను చేపడుతున్న విషయం, ఆనాడు National Policy on Education 1968లో అది కొఠారి కమీషన్‌ను బేస్ చేసుకొని తయారు చేసిన తరువాత, 2nd Commission 1986లో దానిని National Policy on Education అనౌన్స్ చేసిన తరువాత, 1990లో ప్రొ.రామ్మూర్తిగారి ఆధ్వర్యానా ఒక కమిటీని వేసి, దానిని రెవ్యూచేసి, ఆ విద్యా పాలసీని నేషన్ లెవెల్లో అవలంభిస్తున్నాం.

బేసిక్‌గా National Policy on Education అనేది కామన్‌గానే ఉంటుంది. ఆ తరువాత రాష్ట్రాలలో, రాష్ట్రాల అవసరాలను బట్టి పాలసీలు చేసుకుంటూ ఉంటారు. రాష్ట్రాలలో ఉన్న అవసరాలతోబాటు, రాష్ట్రాలలో ఏ విద్యాఅవకాశం, ఎంప్లాయిమెంట్ పొటెన్షియాలిటీ ఎక్కడ ఉంది, ఏరకమైన విద్యాభ్యాసం చేస్తే కరెక్ట్‌గా ఉంటుందనే అంశం రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయించి చేస్తాయి. ఇక్కడ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని. Where as school education మట్టుకు, fundamental right అని సోదరీమణి ఏదైతే అన్నారో, అది absolutely fundamental right, Primary Education అనేది fundamental right. It is obligation on the part of the Government అది మనం ఖచ్చితంగా ప్రొవైడ్ చేయవల్సిన అవసరం ఉంది. అది నేషనల్ లెవెల్లో స్కూల్ ఎడ్యుకేషన్‌లో పాలసీ ఉంది. దానిని ఖచ్చితంగా అమలు పరచాల్సిన అవసరం ఉంది. దాని గురించి, సోదరులు దామోదర రాజనరసింహ గారు వివరంగా చెపుతారు. కాని దీంట్లో భాగంగా ఈ యొక్క కమీషన్ యొక్క రిపోర్టు ద్వారా వీళ్ల స్టడీ చేసిన తరువాత, దీంట్లో మూడు ఏరియాస్‌లో చాలా ఇంపార్టెన్స్ ఇవ్వడం జరిగింది. Universal enrolment ఒకటి, Universal free literacy to the children up to the age of 14 years ఒకటి, Improvement in quality of education అది నాకు ఎక్కువ వర్తిస్తుంది. మొదటివి, రెండవది స్కూల్ ఎడ్యుకేషన్ మినిష్టర్ గారికి వర్తిస్తుంది. దీంట్లో హైయ్యర్ ఎడ్యుకేషన్‌కి వచ్చేసరికి greater access, inclusion at equity, quality of excellence, relevance which is very very important to-day. Relevance - education for what? What is the relevance - మనం చదుకునే దాని ప్రయోజనం ఏమి ఉన్నది? వీటితోబాటు value based education ఉండాలి. చదువుకోవడానికి చదువుకోవడం అనేది కాదు. చదువుతో, జ్ఞానంతోబాటు మోరల్ వ్యాల్యూస్ కూడా పెంపొందించుకోవలసిన అవసరం వుందనే మాట చెప్పడం జరిగిందనే విషయాన్ని నేను మనవి చేస్తున్నాను.

సా. 5.50

ఈవాళ్ల National Policy on Educationలో, ఇటీవలి కాలంలో 11th Five Year Planలో చూసినట్లయితే as on today 17 to 23 age group లో వున్న యువకులు కేవలం ఆ age groupలో వున్న populationలో ఎనిమిది శాతం వరకే ఈ రోజు accessibility వుంది. ఎనిమిది శాతం వరకే వాళ్లు హయ్యర్ ఎడ్యుకేషన్‌లో భాగస్వామ్యులు అయినారు. వాళ్లు హయ్యర్ ఎడ్యుకేషన్ లో చదువుకుంటున్నారు. ఈ 11th Planలో the goal Government is to raise it up to 15%. అదే రకంగా 12th Five Year Plan వచ్చేసరికి 22%. మనం 12th Five Year Plan పూర్తయ్యేసరికి మరి అప్పటికల్లా మనం 22% అంటే కూడ మనం హయ్యర్ ఎడ్యుకేషన్‌లో ఎంత వెనుకబడి వున్నామనేటటువంటిది స్పష్టమవుతుంది. వీటినన్నింటిని దృష్టిలో పెట్టుకుని, ఈరోజు వున్న ప్రభుత్వం రాష్ట్రంలో నాలుగు క్రొత్త యూనివర్సిటీలను ప్రారంభించడం జరిగింది. అవేమిటంటే తెలంగాణ యూనివర్సిటి, యోగి వేమన యూనివర్సిటి, ఆదికవి నన్నయ్య యూనివర్శిటి, నల్లగొండ యూనివర్శిటి. మన ముఖ్యమంత్రిగారు చెబుతూ, వారు ఇంకొక నిర్ణయం కూడ తీసుకున్నారు. ఏమనంటే ప్రతి జిల్లాకు ఖచ్చితంగా ఒక యూనివర్శిటి వుండాలనేటటువంటి మాట. కనీసం ప్రతి జిల్లాకు ఒక యూనివర్శిటి వుండాలనేటటువంటి మాట ఎందుకు వచ్చిందంటే I am talking about conventional Universities. Economic Universities are different. Conventional Universities ఎందుకు వుండాలంటే affiliated Colleges వాటి క్రింద వుంటాయి, ఈరోజు ఉస్మానియా యూనివర్సిటి పరిస్థితి ఏమిటి అధ్యక్షా? I think any where between six, seven hundred colleges affiliationలో వున్నాయి. అయితే అంత పెద్ద affiliationలో వున్నప్పుడు supervision is more important. ఈ విషయాన్నే శ్రీ రామయ్య గారు అన్నారు. inspection కాదు, supervision is more important. అది స్కూలు కానివ్వండి, కాలేజీ, ఏదైనా కానివ్వండి. Monitoring is more important కనుక monitoringకు convenient కావాలనే భావన తోటి జిల్లాకు ఒక యూనివర్సిటి పెట్టినట్లయితే, వంద కాలేజీలకు మించకుండా యూనివర్సిటి పరిధిలోకి తీసుకువచ్చేటటువంటి అవకాశం వుంటుందనే ఒక భావన తోటి, ఇంతకు ముందు జిల్లాకు ఒక యూనివర్సిటిఅని ముఖ్యమంత్రి గారు ప్రకటించి, preliminaryగా ఒక పదహేను కోట్ల రూపాయలు నాలుగు యూనివర్శిటీలకు కేటాయించడం జరిగింది. అవసరాన్ని బట్టి ఖచ్చితంగా ప్రభుత్వం ఇంకా నిధులను కేటాయిస్తుంది. దాంట్లో ఏ మాత్రం కూడ వెనుకడుగు వేసే సమస్య ఇవాళ లేదు. గత సంవత్సరంలో రెండేళ్లలో నాలుగు యూనివర్సిటీలు వేస్తే, నాలుగు యూనివర్సిటీలల్లో కూడ ఈరోజు కేవలం ఒక్క ఆదికవి యూనివర్సిటిలో తప్ప, తక్కిన యూనివర్సిటీలల్లో బ్రహ్మాండంగా పనులు జరుగుతూ వున్నాయి. infrastructure జరుగుతూ వుంది. staff recruitment, faculty recruitment జరుగుతూ వుంది. క్లాసులు జరుగుతూ వున్నాయి. 8th నుండి మొదలుకుని 17th కోర్సస్ స్టార్ట్ అయిన యూనివర్శిటీలు వున్నాయనే విషయాన్ని కూడ నేను మీకు మనవి చేస్తున్నాను. అదే రకంగా ఈరోజు గవర్నమెంటు ఛాలెంజెస్‌ను మేము డిస్‌కరేజ్ చేస్తున్నప్పటికి కూడ ఎందుకంటే అవకాశం లేదు దానివల్ల ఇదవుతుంది కనుక దానిని మనం strengthen చేయాలి కనుక, ట్రైబల్ ఏరియాస్ వున్నాయి. For example ట్రైబల్ ఏరియాలో మేము లాస్టియర్‌లో ఐదు కాలేజీలను ఏర్పాటు చేశాం. ఏటూరు నాగారం, చింతపల్లి, సీతంపేట, భద్రగిరిలో ఐదు కాలేజీలను శాంక్షన్ చేయడం జరిగింది. అందులో మూడు స్టార్ట్ అయిపోయినాయి. మిగిలిన రెండు కాలేజీలు ఈ academic yearలో ఏర్పాటు అవుతాయి. దాంట్లో కొంత local problems వలన ఆ రెండు కూడ

పెండింగ్‌లో పడ్డాయి. ఈ 2008-09వ సంవత్సరంలో కూడా ఇంకా కొన్ని కాలేజీల శాంక్షన్‌కై బడ్జెట్‌లో రూ. 3.50 కోట్లు కేటాయించడం జరిగిందనే విషయాన్ని మీ దృష్టికి తీసుకువస్తున్నాను. అదే రకంగా ప్రైవేటు అన్ ఎయిడెడ్ కాలేజీల విషయానికి వస్తే, ఎక్కడైతే మండల్స్‌లో కాలేజీలు వున్నాయో అక్కడ ఇంటర్మీడియేట్ ప్రత్యేకంగా. ప్రతి మండలంలో ఇంటర్మీడియేట్ కాలేజీ వుండాలనేది ప్రభుత్వం యొక్క ముఖ్యోద్దేశం. ప్రభుత్వం అన్ని కాలేజీలను ఏర్పాటు చేయలేదు కనుక ప్రవేటు కాలేజీవాళ్లు కనుక ముందుకు వస్తే వాళ్లకు ఇన్‌సెంటీవ్స్ ఇచ్చి అవసరమనుకుంటే ప్రభుత్వ భూమి అందుబాటులో వున్నట్లయితే వారికి లీజ్ పైన భూమి ఇచ్చి, లేదా ఇంకొక రకంగా వారికి minimum valueతో అనుకూలంగా భూమి ఇచ్చి, per student Rs.1,000/- మూడు సంవత్సరాల వరకు వారు స్టెబ్‌లైజ్ అయ్యే వరకు వారికి ఇవ్వడం జరుగుతుంది. అది కూడ to the extent of poor section I think. అంత వరకు హామీ ఇచ్చి ఇవ్వడం జరుగుతుంది. దీంట్లో భాగంగా ఈక్విటీ అన్నాం. ఈక్విటీ అని అనినప్పుడు, అందరికి ఈక్వల్ opportunities వుండకపోవచ్చు. అందరికి equal opportunities వుండకపోవడం వలన ఈరోజు, ఈనాడు వున్న ప్రభుత్వం ఒక చారిత్రాత్మకమైనటువంటి నిర్ణయం తీసుకుని ఈరోజు విద్యార్థులందరికి కూడ చదువుకునే అవకాశం లభించాలన్న భావన తోటి post-matric scholarships to the students of SC., ST., BC., లతో పాటు Economically Back ward Classesవారికి కూడ postmatric scholarships ఇస్తున్నాం. ప్రత్యేకంగా SC., ST., BC., లకు మాత్రం, saturation, every eligible candidate is getting scholarship and fee reimbursement అనేటటువంటి మాట నేను ఈరోజు ఎంతో గర్వంగా చెబుతున్నాను. ఏ రాష్ట్ర ప్రభుత్వం కానీ దేశంలో కానీ చేయలేనటువంటిది ఈ రాష్ట్ర ప్రభుత్వం చేస్తుందనేమాట నేను మనవి చేస్తున్నాను. అదే రకంగా రూ. 30.75 కోట్లు, E.B.C. scholarships కొరకు 2008-09లో కేటాయించడం జరిగింది. దానితో పాటు రూ. 7.59 కోట్లు ఇతర స్కాలర్‌షిప్స్ కొరకు కూడ ఇవ్వడం జరిగింది. అదేమాదిరిగా యస్‌సి., యస్‌టి., బి.సి. బాలికల కొరకు హాస్టల్ facility లేనందువలన రూరల్ ఏరియాస్‌లో ప్రత్యేకంగా బాలికలు ఇంటర్మీడియేట్ చదువుట కొరకు జూనియర్ కాలేజీలకు వెళ్లడం లేదన్న భావనతోటి ఈ సంవత్సరం వారికి రూ. 8.00 కోట్లు హాస్టల్స్ ఏర్పాటు చేయడానికి కూడ కేటాయించడం జరిగింది. దీనితో ప్రభుత్వానికున్న చిత్త శుద్ధిని మీరు అర్థం చేసుకుని వుంటారని నేను భావిస్తున్నాను. అదే విధంగా క్వాలిటి కూడ ఏ మాత్రం దెబ్బతినకుండా వుండాలనే భావనతోటి, యూనివర్సిటీస్‌లో వున్న vacanciesలో, ఇప్పటికి 800 vacanciesను పోయిన సంవత్సరం fill up చేస్తే, 2008-09లో another 700 faculty members ను చేయుటకొరకు provision పెట్టినామనేటటువంటి మాట నేను మనవి చేస్తున్నాను. అదే రకంగా ఒక వెయ్యి మంది జూనియర్ లెక్చరర్స్‌ను జూనియర్ కాలేజీలల్లో మరి already 500 Jr. Lecturers recruitment అయిపోయింది. another 500 Lecturers కొరకు notification కూడ జారీ అయిందని అనుకుంటున్నాను. అదే రకంగా ఉర్దూ మీడియం నకు సంబంధించి 26 ఉర్దూ లెక్చరర్‌ల పోస్టులను కూడ భర్తీ చేయడం జరిగింది. అదే విధంగా infrastructure development in Junior Collegesలో RADF 11లో, రూ.33.04 కోట్లతో 388 కాలేజీల్లో అడిషినల్ రూమ్స్ ఏర్పాటు కొరకు ఇవ్వడం జరిగింది. అదే విధంగా RADF 12లో రూ.58.85కోట్లతో 275కాలేజీల్లో ఇటీవలే additional infrastructure మంజూరైన విషయాన్ని కూడ నేను మీకు మనవి చేస్తున్నాను. యూనివర్శిటీస్‌లో centre of excellence develop చేయాలనేటటువంటి భావనతోటి, రూ.6.00 కోట్లు మంజూరు చేయడం జరిగింది. అదేరకంగా జాబ్ ఓరియంటేషన్ అనే భావనతోటి

బేసిక్‌గా అండర్ గ్రాడ్యువేషన్ కూడ ప్రొఫిషనైజ్ చేయాలనే భావనతోటి అకాడమి అండ్ ఇండస్ట్రీ అని నిర్ణయం చేస్తున్నాం. For Example, Osmania Universityలో చూసినట్లయితే, జన్ ప్యాక్ట్ కంపెనీతో వారి కొలాబరేషన్‌తో employment opportunities ఎన్నో రకాలుగా ఇప్పించే కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఆంధ్ర యూనివర్శిటిలో హెచ్.యస్.బి.సి. బ్యాంకు ద్వారా, గవర్నమెంటు డిగ్రి కాలేజీలు ఇన్ఫోసిస్ కంపెనీ ద్వారా, అదే రకంగా carreer awareness and recruitment drive యూనివర్శిటీలల్లో పెడుతున్నాం. JKCs అధ్యక్షా, ఇది ఈరోజు రాష్ట్రంలో ఎంత ఉపయోగకరంగా వుందంటే, సుమారు 78 existing colleges, JKCs Jawaharlal Nehru Knowledge Centers Degree Collegesలల్లో పెట్టడం జరిగింది. ఇంకొక 50 కాలేజీలల్లో 2008-09లో ప్రారంభం చేస్తున్నాము. దానికి కూడ రూ.2.65 కోట్లు మరి అదనంగా బడ్జెటు కేటాయించడం జరిగింది. అదే రకంగా ఫినిషింగ్ స్కూల్స్. ఫినిషింగ్ స్కూల్స్ వలన ఈరోజు కేవలం ఒక బేసిక్ ఎడ్యుకేషన్ అనే భావనతో గ్రాడ్యువేషన్ అని కాకుండా వారికి డిఫెరెంట్ ఫీల్డ్స్‌లో ఓకేషనల్ ట్రైనింగ్ ఇప్పించి ఉదాహరణకు ఇంగ్లీషు లాంగ్వేజి లాబరేటరీ ద్వారా మరి వారికి స్పోకన్ ఇంగ్లీషు అనేది కాకుండా స్పీకింగ్, రైటింగ్, అండర్ స్టాండింగ్ అన్ని రీతుల్లో వారికి చేయడం ద్వారా ఈరోజు ఎంప్లాయ్‌మెంట్ పోటెన్షియల్ ఇంగ్లీషు బాగా వచ్చిన వారికి ఎక్కువగా వుంది కనుక రెగ్యులర్ గ్రాడ్యువేషన్‌తో ఆ రకమైన ట్రైనింగ్స్, ఫినిషింగ్ స్కూల్స్ ద్వారా వారికి అన్ని రంగాలలో శిక్షణను ఇచ్చి వారిని బయటకు పంపడం జరుగుతుంది. So, that straight away land in some sort of employment and make them livelihood. అదేరకంగా, 21st Century Gurukulams విషయములో, 21st Century Gurukulams, 12 Universities వుంటే రాష్ట్ర ప్రభుత్వాన్ని పదహేను గురుకులములను ఈ రాష్ట్రములో ప్రారంభించడం జరిగింది. గురుకులముల విషయములో మనం అర్థం చేసుకోవాల్సింది ఏమిటంటే, కేవలం రూరల్ ఏరియాలో వున్న విద్యార్థులు, విద్యార్థినీలు మంచి intelligent వాళ్లు, వారికి ఎంట్రెన్సు టెస్టు పెట్టి మార్కులను బట్టి అడ్మిషన్లు ఇప్పించిన తరువాత వారికి ఫైనాన్స్ చేయడానికి బ్యాంకులు కూడ ముందుకు వచ్చి ఫైనాన్స్ ఏర్పాటు చేసి, మంచి ప్రావీణ్యంతో వారికి చదువు చెప్పించి వారిని Information Technology and Communicationలో పట్టభద్రులను చేసి వారిని straight away కాలేజీల నుండి నేరుగా వారు institutionsలో జాయిన్ అయి Companies వారితో collaboration చేయడం ద్వారా చదివేటప్పుడు తీసుకున్న లోన్ మొత్తాన్ని కూడ వారికి వచ్చే శాలరీలో instalments కట్టే రకంగా ఏర్పాట్లను కూడ మన ప్రభుత్వం చేస్తుంది. అదే రకంగా Five Year Integrated P.G. Programmes, 17 Science and Social Sciences subjects ద్వారా Industries and Job Research వీటికొరకని రూ.9.00 కోట్లు కేటాయించడం జరిగింది. అదేరకంగా ఇప్పుడు under graduate syllabus కూడ, ఈరోజు వున్న పరిస్థితులకు అనుగుణంగా చేయాలన్న భావనతో, దాన్ని టోటల్‌గా revamping చేయడం జరిగిందనే మాట నేను మనవి చేస్తున్నాను. EAMCET అనేది చాల ప్రాధాన్యతను సంతరించుకున్నది కనుక గవర్నమెంట్ కాలేజీల్లో చదువుకునే విద్యార్థులు ఎంసెట్ ఓరియన్‌టేషన్ వారికి లేనేలేదన్న భావనతోటి మేము గత సంవత్సరం నుండి ఎంసెట్‌లో కోచింగ్ కూడ ఇవ్వడానికి గవర్నమెంట్ జూనియల్ కాలేజీలతో మరి అదనంగా లెక్చరర్స్ యొక్క సేవలను ఉపయోగించుకుని సమయాన్ని ఎక్కువ కేటాయించి విద్యార్థులకు చదువు చెప్పే విధంగా, ఎంసెట్ ఓరియంటేషన్ ఇచ్చే రకంగా కూడ మొదలు పెట్టాం. దానికి కూడ రూ.1.16 కోట్లు అడిషినల్‌గా మనం ప్రొవైడ్ చేయడం జరిగింది.

సా. 6.00

దీని కన్నా ప్రధానమైన అంశం ఈ సంవత్సరంలో ఒక నిర్ణయం తీసుకుని ఎంసెట్‌లో 25% వైయిటేజి మార్కులు ఇంటర్మీడియేట్‌కి సంబంధించి వుండాలన్న భావనతోటి, ఒక నిర్ణయం తీసుకున్నాము. 2009లో ఎంసెట్ వ్రాసే వారికి అంటే ఈ సంవత్సరం మొదటి సంవత్సరం ఎవరైతే వ్రాస్తున్నారో, ఇంటర్మీడియేట్‌లో వాళ్లు ఎలిజిబుల్ అవుతారు. వచ్చే సంవత్సరం వాళ్లు రెండవ సంవత్సరం నకు పోతారు కనుక వచ్చే సంవత్సరం వాళ్లు ఎంసెట్‌లో వైయిటేజికి ఎలిజిబుల్ అవుతారు. మనం నిర్ణయం తీసుకున్నాక రెండవ సంవత్సరం తర్వాత అది అమలులోకి వస్తుంది కనుక ఆ నిర్ణయం తీసుకోవడానికి ప్రధానమైన కారణమేమిటంటే other than intermediate education is irrelevant. దానికి అసలు ప్రాధాన్యత లేకుండానే పోయింది. దానికి ప్రాముఖ్యత లేకుండా పోయింది. కేవలం ఏమైనా గాని ఎంసెట్‌లో పాసైతేనే వారికి జీవిత లక్ష్యాన్ని వాళ్లు సాధించగల్గుతారు. వారికి ఉద్యోగావకాశాలు దొరుకుతాయి. లేదా వారు భవిష్యత్తులో మంచి చదువులు చదువుకోవడానికి ఇంజనీరింగ్ గాని, మెడిసిన్ గాని, వివిధ రంగాల్లో దాని ద్వారానే దొరుకుతున్నాయన్న బావనతోటి గవర్నమెంటు కాలేజీల్లో చదువుకునే విద్యార్థులకు, చిన్న, చిన్న మండలాల్లో వున్న ప్రైవేటు కాలేజీలలో చదువుకునే విద్యార్థులకు కేవలం కార్పొరేటు రంగంలో వున్న వారికే ప్రయోజనం జరుగుతుందన్న బావనతోటి ఈ నిర్ణయం తీసుకోవడం జరిగింది. దానికి తగట్టుగా, ఈరోజు నేను హృదయపూర్వకంగా లెక్చరర్స్ అసోషియేషన్, ప్రిన్సిపాల్స్ అసోషియేషన్స్ ఆఫ్ ది జూనియర్ కాలేజస్ వారిని అభినందిస్తున్నాను. వారు ఈయొక్క హైరార్కీ వారు స్వాగతించి సపోర్టు చేస్తూ వారు అవసరమైతే రోజు ఒకటి, రెండు గంటలు ఎక్కువ కృషి చేయడానికి ఎప్పుడైతే ముందుకు వచ్చారో వారిని హృదయాపూర్వకంగా అభినందిస్తున్నాను. అదే విధంగా ఈ నిర్ణయం తీసుకుని, ఈ విధంగా పట్టుదలతో ముందుకు సాగుతున్నారో దానిని మన మందరం కూడా హర్షించాలనే విషయాన్ని నేను సభకు మనవి చేస్తున్నాను. అదే రకంగా ఈ రోజు ఏమవుతున్నాదంటే ఇంజనీరింగ్ కాలేజస్ కావల్సినన్ని వున్నాయి. ఎవ రన్న ఇంటర్మీడియేట్‌లో యం .పి.సి.లో చేరితే ఖచ్చితంగా ఏదో ఒక సీటు ఇంజనీరింగ్‌లో వస్తుంది. ఎంసెట్ అప్పియర్ అయిపోతే సరిపోతుంది. కాని బై.పి.సి.లో ఆ రకంగా లేదు. బై.పి.సి.లో ఎంతో ఉత్సాహంగా వారు చేరుతున్నారు. ఆ తరువాత బయటకు వచ్చే సరికి మెడికల్ కాలేజీల్లో సీట్లు తక్కువ. వాళ్లు నిరుత్సాహపడుతున్నారు. దానికని బయో టెక్నాలజీలో చేరాలనుకుంటే వారికి మ్యాథమ్యాటిక్స్ కంపల్‌సరి . చాలా సఫర్ అవుతున్నారు విద్యార్థులు . దాన్ని వాస్తవంగా చూస్తే బై.పి.సి. స్టూడెంట్స్ బయో టెక్నాలజీలో they are able to perform much more better than the MPC students. కాని compulsory subject Mathamatics. దాంట్లో వుండడం వలన మేము దానిపైన మా ఆఫీసర్సుతో కూర్చొని, మాకు వచ్చిన వినతి పత్రాల మేరకు దాన్ని పరిశీలించిన తరువాత మేము దానిని గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు రెఫర్ చేసినాము. దీన్ని మీరు వేవ్ చేయండి. ఈ మాథ్స్ సబ్జక్టు కంపల్‌సరి అనేది తీసివేయండి అని. అది సాధ్యముకాదనే మాట యు.జి.సి. వాళ్లు చెప్పారు. సాధ్యం కాదనప్పుడు మేము దానికి మార్గం కనిపెట్టి బ్రిడ్జి ఎగ్జామినేషన్ ఒకటి దానికి కూడా అనుకూలమైనటువంటి సిలబస్‌ను తయారుచేయించి, జె.యన్.టి.యు. ద్వారా బ్రిడ్జి ఎగ్జామినేషన్ కండక్టు చేయడం. అంటే ఆ మ్యాథమేటిక్స్‌లో ఏదైతే, ఏ సబ్జక్టు అయితే అవసరమో, ఆ సబ్జక్టులో బేసిక్స్ ఏవైతే వుంటాయో, ఆ బేసిక్స్ వరకు పరిమితం చేసి బ్రిడ్జి ఎగ్జామినేషన్ కండక్టు చేసినట్లయితే ఈక్వలెంట్ సర్టిఫికేట్ ఇంటర్మీడియేట్ బోర్డు వారు ఇస్తే, they will be able to join in bio-technology

courses. తద్వారా ఇంటర్మీడియేట్ బై.పి.సి. స్టూడెంట్స్‌కు ఎంతో మేలు కల్గించే రకంగా మరి ప్రభుత్వం ఈరోజు మా నిర్ణయం తీసుకున్నదన్నమాట నేను ఎంతో సంతోషంగా మీ అందరికి తెలియజేస్తున్నాను. మీరు చూసే వుంటారు పత్రికల్లో, ఈ బ్రిడ్జి ఎగ్జామినేషన్ తేదీలు కూడా వచ్చేసినాయి. $29^{th}$ and $31^{st}$ of March, 2008. ఆ తరువాత కొంతమంది పేరెంట్స్ కొంత మంది లెక్చరర్లు కానివ్వండి, లేదా కొన్ని ఆర్గనైజేషన్స్ కానివ్వండి నాతో మాట్లాడారు. నేను వారితో అన్నాను. ఇది మొదటి సంవత్సరం ఇప్పుడే మొదలు అయ్యింది. ఇంకా పబ్లిసిటి కావాలి. పరీక్షలు అయ్యాక, ఇదివరకు ఇంటర్మీడియేట్ కంప్లీట్ అయిపోయిన వారికి బయో టెక్నాలజీ చేరకుండా వున్నవారికి కూడా ఇది మంచి అవకాశం . కనుక వారు అటెంప్ట్ చేయనియ్యండి. ఆ తరువాత కావల్సివస్తే, let me see to organize the exam once again. EAMCET అయిన తరువాత చూస్తాను గాని, దీన్ని అవైల్ చేయమని చెప్పినాను. ఈరోజు ఇంటర్మీడియేట్ స్టూడెంట్స్ లెవెల్‌లో ఎంతో సంతోషంగా దీన్ని అభినందిస్తున్నారన్న మాట నేను మనవి చేస్తున్నాను. అదే రకంగా నేను అనుకుంటున్నాను. మీరు రైజ్ చేసిన పాయింట్స్‌లో చాలా మటుకు దీంట్లో కవర్ అయినాయి. ఇవే కాకుండా స్పెసిఫిక్‌గా మీరు అడిగిన దాంట్లో రూ.15.00 కోట్ల బడ్జెటే పెట్టారు. మరి జిల్లాకొక యూనివర్సిటి అంటున్నారు అని. మూడు యూనివర్శిటీల కొరకు అది ప్రిలిమినరిగా ఇచ్చిన బడ్జెటు అది. అవసరం పడితే ఇంకా ప్రభుత్వం ఇస్తుంది. ఇంకా వేరే జిల్లాల్లో కూడా ఎక్కడైతే వాస్తవంగా ఒకటి కూడా లేదో అక్కడ ఐడెంటిఫై చేసిన తరువాత యూనివర్సిటీస్ కొరకు ఏ రకంగా అయితే బడ్జెటు అలకేషన్ అనేది not important. The money has to be spent also, it has to utilise also. కనుక దాంట్లో ఏ మాత్రం వెనుకకుపోయే క్వశ్చన్ లేదు. మీరు stand by commitment అనేటటువంటిమాట కూడా నేను మనవి చేస్తున్నాను. రంగారెడ్డి జిల్లాలో డిగ్రి కాలేజీ లేదన్నారు. ఇక్కడనే మొన్న ముఖ్యమంత్రి గారు ఒప్పుకున్న తరువాత రోశయ్య గారు అనౌన్స్ చేశారు. దానిని నెక్స్టు ఇయర్ డెఫెనేట్‌గా స్టార్ట్ చేస్తామనేమాట నెక్స్టు జూన్, జూలైలో ప్రారంభమవుతుందన్నమాట చెబుతున్నాను. ప్రభుత్వం దాన్ని పరిశీలిస్తుంది. ఎక్కడ పెట్టాలి. రంగారెడ్డి జిల్లాలో అనేది, దాన్ని బట్టి మేము నిర్ణయం తీసుకుంటామని మనవి చేస్తున్నాను. మరి అంతే కాకుండా, నాకు అర్థమైనంత వరకు మీరు రైజ్ చేసిన ఇష్యూస్‌లో, (అంతరాయం) అయ్యా, లక్ష్మణరావు గారు, కేవలం నాలుగు రోజుల క్రితమే మనం మీటింగ్ చేసుకున్నాం. ప్రిలిమినరి మీటింగ్ నా లెవెల్‌లో అయిపోయింది. ఆ తరువాత మా సెక్రటరి గారు ఆ ఫైల్‌ను సర్క్యులేట్ చేస్తామన్నారు. ఇది నా ఒక్కనికి సంబంధించిన అంశం కాదిది. అన్ని డిపార్టుమెంట్లకు సంబంధించిన అంశం. దాన్ని మనం సెగ్రిగేట్ చేయగల్గుతాము, ఏమి చేయగల్గుతామనే పరిశీలనలో ఫైల్ వుంది. అది ఫైనాన్స్‌కు పోతుంది. ఆ తరువాత ఫైనాన్స్ మినిష్టరు గారి లెవెల్‌లో ఒక మీటింగ్ పెట్టిస్తామన్న మాట కూడా నేను మీతో చెప్పాను. ఆ తరువాత then it has go to the Chief Minister, because ఇదొక కీలకమైనది. అయితే నేనొక మాట మటుకు మీకు హామీ ఇస్తున్నాను. as a Minister concerned, నాకు ఆ ఇష్యూ పైన పూర్తి సానుభూతి వుంది. దాంట్లో ఏ మాత్రం అనుమానం లేదు. అయితే as a Government మేము దాని వలన వచ్చే అన్ని పరిణామాలను అన్నింటిని కూడా మరి మేము ఎగ్జామిన్ చేయవలసిన అవసరం వుంటుంది. కనుక దానిని దృష్టిలో పెట్టుకుని సాధ్యమైనంత వరకు వారికి ఏదో రకంగా సహాయం చేయాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం వుంది అనే మాట కూడా నేనుమనవి చేస్తున్నాను. పదే, పదే దానిని నేను ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువస్తున్నాను ఇది.ఆరోజు ఇక్కడ మీరు అడిగేముందు కూడా ఆరోజు కూడా ఈ అంశాన్ని ముఖ్య మంత్రి గారితో

చర్చించాను. మన మందరం కలిసి దానికి ఏదన్నా మార్గం కనిపెట్టి దానికి పరిష్కార మార్గం కనిపెడద్దామనే మాటను మీకు మనవి చేస్తున్నాను.

మిస్టర్ డిప్యూటి ఛైర్మన్: మినిస్టర్ ఫర్ స్కూల్ ఎడ్యుకేషన్, మినిష్టరు గారు వున్నారు. ఆయన మాట్లాడిన తరువాత చెప్పండి.

శ్రీ డి. శ్రీనివాస్: అధ్యక్షా, ఒక పనిచేయండి. ఈ సబ్జక్టు మీద క్లారిఫికేషన్స్ 1, 2 ఏమైనా వుంటే అడిగేది. సమాధానం చెబుతాను.

శ్రీ ఆర్. చెంగారెడ్డి: ఛైర్మన్ గారు, హయ్యర్ ఎడ్యుకేషన్ అయిన తరువాత టెక్నికల్ ఎడ్యుకేషన్ గురించి చెబుతాను. ఉన్నత విద్యా విధానం ఈరోజు శాసన మండలిలో పెద్ద ఎత్తున చర్చ జరిగింది. సుమారు 16 మంది గౌరవ సభ్యులు దీని మీద మాట్లాడడం జరిగింది. ఉన్నత విద్యా శాఖా మంత్రిగారు పూర్తిగా వారు పాలసీని గురించి కొంచెం ఎన్‌క్రోచ్‌మెంట్ కూడా చేసేసారు మా టెక్నికల్ ఎడ్యుకేషన్‌లో. కాబట్టి ఇంటర్ రిలేటెడ్. ఆయన చాలా విపులంగా విశదీకరించారు. ఇంక నా పాత్ర చాలా తక్కువగానే వుంటుందని నేను అనుకుంటున్నాను. అధ్యక్షా, విద్య అనేది, నిరంతరం కొనసాగే ఒక అభివృద్ధి ప్రక్రియ. ఇది దేశానికి ఎంతో అవసరం . మన దేశం ప్రగతి సాధించాలన్న, సంపదను పెంపొందించుకోవాలనుకున్నా, సమైక్యతా, సమగ్రతను కూడా మన దేశ సమగ్రతను నిలుపుకోవాలన్న జాతీయ సమైక్యతకు ఎంతో ఉపయోగపడుతుంది. అంతే కాదు, నైతిక విలువలు మానవతా విలువలు పెంపొందించుకోవాలంటే విద్య ఎంతో అవసరం . విద్యతో కూడా ప్రస్తుతం సాంకేతిక విద్య ఎంతో ప్రధానమైనది. ప్రాముఖ్యమైనది, ఎంతో ప్రాధాన్యత కూడా ఈరోజుల్లో ప్రత్యేకంగా మన రాష్ట్రంలో.

సా. 6.10

విద్యలో కూడా ప్రస్తుతం సాంకేతిక విద్య చాలా ప్రధానమైనది. ఎంతో ప్రాధాన్యత కలిగి ఉండ బట్టే ఈ రాష్ట్రంలో ప్రత్యేకంగా మన గౌరవనీయ ముఖ్యమంత్రి దీనికి ప్రధానమైన స్థానాన్ని ఇస్తున్నారన్న విషయం మీకు తెలియంది కాదు. సాంకేతిక విద్యలో ఇంజనీరింగ్, బి- ఫార్మసీ, ఎంసిఎ, ఎంబిఎ, పాలి టెక్నిక్ ఇన్ని శాఖలు ఉన్నాయన్న సంగతి మీకు తెలుసు.

దీనిలో మనం మొదటి నుంచి చూస్తే 1996-97 లో ఇంజనీరింగు కాలేజీలు 37 ఉంటే, సీట్లు 10, 455. అదే విధంగా బి-ఫార్మసీలో 6 కాలేజీలు ఉండేవి. 310 సీట్సు ఉండేవి. ఎంబి ఎలో 57 కాలేజీలు ఉంటే, 2,145 సీట్లుండేవి. ఎంసిఎలో 44 కాలేజీలుంటే సీట్లు 1,330 ఉండేవి. పాలిటెక్నిక్‌లో 93 కాలేజీలుంటే సీట్లు 14,190 ఉండేవి. 2004-05 లో ఈ ప్రభుత్వం వచ్చేక ఇంజ నీరింగులో 238 కాలేజీలు వచ్చాయి. సీట్లు 82,225 వచ్చాయి. బి-ఫార్మసీలో 55 అయినాయి. 1996-97 లో 6 ఉంటే, 2004-05 లో 55 ఉన్నాయి. సీట్లు 3,240. ఎంబిఎలో 217 కాలేజీ లుంటే సీట్సు 13,525. ఎంసిఎ లో 313 కాలేజీలకు సీట్లు 17,125. పాలిటెక్నిక్‌లో 140 కాలేజీ లకు సీట్సు 22,635. కాని ఇప్పుడు పరిస్థితి చూస్తే 2007-08 లో 338 ఇంజనీరింగు కాలేజీలు న్నాయి. నిజంగా ఇన్ని కాలేజీలు భారతదేశంలో ఏ రాష్ట్రం లోనూ లేవు. ఈ 338 కాలేజీలలో సీట్లు

18,993 ఉన్నాయి. బి-ఫార్మసీ 229 కాలేజీలలో సీట్సు 13,319 ఉన్నాయి. ఎంబిఎలో 359 కాలేజీలకు 26,228 సీట్సు ఉన్నాయి. ఎంసిఎలో 480 కాలేజీలకు సీట్సు 31,769 ఉన్నాయి. పాలిటెక్నిక్‌లో 146 కాలేజీలకు సీట్సు 25,000 ఉన్నాయి. ఎందుకు చెబుతున్నానంటే, సాంకేతిక విద్య సంవత్సరం సంవత్సరం పెరుగుతూ వుంటే, దానిని గౌరవ సభ్యుల దృష్టికి తేవాలనే ఉద్దేశ్యంతో ఇది చెప్పడం జరిగింది. అందుకని, ఈ ప్రభుత్వం వచ్చేక ప్రతిష్ఠాత్మకంగా IIT మన రాష్ట్రంలో పెట్టడం జరిగింది. కేంద్ర ప్రభుత్వమే రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది.

రెండవది, 2007-08 నుంచి 5 యూనివర్సిటీలు అనుబంధ కళాశాలలు యూనివర్సిటీస్ ఆఫ్ ఇంజనీరింగ్ కాలేజెస్ స్థాపించడానికి అనుమతి నివ్వడం జరిగింది. తిరుపతిలో పద్మావతీ మహిళా యూనివర్సిటీ, అనంతపురంలో కృష్ణదేవరాయ యూనివర్సిటి, పులివెందులలో, కరీంనగరులో, విజయనగరంలో జెఎన్‌టియు ఆధ్వర్యంలో స్థాపించడం జరిగింది. అంతేకాదు, డిప్లమా హోల్డర్సు, పాలిటెక్నిక్‌లో తక్కువగా ఉన్నారు. ఇంజనీరింగు గ్రాడ్యుయేట్సు ఎక్కువగా ఉన్నారు. ఇంజనీరింగు గ్రాడ్యుయేట్సు 6 మంది అయితే , డిప్లమా హోల్డర్సు 1. ఇది 6:1 గా ఉంది. అందుకని ఇప్పుడు పాలిటెక్నిక్ డిప్లమా హోల్డర్సుని పెంచడానికి ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవడం జరుగుతుంది. అదే విధంగా IIT లు 3 ఉన్నాయి. ప్రభుత్వ పాలిటెక్నిక్‌లు కడప జిల్లా ఓబుల వారి పల్లెలో ఒకటి, సింగరేణి కంపెనీలో ప్రత్యేకమైన పాలిటెక్నిక్ ఒకటి వారు కోరారు. వారికి ఇవ్వడం జరిగింది. కొంతమంది గౌరవ సభ్యులు అడిగేరు. ఎటువంటి కోర్సులు పెడుతున్నారని అడిగేరు. కోర్సులు పెట్టడం లేదు, అందువల్ల ఇబ్బందిగా ఉంది అని చెబుతున్నారు. సికింద్రాబాదులో ప్రభుత్వ ఎలక్ట్రానిక్ సంస్థలో ఎంబెడెడ్ సిస్టం కోర్సు 2009 నుంచి ప్రారంభించబడుతుంది. డిప్లమా స్థాయిలో నేను ఇంతకు ముందు చెప్పినట్లు డిప్లొమా హోల్డర్సును పెంచడానికి సెకెండ్ షిఫ్ట్ ప్రారంభించడానికి నిర్ణయం తీసుకోవడం జరిగింది. 54 ప్రభుత్వ పాలిటెక్నిక్స్‌లో హాస్టలు వసతి సౌకర్యాలు కూడా ఏర్పాటు చేయబడినాయి.

ముఖ్యంగా ఎన్ని ఇంజనీరింగ్ కాలేజీలు ఉన్నప్పటికీ పాలిటెక్నిక్స్ ఉన్నప్పటికీ విద్యలో నైపుణ్యం లేదని కొంత విమర్శలు రావడం జరిగింది. గౌరవ సభ్యులు కొంతమంది చెప్పారు. క్వాలిటీ ఇన్ టెక్నికల్ ఎడ్యుకేషన్ ఇంప్రూవ్ చేయడానికి ఎక్కువగా ఈ ప్రభుత్వం శ్రద్ధ చూపిస్తోంది. టెక్నికల్ ఎడ్యుకేషన్ క్వాలిటీ ఇంప్రూవ్‌మెంటు ప్రోగ్రామ్. ఇది వరల్డ్ బ్యాంక్ ఎయిడెడ్ ప్రోగ్రామ్. వరల్డ్ బ్యాంక్ ఆర్థిక సహాయంతో సాంకేతిక విద్యలో అత్యధిక ప్రమాణాలు సాధించే సంస్థలు రూపొందించబడుతున్నాయి. 2005 నుంచి 2009 వరకూ అమలు చేయబడుతున్న కార్యక్రమాలకు రూ. 142 కోట్లు శాంక్షను చేయడం జరిగింది. దీనిలో 30 శాతం గవర్నమెంట్ ఆఫ్ ఇండియా, 70 శాతం స్టేట్ గవర్నమెంటు. ఈ కార్యక్రమం చాలా ప్రతిష్ఠాత్మకంగా జరుగుతున్న విషయం నేను వేరే చెప్పనక్కర్లేదు. ఈ కార్యక్రమం ద్వారా ఏదైనా మేజర్ ఇష్యూ ఉంటే దానిని పరిష్కారం చేయడానికి కొన్ని సమస్యాత్మక విషయాలను తీసుకోవడం జరిగింది. ఒకటి, మాడర్నయిజేషన్ ఆఫ్ లేబరేటరీస్. రెండవది, ఫాకల్టీ స్టాఫ్ డెవలప్‌మెంట్. మూడవది, కరిక్యులమ్ ఇంప్రూవ్‌మెంటు కోర్స్ ఫ్లెక్సిబిలిటీ. పాఠ్య ప్రణాళిక ఆధునికీకరణ సరళీకృత కోర్సులు. తర్వాత పరిశ్రమలతో ఇంటరేక్షన్. ఇది ఇంపార్టెంట్. ఏదైనా టెక్నికల్ ఎడ్యుకేషన్‌లో ఇండస్ట్రీస్‌తో సంప్రదింపులు జరిపి, ఎక్కువ ఉపాధి పొందడానికి అవకాశాలు ఉన్నాయి. తర్వాత ఈ రీసెర్చి ప్రత్యేకంగా ఏర్పాటు చేయడం జరిగింది ఇందులో. డెవలప్‌మెంట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ కెపాసిటీ యాజమాన్య సామర్థ్య అభివృద్ధిలో కూడా ఏర్పాటు చేయడం జరిగింది ఇందులో.

రా. 6.20

ఈ సమస్యాత్మక విషయ పరిష్కార విషయంలో పట్టభద్రులు, డిప్లమా హోల్డర్స్ స్థాయిలో బోధనా సంస్థల సమాయత్తం మరియు అనుసంధానము. Net working of సాంకేతిక విద్యాభివృద్ధి కార్యక్రమాలలో చాలా కాలేజీలు ఉన్నాయి. ముఖ్యంగా 12 కాలేజీలు ఉన్నాయి. ఉస్మానియా యూనివర్శిటీ ఇంజనీరింగ్ కళాశాల, ఆంధ్రా యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల విశాఖపట్టణం, జె.ఎన్.టి.యు ఇంజనీరింగ్ కళాశాల హైదరాబాద్, వెంకటేశ్వరా ఇంజనీరింగ్ కళాశాల తిరుపతి, Institute of Science & Technology, JNTU, Hyderabad, JNTU Engineering College, Anantapur, JNTU Engineering College Kakinada. Osmania University Technical College , Hyderabad, Rajiv Gandhi Memorial Engineering College, Nandyala, Srinidhi Institute of Science & Technology Ghatkesar, ఇది ప్రైవేటు కళాశాల. Bapatla Engineering College, ఇది కూడా ప్రైవేటు కళాశాల, Government Institute of Electronics, Secunderabad వీటి అన్నిటిలో యింప్లిమెంట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమాలు 13 రాష్ట్రాల్లో రెండు సంవత్సరాలుగా వసరుసగా మన ఆంధ్ర ప్రదేశ్‌కి ప్రతిష్టాత్మకమైన అత్యుత్తమ స్థానం లభించింది. క్వాలిటీ ఇంప్రూవ్‌మెంట్‌లో మనం ప్రథమ స్థానంలో ఉన్న మాట సభ దృష్టికి తీసుకువస్తున్నాను.

స్ఫూర్తి ప్రాజెక్టు గురించి చెపుతాను. ఇది క్వాలిటీ ఇంప్రూవ్‌మెంట్ కోసం స్టేట్ గవర్నమెంట్ అండర్‌టేకింగ్. రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్టుని ప్రవేశపెట్టడం జరిగింది. 2007-08వ సంవత్సరానికి రూ. 4.4 కోట్లు మంజూరు చేయడం జరిగింది. ఈ స్ఫూర్తి ప్రాజెక్టులో ముఖ్యమైన అంశాలు, Communication & Software skills implementation, Employment and placement. గౌరవ సభ్యులు కొంత మంది ఏ విధంగా మీరు ఎప్లాయిమెంట్ ఆపర్చునిటీస్ క్రియేట్ చేస్తున్నారని అడిగారు. ఈ స్ఫూర్తి ప్రాజెక్టు ద్వారా ఉద్యోగ అవకాశాల కల్పన ముఖ్యంగా ఉందని తెలియజేస్తున్నాను. అదే విధంగా E- connectivity. బోధనా వనరుల కల్పన Teaching and Learning resources. టీచర్స్ ట్రెయినింగ్ ఈ స్ఫూర్తి ప్రాజెక్టులో ఏర్పాటు చేయడం జరుగుతోంది. Institution capacity building ఇవన్నీ స్ఫూర్తి ప్రాజెక్టులో ఉంటే క్వాలిటీ ఫరథర్‌గా ఇంప్రూవ్ చేయడానికి, స్టేట్ గవర్నమెంట్ దీన్ని పర్టిక్యులర్‌గా ఏర్పాటు చేయడం జరిగింది. 2007-08 సంవత్సరంలో ఏ విధంగా వనరులు వీటికి ఉపయోగిస్తున్నారో చాలా మంది గౌరవ సభ్యులు అడిగారు. 216 E- class roomలో ఒక కంప్యూటర్, ఒక ఎల్.సి.డి. ఏర్పాటు, పాలిటెక్నిక్స్ బోధిస్తున్న వారికి సుమారు రూ. 40 వేల పాఠ్యాంశాల తయారీ కార్యక్రమం, English Lecturers in Government Polytechnics 60 ప్రభుత్వ పాలిటెక్నిక్స్‌లో ఇంగ్లీష్ కమ్యునికేషన్ రిసెర్చ్ ఏర్పాటు చేయడం జరుగుతోంది. మోడ్రన్ కంప్యూటర్స్ 829 ఏర్పాటు చేసి 61 పాలిటెక్నిక్స్‌కి సమకూర్చడమయింది. ఈ కరికులం రివజన్‌లో State Board of Technical Education & Training లో ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి, కరికులంని పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా మర్పులు చేయడం జరుగుతోంది. స్టాఫ్ రిక్రూట్‌మెంట్ విషయంలో, క్వాలిటీ టీచింగ్ నిమిత్తం పోస్టులు భర్తి చేయడానికి పాలిటెక్నిక్స్‌లో 485 ఖాళీలకు గాను 407 ఖాళీలను భర్తీ చేయడానికి పబ్లిక్ సర్వీస్ కమీషన్ వారిని వ్రాయడం జరిగింది. విశ్వవిద్యాలయ అనుబంధ కళాశాలలు ఈ వేకెన్సీలు ఉంటే, అవి భర్తీ చేయడానికి వారికి పర్మిన్ ఇవ్వడం జరిగింది. ప్రతిభా స్కాలర్‌షిప్స్ మంజూరు

చేయడానికి సాంకేతిక విద్యా శాఖ నోడల్ ఏజన్సీని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ విభాగం క్రింద ఇంజనీరింగ్, మెడిసిన్, ఎమ్.బి.ఏ. ఎమ్.సి.ఏ. ఈ సెట్, సీప్ మరియు మన రాష్ట్రం నుండి జాతీయ విద్యా వ్యవస్థల్లో చదువు కొన్న ఐ.ఐ.టి. ఐ.ఐ.ఎమ్., బిట్స్ పిలాని, ఏ.ఐ.ఎమ్.ఎస్. జె.ఐ.ఎమ్.ఇ.ఆర్. లకు కూడా ఈ ప్రతిభా అవార్డులు ఇవ్వడం జరిగింది. 2008-09వ సంవత్సరానికి, సుమారు రూ.ఐదుకొట్ల ఐదు లక్షలు కేటాయించడం జరిగింది. ఇంతకు ముందు మా సహచర మంత్రి గారు 21వ శాతాబ్దపు గురుకులాల గురించి చెప్పారు. నేను వాటి గురించి ఎక్కువగా వివరించను. ఈ బడ్జెట్‌లో 1999వ సంవత్సరం నాన్ ప్లాన్ లో రూ.73కోట్ల71లక్షలు కాగా, ప్లాన్‌లో మూడు కోట్ల మాత్రమే.ఆనాడు ఉన్న ప్రభుత్వం 73కోట్ల 76 లక్షలు. డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డి గారు పదవి భాధ్యతలు స్వీక రించిన తరువాత 2004-05 సంవత్సరం నుండి నాన్ ప్లాన్‌లో రూ.93కోట్ల 44లక్షలు, ప్లాన్‌లో రూ.106 కోట్లు. మొత్తం రూ.199 కోట్లు 2004-05వ సంవత్సరం బడ్జెట్‌లొ డబ్బు కేటాయించడం జరిగింది. ఇప్పటి పరిస్థితి 2008-09వ సంవత్సరలొ నాన్ ప్లాన్‌లో రూ.119.32 కోట్లు, ప్లాన్ లోరూ.119.22 కోట్లు మొత్తం రూ.238.54 కోట్లు బడ్జెట్‌లో కేటాయింపులు చేయడం జరిగింది. చాలా మంది బడ్జెట్ కేటాయింపులు లేవని డబ్బులు లేవనిఅన్నారు. అందుకని ఈ కంపేరెటీవ్ ఫిగర్స్ ఇస్తున్నాను. గత ప్రభుత్వం అధికారం కోల్పోయే నాటికి రూ.126.50 లక్షలు, ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత, ఈ సంవత్సరం రూ. 238కోట్ల 54 లక్షల రూపాయలు ఇంకా ఎక్కువ చేయాలని గౌరవ ముఖ్యమంత్రి గార్ని కోరడం జరిగింది. సాంకేతిక విద్యకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నాము. అందుకే అవి ఏర్పాటు చేయడం జరిగింది. మోహన్‌రెడ్డి గారు విద్యాభివృద్ధి గురించి చెప్పారు. ఆయన సాంకేతిక విద్య గురించి మాట్లాడలేదు. వరప్రసాదరావు గారు మాట్లాడుతూ, విద్యా యజ్ఞం అనే కార్యక్రమాన్ని చేపట్టాలని చెప్పారు. ఈ ప్రభుత్వం ముఖ్యమంత్రి గారి నాయకత్వంలో జల యజ్ఞం, భూ యజ్ఞం కార్యక్రమాలను చేసింది. విద్యా యజ్ఞం కూడా చేయాలి. ఎందుకంటే, విద్యకి ఎక్కువ కేటాయింపులు చేసి, ఎన్నడూ లేని విధంగా బడ్జెట్‌లో కేటాయింపులు చేసి జిల్లాకి ఒక యూనివర్సిటీని ఏర్పాటు చేసి.......

(అంతరాయం)

సరస్వతి యజ్ఞం కాదు. ఎందుకంటే మీరంతా సరస్వతీ పుత్రులు.... రఘునాథరెడ్డి గారు మాట్లాడుతూ, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఫ్యాకల్టీ ఇంప్రూవ్‌మెంట్ చేయాలని అన్నారు. దీనికి ప్రత్యేకంగా ఈ ప్రభుత్వం శ్రద్ధ వహిస్తూ, అన్ని కేటాయింపులుచేయడం జరిగింది.

సా. 6.30

చాలామంది మాట్లాడేరు. అయితే ఇద్దరు ముగ్గురే ఈ సాంకేతిక విద్య గురించి మాట్లాడేరు. మీకు కావలసిన ఇన్ఫర్మేషను ఇవ్వడం జరిగింది. ఇంకా ఏదైనా కావాలంటే చెప్పడానికి సిద్ధంగా ఉన్నాను.

శ్రీ సి. దామోదర రాజనరసింహ : అధ్యక్షా, చాలా సంతోషం. వారి వారి ఫీల్డ్సులో పెద్దలు, నిష్ణాతులు ప్రగాఢ అనుభవం కలిగిన వారు ఉన్నారు. వారు చక్కని సూచనలను, సలహాలను తెలియజేశారు. అధ్యక్షా, స్కూల్ ఎడ్యుకేషన్ అంటే ముఖ్యంగా ఇంతకు ముందు గౌరవ సభ్యులు ఎవరో చెప్పారు, విద్య, వైద్యం రెండూ సేవా రంగాలే నని.

ఏ ప్రభుత్వానికైనా, ఏ బాధ్యత గల వ్యక్తికైనా ఒక కమిట్‌మెంటు, ఒక జీల్, ఒక విజన్ అంటూ ఉండాలి. ముఖ్యంగా స్కూల్ ఎడ్యుకేషన్ అంటే, సొసైటీని సమూలంగా మార్చే శక్తి ఈ స్కూల్ ఎడ్యుకేషన్‌కు ఉంది. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా విద్యా ప్రమాణాలు గాని, పాఠ్య ప్రణాళిక గాని మార్చుకుంటూ, అక్షరాస్యతను పెంచుకుంటూ సొసైటీ ని మార్చే దిశగా ముందుకు సాగాలి. Education is an ornament. 3000 సంవత్సరాల క్రితం అరిస్టాటిల్ చెప్పాడు. Education is like an ornament and it will be with you till your death. It enhances the rational thinking. Education changes the entire outlook of the society.

( ' తెలుగులో చెప్పండి ' అని ఒక గౌరవ సభ్యుడు అభ్యర్థించారు.)

నేను తెలుగులో మాట్లాడితే ఇంగ్లీషులో అంటారు. గ్రామ సీమలకు పోతే వారు ఇంగ్లీషు కావాలి అంటున్నారు. నేను ఎక్కడికి పోవాలి?

అధ్యక్షా, ఈనాడు బడ్జెటు కేటాయింపులు చూస్తే, గౌరవనీయులు రాజశేఖర రెడ్డి గారు ఈ సంవత్సరం రూ. 8,655 కోట్లు బడ్జెటు కేటాయించారు. అంటే సుమారు 40% హైక్ బడ్జెటులో ఉంది. ఇంత బడ్జెట్ హైక్ ఉన్నప్పటికీ యంత్రాంగం అన్ని రకాలుగా పని చేస్తున్నప్పటికీ మనం ప్రతి ఒక్కరం ఎందుకు సంపూర్ణంగా శాటిస్‌ఫేక్షనుతో లేము అనేది ప్రతి ఒక్కరి మనసులోని ప్రశ్న. ఎందుకు మనం అక్షరాస్యతను నూటికి నూరు శాతం సాధించుకోలేకపోతున్నాము? ఏ కారణాల వల్ల సాధించుకోలేకపోతున్నాము? ఒకసారి దీర్ఘంగా ఆలోచిస్తే, రాష్ట్రంలో ఉన్న ప్రైమరీ స్కూల్సు సంఖ్య 44 వేలు. అప్పర్ ప్రైమరీ స్కూల్సు 12 వేలు పైచిలుకు. హైస్కూల్సు 9 వేల పైచిలుకు ఉన్నాయి. ఓవ రాల్‌గా ప్రభుత్వ పాఠశాలల సంఖ్య 76 వేలుంది. ఇక ఎన్‌రోల్‌మెంటు చూస్తే 85 వేలుంది. ఎయి డెడ్ స్కూల్సు 3,565. ఎన్‌రోల్‌మెంటు సుమారు 8 లక్షలుంది. ప్రైవేటు స్కూల్సులో ఉన్న పిల్లలు, ప్రభుత్వ పాఠశాలల్లోని పిల్లలనూ కలిపితే మొత్తం 1 కోటి 30 లక్షల మంది బడికి పోతున్నారు. ప్రైమరీ ఎడ్యుకేషన్‌ను స్ట్రెంగ్దెన్ చేయాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. దీనికి సంబంధించి 5 సంవత్సరాల క్రితం సర్వశిక్షా అభ్యాన్, అదే తర్వాత రాజీవ్ విద్యా మిషన్ అయింది, అది కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సహాయంతో ఈ వ్యవస్థను పటిష్ట పరచాలని, పెంచాలని, అన్ని సౌకర్యాలూ కల్పించాలని, టీచర్సుకు ట్రెయినింగ్ ఇవ్వాలని, వేకెన్సీస్ ఫిలప్ చేయాలనే ఉద్దేశ్యంతో ప్రైమరీ ఎడ్యుకేషన్ దిశగా ప్రభుత్వం పని చేస్తోంది.

ఇకపోతే, సెకండరీ ఎడ్యుకేషన్‌ను స్ట్రెంగ్దెన్ చేయాలి. అంటే గతంలో ఎన్నడూ కనీవినీ ఎరుగని విధంగా ఈ సంవత్సరం కేంద్ర ప్రభుతవం success in programme ను ఇంట్రడ్యూస్ చేస్తే రాష్ట్ర ప్రభుత్వం వాటా సుమారు రూ. 1000 కోట్లతో జిల్లా పరిషత్ పాఠశాలలను పటిష్టం చేయాలని, అన్ని సౌకర్యాలూ కల్పించాలని; అలాగే వచ్చే 5 సంవత్సరాలలో, 7 సంవత్సరాలలో రూ. 9 వేల కోట్లతో అన్ని జడ్‌పి స్కూల్సును కార్పొరేట్ స్థాయిలో అన్ని సౌకర్యాలూ కల్పించి, ల్యాబ్స్, కంప్యూటరు రూమ్సు, లాంగ్వేజి ల్యాబ్స్‌లను కూడా ఏర్పాటు చేయాలని. అంటే ఈనాడు ఇంగ్లీషుకు కూడా డిమాండు ఉంది. తెలుగు మన మాతృభాష . ఇంగ్లీషుకి గాని, తెలుగుకు గాని కోచింగ్ ఇవ్వాలని, లాంగ్వేజి ల్యాబ్స్‌ను ఓపెన్ చేయాలని సక్సెస్ ప్రోగ్రామ్‌లో జతపరచడం జరిగింది. The policy of the Government is to provide all infrastructure facilities in the schools and to bring the

dropouts to zero level. It is the vision of the Government. It is the aim of the Government providing good and quality education from Class 1 to Class 10 school going age through Primary, Upper Primary schools and also Madarasas.

లాంగ్వేజికి వచ్చేసరికి we are following 3 language formula following Telugu, English and Hindi. కొద్దిగా వెసులుబాటు ఇస్తున్నాము. ఎక్కడైతే ఎన్ఆర్ఐలు, సెంట్రల్ గవర్నమెంటు ఎంప్లాయిస్ ఉన్నారో వారికి ఇస్తున్నాము. కొంతమంది సభ్యులకు అనుమానం ఉంది. మీరు తెలుగుకు ప్రాధాన్యత నివ్వకుండా ఇంగ్లీషును ఎంకరేజ్ చేస్తున్నారనే అనుమానం ఉంది. దానిని నివృత్తి చేసే బాధ్యత నా మీద ఉంది. ప్రతి పాఠశాలలో తెలుగు మీడియంలో బోధన జరుగుతుంది. కాని ప్రభుత్వం ఇంకొక పాలసీ నిర్ణయం తీసుకుంది. వచ్చే సంవత్సరం నుంచి ప్రతి నియోజకవర్గంలో ఒక్క స్కూలులో పేర్లల్ ఇంగ్లీషు సెక్షనును ఓపెన్ చేయడం జరుగుతుంది. ప్రయోగాత్మకంగా పైలట్ బేసిస్‌గా చేపడుతున్నాం. ఎందుకంటే చాలా జాగాలలో ఇంగ్లీషుకు డిమాండు ఉంది. కంప్లీట్ ఇంగ్లీషు మీడియం కాకుండా పేర్లల్‌గా ఒక సెక్షనును ఓపెన్ చేయాలని వచ్చే సంవత్సరం నుంచి ఓపెన్ చేయబోతున్నాం. దీనికి సంబంధించి టీచర్సు ట్రైనింగ్ ప్రొవైడ్ చేస్తున్నాము.

బేసికల్‌గా ఈనాడు విద్య పరిస్థితి చూస్తే రాష్ట్రంలో ముఖ్యంగా ప్రైవేటు పాఠశాలల్లో కట్‌త్రోట్ కాంపిటీషన్‌తో 7, 8 తరగతులకు రాగానే పిల్లలను బందిఖానాలో పెట్టి, విద్యాబోధన చేస్తున్నారు. పేరేంట్స్‌కు ఆశ, తమ కొడుకు ఎదగాలని, కూతురు ఎదగాలని, అమెరికా పోవాలని, ఆస్ట్రేలియా పోవాలని, ఇంగ్లండు పోవాలని, ఉన్నత విద్య చదవాలని. అదే ధ్యేయంతో ఉంటున్నారు. పేరెంట్సు వీక్‌నెస్‌ని మేనేజ్‌మెంట్సు క్యాష్ చేసుకుంటూ, ఆ ఆలోచనని ఎక్స్‌ప్లాయిట్ చేస్తున్నారు. అధ్యక్షా, మేము కూడా ఇంజనీరింగు చదివేము. స్కూల్సులో కూడా చదివేము. కాని ఎప్పుడూ ఏ సమయంలో ఏది చేయాలో అదే చేశాము. పిల్లవాడు ఆహ్లాదకర వాతావరణంలో చదవాలి. తల్లిదండ్రులన్నా, బుక్సు అన్నా భయం లేకుండా చదువుకుంటూ అన్ని హంగులూ ఉన్న నాడు అతడు ఎదుగుతాడు. I will give example. There are 3 Hs. 1st H. రేషనల్ థింకింగ్ పవర్ రావాలి. Another H. ఫిజికల్ డెవలప్‌మెంటు రావాలి. Another H. మోరల్ డెవలప్‌మెంట్ అండ్ సోషల్ రెస్పాన్సిబిలిటీ రావాలి. This is the over all development of the child. That is how the child should grow.

సా. 6.40

ఇవాళ్ల 640 రెసిడెన్షియల్ స్కూల్స్‌లో సి.బి.యస్.సి పాఠ్య ప్రణాళిక 12వ తరగతి వరకు ఇంగ్లీషు మాధ్యమంలో 5వ తరగతి నుండి బోధన జరగాలనే విప్లవాత్మకమైన ఒక నిర్ణయాన్ని ప్రభుత్వం తీసుకుంది. దీనిపైన కూడా కొన్ని అనుమానాలు వచ్చాయి. ముఖ్యంగా సి.బి.యస్.సి ఎందుకు, యస్.యస్.సి ఎందుకు ఉండకూడదు అని. రెండవది, ఇంగ్లీషు మాధ్యమంలోనే ఎందుకు బోధన జరగాలి. తెలుగులో ఎందుకు చేయకూడదని. దానికితోడు ఈ రిజర్వేషన్ యధావిధంగా ఉంటుందా? ఉండదా అని. ఈ ప్రపంచీకరణలో ఒక గ్రామానికి పోయినా, ఒక మండల హెడ్ క్వార్టర్‌కి పోయినా మనం గమనించేది ఆ మండల హెడ్ క్వార్టర్‌లో ఉన్న మహిళా సమాఖ్యా అధ్యక్షురాలి దగ్గర కూడా ఒక సెల్ ఫోన్ ఉంది. టాటా వాళ్ల advertisement గాని, ఎయిర్ టెల్

వారి advertisement గాని ఇంగ్లీషులో వస్తే ఆమెడుకు ఇంగ్లీషు అర్థం కాదుగాని. సెల్ ఫోన్ ఎట్లా వాడాలో ఆమెకు తెలుసు. ఈనాడు ఈ కాంపిటెటీవ్ పరిస్థితులల్లో మన ప్రాంతానికి చెందిన పేద విద్యార్థికి ఆంగ్ల బోధన అనేది అవసరం. ఇవ్వాళ, హోటల్ ఇండస్ట్రీలోగాని, ఐ.టి ఇండస్ట్రీలోగాని ఇతరత్రా ఇండస్ట్రీలోగాని. ఒక పిల్లవాడికి ఇంగ్లీషులో ఒక అప్లికేషన్ వ్రాసే శక్తి ఉండాలి. నాలుగు ముక్కలు మాట్లాడే శక్తి ఉండాలి. తన మాతృభాషను రక్షించుకునే శక్తి ఉండాలి. రేప్రొద్దున, హోటల్‌లో ఒక బేరర్‌గాని, ఒక steward గాని. ఒక ఐ.టి కంపెనీలో సేల్స్‌మెన్లుగాని నాలుగు ఇంగ్లీషు ముక్కలు మాట్లాడే శక్తి ఆ పిల్లవానికి కావాలంటే. ఇంగ్లీషు బోధన ఖచ్చితంగా అవసరమని సభకు తెలియజేస్తున్నాను. ఇదే దృష్టిలో పెట్టుకొని, మారుతున్న పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని. దానికి అనుగుణంగా, ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని సభాముఖంగా తెలియజేస్తున్నాను.

దానికితోడు నీతి శాస్త్రము మోరల్ సైన్స్. రానురాను ఈ సంఘంలో మోరల్ responsibility అనేది తగ్గుతున్నది. బంధాలు అనుబంధాలు మోరల్ సైన్స్ తగ్గుతున్న ఈ తరుణంలో Government has decided to reintroduce the moral science in the $10^{th}$ class It is going to be a compulsory subject in the S.S.C. Examination from the next academic year. ఈ 10th class పరీక్షలలో ఇప్పటిదాక ఎన్నడూ కూడా ఈ బార్ కోడింగ్ సిస్టం అనేది ప్రవేశపెట్టాలని గతములో ఎన్నడూ కూడా యోచించలేదు. మొట్టమొదటిసారి పారదర్శకత hundred percent ఉండాలనే ఉద్దేశంతోటి సాంఘిక శాస్త్రములో ఈ బార్ కోడింగ్ అనే సిస్టాన్ని ప్రయోగాత్మకంగా తీసుకువచ్చాము. వచ్చే సంవత్సరం అన్ని సబ్జెక్ట్స్‌కి దీనిని వర్తింపచేస్తాము. అదేరకంగా గ్రేడింగ్ సిస్టం అనేది చాలా ఇంపార్టెంట్. ఈ గ్రేడింగ్ సిస్టం లేనందువల్ల ప్రయివేటు మ్యానేజ్‌మెంట్ యస్.యస్.సి పరీక్షా ఫలితాలు ప్రకటించిన తరువాత. మీరు న్యూస్ పేపర్లో పెద్ద ప్రకటనలు చూస్తారు. మా క్యాండిడేట్‌కి అన్ని మార్కులు వచ్చాయని, మా విద్యార్థికి ఇన్ని మార్కులు వచ్చాయని. దానికి ఒక్క మార్కు తక్కువ ఉన్నా విద్యార్థులు మెంటల్ స్ట్రెస్‌కి గురవుతున్నారని ఈ సభకు తెలియజేస్తున్నాను. గ్రేడింగ్ సిస్టం ఇంట్రడ్యూస్ చేస్తే, 80 నుండి 90 ఒక గ్రేడు, 75 నుండి 80 వరకు ఒక గ్రేడు. దీనివల్ల ఈ పోటీతత్వం అనేది తగ్గుతుందని, దీనిని ఎక్స్‌ప్లోయిట్ చేసే అవకాశం కూడా ప్రయివేట్ మేనేజ్‌మెంట్‌కి ఉండదని ఈ సభాముఖంగా మీకు తెలియజేస్తున్నాను.

అదేరకంగా, సభ్యులు చెప్పారు 7వ తరగతి కామన్ ఎగ్జామినేషన్‌ని మీరు అబోలిష్ చేశారు. ఏ కారణాలవల్ల మీరు అబోలిష్ చేశారని, ఎందుకు చేశారని అడిగారు. Public examinations / common examinations. జనరల్‌గా పరీక్షలు ఉండాలి, ఎవ్వాల్యుయేషన్ ఉండాలి, ఆబ్జెక్ట్ టైప్ ఉండాలి. ఏ రకంగా ఈ పరీక్షలు రద్దు చేసిన తరువాత, ఏరకమైన పరీక్షలు నిర్వహిస్తే బాగుంటుందని ప్రభుత్వం ఆలోచిస్తుంది. కాని National curriculum from frame work 2005 ఏముంటుందంటే, Up to 10th class, the child should not undergo any mental stress or strain, he should be free and there should not be any Government examinations at the State level. This sort of recommendations, Government has not done at its own, but these are the recommendations of N.C.E. plus అందరితో మాట్లాడాము. అందరి సలహాలు తీసుకున్నాం, ఇది చక్కటి నిర్ణయం. మీరు నిర్ణయం తీసుకోండి. కాని ఆల్టర్‌నేటీవ్‌గా మీరు ఏమి

చేస్తారు, అది కూడా చెప్పండంటే. Let the decision be taken భవిష్యత్‌లో మిమ్ములను పిలిచి మీతో మాట్లాడి, ఏ రకంగా మన పరీక్షల విధానంలో మార్పు తీసుకువస్తే బాగుంటుందనేది. మీ సలహా మీ సూచనలు తీసుకున్న తరువాతనే క్రొత్త సిస్టాన్ని ఇంట్రడ్యూస్ చేస్తామని సభకు తెలియజేస్తున్నాను.

ఈ స్కూల్ ఎడ్యుకేషన్, ప్రయిమరీ ఎడ్యుకేషన్‌లో గర్ల్ చైల్డ్ గురించి మాట్లాడక పోతే ఈ చర్చ సంపూర్ణంగా ఉండదు. ఎందుకంటే, negligent of girl child has increased అది తగ్గాలి. అమ్మాయిలను యంకరేజ్ చేయాలనే ఉద్దేశంతోటి. ఈ చదువుల తల్లి అనే ఒక ప్రోగ్రాం Medical and Health క్రింద ఉంది. వారితో సంప్రదింపులు చేసి, 8th, 9th, 10th class చదువుతున్న అమ్మాయిలకు. 8th class చదువుతున్న అమ్మాయిలకు రూ.50, 9th class చదువుతున్న అమ్మాయిలకు రూ.75, 10th class చదువుతున్న అమ్మాయిలకు రూ.100 stipend గా ఇవ్వాలనే నిర్ణయం ప్రభుత్వం తీసుకుంది. అదేరకంగా, 130 కస్తుర్బా గాంధీ బాలికల విద్యాలయాలను నిర్వహిస్తున్నాం. దానికి తోడు, వచ్చే సంవత్సరం అదనముగా 90 కస్తుర్బా గాంధీ బాలికల విద్యాలయాలు ప్రారంభించబోతున్నాము. Government of India recently Railway Ministry announce చేసింది. Up to Degree girls will get free raily pass అని చెప్పేసి. ఇవ్వాళ ఆర్.టి.సి వారితో సంప్రదింపులు చేస్తున్నాం. మన రాష్ట్రంలో కూడా 10th class వరకు అమ్మాయిలకు ఉచితంగా ట్రాన్స్‌పోర్టేషన్ ఫెసిలిటీ కల్పించాలని. అదేవిధంగా modernization of Madarsa Education which includes components such as maths, science and English, provision of teachers to teach the subjects and assistance for payment of salaries. I have already troubled the Hon'ble M.L.C With rgard to the schools in the old city, and Urdu language, I will definitely call for a meeting whatever issues are there, I will try to settle the issues ఇకపోతే, Computer Education, already Schools లో కంప్యూటర్ విద్యా బోధన జరుగుతుంది. వచ్చే విద్యా సంవత్సరం నుంచి మరో 5 వేల స్కూల్స్‌లో కంప్యూటర్ విద్యా బోధన ప్రవేశపెట్టబోతున్నామని ఈ సభకు తెలియజేస్తున్నాను.

ఫ్రీ టెక్స్‌బుక్స్ సుమారు 6.4 క్రోర్స్ at the cost of 80 crores ప్రతి సంవత్సరం ఇవ్వబడుతోంది. తరువాత టీచర్ల సమస్యలున్నాయి, వాటిని ప్రస్తావించకపోతే చర్చ సంపూర్ణం కాదు. దానికి తోడు సభ్యుల కొన్ని సూచనలు, సలహాలు ఇచ్చారు. దాని మీద ప్రస్తావన చేస్తాను. ఇంతకుముందు కమలాకర్‌రావుగారు చెప్పారు. Alexander the great has come to India ఇక్కడ నలంద తక్షశిల యూనివర్సిటీని సందర్శించారు. అక్కడ ఉన్న ఆచార్యులతో వారు మాట్లాడారు. అలెగ్జాండర్ ది గ్రేట్ వారు అన్న మాటలు అధ్యక్షా. I am indebted to my parents as they have given me birth, but I am more indebted to my teachers who have given me life. I will give my personal example. Almost all after 30 years, I am really lucky and proud, I have gone to my school. There I met my Principal. He is retired . He is nearly 80 years. After 30 years, when I met my Principal, I was literally in tears. I was so emotional, I just cannot explain it. But that was a wonderful experience any individual can have it. That is the respect a student gives to his teacher. It is a noble profession. Destiny of a nation is shaped or designed in the class room. But the Government has profound respect in

the issue of common service rules. The Hon'ble Chief Minister is making all out efforts to see that the common service rules are issued very shortly.

సా. 6.50

(అంతరాయం)

సార్, రెండవ ముఖ్యమైన అంశం, టీచర్లకు సంబంధించినది ఏమిటంటే టీచర్ల అప్రెంటీస్ విధానం. దీనికి సంబంధించి, ఈ వ్యవస్థ మన రాష్ట్రంలో సుమారు 1994-95వ సంవత్సరంలో ప్రవేశపెట్టబడింది. ప్రభుత్వం ఇతర రాష్ట్రాలలో ఈ అప్రెంటీస్ వ్యవస్థ వున్నదా, లేదా, లేక ఇంకా మెరుగైన వ్యవస్థ వున్నదా అనే సమాచారం సేకరించిన తరువాత...

(అంతరాయం)

But, what ever it is, we will seek information from all the States. If there is a better system or what system they are adopting. ఈ సమాచారం సేకరించిన తరువాత ఈ అప్రెంటీస్ విధానంపై ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకుంటుంది. ఇకపోతే, పెద్దలు మోహన్ రెడ్డి గారు వారి ప్రసంగంలో చెప్పారు. అప్రెంటీస్ వ్యవస్థను రద్దు చేయాలి. బోధనేతర సిబ్బంది పోస్టులు ఖాళీగా వున్నాయి. ప్రభుత్వ పాఠశాలల యందు మౌళిక సదుపాయాలు లేవు, సర్పంచులకు ఇచ్చిన పవర్స్‌ను ఉపసంహరించుకోవాలి, పాఠ్యపుస్తకాలు సమయానికి లభ్యం కావడం లేదు, యస్‌యస్‌సి పరీక్షల స్పాట్ వాల్యుయేషన్ సెంటర్స్‌ను ప్రతి జిల్లాలో కూడ ఏర్పాటుచేయాలని అన్నారు. యస్‌యస్‌సి స్పాట్ వాల్యుయేషన్ సెంటర్స్ ఏర్పాటు విషయములో వచ్చే సంవత్సరం బడ్జెటులో నిధులు కేటాయించాం. ప్రతి జిల్లా కేంద్రంలో ప్రత్యేకంగా స్పాట్ వాల్యుయేషన్ బిల్డింగ్స్ ఏర్పాటు అవుతాయని సభకు తెలియజేస్తున్నాను. వరప్రసాద్ గారు చాలా చక్కగా రాజకీయాలకు అతీతంగా ఈ వ్యవస్థను పటిష్టపరచాలని చాలా చక్కగా సూచన చేశారు. దక్షిణ భారత దేశంలో మన రాష్ట్రం అక్షరాస్యతలో చాల వెనుకంజలో వున్నది. ఇది వాస్తవ విషయం. మన పొరుగు రాష్ట్రమైన తమిళనాడులో రెండు జిల్లాల్లో, కేరళ రాష్ట్రంలో సంపూర్ణ అక్షరాస్యత వుంటే మన రాష్ట్రంలో పదహారు జిల్లాల్లో అక్షరాస్యత నందు వెనుకబడి వుందని తెలియజేశారు. విద్యా విధానం ఈ విధంగా వుండాలని సూచనలు ఇచ్చారు. అందులో బడి వుంటే గదుల కొరత, గదులు వుంటే ఉపాధ్యాయుల కొరత, ఉపాధ్యాయులుంటే ఫర్నీచర్ కొరత, ఫర్నీచర్ వుంటే పిల్లల కొరత అని చెప్పి మీరు చెప్పడం జరిగింది. Yes, I agree with you and we will have to take certain measures. అధ్యక్షా, మన అధికారులు దక్షిణ కొరియా దేశ పర్యటనకు వెళ్లినప్పుడు అక్కడ వారితో interact అయినప్పుడు వారు ఏ రకంగా సంపూర్ణంగా అక్షరాస్యతను సాధించారు. వారి వద్ద నున్న కమిట్‌మెంట్ ఏమిటి. వారి దగ్గర teachers deployment ఏ రకంగా వున్నది అని అంటే, యూనివర్శిటి టాపర్స్‌ను మేము టీచర్లుగా నియామకం చేశామని అక్కడి అధికారులు చెప్పడం జరిగింది. We don't think about individual, we think about the Country అని చెప్పి వారు చెప్పారు. ఇది చక్కటి సూచన. అధ్యక్షా, నల్లగొండ జిల్లాకు చెందిన సభ్యులు శ్రీ చేరుపల్లి సీతారాములు గారు నల్లగొండ జిల్లా వెనుకబడిన జిల్లా అని చెబుతూ వారు చెప్పడం జరిగింది. దానికి తోడు అవినీతికి సంబంధించి వారు దృష్టిని సారించారు. మనం ఎన్ని నిధులు కేటాయించినా అవినీతిని మనం అరికట్టాలి. నేతలు దృష్టి సారించాలని గౌరవ సభ్యులు చెప్పడం జరిగింది. We definitely follow your advise. ఇకపోతే మౌలిక సదుపాయాలు కల్పించాలి. అప్రెంటీస్‌షిప్పు

విధానాన్ని రద్దుచేయాలనే విషయములో నేను ఇంతకు ముందే సమాధానం చెప్పడం జరిగింది. సుబ్బారెడ్డి గారు చాల ఆవేశపూరితంగా అరవై సంవత్సరాల తరువాత కూడ 64% అక్షరాస్యత మనకు వుంది. కాని మొక్కుబడిగా మనం నిధులు కేటాయిస్తున్నామా, ఏ రకంగా నిధులు కేటాయిస్తున్నాము, ఏ రకమైన చర్యలు తీసుకుంటున్నామని చెప్పి వారు చెబుతూ జర్మనీ దేశంలో ఒక యన్‌జి ఆర్గనైజేషన్ వారు మన దేశంలో, మన ప్రాంతంలో ఏరకంగా విద్య అసమానతల వలన ఇంత నష్టం వాటిల్లుతుందని ప్రసావన చేశారు. అదే రకంగా common education system వుండాలని కూడా సభ్యులు సూచించారు. ఈ నిర్ణయం ప్రభుత్వం తీసుకునేటప్పుడు, గౌరవ యం.ఎల్.సి. సభ్యులను కూడ పిలిపించి వారి సూచనలు తీసుకోవలిసిందిగా సూచించారు. సభ్యులు, లక్ష్మణరావు గారు ఎయిడెడ్ పాఠశాలల యందు సుమారు తొమ్మిది వేల పోస్టులు భర్తీకై వున్నాయని చెప్పడం జరిగింది. ఎయిడెడ్ పాఠశాలల విషయములో ప్రభుత్వం ఇంకా ఖచ్చితమైన నిర్ణయం ఏమి తీసుకోలేదని నేను సభకు తెలియజేయుచున్నాను. నిర్ణయం తీసుకునే సమయం వచ్చినప్పుడు ప్రస్తావించడం జరుగుతుందని తెలియజేస్తున్నాను. ఏడవ తరగతి పరీక్షా విధానం మార్పుపై నేను వివరణ ఇవ్వడం జరిగింది. తరువాత పెద్దలు శ్రీ రామిరెడ్డి గారు మాట్లాడుతూ, విద్యా విధానమనేది ప్రతి ఐదు సంవత్సరాలకు, పది సంవత్సరాలకు మారుతున్న తరుణాన్ని దృష్టిలో పెట్టుకుని, మార్పులు చేయాలని మంచి సూచన ఇచ్చారు. జనాభా ఏరకంగా అయితే పెరుగుతుందో దానికి అనుగుణంగా బడ్జెటులో కేటాయింపులు వుండాలనేటటువంటి చక్కటి సూచనను కూడ గౌరవ సభ్యులు రామిరెడ్డి గారు ఇవ్వడం జరిగింది. Bihar రాష్ట్రంలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల యందు ఒకే విద్యా విధానముందని చెప్పి, common education system వుందని అన్నారు. దానికి సంబంధించి మన రాష్ట్రం నుంచి యం.ఎల్.సి.లు, అధికారులు కలిసి ఒక బృందంగా పర్యటనకు వెళ్దాం. అక్కడి విధానం, పద్ధతిని ఒకసారి అక్కడకు వెళ్లి వచ్చిన తరువాత దానిపై చర్యలు తీసుకుందామని తెలియజేయుచున్నాను. ఇకపోతే పెద్దలు శ్రీ పి.వి. రంగారావు గారు మాట్లాడుతూ, తల్లిదండ్రులు పిల్లలకు ఆస్థి ఇవ్వడం ఎంత ముఖ్యమో వారికి విద్యను ఇవ్వడం కూడ అంతే ముఖ్యమని చాలా చక్కగా విద్యకు సంబంధించిన ప్రాధాన్యతను వారు వివరించారు. ''each one teach ten'' అనేది మంచి స్లోగన్, దానిని నేను ఆహ్వానిస్తున్నాను. పెద్దలు శ్రీ చుక్కా రామయ్య గారు మాట్లాడుతూ, inspection వుండకూడదు, monitoring వుండాలని చెప్పిన సూచన చాలా మంచి సూచనగా మేము పరిగణిస్తున్నాము. మధ్యాహ్న భోజన విషయానికి వచ్చేసరిగా పరిస్థితి చాలా అధ్వాన్నంగా వుందని పెద్దలు శ్రీ చుక్కా రామయ్య గారు చెప్పడం జరిగింది. దీనిపైన రెండు నిమిషాల వివరణ ఇస్తాను. మధ్యాహ్న భోజన పథకానికి ఈ సంవత్సరం రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించి వచ్చే విద్యా సంవత్సరం నుంచి ప్రతి ఒక్క ప్రభుత్వ పాఠశాలలో, ఎయిడెడ్ స్కూళ్లల్లో, మదరాశ్రాలల్లో హైస్కూల్ స్థాయి వరకు కూడ ఈ మధ్యాహ్న భోజన పథకాన్ని వర్తింపజేయాలనేటటువంటి విప్లవాత్మకమైన నిర్ణయం ప్రభుత్వం తీసుకుందని సభకు తెలియజేయుచున్నాను. ఇకపోతే వంటశాలల విషయాన్ని సభ్యులు అడుగుతున్నారు. ప్రతి స్కూలుకు ప్రత్యేకంగా ఒక వంటశాల వుంటుంది. కాని ఇక్కడ సమస్య ఎక్కడ వస్తుందంటే, ఒక యన్‌జిఓ ఆర్గనైజేషన్ ముందుకు వస్తుంది. వారు వచ్చి మేము నిర్వహిస్తామంటారు. ఉదాహరణకు రంగారెడ్డి మరియు హైదరాబాదు జిల్లాలకు సంబంధించి నాంధి వున్నది. తిరుపతికి సంబంధించి ఇస్కాన్ వున్నది. ఈ రకంగా వారు నిర్వహిస్తున్నారు. ఒకవేళ యన్‌జి అనే స్వచ్ఛంద సంస్థ ముందుకు వచ్చి true and frank record వున్నదో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వచ్చి మేము నిర్వహిస్తామని చెప్పి ధరఖాస్తు పెట్టుకున్నట్లయితే దానిని మేము entertain చేస్తే, మీరు గ్రామాలల్లో వుండే మహిళా

సమ్మెఖ్యలకు అవకాశం ఇవ్వడం లేదనేది ఒక ఆరోపణ. సరే మహిళా సమ్మెఖ్యలైనా పిల్లలకు పౌష్టిక విలువలతో కూడిన భోజనాన్ని అందిస్తున్నారా అంటే అదీ లేదు. లేదా ఈ కాస్టు రూ.2.50 పైసలు సరిపోవడం లేదు. ఇంకొక రూపాయి కావాలంటే, yes, the Government is here to go to enhance it from Rs.2.50 ps. to Rs.3.50 ps. But, who is going to take the responsibility with regard to hygienic and quality? Not Governement. It is every body's responsibility. We will bring all the NGOs who have proven record . Where are we? అలా తీసుకుందామంటే అలా మీరు తీసుకోవద్దని అంటారు. వీటినన్నింటిని మనం ఒకసారి ఆలోచన చేయాలి. ఒకవేళ మన పిల్లలే పాఠశాలలో భోంచేస్తున్నామనుకుంటే వారికి పౌష్టిక విలువలతో కూడిన భోజనాన్ని వారికి అందించాలి. Hygienic conditionను మనం ప్రొవైడ్ చేయాలి. ఏరకంగా నిర్ణయం తీసుకోవాలనే విషయంపై గౌరవ సభ్యులతో కలిసి చర్చించి నిర్ణయం తీసుకుందామని అనుకుంటున్నాము. ఒక సమావేశం దానిపై నిర్వహించి సభ్యులు సలహాలు, సూచనలను ప్రభుత్వం స్వాగతిస్తుందని చెబుతున్నాను.

(అంతరాయం)

శ్రీ రఘునాథరెడ్డిగారు కనీస మౌలిక సదుపాయాలను కల్పించడం ప్రభుత్వం యొక్క బాధ్యత అని చెప్పరు. Yes, we agree with it. I am ready here to provide it. సభ్యులు స్కూలు క్లోజ్ చేస్తున్నారని చెబుతున్నారు. దానికి నేను చిన్న ఉదాహరణను చెప్పదలచాను. ప్రయోగాత్మకంగా పోయిన సంవత్సరం కొంత మంది కొన్ని జిల్లాల్లో మాకు పారెలల్ సెక్షన్ కావాలని కోరితే వారికి పారెలల్ సెక్షన్సను ప్రారంభం చేశాం. చిత్తూరు జిల్లాలో రెండు స్కూళ్లు, గుంటూరు జిల్లాలోని రెండు స్కూళ్లల్లో, తూర్పు గోదావరి జిల్లాలోని ఒక స్కూలు నందు. ఈ పారెలల్ సెక్షన్స్ చిత్తూరు జిల్లా మరియు గుంటూరు జిల్లాలోని స్కూళ్లల్లో నడుస్తున్నాయి. తూర్పు గోదావరి జిల్లా విషయానికి వచ్చే సరికి తెలుగు సెక్షన్ మూతబడింది. ఎందుకు మూతబడిందంటే, ఆ తెలుగు సెక్షన్‌లో వున్న ముప్పై మంది విద్యార్థులు ఇంగ్లీషు సెక్షన్‌కు రావడం జరిగింది. అంటే అక్కడ డిమాండ్ ఆ విధంగా వున్నది.

రా. 7.00

(శ్రీ బి.కమలాకరరావు అధ్యక్ష స్థానంలో వున్నారు.)

శ్రీ సి.దామోదర రాజనర్సింహ: కొంత మంది పిల్లలు ఇంగ్లీషు సెక్షన్‌కు వచ్చేశారు. అంటే డిమాండ్ ఆ రకంగా వుంది. ఈ రోజుల్లో, this Government is here not to close any school as for as possible and will try to increase the enrollment. SCERT వాళ్ల టీచర్లకు ట్రైనింగ్ ఇవ్వాలని చెప్పి మంచి సూచన ర ఘునాథరెడ్డి గారు ఇచ్చారు. అన్నింటిలో చక్కని ముఖ్యమైన సూచన ర ఘునాథరెడ్డి గారు ఇచ్చిన యన్.సి.సి., స్కౌట్సు అండ్ గైడ్సును మళ్లీ ప్రవేశపెట్టాలని. ఇది ప్రభుత్వ యాక్టివ్ కన్సిడరేషన్‌లో వుంది. దీనిపైన, త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని నేను సభకు తెలియజేస్తున్నాను. ఇకపోతే, డి.యస్.సి. 2008 నిర్వహిస్తారా లేదా అని అడిగారు. డి.యస్.సి. 2006ను నిర్వహించాం . ఇక వేకెన్సీ పొజిషన్ అనేది ప్రతి జిల్లా నుండి సమాచారం సేకరించిన తరువాత త్వరలో 2008 డి.యస్.సి. ని కూడా నిర్వహించబోతున్నామని చెప్పి సభకు నేను తెలియజేయుచున్నాను. పెద్దలు సుధాకర్ రెడ్డి గారు continuity of the child in the school అని చెప్పేసి ఒక అంశాన్ని మహ బూబ్‌నగర్ జిల్లా బ్యాక్‌వర్డ్ జిల్లా. జిల్లాలోని గట్టు ప్రాంతం ఇల్లిట్రసీ

ఎక్కువగా వున్నది. స్పెషల్ ప్యాకేజి క్రింద అదనపు నిధులు ఇవ్వాలని చెప్పేసి సుధాకర్ రెడ్డి గారు కోరారు. ఖచ్చితంగా దానిని కన్‌సిడర్ చేస్తాము. before I conclude, గతంలో కూడా శారద గారు తెలియజేశారు. ఒరిస్సాలో ఒక హౌస్ కమిటి వున్నది. ఆ హౌస్ కమిటి వాళ్ల పిల్లలకు సంబంధించి ఇతర రాష్ట్రాలలో ఏ రకంగా బోధన జరుగుతున్నది, ఏమన్న ఇబ్బందులు వున్నాయా అనే దానిపైన ఈ హౌస్ కమిటి ఎప్పుడు రెగ్యులేట్ చేస్తుంటుంది. అదే రకంగా శారద గారు సూచించారు మన రాష్ట్రంలో కూడా హౌస్ కమిటి వేసి ఒక ఒరియానే కాదు, తమిళ్ కాని, కన్నడ గాని, మరాఠి గాని, బెంగాలి గాని, ఒరియానే గాని, ఇవన్నిటి గూడా మన పిల్లలు ఏ రకంగా వున్నారు. వాళ్ల పిల్లలు ఏ రకంగా వున్నారు అనే దానిపైన ఈ రాష్ట్రాలలో, మహారాష్ట్ర, తమిళనాడు, కర్నాటక, దీనిపైన మనం రెగ్యులేట్ చేయాలని ఒక సూచన చేశారు. దానిపైన త్వరలో నిర్ణయం తీసుకుంటామని తెలియజేస్తున్నాను.

శ్రీ పల్లె రఘునాథరెడ్డి: సార్ ఉచిత నిర్బంధ ప్రాథమిక విద్య గురించి చెప్పండి.

శ్రీ సి. దామోదర రాజనర్సింహ: సార్, రఘునాథరెడ్డి గారూ, విద్య it is an enshrined in the Constitution that a quality education to all the school going children should be given by the Government. It is the responsibility of the Government to provide quality education to all the children, under Article 21-A of the Constitution.

(మిస్టర్ డిప్యూటీ ఛైర్మన్ అధ్యక్ష స్థానంలో వున్నారు)

శ్రీ సి. దామెదర రాజనర్సింహ: అధ్యక్షా, I just want to say few words. I am not permanent here nor you permanent there. No body is permanent. But it is the social responsibility of every enlightened citizen to see that he take the responsibility of educating at least 5 or 10 children. I will give you one example. About two months back, I have been to East Godavari, a place called Velangi. వేళంగిలో అక్కడ వున్న పెద్దలతో నేను కలిశాను. మనమడో, మునిమనమడో మాతో కలిసిన తరువాత ఏమన్నాడంటే మా నాయనమ్మ, మా తాత, 55 సంవత్సరాల క్రితం పది ఎకరాల భూమి ఒక హైస్కూలు నిర్మాణానికి డొనేట్ చేశారు. ఆ కాలంలో ముప్పై వేల రూపాయలు డోనేట్ చేశారని చెప్పారు. look at the commitment, that is important. ప్రతిసారి, ప్రభుత్వం అది, ఇది చేయ్యాలని అంటే ప్రభుత్వం చేస్తుంది. కానీ నా responsibility ఏమిటి, నీ responsibility ఏమిటి, where are we. (నవ్వులు) అనేది లేదు. it is the social responsibility. సార్, మీకు ఇంకొక మాట చెబుతాను. అమలు చేయండి అన్నారు. Man by birth is a social and a political animal. అరిస్టాటిల్ ,చెప్పాడు. social animal అంటే నలుగురితో వుంటేనే సహజీవి. political animal అంటే పుట్టుకతోటి రాజకీయం వుంటుంది. కానీ, ఈ రాజకీయం అనేది విద్యా శాఖలో మితిమీరి, ఈ శాఖను పాడు చేయకుండా, ఈ వ్యవస్థను పాడు చేయకుండా మనం నడచుకోవాలి. (చప్పట్లు, నవ్వులు).

శ్రీ డి. రామి రెడ్డి: మేము చెప్పిన ముఖ్య విషయాలను మంత్రి గారు దాటవేశారు.

శ్రీ సి. దామోదర రాజనర్సింహ: నాకు ఆ అలవాటు లేదు. నేను దాట వేయలేదు. నేను ఇంకా కూర్చుంటాను.

శ్రీ ఎం. హనుమంతరావు: అధ్యక్షా, రాజీవ్ విద్యా మిషన్ అనేది ఒక ప్రాజెక్టు. ఇది 2001లో స్థాపించబడింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి ఈ ప్రాజెక్టును ఎలిమెంటరీ ఎడ్యుకేషన్‌ను పటిష్టవంతం చేయాలని మనం సర్వ శిక్ష అభయాన్ ద్వారా మౌళిక సదుపాయాలు కల్పించడం, ఇవన్నీ కూడా జరుగుతున్నాయి. ఈ విషయాలన్ని కూడా అసలు ఏ, ఏ పనులు చేస్తుంది. ఈ రాజీవ్ విద్యా మిషన్ అనేది కూడా సభ్యులకు తెలియజేయాలనే విషయాన్ని కూడా మీ దృష్టికి తీసుకువస్తున్నాను. పాఠశాల అందుబాటులో వుండటం. అంటే ప్రతి కిలో మీటరుకు కూడా పాఠశాల వుండాలి అనే విధానం ఒకటి. తరువాత నమోదు కార్యక్రమం. enrolment కూడా, రాజీవ్ విద్యా మిషన్ చూస్తుంటుంది. తరువాత నిలకడ. బడిలో చేరినటువంటి విద్యార్థులు కొనసాగే విధంగా చర్యలు తీసుకోవడమన్నది. తరువాత క్వాలిటి విద్యను అందించడం. తరువాత సమానత్వం. అంటే విద్య అందరికి అందించాలని, అంటే అందరికి ప్రాధాన్యత ఇవ్వాలనేది ఒకటి. తరువాత ఆరవది విద్య నేర్చుకోవడానికి అవసరమయ్యే పాఠశాల భవనాలు, ఇతర మౌళిక వసతులు కల్పించడం. తరువాత టి.ఎల్.ఇ. టి.ఎల్.యం. అంటే అభ్యసన కు సంబంధించినటువంటి సామాగ్రినంత కూడా అందించడం. తరువాత టీచర్స్‌కు ట్రైనింగ్ ప్రొగ్రామ్స్ ఇవ్వడం. ప్రతి టీచరుకు కూడా ఈనాడు ఐదు వందల రూపాయలు ప్రతి సంవత్సరం టీచరు గ్రాంటు ఇవ్వడం. ప్రతి స్కూలుకు కూడా, స్కూలు మెయింటెనెన్సు కొరకు రెండు వేల రూపాయలు ప్రతి సంవత్సరం ఇవ్వడం. అలానే, యు.పి. స్కూలుకు గాని, హైస్కూలుకు గాని, ప్రతి సంవత్సరం ఐదు వేల రూపాయలు ఇవ్వడం ప్రతి స్కూలుకు ఇచ్చేటటువంటి కార్యక్రమం తరువాత క్రొత్తగా యు.పి. స్కూలు అప్ గ్రేడ్ చేసేటట్లయితే యాభై వేల రూపాయలు ఆ స్కూలుకు ఈ రాజీవ్ విద్యా మిషన్ ద్వారా అందించడం. అలాగే విద్యా వాలెంటీర్సు ను మొత్తం ఈ రాష్ట్రంలో దాదాపు సుమారుగా యాభై వేల మంది విద్యా వాలెంటీర్సుకు శాలరీస్ ఇవ్వడం. ఈ కార్యక్రమాలన్ని జరుగుతున్నాయి. ఇందులో 2001 నుంచి 2007-08 క్రింద చేసినటువంటి కార్యక్రమాలు స్కూలు కాంప్లెక్సు భవనాలు 683 నిర్మాణం చేశారు. తరువాత 164 యం .ఆర్.సి. భవనాలు నిర్మించడం జరిగింది. అలానే క్రొత్త పాఠశాల భవనాలు 2483 భవనాలను నిర్మాణం చేశాము. అలాగే భవనాలు లేని పాఠశాలలకు భవనాలు 5,698 నిర్మించడం జరిగింది. అలాగే 135 పాఠశాల భవనాలను పునర్‌నిర్మించడం జరిగింది. అంటే పాత వాటినన్నింటిని తొలగించి వాటి స్థానంలో క్రొత్తవి నిర్మించడం జరిగింది.

రా. 7.10

23601 అదనపు తరగతి గదులను నిర్మించడం జరిగింది. 5274 మరుగుదొడ్లు, పాఠశాలల్లో,త్రాగునీటి వసతి, 6వేల 956 పాఠశాలలకు కల్పించడం జరిగింది. 1929 పాఠశాలలకు 15 గోడల నిర్మాణం, 8,158 పాఠశాలల విద్యార్థులకు సౌకర్యాలు కల్పించడం జరిగింది. తర్వాత వెనుకబడిన ప్రాంతాల బాలికలకు విద్య కోసం 142 కస్తూరిబా మహిళా పాఠశాలలు స్థాపించడం జరుగుతున్నది. అందులో 24,551 బాలికలను నమోదు చేసుకోవడం జరిగింది. 25 కేజీలు బియ్యం మైనారిటీలకు, అందించడం జరుగుతోంది.

528 మదర్సాలకు ఎస్ఎస్ఎ లద్వారా సహకారం అందిస్తున్నాము. ప్రత్యేక అవసరాలుగల పిల్లల కోసం129 మెడికల్ క్యాంపుల నిర్వహిస్తున్నాము. 3,328 మంది పిల్లలకు బ్రిడ్జి కోర్సుల ద్వారా పాఠశాలల్లో చేర్పించడం జరుగుతోంది. దాదాపు 10,872 మంది పిల్లలకు విద్య ద్వారా

సహాయం అందించడం జరుగుతోంది. హోం బేస్డ్ అది. అలాగే 8 గిరిజన తెగలకు వారి భాషలలో బోధన మరియు పాఠ్యపుస్తకాల తయారీ చేయడం జరుగుతోంది. ఉదాహరణకు గోండీ, గోయ, కువి , బంజార, సవర, ఆది వాసీ మరియు గోలాల, కొండ వీరందరికీ కూడా వారి భాషలో బోధనా కార్యక్రమాలు నిర్వహించడం, పాఠ్యపుస్తకాలు ఇవ్వడం జరుగుతోంది.

అలాగే వలస కూలీల పిల్లలకు, ప్లాట్‌ఫారం పిల్లలకు, ఇతర బాల కార్మికులకు ఆవాస బ్రిడ్జి కోర్సుల ద్వారా విద్యా బోధన చేయడం మరియు వారిని పాఠశాలల్లో చేర్చడం జరుగుతోంది. వారి చదువును కొనసాగించడం జరుగుతోంది. వెనుకబడిన ఎస్‌సి, ఎస్‌టి పిల్లలకు అభ్యాసన ప్రగతికి కృషి జరుగుతున్నది. బాలికల విద్య కోసం 5,765 మోడల్ కస్టడీస్ ఏర్పాటు చేయడం జరిగింది. అలాగే 6.24 లక్షల మంది బాలికలకు వృత్తిపరమైన శిక్షణ ఇవ్వడం జరుగుతోంది.

తర్వాత, అక్షరాస్యతా స్థాయి, 2001 సంవత్సరం జనాభా లెక్కల ప్రకారం మన రాష్ట్రంలో 60.47 శాతం కాగా, జాతీయ అక్షరాస్యతా స్థాయి 64.38 శాతం ఉంది. అంటే దాదాపు 3 శాతం తక్కువ జాతీయ స్థాయికన్నా మన రాష్ట్రంలో . మన రాష్ట్రంలో స్త్రీలలో 51.17 శాతం అక్షరాస్యులుగా ఉన్నారు. పురుషులలో 70.85 శాతం అక్షరాస్యులుగా ఉన్నారు. స్త్రీ పురుషుల మధ్య వ్యత్యాసం 19.68 శాతం ఉంది. జిల్లాల అక్షరాస్యతా శాతం పరిస్థితిని గమనిస్తే 7 జిల్లాలలో హైదరాబాద్, పశ్చిమ గోదావరి, కృష్ణా, చిత్తూరు, తూర్పు గోదావరి, రంగారెడ్డి, నెల్లూరు జిల్లాలకు అక్షరాస్యతా శాతం రేటు జాతీయ స్థాయికన్నా 64.38శాతంలో ఉన్నారు. అంటే దాదాపు ఆ స్థాయిలో ఉన్నారు. అలాగే రాష్ట్ర స్థాయిలో గుంటూరు, కడప జిల్లాల వారు కూడా ఉన్నారు. 2001 జనాభా లెక్కల ప్రకారం 15 – 35 సంవత్సరాల మధ్య వయసు కలిగిన ఆరు జనాభాలో 66.35 శాతం ఈఅక్షరాస్యత ఉంది. తర్వాత 3ంకో విషయం ఏమిటంటే ఆంధ్రా, రాయలసీమ, తెలంగాణా ప్రాంతాల వారి అక్షరాస్యత శాతం ఎంత ఉందో ఒకసారి చూద్దాము. ఆంధ్ర 63.18 శాతం, రాయలసీమ 59.65 శాతం ఉంది. అలాగే తెలంగాణాలో 58 శాతం ఉంది. ఎస్‌సి, ఎస్‌టి అక్షరాస్యతా శాతం, ఎస్‌సి లది 53.52 శాతం, ఎస్‌టిలలో 37.4 శాతం ఉంది. అలాగే 15 నుండి 35 సంవత్సరాల మధ్య వయసు గల వారి అక్షరాస్యతా శాతం జిల్లా వారీగా కూడా నా వద్ద ఉంది. అది కావాలంటే చెబుతాను. తర్వాతం మనం చేసే ప్రతి కార్యక్రమానికి మీకు వివరణ కావాలంటే కూడా చెబుతాను.

ఇంకో విషయం రాజీవ్ విద్యా మిషన్ ఉంది. దాని కింద ఈ సంవత్సరం కేంద్ర ప్రభుత్వం రూ. 1400 కోట్లు కేటాయిస్తున్నది. రాష్ట్ర ప్రభుత్వం దానికి 35 శాతం అంటే రూ. 725 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం కేటాయిస్తుంది. అంటే దాదాపుగా జరిగేటువంటి ఈ కార్యక్రమాలన్నిటికీ కూడా చిన్న సవరణ జరిగినప్పటికీ కూడా ప్రభుత్వం ప్రత్యేకమైన చర్యలు తీసుకోవడం జరిగింది. జస్టిస్ వెంకట రామారెడ్డి కమిషన్ వేయడం జరిగింది. అది రిపోర్టు కూడా ప్రభుత్వానికి సమర్పించడం జరిగింది. దానిని ప్రభుత్వం పరిశీలిస్తున్నది. తర్వాత ఎ.జి వారి రిపోర్టు కూడా కేంద్ర ప్రభుత్వానికి పంపించడం జరిగింది. ఎజి ఆడిట్ రిపోర్టు తరావత ఇంటర్నల్ ఆడిట్ కూడా మేం జరిపించాము. ఆ రిపోర్టు తొందరలోనే వస్తుంది.

సిఐడి వారు సుబ్రహ్మణ్యం, సరసా దేవి ఆస్తులను జప్తు చేయవలసిందిగా ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వడం జరిగింది. వారిద్దరి మీదా సిఐడి వారు అభియోగం ఇచ్చారు. ఈ కార్యక్రమాలు, ఈ రోజు ఇంత పెద్ద బడ్జెటు జరుగుతున్నది కాబట్టి ప్రభుత్వం ఇక మీదట జరిగే కార్యక్రమాలన్నింటికీ కూడా ఒక ప్రత్యేకమైనటువంటి జాగ్రత్తలు తీసుకోవడం జరిగింది. ఇక మీదట అలాంటి కార్యక్రమాలన్నీ కూడా ఇంతకు ముందుకన్నా కుడా పటిష్టమైనటువంటివి. అన్ని జిల్లాలలో కూడా అందరికీ తెలిసే విధంగా కమిటీలు వేయడం జరిగింది. ఆ కమిటీల ద్వారా వఅక్కడ వారికి కావలసిన బిల్డింగ్సు గాని, టీచర్సు అవసరానికి సంబంధించినవి గానీ, అన్నింటినీ మీటింగులో పెట్టి అందులో వాటిని పాస్ చేసి మన ప్రభుత్వానికి పంపిస్తే వాటన్నింటిని కూడా పరిశీలన చేసి వారికి కేటాయించడం జరుగుతుంది.

ఈ కార్యక్రమం కింద గతంలో బ్యాంకుల్లో ఒకటి కంటే ఎక్కువ ఖాతాలు ఉండేవి. వీటన్నింటినీ రద్దు చేసి ఒక బ్యాంకు ఖాతాను ఇకమీదట తీసుకు రావడం జరుగుతుంది. అంతకు ముందు ఒక్కొక్క సెబ్జెక్టువైజ్ అన్ని ఖాతాలూ తెరవడం వల్ల రకరకాల పరిస్థితులు వచ్చాయి . కాబట్టి ప్రస్తుతం సర్వ శిక్షా అభయాన్ ఆర్థిక లావాదేవీలన్నీ కూడా ఒకే బ్యాంకు ద్వారా నిర్వహించడం జరుగుతోంది. అలాగే రాష్ట్ర కార్యాలయంలో నిరంతరం జరిగే జమా ఖర్చులు, లెక్కలు తనిఖీ చేయడం కొరకు ఒక చార్టెడ్ అకౌంటెంటును నియమించడం జరిగింది. సరైన ఆర్థిక నిర్వహణకు గాను రాష్ట్ర మరియు జిల్లా కార్యాలయాల్లో ప్యాడీ సాఫ్టవేర్‌ను ప్రవేశపెట్టడం జరిగింది. కార్యక్రమం నిర్వహణలో ప్రతి స్థాయిలో జాయింట్ ఖాతాలనుఅంటే జాయింట్ సంతకాలను చేర్చడం జరిగింది. ప్రతి నెలా జమా ఖర్చులు బ్యాంకుతో సరిచూసుకోవడం కోసం తప్పనిసరిగా నిజంగా లెక్కలు ఉన్నట్లు బ్యాంకు ద్వారా సర్టిఫికేట్ తీసుకుని ప్రతి నెలా రెండవ వారంలో పవి స్థాయి కి పంపే విధంగా బ్యాంకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఇవన్నీ కూడా ఎందుకంటే ఎక్కడ నిధులు దుర్వినియోగం కాకుండా ఉండాలనే ఆలోచనతో ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుంది. దాని మీద కూడా ఈ కార్యక్రమాలు అన్నీ ఈ ప్రభుత్వం చేస్తున్నదన్న విషయాన్ని తమకు తెలియజేస్తున్నాను.

రా. 7.20

శ్రీ చిగురుపాటి వరప్రసాద్ : అధ్యక్షా, విద్యశాఖ మంత్రి గారు అనేక విషయాలు చెప్పడం జరిగింది. ఈ సభ ద్వారా మేలు జరగడానికి నేను మూడు అంశాలు, మీ ద్వారా మంత్రి గారి దృష్టికి తీసుకువస్తాను. నేను ఇంతకు ముందు, విద్యా యజ్ఞం గురించి చెప్పాను. ప్రభుత్వం 50 సంవత్సరాల్లో చేయలేని పనులు ఒక్క జలయజ్ఞంలో చేసినట్లే, 50 సంవత్సరాలుగా విద్యా శాఖలో చేయలేని పనులు చేయడానికి మనం ఒక కార్యక్రమాన్ని తలపిడితే దాన్ని 'విద్యా యజ్ఞం' అంటారు. ఇది, ఒక్క ప్రభుత్వమే చేయలేదని వారు చెప్పారు. స్వచ్ఛంద సంస్థలు, ఎన్.జి.ఓ.లు అందరూ ముందుకు రావాలని కూడా చెప్పారు. దీనికి ఒక కమిటి కావాలి. అఖిల పక్షంతో కమిటి వేయాలి. యాక్షన్ ప్లాన్ రూపొందించాలి. ప్రభుత్వం ఎన్.జి.ఓ. కలిసి చేసే పనికి శ్రీకారం చుట్టాలని నా కోరిక. దీని విషయంలో మంత్రి గారు సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ డి. రామిరెడ్డి : టెక్నికల్ ఎడ్యుకేషన్ మంత్రి గారు సెకండ్ షిఫ్ట్‌లో పాలిటెక్నిక్స్ పెడతామని అన్నారు. అవి గవర్నమెంట్ ఆధ్వర్యంలో పెడతారా? ప్రైవేటు ఆధ్వర్యంలో పెడతారా? మన గవర్న

మెంట్ ఆధ్వర్యంలో ఉన్నప్పుడు, మళ్లీ ప్రైవేటు వారిని చేర్చాల్సిన అవసరం ఏమి వచ్చింది. స్కూల్ ఎడ్యుకేషన్ మినిస్టర్ గారికి మనవి చేసేదేమంటే, మీరు పోస్టులు మంజూరు చేయకుండా మీరు స్కూల్స్ పెట్టవద్దు. స్కూల్స్ ఉన్న చోట్ల అవసరమైన సబ్జక్ట్ టీచర్స్‌ని మంజూరు చేస్తారా ? లేదా. సర్వ శిక్షాఅభయాన్ మంత్రి గారు చెప్పాలి. మీరు రెగ్యులర్ టీచర్స్, క్వాలిఫైడ్ బి.ఇడ్ లను తీసుకువెళ్లి, ఎమ్.ఎల్.ఏ. పేరుతో అడల్ట్ ఎడ్యుకేషన్‌లో పడేసి ఆ స్కూల్స్‌ని నాశనం చేస్తున్నారు. మా ఎమ్.ఎల్ఏ.లను మాకు పంపించి మీరు కావాలంటే రిక్రూట్‌మెంట్ చేసుకొండి. దీనిపైన నిర్ణయం చేస్తారా.

శ్రీ బి. మోహన్‌రెడ్డి : అధ్యక్షా, జూనియర్, డిగ్రీ కాలేజీల్లో నిషేధాన్ని తొలగించి ప్రభుత్వ పరంగా స్థాపించే అవకాశం ఉందా. లేదా. పేద వారికి చదువులభ్యం కావాలంటే అది ప్రభుత్వ కళాశాలల వల్లే చౌకగా విద్య లభ్యమౌతుంది. కాబట్టి మీరు జూనియర్,డిగ్రీ కాలేజీలను ఓపెన్ చేస్తారా, లేదా. ఇంతకు ముందు మాట్లాడుతూ, నేను అప్రెంటీస్ షిప్ ని రద్దు చేస్తారా? లేదా అని అడిగాను. ఆయన రాజకీయ నాయకుడిగా జవాబు చెప్పారే కానీ సరైన సమాధానం రాలేదు. ఐదువేల స్కూల్స్‌లో కంప్యూటర్స్ పెడుతామని అంటున్నారు. అక్కడి విద్యార్థులు పాస్ అవుతారు. మరి ఈ స్కీమ్ ప్రవేశ పెట్టని చోట విద్యార్థుల పరిస్థితి ఏమిటని అడుగుతున్నాను. ఒక చోట కంప్యూటర్స్ విద్యని నేర్పి మరో చోట చెప్పకపోతే స్టూడెంట్స్ నాలెడ్జ్‌లో విపరీతమైన తేడా వస్తుంది. దీని విషయమై నిర్ణయం తీసుకొని కంప్యూటర్ ఎడ్యుకేషన్ ఇస్తే అందరు విద్యార్థులకు ఇవ్వాలి. లేకపోతే తీసివేయాలి. ఎడ్యుకేషన్ పాలసీలో 14 సంవత్సరాల లోపు ఉన్న పిల్లల గురించి ఎందుకు ప్రకటన చేయలేదని అడుగుతున్నాను. ఎడ్యుకేషన్ పాలసీ అంటె విద్యార్థులను స్కూల్స్‌కి రప్పించి విద్యాప్రమాణాలు పెంచాలి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : కూర్చోండి.

శ్రీ బి. మోహన్‌రెడ్డి : అధ్యక్షా, ఇంజనీరింగ్ కాలేజీలో లెక్చరర్ల కొరత ఉంది. రిటైర్డ్ లెక్చరర్స్, ప్రిన్సిపాల్స్‌తోనే వ్యవస్థ నడుస్తోంది. రెగ్యులర్ లెక్చరర్స్‌ని భర్తీ చేసే అవకాశం ఉందా, లేదా, తెలియజేయాలని కోరుతున్నాను.

శ్రీ పి. సుధాకరరెడ్డి : అధ్యక్షా, స్కూల్ ఎడ్యుకేషన్ మంత్రి గార్కి చిన్న సూచన. ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు చదివే విద్యార్థులకు ప్రపంచ దేశాల్లో ముఖ్యంగా యోగా, ధ్యానం, మెడిటేషన్ ముఖ్యమైన సబ్జెక్ట్. గవర్నమెంట్ స్కూల్స్‌లో చదివే ఈ పిల్లలకు కంపల్సరీగా ఒక క్లాస్ పెట్టే ఏర్పాటు చేస్తారా? దీనికి డబ్బు కూడా ఎక్కువగా కాదు. విద్యతోబాటే హెల్త్ కూడా బాగా ఉంటుంది. విద్యా వైద్యం రెండూ రిలేటెడ్ కాబట్టి మంచి సిటిజన్స్‌గా రూపొందే అవకాశం ఉంది కాబట్టి ఈ పద్ధతిలో ఆలోచించాల్సిందిగా నేను కోరుతున్నాను.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క : అధ్యక్షా, దాదాపు ఒక కోటి 38 లక్షల మంది విద్యార్థులు పాఠశాలల్లో చదువుతున్నారని మంత్రి గారుచెప్పారు. దాదాపు 82 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్నారు. వీరు చదువు పూర్తి చేసి బయటకు వచ్చిన తరువాత ఉద్యోగ అవకాశాలు సంపాదించుకోడానికి ఎక్కువగా కృషి చేస్తారు. మారుతున్న పరిస్థితుల్లో వీరికి ఉద్యోగాలు సంపాదించుకోవడానికి కావాల్సిన మాధ్యమం కేవలం 650 స్కూల్స్‌లోనే ఈ సంవత్సరం పెడతామని అన్నారు. మిగి

లిన విద్యార్థులందరకి అందుబాటులోకి వచ్చేట్లు ఇంగ్లీష్ మీడియం తీసుకువచ్చి వారికి ఉద్యోగ అవకాశాలు లభించే విధంగా ప్రయత్నం చేస్తారా? ప్యార్లల్‌గా ఇంగ్లీష్ మీడియం అన్ని గవర్నమెంట్ స్కూల్స్‌లో పెడితే తప్పకుండా ప్రభుత్వం కేటాయించిన నిధులు ఉపయోగపడతాయని తెలియజేస్తున్నాను.

శ్రీ బి. కమలాకర్ : యూనివర్సిటీ ఇండస్ట్రీ రెండు కలిపి ఆర్ అండ్ బి ఫెసిలిటీలు యూనివర్సిటీలో నెలకొల్పే ప్రతిపాదనలు ప్రభుత్వంలో ఉన్నాయా? లేకపోతే దానిని వారు పరిశీలిస్తారా?

శ్రీ జి. శ్రీనివాసులు నాయుడు : అధ్యక్షా, ప్రతిభా స్కాలర్‌షిప్స్ అన్నవి ప్రతిభను గుర్తించి ఇస్తున్నారు. ఇన్‌కం ఇంత ఉండాలని పెట్టడం వ ల్ల చాలా మంది విద్యార్థులు మానసికంగా చాలా బాధపడుతున్నారు. ప్రతిభను ప్రతిభగా గుర్తించాలి. టెక్నికల్ ఎడ్యుకేషన్ మంత్రి గార్ని కోరేదేమంటే, పాలిటెక్నిక్ ఎంట్రెన్స్ ఎగ్జామ్‌కి సంబంధించి, ఐ.టి.ఐ. విద్యార్థులను సెకండ్ ఇయర్‌లో అడ్మిషన్‌కి అవకాశం ఇస్తే వారు రావడానికి అవకాశం ఉంటుంది. స్కూల్ ఎడ్యుకేషన్ మంత్రి గార్కి సంబంధించింది. ప్రతి జిల్లాకి స్పోర్ట్స్ స్కూల్ ని పెట్టాలని కోరుతున్నాను. అప్పుడు క్రీడలకు మంచి అవకాశం కల్పించిన వారమౌతామని తెలియజేస్తున్నాను. రాజీవ్ విద్యా మిషన్‌లో కంప్యూటర్స్ ఐదు వేల పాఠశాలలకు ఇస్తామన్నారు.

(మైక్ కట్ చేయబడింది)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : మీరు కూర్చోండి.

రా. 7.30

(అంతరాయం )

శ్రీ పి. సుధాకర్ రెడ్డి : అధ్యక్షా, ఉన్నత విద్యా శాఖా మంత్రి గారిని దేశంలో ఎక్కడా లేనటువంటి రీతిలో వృత్తి విద్యను పాఠశాల స్థాయిలో మనం ప్రవేశపెట్టాము. మరి ఆ వృత్తి విద్యా బోధకులను రెగ్యులరైజ్ చేసే ఆలోచన ప్రభుత్వానికి ఉన్నదా? రాజీవ్ విద్యా మిషన్ శాఖా మంత్రి గారికి, అయ్యా గత 3 సంవత్సరాలుగా తమను కోరుతున్నాము. ఎన్‌రోల్‌మెంట్, రిటెన్షన్ మరియు డ్రాపౌట్సు యొక్క వివరాలు .

శ్రీ కె.ఎస్. లక్ష్మణ రావు : అధ్యక్షా, ఉన్నత విద్యా శాఖా ఎయిడెడ్ కాలేజీల పోస్టుల గురించి అధ్యయనం చేస్తామని మాకు హామీ ఇచ్చారు. పాఠశాల విద్యా శాఖా మంత్రి గారు మాత్రం , ఎయిడెడ్ పాఠశాలల పోస్టుల గురించి దాటేశారు. కనీసం దాని గురించి అధ్యయనం చేస్తామనిగాని, కమిటీ వేసి దాని రిపోర్టును బట్టి గాని, ఇతరులతో అధికారులతో చర్చ చేస్తామని గాని చెప్పలేదు. దయచేసి ఈ ఎయిడెడ్ పాఠశాలల పోస్టుల గురించి, వాటి భర్తీ గురించి వారు చెప్పాలని నేను కోరుతున్నాను.

శ్రీ పోచింరెడ్డి సుబ్బా రెడ్డి : అధ్యక్షా, సర్వశిక్షా అభయాన్ మంత్రి గారికి ప్రశ్న. ఎమ్ఆర్‌సిలు బిల్డింగ్సు కడతామన్నారు. అందులో ఎమ్ఇఓ ఉన్నాడు. వారికి నాన్ టీచింగ్ ఇచ్చేటువంటి అవకాశం ఏమైనా ఉందా? మన విద్యా మంత్రి గారు విద్యా వాలంటీర్సును రద్దు చేస్తూ,

రెగ్యులర్ ఉపాధ్యాయులను నియమిస్తారా? డిగ్రీ కాలేజీలకు సంబంధించి కాంట్రాక్టు విధానాన్ని రద్దు చేసి రెగ్యులర్ వారిని నియమిస్తారా?

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, నేను క్వశ్చన్‌వేయడానికి గాని, ఆన్సర్ చెప్పడానికి గాని కాదు. ఒక రిక్వెస్టు ఏమంటే , మనం ఈవినింగు సెషన్ పెట్టుకున్నప్పుడు కనీసం 7.30 గంటలకు అయినా క్లోజ్ చేసుకుంటే తప్ప రేపు మార్నింగ్ అక్కడ 8.30 కి కావలసిన ప్రశ్నలు గాని, ఇతర అంశాల గురించి గాని , సభ్యులకు కావలసిన వాటి గురించి గాని చూసుకోవడానికి అవకాశం ఉండదు. నిన్న కూడా ఈ వినింగ్ ఎందుకు పెట్టుకున్నామంటే థరోగా డిస్కస్ చేసుకోవడానికి వీలుంటుంది అని అన్న మీ అందరి కోరికనూ దృష్టిలో పెట్టుకుని ఈ రోజు ఈ సెషన్ పెట్టుకోవడం జరిగింది. కాబట్టి, ఈవినింగ్ సెషన్ రాత్రి 7.30 గంటల కల్లా క్లోజ్ చేయాల్సిందిగా కోరుతున్నాను. నిజమే ఇప్పుడు టైం అయిపోయింది, అందుకు ఇప్పుడు మళ్లీ గడియారాన్ని వెనుకకు తిప్పమని కాదు. ఇక మీద ఈ వినింగ్ సెషన్ పెట్టుకుంటే 7.30 గం . లకు క్లోజ్ చేయాలని కోరుతున్నాను.

శ్రీ షేక్ హుస్సేన్ : అధ్యక్షా, నేను ఉన్నత విద్యా శాఖామాత్యులను , పాఠశాల విద్యా శాఖామాత్యులను అడుగుతున్నాను. మారుతున్న సాంఘిక, రాజకీయ, ఆర్థిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని పాత పాఠ్యాంశాలు కాకుండా వాటిలో ఏమైనా మార్పులు చేర్పులు చేసే అవకాశాం ఉందా?

శ్రీ చేరుపల్లి సీతారాములు : అధ్యక్షా, అన్ని హైస్కూల్సులో వృత్తి విద్యా కోర్సులను ప్రవేశపెట్టే ఆలోచన ప్రభుత్వానికి ఉందా? గతంలో ఎన్‌టిఆర్ గారు 297 పాఠశాలలో ఈ కోర్సును ప్రవేశపెట్టారు. అలాగే, రెండవ విషయం ఈ విద్యా వాలంటీర్సు రూ. 1500 లతో పని చేస్తున్నారు. వారి జీతాలను పెంచే ఆలోచన మీకు ఉందా? తర్వాత కేరళలో హండ్రెడ్ పర్సెంట్ అక్షరాస్యత సాధించారు. వారి అనుభవాన్ని తెలుసుకునేందుకు ఒక అధ్యయన కమిటీ వేసి , దాని రిపోర్టును అమలు చేయడానికి ప్రభుత్వం ఏమైనా ఆలోచన చేస్తున్నదా?

శ్రీ డి. శ్రీనివాస్ : అధ్యక్షా, నాకు 5 ప్రశ్నలు వచ్చాయి. మోహన రెడ్డి గారు గవర్నమెంటు డిగ్రీ మరియు ఇంటర్మీడియట్ కాలేజీలను తెరుస్తారా అని అడిగారు. అవి తెరువడం మూలంగా పేద విద్యార్థులకు లబ్ధి చేకూరుతుందని కూడా వారు చెప్పారు. పాలసీ కాదు గాని, పేద విద్యార్థులకు లబ్ధి చేకూరుతుందనే ఉద్దేశ్యంతోనే మేము కాలేజ్ లెస్ మండలాలలో రెగ్యులర్‌గా నోటిఫికేషన్సు ఇస్తూనే ఉన్నాము. అవసరాన్ని బట్టి జూనియర్ కాలేజ్, అఫ్లియేటెడ్ డిగ్రీ కాలేజ్ పెట్టడానికి , ప్రైవేటు జూనియర్ కాలేజీలను పెట్టడానికి ఇన్సెంటివ్‌లు కూడా ఇస్తున్నాము. విద్యార్థులకు ఎస్‌సి, ఎస్‌టి, మైనారటీస్‌తో బాటు ఎకనామికల్ బ్యాక్‌వర్డ్ విద్యార్థులకు కూడా స్కాలర్‌షిప్పు ఇస్తున్నాము. కనుక అది ప్రైవేటు కాలేజ్ అయినా గవర్నమెంటుది అయినా అక్కడ ఉన్న విద్యార్థులకు ఫీజు పరంగా వారి మీద బరువు పడకుండా ఈ ప్రభుత్వం చూస్తున్నది. కాబట్టి ప్రస్తుతం డిగ్రీ కాలేజీలను, ఇంటర్మీడియట్ కాలేజీలను ప్రభుత్వ పరంగా పెట్టాలనే ఆలోచన రైట్ నౌ మాకు లేదు. కాని అవసరాన్ని బట్టి , ఉదాహరణకు ఏజెన్సీ ఏరియాలలో ఎక్కడయితే వాస్తవానికి ప్రైవేటు వారు కూడా

కాలేజీలు పెట్టడానికి ముందుకు రావడం లేదో అక్కడ ఖచ్చితంగా మేము కాలేజీలు పెడుతున్నాము. లాస్ట్ ఇయర్ 5 శాంక్షన్ చేశాము. ఈసారి కూడా కొన్ని పరిశీలనలో ఉన్నాయి.

అలాగే ఎయిడెడ్ కాలేజీల లెక్చరర్సు గురించి ఇంతకుముందే నేను మాట్లాడేప్పుడు విస్తృతంగా చెప్పాను.

جناب ڈی سرینواس: ہمارے بڑے بھائی مسقطی صاحب نے اس بارے میں سوال کیا۔ بدنصیبی یہ ہے کہ گذشتہ گورنمنٹ نے یہ vacancies پر کرنا بند کردیا، لہذا بہت سارے پوسٹ accumulate ہوگئے۔ ایک ہی ساتھ پوری جائیدادوں کو پر کرنا مشکل ہو رہا ہے۔ یہ معاملہ پندرہ سال سے چل رہا ہے۔ اگر پورے محکموں کو ملایا جائے تو پورے ڈیڑھ دولاکھ لوگ ہیں، لہذا ہماری حکومت اس بات پر غور کررہی ہے کہ کیا کم سے کم محکمہ تعلیم کو segregate کرکے کچھ کیا جا سکتا ہے؟ حالانکہ ٹیچر ایم ایل سیز اور دوسرے ایم ایل سیز نے اس سلسلہ میں بات کی ہے، اور متعلقہ فائل بھی circulation میں ہے۔ آپ کے لیڈروں کے فیصلہ کی وجہ سے خاص طور پر یہ problem آیا ہے۔ میں یہ بہت تکلیف کے ساتھ کہہ رہا ہوں ،لیکن میں کسی پر الزام لگانا نہیں چاہتا۔

جناب ابراہیم بن عبداللہ مسقطی: میں آپ کی بات کو ماننے کے لئے تیار ہوں۔ ٹھیک ہے کہ ہماری گورنمنٹ کے زمانے میں ویسا ہوا۔ لیکن آپ کے دور حکومت میں بھی آپ ویسا ہی کریں، یہ مناسب نہیں ہے۔ جہاں مسلمانوں کی آبادی 90% ہے، وہاں پر تو آپ اس پر عمل کیجئے۔

جناب ڈی سرینواس: مسقطی صاحب! آپ نے ایک الزام یہ لگایا ہے کہ صرف مسلمانوں کے ساتھ ناانصافی ہورہی ہے۔

جناب ابراہیم بن عبداللہ مسقطی: بالکل۔ گورنمنٹ دھرمونت کالج میں 95% مسلمان ہیں۔

جناب ڈی سرینواس: مسقطی صاحب! مہربانی کرکے آپ ذرا غور کیجئے۔ غور کرکے حقیقت کو بتایئے۔ آپ ہمارے بزرگ ہیں۔ آج ہم اقلیتی طلباء کو saturation کرکے ہم scholarships دے رہے ہیں۔

جناب ابراہیم بن عبداللہ مسقطی: میں scholarships کی بات ہی نہیں کررہا ہوں۔ میں صرف ایک ہی بات کررہا ہوں کہ دھرمونت کالج کے اندر 95% مسلمان بچے پڑھتے ہیں، وہاں پر پڑھانے کے لئے lecturers نہیں ہیں۔

جناب ڈی سرینواس: ٹھیک ہے مسقطی صاحب! آپ کا جو سوال ہے، چاہے وہ اردو میڈیم کالج کے بارے میں ہو، چاہے تلگو یا انگریزی میڈیم کے بارے میں ہو، کوئی بھی کالج ہو، ہر کالج کا rule ایک ہی رہے گا۔ پھر بھی آپ نے جس کالج کا ذکر کیا ہے، اس کے بارے میں factual position کیا ہے، میں سیکریٹری صاحب کو instructions دیتا ہوں تاکہ وہ معلوم کرکے مجھے بتائیں۔ اس کے علاوہ سدھاکر صاحب نے بتایا کہ اسکولوں سے invigilators کو بھیجا جا رہا ہے۔۔۔۔

రా. 7.40

ఇంటర్ మీడియట్ ఎగ్జామినేషన్ ప్రాపర్ ఇన్విజిలేషన్ కొరకు, ఎఫెక్టీవ్ ఇన్వేజిలేషన్ కొరకు స్కూల్ టీచర్స్‌ని వెయ్యడం అనేది వస్తున్నది. ఇవాళ్ల క్రొత్తగా కాదు, తమరికి నాకంటే ఎక్కువగా మీకు

తెలిసి ఉండాలి. నేను నిన్నగాక మొన్న ఎడ్యుకేషన్ మినిష్టర్‌ని అయినాను. మీరైతే టీచర్ల నాయకులు. ఇది ఎప్పటినుండో జరుగుతున్న సాంప్రదాయం ఇది. కేవలం ఎఫెక్టివ్ ఇన్విజిలేషన్ కొరకు ఈవిధంగా జరుగుతావుంది.

ఏవైనా మార్పులు తీసుకువస్తున్నారా, అని సభ్యులు సీతారాములుగారు అడిగారు. నేను బిగినింగ్‌లోనే బ్రీఫింగ్‌లో చెప్పాను. చేంజింగ్ టైమ్స్‌ను బట్టి, పరిస్థితులను బట్టి, ఉద్యోగ అవకాశాలను బట్టి వీటన్నింటి దృష్ట్యా, సిలబస్‌లో మార్పులు తేవడం, ఒకేషనల్ అడిషనల్ కోర్సులు తీసుకురావడం, స్పోకెన్ ఇంగ్లీషు లేబరెట్రీసు, జె.కె.సి స్ ద్వారా ఉద్యోగావకాశాలు కలిగేరకంగా ఈ కోర్సెస్‌ను మేము already start చేసినాము. దాంట్లో విజయవంతంగా సక్సెస్ అవుతామనే మాటకూడా నేను చెప్పడం జరిగింది. ప్రతిభా స్కాలర్‌షిప్‌ల గురించి సభ్యులు శ్రీనివాసులు గారు అడిగారు, దానిని పరిశీలిస్తాము.

శ్రీ పల్లె రఘునాథరెడ్డిః అర్హత, అనుభవం ఉండే కాంట్రాక్ట్ లెక్చరర్స్‌ని కన్సిడర్ చేస్తారా?

శ్రీ ఆర్.చెంగారెడ్డిః అధ్యక్షా, గౌరవ సభ్యులు రామిరెడ్డిగారు, సెకండ్ షిఫ్ట్‌ను గవర్న్‌మెంట్ పాలటెక్నిక్స్‌లో, ప్రయివేటు పాలటెక్నిక్స్‌లో పెడతారా అని అడిగారు. ఈ సెకెండ్ షిఫ్ట్ గురించి మీకు డిస్కషన్ జరిగేటప్పుడే చెప్పాను. ఇంజనీరింగ్ ఆరు ఉంటే, పాలటెక్నిక్ డిప్లమా వాళ్లు ఒకరున్నారు. అందుకని ఈ సెకండ్ షిఫ్ట్ డిప్లమా హోల్డర్స్‌ని ఎక్కువ చేయాలనే ఉద్దేశంతో, ప్రభుత్వం గవర్న్‌మెంట్ పాలటెక్నిక్స్‌లో, ప్రయివేటు పాలటెక్నిక్స్‌లో ఈ సెకండ్ షిఫ్ట్ పెట్టడం జరుగుతుంది. అదేవిధంగా క్రొత్తగా ప్రయివేటు పాలటెక్నిక్స్ పెట్టేవాళ్లు, అప్లికేషన్స్ కూడా తీసుకోవడం జరిగింది. ఇప్పటికే దాదాపు 61 అప్లికేషన్స్ చేరాయి. గవర్న్‌మెంట్ పాలటెక్నిక్స్ మీద మాత్రం ఇంకా దానిమీద ప్రభుత్వం పరిశీలన చేయలేదు.

శ్రీ దాచూరి రామిరెడ్డిః గవర్న్‌మెంట్ పాలటెక్నిక్స్‌లో, షిఫ్ట్ సిస్టం ప్రయివేట్ వాళ్లతో పెట్టిస్తారా? మీరే సెకెండ్ షిఫ్ట్ నడుపుతారా? అని అడిగాను.

శ్రీ ఆర్.చెంగారెడ్డిః గవర్న్‌మెంటే నడిపిస్తుంది.

శ్రీ దాచూరి రామిరెడ్డిః గవర్న్‌మెంట్ నడిపితే మాకేమి అభ్యంతరం లేదు.

శ్రీ ఆర్.చెంగారెడ్డిః యూనివర్సిటీస్‌లో ఇంజనీరింగ్ కాలేజీల గురించి మోహన్ రెడ్డిగారు అడిగారు. మిగతా గౌరవ సభ్యులంతా నిండా ఆతృతగా మోహన్ రెడ్డిగారి ప్రశ్నకు సమాధానం కావాలని అడుగుతున్నారు. యూనివర్శిటీస్‌లో ఈ వెకెన్సీస్ ఫిలప్ చేసుకునే బాధ్యతను వారికే ఇచ్చాము. ఎందుకంటే వాళ్లు అటానమస్ బాడీ కాబట్టి. ఉన్న వెకెన్సీస్‌ను వారినే ఫిలప్ చేసుకోచ్చని చెప్పడం జరిగింది. ప్రయివేటు కాలేజస్ మాత్రం జె.ఎన్.టి.యు.సి అఫిలియేటెడ్ కాబట్టి, all India Council of Technical Education వాళ్లు, దానికి కావలసిన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఫ్యాకల్టీ, ల్యాబ్,

మిగతా మౌలికమైన వసతులన్నింటిని కూడా వాళ్లు పర్యవేక్షిస్తారు. ఏదైనా లోపాలుంటే వాళ్లు యాక్షన్ తీసుకుంటారు.

ఐ.టి.ఐ చదివి పాసైన వారికి, పాలటెక్నిక్ రెండవ సంవత్సరంలో ప్రవేశం ఇస్తారా? అని అడిగారు. అటువంటి ప్రపోజల్స్ ప్రభుత్వంలో ఏమి లేదు. ఎందుకంటే, ఇది ITI is a terminal course కాబట్టి, only skilled man power. అందుకనే దీనికి ఎగ్జామిన్ చేయవలసిన అవసరం ఉంది. ఇప్పుడు ఆ ప్రతిపాదన ఏమిలేదు.

శ్రీ జి. శ్రీనివాసులు నాయుడుః డిప్లమా హోల్డర్స్ తక్కువగా ఉన్నారు కాబట్టి, అవకాశం ఇస్తే బాగుంటుంది.

శ్రీ ఆర్.చెంగారెడ్డిః ఎగ్జామిన్ చేస్తాము.

శ్రీ యం.హనుమంతరావుః అధ్యక్షా, ఎం.ఎల్.ఏల విషయం అడిగారు, ఇది వయోజన విద్యలో చాలా కాలం నుంచి నడుస్తావుంది. అయితే ఈ స్కూల్ ఎడ్యుకేషన్ వాళ్లు అడిగారు, ఫైల్ కూడా మా దగ్గర ఉంది. అయితే ఈ ఎకడమిక్ ఇయర్ అయిన తరువాత, దానిని పరిశీలిస్తామనే విషయాన్ని తమరి దృష్టికి తీసుకువస్తున్నాను. అలానే, యం.ఆర్.సిలలో నాన్ టీచింగ్ సపోర్ట్ కావాలని అడిగారు. ప్రస్తుతం మాదగ్గర ఆ ప్రతిపాదన లేదు, తరువాత ప్రత్యేకంగా దానిని ఆలోచన చేయాలి. పిల్లల నమోదు డ్రాపౌట్స్ విషయం సభ్యులు అడిగారు. దానిని ఆ వివరాలన్నీ కూడా మీకు లిఖితపూర్వకంగా అందిస్తామనే విషయాన్ని తమరి దృష్టికి తీసుకువస్తున్నాను.

శ్రీ సి.దామోదర రాజనరసింహః అధ్యక్షా, గౌరవ సభ్యులు రఘునాధ రెడ్డిగారు, వరప్రసాద్ గారు జలయజ్ఞం ఈ ప్రభుత్వం విజయవంతంగా నిర్వహిస్తున్నది అన్నారు. జలయజ్ఞం యొక్క ప్రాధాన్యతను వారు గుర్తించారు గనుక వారికి ధన్యవాదాలు. విద్యా యజ్ఞం కూడా అవసరమని వరప్రసాద్ గారు చెప్పారు. It is going to be a policy decision. దీనిపైన త్వరలో ఒక సమావేశాన్ని ఏర్పాటుచేసిన తరువాత మనం నిర్ణయం తీసుకుందామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. సభ్యులు రామిరెడ్డిగారు టీచర్ పోస్టులు ఖాళీలున్నాయి, వాటిని భర్తీ చేస్తారా అని అడిగారు.

శ్రీ దాచూరి రామిరెడ్డిః అట్లాకాదు సార్, క్రొత్తగా మీరు పెట్టిన స్కూల్స్‌లో పోస్టులు శాక్షన్ చేయలేదు. ముందు శాంక్షన్ చేయాలి ఖాళీలు తరువాత.

శ్రీ సి.దామోదర రాజనరసింహః అధ్యక్షా, ఆ పోస్టులు శాంక్షన్ చేస్తూ 2008 డి.ఎస్.సి నిర్వహించబోతున్నాము. దాంట్లో భర్తీ చేస్తామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఇకపోతే, సభ్యులు మోహన్ గారు అన్నారు మంత్రిగారు జవాబిస్తూ, రాజకీయంగా అప్రంటీస్‌షిప్ పైన జవాబిచ్చారని అన్నారు. ఈ గవర్నమెంట్‌కు చిత్తశుద్ధ ఉంది, ఒక కమిట్‌మెంట్ ఉన్నది, టీచర్లకు సంబంధించిన ఏ పెద్ద సమస్య అయినా, సానుకూలంగా ఒక మార్గాన్ని వెతికి, పరిష్కారం చేయాలనే

సదుద్దేశం ప్రభుత్వానికి ఉంది గనుక, ఈ అంప్రెంటీస్‌షిప్ వ్యవస్థను ఏరకంగానైతే, మనం పరిష్కరించగలుగుతాము, దీని పైన ఇతర రాష్ట్రాల నుంచి సమాచారం సేకరించిన తరువాత ప్రభుత్వం అది పరిశీలిస్తుందని నేను సభకు తెలియజేస్తున్నాను.

ఇకపోతే, అయిదు వేల కంప్యూటర్లు అన్నీ స్కూల్స్‌కి ఇవ్వాలి లేకపోతే ఆపేయాలని అన్నారు. ఆపేయాలనేది సబబుకాదు అధ్యక్షా, అంచెలంచెలుగా ప్రతి స్కూల్‌ను కవర్ చేసుకుంటూ, గతములో వెయ్యి స్కూల్స్ ఉన్నాయి, ఇప్పుడు ఆయిదు వేల స్కూల్స్ ఉన్నాయి, భవిష్యత్తులో అన్నీ స్కూల్స్‌ని కవర్ చేసుకుంటూ అంచెలంచెలుగా ఈ ప్రక్రియ కొనసాగుతుందని తెలియజేస్తున్నాను.

ఇకపోతే సభ్యులు సుధాకర్ రెడ్డిగారు యోగా ధ్యానం గురించి 6 నుంచి 10వ తరగతి మధ్యన చదువుతున్న పిల్లల కొరకు ప్రవేశపెడతారా అని అడిగారు. ఆ ప్రతిపాదన ప్రస్తుతానికి మాత్రం లేదని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను భవిష్యత్తులో we think about it.

ఇకపోతే, సభ్యులు భట్టి విక్రమార్క గారు అడిగారు, ఎక్కడైన గవర్నమెంట్ స్కూల్స్‌లో ఇంగ్లీషు మాద్యమంలో బోధన జరగాలని డిమాండ్ ఉంటే, మీరు ప్రవేశపెడతారా? అని అడిగారు. ఎక్కడైనా డిమాండ్ ఉంటే ప్రభుత్వం పరిశీలిస్తుందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

ఈ స్పోర్ట్స్ కొరకు, ప్రతి జిల్లాకొక స్పోర్ట్స్ స్కూల్ కావాలని నాయుడుగారు అడిగారు. ప్రస్తుతం ఆ ప్రతిపాదనలేమి లేవని సభ్యులకు తెలియజేస్తున్నాను. ఇకపోతే, సభ్యులు ఇబ్రహీం బిన్ అబ్దుల్లా మస్కటీ గారు అడిగారు, ఓల్డ్ సిటీలో ఒక్క స్కూల్ కాంప్లెక్స్‌లో, తొమ్మిది స్కూల్స్ ఉన్నాయని చెప్పారు, వారితో నేను ఏకీభవిస్తున్నాను. దీని పరిష్కారం కోసం దీనిపైన ప్రత్యేకంగా ఒక సమావేశాన్ని ఏర్పాటు చేస్తానని తెలియజేస్తున్నాను.

ఒకేషనల్ విద్యపైన సుధాకర్ రెడ్డిగారు అడిగారు. ఈ ఒకేషనల్ విద్య అనేది ప్రభుత్వ పరిశీలనలో ఉన్నది, త్వరలో దీనిపైన ఒక నిర్ణయం తీసుకుంటామని సభ్యులకు తెలియజేస్తున్నాను. పోతే సభ్యులు లక్ష్మణరావుగారు అన్నారు, ఎయిడెడ్ పాఠశాలలలో తొమ్మిదేవేల పోస్టులు ఉన్నాయి, దానిపైన మంత్రిగారు స్పందించలేదు, జవాబివ్వలేదని అన్నారు. ఇంతకు ముందు గౌరవ మంత్రివర్యులు డి.శ్రీనివాస్ గారు చెప్పినట్లు, అప్పటినుంచి కూడా బ్యాన్ ఉన్నది, ప్రస్తుతం ప్రభుత్వం ఏమి నిర్ణయం తీసుకోలేదు. భవిష్యత్తులో దీని పైన ప్రభుత్వం ఆలోచన చేస్తుందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

ఇకపోతే సభ్యులు సుబ్బారెడ్డిగారు విద్యావాలంటీర్స్ వ్యవస్థను రద్దు చేసి రెగ్యులర్ టీచర్స్‌ని అపాయింట్ చేయాలని అడిగారు. డి.ఎస్.సి-2008ను నిర్వహించబోతున్నాము ఆ తరువాత ఇంకా ఏమైనా భర్తీలున్నా, అప్పుడు ప్రభుత్వం ఆలోచన చేస్తుందని సభకు తెలియజేస్తున్నాను. ఇకపోతే, సభ్యులు హుస్సేన్‌గారు పాఠ్య అంశాలలో మార్పులున్నాయా అని వారు అడిగారు.

రా. 7.50

వచ్చే సంవత్సరం ఈ పాఠ్య ప్రణాళికలో కొన్ని మార్పులు ఉన్నాయని తెలియజేస్తున్నాను . ఇకపోతే కేరళలో వంద శాతం అక్షరాస్యత ఉన్నది, వృత్తి విద్యను ప్రవేశపెడతారా? విద్యా వాలంటీర్లను రద్దు చేస్తారా అని గౌరవ సభ్యులు సీతారామయ్యగారు అన్నారు అధ్యక్షా. అధ్యక్షా, కేరళకు సంబంధించి కానీ, బీహార్‌కు సంబంధించి కానీ, కామన్ స్కూల్ సిస్టమే కానీ కేరళకు సంబంధించి వంద శాతం అక్షరాస్యత అనే గానీ దీనిపైన అధికారులు, ఎం .ఎల్ .సిలు మనమందరం కలిసి ఒక కమిటీగా పోయి అక్కడ ఏ రకంగా అక్షరాస్యత సాధించారు అనేది ఒకసారి మనం చూసి వచ్చిన తర్వాత దానిపైన భవిష్యత్తులో నిర్ణయం తీసుకోవచ్చు అని సభకు తెలియజేస్తూ ఇప్పుడైతే వృత్తి విద్య ప్రవేశ పెట్టాలని ప్రభుత్వానికి ఆలోచన లేదు . విద్యా వాలంటీర్ల విధానం కొనసాగుతుంది . భవిష్యత్తులో DSC 2008 నిర్ణయించిన తర్వాత అప్పుడు ప్రభుత్వం ఆలోచన చేస్తుందని సభకు తెలియజేస్తున్నాను అధ్యక్షా .

MR. Dy. CHAIRMAN:- Now the House is adjourned to meet again at 10.00 A.M tomorrow the 5th March, 2008.

(Then the house at 7.51 P.M adjourned to meet again at 10.00 A.M on 5th March, 2008.)

- - -